ఆంధ్రప్రదేశ్ శాసన పరిషత్ కార్యకలాపాలు

**ANDHRA PRADESH**
**LEGISLATIVE COUNCIL DEBATES**

అధికార నివేదిక

# OFFICIAL REPORT

శుక్రవారం, ఫిబ్రవరి 24, 2012

పదహారవ సమావేశము, సంపుటము I I, నంబరు. 8

ఖరనామ సం. మాఘ శు. 3

**FRIDAY, THE 24TH FEBRUARY, 2012**

**SIXTEENTH SESSION, VOLUME I I, NO.8**

**5 PALGUN, 1933 S.E.**

* * * * *

శాసన పరిషత్తు సచివాలయము,

పబ్లిక్ గార్డెన్స్,

హైదరాబాద్ – 500 004.

# LEGISLATURE SECRETARIAT,
# PUBLIC GARDENS,
# HYDERABAD - 500 004.

## ఆంధ్రప్రదేశ్ శాసన పరిషత్తు

## ప్రధాన అధికారులు

| | | |
|---|---|---|
| **ఛైర్మన్** | : | డా. ఎ. చక్రపాణి |
| **డెప్యూటీ ఛైర్మన్** | : | శ్రీ నేతి విద్యాసాగర్ |
| **ఉపాధ్యక్షుల పేర్ల పట్టిక** | : | శ్రీ మహమ్మద్ జానీ<br>శ్రీ ఎస్. జగదీశ్వర్ రెడ్డి<br>శ్రీ బి. చెంగల్‌రాయుడు<br>శ్రీ బి. వెంకటేశ్వర్లు |
| **కార్యదర్శి** | : | డా. ఎస్. రాజ సదారామ్ |
| **ఉప కార్యదర్శులు** | : | శ్రీ డి. నర్శింహులు<br>శ్రీమతి వి. గిరిజాసుందరి<br>శ్రీ కె. సత్యనారాయణరావు<br>శ్రీ జి. వెంకటక్రిష్ణ<br>శ్రీ బాలకృష్ణమాచార్యులు |
| **సహాయ కార్యదర్శులు** | : | శ్రీమతి వై. వెంకట రమణమ్మ<br>శ్రీ వి. నరసింహాచార్యులు<br>శ్రీమతి బి. నరసమ్మ<br>శ్రీమతి టి. సుశీల<br>శ్రీ జె. రామలింగేశ్వర్ రావు<br>శ్రీ ఎల్. తిరుమల రావు<br>శ్రీ ఎమ్. విజయరాజు<br>శ్రీ హెచ్.ఎ. షఫీ<br>శ్రీ వి. రమేష్ కుమార్<br>శ్రీ పి.వి. సుబ్బారెడ్డి |

శ్రీ టి.బి. జయచందర్
శ్రీ ఎస్. దుర్గాప్రసాద్
శ్రీ సూరజ్ బహదూర్
శ్రీ కె. రాజ్‌కుమార్

**మార్షల్** : శ్రీ సి.హెచ్.వి. శెట్టి

**చీఫ్ రిపోర్టర్** : శ్రీమతి పి. శివదీక్ష

* * * * *

## ఆంధ్రప్రదేశ్ శాసన పరిషత్తు కార్యకలాపములు

## అధికార నివేదిక

## శుక్రవారం, ఫిబ్రవరి 24, 2012

## విషయ సూచిక

1. సభా కార్యక్రమం ః
   విషయం : వాయిదా తీర్మానం తిరస్కరణ.

2. ప్రకటన.

3. నక్షత్రపు గుర్తు గల ప్రశ్నలు – వాగ్రూప సమాధానములు.

4. అర్జీలు .

4. గవర్నరుగారి ప్రసంగానికి ధన్యవాదాలు తెలిపే తీర్మానంపై చర్చ.

* * * * *

**ఆంధ్రప్రదేశ్ శాసన పరిషత్తు**

**2012, ఫిబ్రవరి 24వ తేది, శుక్ర వారం**

**పదహారవ సమావేశపు ఎనిమిదవ రోజు**

**(సభ ఉదయం 10.00 గంటలకు ప్రారంభమైనది. గౌరవ ఛైర్మన్ అధ్యక్ష స్థానంలో ఉన్నారు.)**

– – –

MR. CHAIRMAN : The first question will be taken up before closure of the Question Hour. The second question is postponed at the request of Sri S.Jagadeeswar Reddy, Member.

శ్రీ చేరుపల్లి సీతారాములు ః అధ్యక్షా, వాయిదా తీర్మానం ఇచ్చాం. రెండు నిమిషాలు మాట్లాడటానికి అవకాశం ఇవ్వండి.

MR. CHAIRMAN : Mr. Seetha Ramulu, I am not allowing you.

The Adjournment Motion notice given by Sri Cherupally Seetha Ramulu regarding regularization of the services of Health Assistants working on contract basis in the Medical & Health Department and also filling up of the vacant posts through notification has been disallowed.

## ANNOUNCEMENT

MR. CHAIRMAN:

I am to announce to the House that Working Lunch has been arranged to all the Hon'ble Members of the Legislative Council i.e. today (24-02-2012) at 12.00 noon in the Jubilee Hall. The Print and Electronic Media personnel are also requested to participate in the Working Lunch.

I will take-up Question Hour. Now, Question No.6083 (13).

ప్రశ్న నెం. 6083 (13)

**అంబేద్కర్ విగ్రహాలకు రక్షణ**

సర్వశ్రీ కచ్చా జార్జి విక్టర్, చుక్కా రామయ్య, ఎం.వి.ఎస్. శర్మ, ఎం.ఎల్.సి.లు,

గౌరవనీయులైన హోం శాఖ మంత్రిగారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా;

అ) తూర్పుగోదావరి జిల్లా అమలాపురంలో అంబేద్కర్ విగ్రహాలకు అవమానం జరిగిందన్న విషయం వాస్తవమేనా;

ఆ) అయితే ఎంత మందిని అరెస్టు చేయడం జరిగింది; వారిపై తీసుకున్న చర్య ఏమిటి?

ఇ) భవిష్యత్తులో అట్టి సంఘటనలు జరగకుండా నివారించడానికి తీసుకున్న చర్య లేమిటి?

గౌరవనీయులైన హోం శాఖ మంత్రి (శ్రీమతి పి. సబిత)

అ) అవునండీ.

ఆ) ఈ కేసులో 14 మంది నిందితులను గుర్తించడమయింది. వారిలో 11 మంది నిందితులను అరెస్టు చేసి, రిమాండుకు పంపించడమయింది.

ఇ) భవిష్యత్తులో అట్టి సంఘటనలు జరగకుండా నివారించడానికి ఈ క్రింది చర్యలను తీసుకోకవడమయింది.

1) భవిష్యత్తులో అట్టి సంఘటనలు పునరావృతం కాకుండా నివారించడానికి శాంతి సంఘాలను ఏర్పాటు చేయడమయింది.
2) మఫ్టీ పెట్రోలింగ్ పార్టీలను ఏర్పాటు చేయడమయింది. వారు ప్రైవేటు వాహనాలలో తిరుగుతూ సమస్యాత్మక ప్రాంతాలను గమనిస్తున్నారు.
3) ప్రజలలో సుఖశాంతులను పునరుద్ధరించడానికి జిల్లాలోని రెవెన్యూ, పోలీసు పరిపాలనా యంత్రాంగాలు రెండూ కలిసి పనిచేస్తున్నాయి. ప్రస్తుతం పరిస్థితి ప్రశాంతంగా వున్నది.

శ్రీ కచ్చా జార్జ్ విక్టర్ ( తూర్పు, పశ్చిమ గోదావరి ) : అధ్యక్షా, అంబేద్కర్ విగ్రహాలను ధ్వంసం చేసిన సంఘటనలలో దాదాపు ఐదు కేసులను బుక్ చేశారు. ఈ ఐదు కేసులలో రెండు కేసులను ట్రైనీ ఎస్.ఐ బుక్ చేశాడు. ట్రైనీ ఎస్.ఐ కేసులను బుక్ చేయడమనేది రూల్ ప్రకారం వీలవుతుందా? ఎందుకంటే .. 14 మంది దోషులని తేలిన తరువాత 11 మందినే అరెస్ట్ చేయడం జరిగింది. కీలకమైన ముగ్గురు నిందితులు కూడా ఇంతవరకు దొరకలేదు. చిత్రమేమిటంటే .. వాళ్లు అమలాపురం ఏరియాలోనే తప్పించుకు తిరుగుతున్నా వాళ్లను మాత్రం అరెస్ట్ చేయలేదు. మిగిలిన వారిని ఎంత కాలంలో అరెస్ట్ చేస్తారు? అలాగే, ధవళేశ్వరంలో కూడా ఇదే విధమైన కేసు రిపీట్ అయింది. మన గౌరవ శాసన మండలి సభ్యులు శ్రీ దుర్గేష్ ప్రసాద్ గారు ఆ రోజు ఆ ప్రదేశానికి వెళ్లి రెండు రోజులలో దోషులను అరెస్ట్ చేయకపోతే నిరాహారదీక్ష చేస్తానని చెప్పారు. రెండు రోజులలో పోలీసులు నిందితులను అరెస్ట్ చేయలేకపోవడం వల్ల మన గౌరవ సభ్యులు నిరాహార దీక్షకు కూడా కూర్చోవడం జరిగింది. తరువాత, ఈరోజు వరకు కూడా ఎవరినీ అరెస్ట్ చేయలేదు. ఎప్పటిలోపు దోషులను అరెస్ట్ చేస్తారు? లేక కేసులు క్రింద, మీద అయ్యే అవకాశాలు ఏమైనా ఉన్నాయా అనే విషయాన్ని క్లారిఫై చేయవలసిందిగా కోరుతున్నాను. రెండవది, మంత్రి గారు ఇచ్చిన సమాధానంలో చర్యలు తీసుకున్నామని తెలియజేస్తూ, తీసుకున్న మూడు చర్యలను వివరించారు. ఆ ప్రకారం ఇంతవరకు అమలాపురం ఏరియాలో జరగడం లేదు కాబట్టి ప్రభుత్వం ఏమి చేస్తుందో క్లియర్‌గా తెలియజేయవలసిందిగా మీ ద్వారా కోరుతున్నాను.

శ్రీ చుక్కా రామయ్య (వరంగల్, ఖమ్మం, నల్గొండ ) ః అధ్యక్షా, అంబేద్కర్ గారు జాతీయ నాయకుడు. గాంధీ గారితో సమానంగా దేశం కోసం త్యాగం చేసిన మహానుభావులు. అటువంటి వారి విగ్రహాలను పడగొట్టకుండా ప్రభుత్వం ఏదైనా చట్టం తీసుకురావలసిన అవసరం ఉందని నేను భావిస్తున్నాను. అలాంటి అభిప్రాయం ప్రభుత్వానికి ఏమైనా ఉందా అని కూడా అడుగుతున్నాను.

మిస్టర్ ఛైర్మన్ ః రామయ్య గారు ఏమి అడుగుతున్నారు.

శ్రీ చుక్కా రామయ్య ః అధ్యక్షా, ఏదైనా చట్టం తీసుకురావాలని అడుగుతున్నారు.

మిస్టర్ ఛైర్మన్ ః చట్టం ఇదివరకే ఉంది కదా. Nobody can disturb in public places.

శ్రీ లక్ష్మీ దుర్గేష్ ప్రసాద్ కందుల ( అసెంబ్లీ ) ః అధ్యక్షా, అమలాపురంలో దోషులను అరెస్ట్ చేశారు. కాత్రేనికోనలో కూడా ఇదే విధమైన విధ్వంసం జరిగితే అక్కడ పోలీసులు దానిని ఛేదించారు. ఏ విధంగా పట్టుకోగలిగారని వారిని అడిగినప్పుడు.. సెల్ టవర్ నుండి వచ్చినటువంటి ఫోన్ కాల్స్‌ను శాస్త్రీయంగా అధ్యయనం చేసి పట్టుకోవడం జరిగిందని తెలిసింది.

మిస్టర్ ఛైర్మన్ ః (దుర్గేష్ ప్రసాద్‌ను ఉద్దేశించి) మీరు దీక్షను నిర్వహించారు కదా. ఎన్ని రోజులు చేశారు? నేను కూడా వచ్చి చూశాను.

శ్రీ లక్ష్మీ దుర్గేష్ ప్రసాద్ కందుల ః అధ్యక్షా, మీరు వచ్చినందుకు కృతజ్ఞతలు. మూడు రోజులు దీక్షను నిర్వహించాను. కాట్రేనికోన, అమలాపురంలో దోషులను పట్టుకున్నారు కాని నేను దీక్ష చేసిన కారణంగా ధవళేశ్వరంలో పట్టుకోలేకపోయారా అనే అనుమానం నాకు కలుగుతోంది.

(సభలో నవ్వులు)

తరువాత, ఈ దోషులను ఎప్పటిలోగా పట్టుకుంటారు? ఎప్పటిలోగా శిక్షిసారనేది ఒక ప్రశ్న.

రెండవది, సాధారణంగా అందరూ చెప్పినట్లుగా.. అంబేద్కర్ మహాశయుడు అందరూ పూజించుకోదగిన మహానుభావుడు. సమాజంలోని ఏ ఒక్క వర్గం, కులము వాళ్లే కాకుండా, అందరూ కూడా అయన పట్ల గౌరవ భావాన్ని ప్రదర్శించవలసిన అవసరం పూర్తిగా ఉందనే విషయంలో ఏ విధమైన అనుమానాలకు తావు లేదు. కాకపోతే, జరుగుతున్న విషయాలపై పోలీసు డిపార్ట్‌మెంట్ వాళ్లు ప్రత్యేకమైన శ్రద్ధ తీసుకొని అక్కడ నివసిస్తున్న ప్రజలలో అవేర్‌నెస్ తీసుకురావాల్సిన అవసరం ఉంది. సాధారణంగా.. విగ్రహాల విధ్వంసం జరిగినప్పుడు ఆ ప్రదేశానికి చాలామంది చూడడానికి వెళ్లడం వల్ల వాళ్ల వేలి ముద్రలు అక్కడ పడటం వల్ల పోలీసు జాగిలాలు కూడా దోషులను గుర్తించలేని పరిస్థితి వస్తోంది. అటువంటి సంఘటనలు జరిగిన వెంటనే వాటి మీద వేరే వారి ఫింగర్ ప్రింట్స్ పడకుండా ఉండేందుకు తగిన జాగ్రత్తలు తీసుకునేందుకు పోలీసు శాఖ ప్రత్యేకమైన అవేర్‌నెస్ క్యాంప్ నిర్వహించినట్లయితే.. దోషులపై సరైన చర్యలు తీసుకోవడానికి అవకాశం ఏర్పడుతుంది కాబట్టి అటువంటి అవేర్‌నెస్‌ను ప్రజలలో కలుగుజేయాలని పోలీసు డిపార్ట్‌మెంట్‌ను కోరుతున్నాను. అంతకన్నా ముఖ్యమైన విషయం.. ఆ పర్టిక్యులర్ ఇన్సిడెంట్ విషయంలో కాని, కొన్ని స్ట్రే ఇన్సిడెంట్స్ జరిగినప్పుడు యాక్షన్ తీసుకోవడం కాకుండా, ఇలాంటి మహానుభావుల, జాతీయనాయకుల విగ్రహాలకు అపచారం జరుగుతున్నప్పుడు ఒక నిరంతర, నిర్విరామ ప్రచార కార్యక్రమాన్ని కాని చైతన్య కార్యక్రమాన్ని కాని నిర్వహించడం ద్వారా అక్కడకు వచ్చే వాళ్లందరిలో కూడా అటువంటి భావాన్ని కలిగించేదానికి కూడా పోలీసు డిపార్ట్‌మెంట్ ప్రయత్నం చేయాలని కోరుతున్నాను. ఇది రాను, రాను ఏమవుతుందంటే... కొంతమందిపై గల కోపంతో ఇటువంటి మహానుభావుల విగ్రహాలకు అపచారం కలుగజేసే పరిస్థితి వస్తుంది. వారికి ఉన్నటువంటి వ్యక్తిగతమైన రాగద్వేషాలను దృష్టిలో పెట్టుకొని ఏకంగా మహానుభావులకే అపచారం కలుగజేసే పరిస్థితి నుండి బయటపడటానికి ఏదైనా హోలిస్టిక్ అప్రోచ్ చేయగలుగుతామా అనే దాని మీద దృష్టి పెట్టాలని తమరి ద్వారా ప్రభుత్వానికి తెలియజేసుకుంటున్నాను.

శ్రీమతి పి. సబిత (మహేశ్వరం ) ః అధ్యక్షా, సాటి మనిషిని మనిషిగా గుర్తించే సమాజం కోసం మానవీయ విలువల కోసం జీవితాంతం కృషి చేసిన భారత రత్నకు అవమానం జరగడం చాలా దురదృష్టకరం. భారతదేశం గర్వించదగిన మేధావిగా, నవ భారత నిర్మాతగా అంబేద్కర్ గారిని అందరమూ గౌరవించాల్సిన అవసరం ఉంది. అటువంటి జాతీయ నాయకుల విగ్రహాలను ధ్వంసం చేయడాన్ని ప్రభుత్వం తరపున తీవ్రంగా ఖండిస్తున్నాను. ప్రభుత్వం దీనిని తీవ్రంగా పరిగణిస్తుంది కూడా.

మిస్టర్ ఛైర్మన్ ః ఇంకా కొంతమందిని అరెస్ట్ చేయలేదని, వాళ్లు ఫ్రీగా మూవ్ అవుతున్నా అరెస్ట్ చేయడం లేదని గౌరవ సభ్యులు అడుగుతున్నారు. తరువాత, దీనిమీద ఏదైనా చట్టాన్ని చేస్తారా? ఈ రెండింటికి సమాధానం తెలియజేయండి. మిగతా విషయాలు తరువాత తెలియజేయండి.

శ్రీమతి పి. సబిత ః అధ్యక్షా, అమలాపురంలో జరిగిన సంఘటన సందర్భంగా దోషులుగా గుర్తించిన 14 మందిలో 11 మందిని ఇప్పటికే అరెస్ట్ చేయడం జరిగింది. మరో ఇద్దరు కోర్టులో లొంగిపోవడం జరిగింది. మిగతా ఒక్కరిని కూడా కచ్చితంగా అరెస్ట్ చేయాలని పోలీసు శాఖ కూడా తీవ్రంగా కృషి చేస్తోంది. అతనిని కూడా త్వరలో అరెస్ట్ చేయడం జరుగుతుంది. విగ్రహాలను ధ్వంసం చేసినవారిపై చాలా కఠినమైన శిక్ష ఉంటుంది. వారిపై నాన్-బెయిలబుల్ సెక్షన్ క్రింద కేసులను బుక్ చేయడం జరిగింది.

ధవళేశ్వరంలో జరిగిన సంఘటన సందర్భంగా గౌరవ సభ్యులు దుర్గేష్ గారు అక్కడ నిరాహారదీక్షకు కూర్చోవడం జరిగింది. దానికి సంబంధించి గౌరవ శాసన మండలి సభ్యులు చెప్పినట్లు.. దాదాపు 95 మంది అనుమానితులను తీసుకువచ్చి ఇంటారాగేట్ చేయడం జరిగింది. సాంకేతిక పరంగా కూడా దానికి సంబంధించి ఎవరైనా ఉన్నారా అనే విషయాన్ని గుర్తించడానికి ప్రయత్నం జరుగుతోంది. దాని మీద సాధ్యమైనంత ఇన్వెస్టిగేట్ చేసి తొందరలో దోషులను పట్టుకోవడమనేది జరుగుతుందని సభకు తెలియజేస్తున్నాను. ఈ నెలా పదిహేను రోజులుగా దాదాపు ఆరు అంబేద్కర్ విగ్రహాలకు అవమానం జరిగింది. భవిష్యత్తులో ఇలాంటి సంఘటనలు జరగకుండా చాలా కఠినమైన నిర్ణయాలు తీసుకోవాలనే ఉద్దేశంతో ప్రభుత్వం తరపున యాక్షన్ తీసుకోవడం జరుగుతోంది.

రెండవది, విగ్రహాలను పరిరక్షించడంలో అక్కడ సమాజంలో ఉన్న ప్రజలకు కూడా బాధ్యత ఉంటుందనే అవేర్‌నెస్‌ను తీసుకువచ్చే ప్రయత్నం పోలీస్ డిపార్ట్‌మెంట్ చేస్తోంది. శాంతి కమిటీలను ఏర్పాటు చేయడం, ఆ కమిటీలలో అక్కడున్న ప్రజలను ఇన్‌వాల్వ్ చేయడం కాని, రె వెన్యూ శాఖ సహకారం, అక్కడున్న గ్రామ స్థాయి అధికారుల సహకారం తీసుకోవడం ద్వారా ఇలాంటి దురదృష్టకర సంఘటనలు జరగకుండా ప్రయత్నాలు జరుగుతున్నాయని తెలియజేస్తున్నాను. దీని మీద చాలా సీరియస్‌గా పని చేయాలనే ఉద్దేశంతో గౌరవ ముఖ్యమంత్రి గారు కూడా ఇటు పోలీస్ శాఖ

అధికారులందరితో మీటింగ్ పెట్టడమే కాకుండా, మంత్రి వర్గ ఉప సంఘాన్ని కూడా ఏర్పాటు చేయడం జరిగింది. దీనిలో రెవెన్యూ, ఆర్ అండ్ బీ, టూరిజమ్, పంచాయతీ రాజ్, మున్సిపల్ శాఖల మంత్రులు సభ్యులుగా ఉన్నారు. ఇకముందు విగ్రహాలను పెట్టడంలో కాని, వాటి పరిరక్షణ విషయంలో కాని సిస్టమ్యాటిక్‌గా విధివిధానాలను రూపొందించాలని కూడా ఈ కమిటీ నిర్ణయం తీసుకోవడం జరిగింది. ఇప్పటికే మంత్రివర్గ ఉపసంఘం ఒకసారి కూర్చొని విధివిధానాలకు సంబంధించి కొన్ని నిర్ణయాలు తీసుకోవడం జరిగింది. ఈ విగ్రహాల పరిరక్షణకు కాని, విగ్రహాల ఏర్పాటు చేయడంలో కాని మార్గదర్శకాలను రూపొందించి క్రిందిస్థాయి అధికారులకు సాధ్యమైనంత తొందరలో డైరెక్షన్ ఇవ్వాలని మంత్రివర్గ ఉపసంఘం నిర్ణయించింది. గౌరవ సభ్యులు చుక్కా రామయ్య గారు మాట్లాడుతూ.. అవసరమైతే చట్టాన్ని తీసుకురావాలని చెప్పారు. దోషులపై కఠినమైన శిక్ష ఉండేటట్లుగా ఇప్పుడున్న చట్టాన్ని ఇంప్లిమెంట్ చేయడానికి ప్రయత్నం జరుగుతుందని గౌరవ సభ్యులకు తెలియజేస్తున్నాను.

మిస్టర్ ఛైర్మన్ ః అక్కడకు నేను వెళ్లినప్పుడు, I talked with the Revenue Officials, RDO Officials and also with the Police Officials. వారు తెలియజేసిన దాని ప్రకారం.. " ఇక్కడ రౌడీ షీటర్లు చాలా ఎక్కువగా ఉన్నారు. విధ్వంసానికి ముందు గాని, తరువాత గాని అన్‌సోషల్ ఎలిమెంట్స్, లా అండ్ ఆర్డర్‌ను బ్రేక్ చేసి విధ్వంసం ఎక్కువ సృష్టిస్తారు కాబట్టి అమలాపురంలో ప్రత్యేక పోలీస్ పార్టీ అవసరం. ప్రత్యేక పోలీసు పార్టీ అమలాపురం పరిసరాల్లో ఉంటే మంచిదనీ, మేము టెలిఫోన్ చేసిన తరువాత రాజమండ్రి నుండి అదనపు పోలీస్ బలగాలు వచ్చే లోపు ఇదంతా జరిగిపోతుంది. ఎందుకంటే .. ఇటువంటి సంఘటనలు తరచుగా జరుగుతున్నాయి. మూమెంట్ క్షణాలలో జరిగిపోతుంది కాబట్టి అమలాపురం పరిసరాల్లో ఒక స్పెషల్ టీంను పెడితే బాగుంటుందని". దాని గురించి వారు నాకు రిప్రజెంట్ కూడా చేశారు. Anti-social elements are taking undue advantage of the situation before and after.

శ్రీమతి పి. సబిత ః అధ్యక్షా, ఈ సమాచారం కూడా వచ్చింది. ఒక అడిషనల్ డీ.జీ గారు అక్కడకు వెళ్లి మూడు, నాలుగు రోజులు ఉన్నారు. ఒక్క తూర్పు గోదావరి జిల్లాలోనే 1530 అంబేద్కర్ విగ్రహాలుంటే అమలాపురంలోనే 850 అంబేద్కర్ విగ్రహాలున్నాయి. దీనికి సంబంధించి ఒక స్పెషల్ పోలీస్ టీంను అక్కడ తప్పకుండా ఏర్పాటు చేయడం జరుగుతుందని తెలియజేస్తున్నాను.

శ్రీ ఎం.వి.ఎస్. శర్మ ( శ్రీకాకుళం, విజయనగరం, విశాఖపట్టణం ) ః అధ్యక్షా, మొత్తం రాష్ట్రంలో గడచిన రెండు నెలల్లో ఎన్ని చోట్ల అంబేద్కర్ విగ్రహాల మీద ఈ రకమైన విధ్వంసం జరిగింది? రెండవది, గాంధీ గారి విగ్రహాల ధ్వంసం కూడా జరిగిందని పత్రికలలో వార్తలు రావడం జరిగింది. నిందితులను ఎన్ని

చోట్ల, ఎంతమందిని అరెస్ట్ చేశారు? ఎస్సీ, ఎస్టీ అత్యాచారాల నిరోధిక చట్టం క్రింద వీరిని అరెస్ట్ చేశారా? లేక వేరే చట్టాల క్రింద అరెస్ట్ చేశారా? తెలియజేయవలసిందిగా కోరుతున్నాను.

శ్రీ బి. మోహన్ రెడ్డి ( మెదక్, నిజామాబాద్, ఆదిలాబాద్, కరీంనగర్ ) : అధ్యక్షా, జాతీయ నేతల విగ్రహాలను పరిరక్షించుకోవడంలో ప్రభుత్వం విఫలమైందా? కుట్ర జరగడానికి కారణం ఏమిటి? ఏమైనా రాజకీయ కుట్ర దీనిలో ఉందా? 11 మంది దొరికారాని మంత్రి గారు చెబుతున్నారు. వారు ఏమి సమాచారం ఇచ్చారు? ఆ రోజులలో జాతీయ నాయకుల విగ్రహాల చుట్టూ కంచె వేసి కాపాడినట్లు మేము విన్నాం. ఇది వాస్తవమా? కాదా? కంచె వేసి ఎన్ని రోజులు జాతీయ నాయకుల విగ్రహాలను కాపాడగలుగుతాం? శాంతి కమీటీల ద్వారా, చట్టాలలో మార్పులు తీసుకువచ్చినంత మాత్రాన మనం విగ్రహాలను కాపాడలేం. ప్రజలలో అవగాహన కల్పించాల్సిన అవసరం ఉంది కాబట్టి దీనికి సంబంధించి తీసుకున్న చర్యలు ఏమిటని మీ ద్వారా మంత్రి గారిని అడుగుతున్నాను.

శ్రీ బోడకుంటి వెంకటేశ్వర్లు ( అసెంబ్లీ ) : అధ్యక్షా, వరంగల్ జిల్లా పాలకుర్తి మండలం దర్దేపల్లిలో కూడా అంబేద్కర్ విగ్రహాన్ని విధ్వంసం చేశారు. దానిపైన ఏమైనా చర్యలు తీసుకున్నారా? లేదా? అసలు ఎందుకిలా జరుగుతోంది? ఒకటి కాదు రెండు కాదు ఈరోజు వందలాది అంబేద్కర్ విగ్రహాలను కక్షకట్టినట్లు ధ్వంసం చేయడం వెనుక ఏమి కుట్ర దాగున్నది? దానిని ఈ ప్రభుత్వం ఎందుకు బయటకు తీయడం లేదు? ఒక్కొక్కరు ఈరోజు నిరాహార దీక్ష చేస్తామంటారు, మరల చప్పుడు చేయకుండా కూర్చుంటారు. జాతీయ నాయకుల విగ్రహాలకు ఇలాంటి అవమానాలు జరగడమనేది చాలా దురదృష్టకరం. దీనికి ప్రభుత్వం బాధ్యత వహించి తగు చర్యలను తీసుకోవాల్సిందిగా మేము డిమాండ్ చేస్తున్నాం.

శ్రీ నారదాసు లక్ష్మణరావు ( మెదక్, నిజామాబాద్, ఆదిలాబాద్, కరీంనగర్ ) : అధ్యక్షా, కులాల పునాదుల మీద ఏ సమాజాన్ని నిర్మాణం చేయలేమని డా. బాబా సాహేబ్ అంబేద్కర్ పేర్కొన్నారు. కాని, ఆంధ్రా ఏరియాలోని అమలాపురంలో కుల సంఘర్షణలో భాగంగా, కులాధిపత్యంలో భాగంగా జాతీయ నాయకుల విగ్రహాలను కూల్చి వేస్తున్నారు. ఒకవైపు అసెంబ్లీ ఆవరణలో అంబేద్కర్ విగ్రహాన్ని పెట్టాలని టీ.ఆర్.ఎస్ పార్టీ డిమాండ్ చేస్తుంటే, మరొకవైపు అక్కడ విగ్రహాలను కూల్చి వేయడమన్నది చాలా దారుణం. అంబేద్కర్ గారిని ఒక కులానికి అంటగట్టడమనేది చాలా దుర్మార్గం. ఆయన అన్ని వర్గాలకు ఆరాధ్యుడు. ఆయన కులాల భావన ఉన్న వ్యక్తి కాదు. మొత్తం భారత జాతి గర్వించదగ్గ ముద్దు బిడ్డ. ఆయన విగ్రహాలను కూల్చడమనేది చాలా దారుణమనీ, ఆ విగ్రహాలను పరిరక్షి ంచాలని కోరుతున్నాను.

శ్రీ కె.ఎస్. లక్ష్మణరావు ( కృష్ణా, గుంటూరు ) ః అధ్యక్షా, అమలాపురంలో కాని, ధవళేశ్వరంలో కాని విగ్రహాలను కూల్చివేసిన ప్రదేశాలలో కాంస్య విగ్రహాలను ఏర్పాటు చేసే ప్రతిపాదన ప్రభుత్వానికి ఉందా? ఉంటే తెలియజేయవలసిందిగా మీ ద్వారా మంత్రి గారిని అడుగుతున్నాను.

10.20am

MR. CHAIRMAN: As you have raised this question, I have allowed you to put two supplementaries. Don't take so much of time for this. ఇంకా చాలా ప్రశ్నలు ఉన్నాయి మరియు గవర్నరుగారి అడ్రస్‌కు రిప్లైకూడా ఉంది. చుక్కా రామయ్యగారు అడిగినందుకు stringent action తీసుకుంటామంటున్నారు, అవసరమైతే చట్టం కూడా సవరిస్తామంటున్నారు. అంతకంటే ఏంకావాలి. అంబేద్కర్‌గారు గొప్ప వ్యక్తి. Lakshman Rao Garu, I totally agree with you. But, time is very precious for us. My anxiety is to save the precious time of the House.

(శ్రీ జూపూడి ప్రభాకర రావుగారిని ఉద్దేశించి) మీరు ఎందుకు నిలబడుతున్నారు? ఇంతకు ముందు ఈ వైపునుండి సప్లిమెంటరీస్ ఉన్నాయా అని అడిగాను, అప్పుడు ఎవరూ నిలబడలేదు. ప్రశ్న ప్రారంభమై 15 నిమిషాలు అవుతున్నది. Now you are coming with a supplementary. Anyhow, please go ahead.

శ్రీ జూపూడి ప్రభకర రావు ( నామినేటెడ్ ) ః అధ్యక్షా, నేను అమలాపురం వెళ్లినప్పుడు నన్ను అరెస్టు చేసి రెండు కాళ్లు, రెండు చేతులు కట్టి ఈడ్చుకెళ్లి కారులో పడేయడం జరిగింది, ఇది చాలా బాధాకరమైనటువంటి సంఘటన, భారత రాజ్యాంగం వ్రాసినటువంటి డా. బాబా సాహెబ్ అంబేద్కర్ గారి విగ్రహాల మీద, కేవలం మనం స్వాతంత్ర్య దినోత్సవం జరుపుకున్నటువంటి జనవరి 26 మరుసటి రోజే ధ్వంసం చేయడమనేది జరిగింది. ఇది చాలా దారుణం. కొంతమంది ఆకతాయిలు త్రాగి స్కూటర్ మీద వెళ్తుంటే అంబేద్కర్ విగ్రహం అడ్డు వచ్చింది కాబట్టి, ఎవరు అడ్డువస్తే వారిని కూల్చేయాలనే ఉద్దేశంతో అంబేద్కర్ విగ్రహాన్ని ద్వంసం చేశారన్నట్టు పోలీసులు ఇచ్చిన సమాచారాన్ని బట్టి తెలుస్తుంది. కాని, అది వాస్తవం కాదు, దాని తరువాత జరిగినటువంటి సంఘటనలను పరిశీలిస్తే, అది చాలా కాన్స్పిరేషన్‌గా జరిగినట్టు కనిపిస్తుంది. పట్టుకున్నటువంటి దోషుల లిస్టు ప్రభుత్వం ఎందుకు బయటపెట్టడం లేదు, నాకున్నటువంటి ఇన్‌ఫార్మల్ ఇన్ఫర్‌మేషన్ ప్రకారం చాలా మందిని పట్టుకున్నట్టు తెలిసింది. ఎవరినైతే పట్టుకున్నారో వారిలో అమాయకులను కాకుండా, అక్కడ మామూలుగా జరుగుతున్న ఘర్షణలవంటి విధానంలో కాకుండా రాజకీయాలకతీతంగా నిజమైన దోషుల లిస్టు బయటపెట్టండి, ఈ దేశానికి, రాష్ట్రానికి బుద్ధి వచ్చే విధంగా రెండవసారి ఇటువంటి సంఘటనలు జరగకుండా, ఒకవేళ జరిగితే చాలా సీరియస్ యాక్షన్ ఉంటుందని చెప్పే విధంగా ఉండాలని మీ ద్వారా మంత్రి గారిని కోరుతున్నాను.

మిస్టర్ ఛైర్మన్ ః హోం మంత్రి గారూ, మాట్లాడండి.

శ్రీమతి సబిత ః అధ్యక్షా, జనవరి 2012 వరకు 22 విగ్రహాలు డ్యామేజి అవడం జరిగింది, దానిలో అంబేద్కర్‌వి ఆరు విగ్రహాలు, మిగతావి వేరే విగ్రహాలు ఉన్నవి. గౌరవ సభ్యులు అడిగినట్టు విగ్రహాలకి ఫెన్సింగ్ లాంటివి ఏమీ ఏర్పాటు చేయలేదు. అమలాపురంలో జరిగినటువంటి సంఘటనలో ఎలాంటి రాజకీయ కోణం లేదు. ఇన్వెస్టిగేషన్‌లో తేలింది ఏంటంటే వారు నిజంగా మధ్యం సేవించి, మత్తులో చేసినటువంటి సంఘటనలని తేలింది. అమలాపురంలో అరెస్టు అయినటువంటి వారి లిష్టు ఈ విధంగా ఉంది ః వాకపల్లి దుర్గాబాబు, కంచిపల్లి అంజిబాబు, మండూరి అనిల్, గుర్రం గంగాధర్ (అలియాస్ బాబ్జి ) , ఇందుగుల ఆనంద్ కుమార్, తాటికాయల శేఖర్, శేషు సుధీర్, గందం పళ్లంరాజు, సత్య శ్రీనివాస్, బాలిశెట్టి రేణుకా ప్రసాద్, దాసం విష్ణు, విష్ణు కాసు, కురుసాల చిన్న అదే విధంగా ఇద్దరు కోర్టులో లొంగిపోయారు. వారి వివరాలు ః పినిషెట్టి రాజు, పిండి గణేష్ వీరందరు కూడా రాజమండ్రి సెంట్రల్ జైలులో ఉన్నారు. ఇంకొక్కరు పోలిశెట్టి నాయుడు అరెస్టు కావలసి ఉంది, అతని గురించి పోలీసు యంత్రాంగం ప్రయత్నం చేస్తుంది, త్వరలోనే అతన్ని కూడా అరెస్టు చేయడం జరుగుతుందని మీ ద్వారా గౌరవసభ్యులకు తెలియజేయడం జరుగుతున్నది. గౌరవ సభ్యులు ఏ ఏ సెక్షన్ల క్రింద అని కూడా అడగడం జరిగింది. ఆయా సంఘటనలను బట్టి, ఒక్కొక్క కేసుకి, ఒక్కొక్క సెక్షన్ క్రింద కేసులు పెట్టడం జరిగింది. అన్నీ కూడా నాన్ బెయిలెబుల్ సెక్షన్సే ఉన్నాయి. దీంట్లో IPC 295, 153A మరియు సెక్షన్ 3 ఆఫ్ పిడిపిపి యాక్టు క్రింద కూడా పెట్టడం జరిగింది. మీరు ఆదేశించిన విధంగా అమలాపురంలో ప్రత్యేకంగా ఒక టీమ్‌ని ఏర్పాటు చేసి విగ్రహాల పరిరక్షణకు చర్యలు తీసుకుంటాం.

శ్రీ యం.వి.యస్. శర్మ ః అధ్యక్షా, ఎస్సీ, ఎస్టీ అత్యాచారాల చట్టం దానికి వర్తిస్తుందా? లేదా? క్లారిఫికేషన్ అడిగాను.

శ్రీ చుక్కా రామయ్య ః పాలకుర్తి మండలంలోని దళితపల్లిలో ఇలాంటి సంఘటన ఒకటి జరిగింది, ఈ సంఘటన మీ దృష్టికి వచ్చిందా? రాలేదా?

శ్రీ బి. వెంకటేశ్వర్లు ః అధ్యక్షా, నేను కూడా చుక్కా రామయ్య గారు అడిగిందే అడిగాను.

శ్రీ బి. మోహన్ రెడ్డి ః అధ్యక్షా, విగ్రహాలకు ముళ్లకంచే వేయలేదని మంత్రిగారు చెప్పారు, జనవరి 27, 28 తరువాత చూస్తే హైదరాబాదు నడిబొడ్డులో గల అబిడ్స్‌లోని నెహ్రూ విగ్రహానికి చుట్టూరా ముళ్లకంచె పెట్టింది వాస్తవం అవునా? కాదా? అని మీ ద్వారా మంత్రిగారిని అడుగుతున్నాను.

శ్రీమతి పి. సబిత ః వరంగల్‌లో కూడా రెండు విగ్రహాలు కొంత డ్యామేజ్ అయినట్టు సమాచారం ఉంది, వాటి మీద కూడా కేసు రిజిష్టర్ చేయడం జరిగింది, చర్యలు కూడా తీసుకోవడం జరుగుతుంది.

గౌరవ సభ్యులు మెహన్‌రెడ్డి గారు చెప్పినట్టు హైదరాబాద్‌లో కొన్ని ముఖ్యమైనటువంటి ప్లేసెస్‌లో పెట్టడం జరిగింది. ఇంకా ఎక్కడైనా ఆలాంటి ముళ్లకంచె ఏర్పాటు చేసుంటే వెరిఫై చేయడం జరుగుతుంది.

శ్రీ యం.వి.యస్. శర్మ ః అధ్యక్షా, ఎస్సీ, ఎస్టీ అత్యాచారాల నిరోధక చట్టం దానికి వర్తిస్తుందా? లేదా? చెప్పమనండి. ఇంకా ఏమీ అడగను.

శ్రీమతి పి. సబిత ః అధ్యక్షా, విగ్రహాల్ని ధ్వంసం చేయడమనేది, సాధారణంగా పబ్లిక్ ప్రాపర్టీ క్రింద చూస్తాము, కాబట్టి, పబ్లిక్ ప్రాపర్టీస్ యాక్టు క్రిందనే కేసు రిజిష్టర్ చేయడం జరుగుతుంది.

MR. CHAIRMAN: I am going to the next question. Question No.4. Sri Kanukula Janardhan Reddy Garu please put your question.

**అరుదైన జాతులకు చెందిన జంతువుల మృతి**

ప్రశ్న నెం.5868 (14)

సర్వ శ్రీ కనుకుల జనార్ధన్ రెడ్డి, మహమ్మద్ జానీ, కందుల లక్ష్మీదుర్గేశ్ ప్రసాద్, ఎం.ఎల్.సి.లు

గౌరవనీయులైన అటవీ, పర్యావరణ, శాస్త్ర, సాంకేతిక విజ్ఞాన శాఖ మంత్రిగారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా:

అ) రాష్ట్రంలో వివిధ జంతు ప్రదర్శనశాలల్లోని అనేక అరుదైన జాతుల జంతువులు జబ్బు చేసి, మరణిస్తున్న విషయం వాస్తవమేనా;

ఆ) పశువైద్యులు ఈ జంతువులకు మెరుగైన చికిత్సను, తగిన ఆహారాన్ని అందించకుండా అవినీతి కార్యకలాపాలకు పాల్పడుతున్న విషయం కూడా వాస్తవమేనా;

ఇ) అయితే, ఈ విషయంలో తీసుకున్న చర్య ఏమిటి?

గౌరవనీయులైన అటవీ, పర్యావరణం, శాస్త్ర, సాంకేతిక విజ్ఞాన శాఖ మంత్రి (శ్రీ శత్రుచర్ల విజయరామ రాజు)

అ) లేదండీ.

ఆ) లేదండీ.

ఇ ) ఈ ప్రశ్న ఉత్పన్నం కాదు.

శ్రీ కనుకుల జనార్ధన్ రెడ్డి ( నామినేటెడ్ ) ః అధ్యక్షా, సరియైన వైద్యం అందక ఒక ఎలుగుబంటి, ఒక పులి చనిపోయిన మాట వాస్తవం కాదా?

10.30a.m.

అదే గాకుండా ఈ జంతువులకు సరైన ఆహారం ఇవ్వడం లేదు. సరైన ఆహారం ఇస్తే వాటికి ఎంత క్వాంటిటీలో ఇస్తున్నారో తెలియపరచాలి. గత సంవత్సరం 2011, మే నెలలో నెహ్రూ జూలాజికల్ పార్కులోకి ఊర కుక్కలు జొరబడి కనీసం 8 జింకలను తినేసిన మాట వాస్తవం కాదా? అదే రోజున మరొక రకమైన జింకను మృత్యువాత పడేసిన మాట వాస్తవం కాదా? ఈ పార్కుకు చాలా పెద్దగా, మంచిగా గేటు ఏర్పాటు చేశారు. పార్కును సందర్శనకు వచ్చే వాళ్ల నుంచి ఫీజు బాగానే వసూలు చేస్తున్నారు గానీ సెక్యూరిటీ సరిగా లేని మాట వాస్తవం కాదా? కొన్ని సంవత్సరాల క్రితం ఇదే జూలాజికల్ పార్కులో సాకీ అనే పులిని చంపి తోలు తీసుకెళ్లి దాన్ని అక్కడే వదలేసిన విషయం వాస్తవం కాదా? దాని మీద ఎంక్వైరీ వేసి వాస్తవాలను బయటపెట్టలేదు ప్రభుత్వం . అది వాస్తవం కాదా? నెహ్రూ జూలాజికల్ పార్కులోనికి జంతువులకు సంబంధించిన ఆహారం మరియు వైద్యానికి ఎంత ఖర్చు పెడుతున్నారు? ఏవిధంగా ఖర్చు పెడుతున్నారో చెప్పాలని కోరుతున్నాను. రూ.65 లక్షలు ఖర్చుపెట్టి హాంకాంగ్-బ్యాంకాక్ నుంచి జీబ్రాలు తీసుకొస్తామని చెప్పారు, అవి ఏమయ్యాయని అడుగుతున్నాను.

(ఈ సందర్భంగా శ్రీ కనుకుల జనార్ధన్‌రెడ్డి తన దగ్గర వున్న మెటీరియల్‌లో సమాచారం కోసం వెతుకు తున్నారు.)

మిస్టర్ ఛైర్మన్ః జనార్ధన్‌రెడ్డిగారూ, సభా సమయం వృధా గాకుండా మీరు రాసుకుని వస్తే బాగుంటుంది.

శ్రీకనుకుల జనార్ధన్‌రెడ్డిః అధ్యక్షా, క్వశ్చన్స్ వేయకపోతే ప్రజల నుంచి బాధ, క్వశ్చన్స్ వేస్తే స్క్రుటినీ బాధ, లాటరీ రాకపోతే అదో బాధ, ఇక్కడికి వస్తే పోపులో కరివేపాకు లాగా తీసేస్తున్నారు. నేను మొత్తం ప్రూఫ్‌తో వచ్చాను. అన్నీ రాసుకుని ఎక్కడ వస్తాం సార్? మేము చెబుతున్నది వాస్తవమా కాదా? మీకందరికీ తెలుసు, కరీంనగర్‌కు చెందిన రిటైర్డ్ ఆర్టీసీ అఫీషియల్ జూ సందర్శనకు వస్తే అక్కడ లోపల నడిచే రైలు డ్రైవర్ నిర్లక్ష్యం వల్ల యాక్సిడెంట్‌కు గురయ్యాడు, చనిపోలేదు కానీ కాళ్లు, చేతులు పోగొట్టుకున్నాడు. ఇవన్నీ జరుగుతున్నాయి. అధ్యక్షా, జూ వెనకాల వున్న మీరాలం ట్యాంకు ప్రహరీ గోడనుంచి మనుష్యులే కాదు, ఏదైనా లోపలకు దిగవచ్చు. అక్కడ సెక్యూరిటీ సరిగా లేదు, కంచె లేదు. ఎన్నో లక్షల, కోట్ల రూపాయలు ఖర్చు పెడుతున్నారు గానీ రక్షణ కల్పించలేకపోతున్నారు. దేవుడి దగ్గరకు పోతే దేవుడు రక్షించమంటున్నాడు, హాస్పిటల్స్‌కు పోతే పిల్లలు రక్షించమని కోరుతు న్నారు. మరి జూ కు పోతే ఆ మూగ జంతువులు ఎవరిని రక్షించమని కోరతాయి? సభలో ఈ విషయా లన్నీ మాట్లాడకుంటే ఎలా?

శ్రీ శత్రుచర్ల విజయరామరాజుః అధ్యక్షా, గౌరవ సభ్యులు జనార్ధన్‌రెడ్డి గారికి మామీద కోపం ఎందుకో తెలియదు.

శ్రీ కనుకుల జనార్ధన్‌రెడ్డిః అధ్యక్షా, మంత్రిగారంటే నాకు చాలా గౌరవం, అటు పార్లమెంటులో గానీ, ఇక్కడ గానీ వారికి చాలా సర్వీసు వుంది. వారంటే నాకు అభిమానం కూడా.

శ్రీ శత్రుచర్ల విజయరామరాజు ( పాతపట్నం ) ః అధ్యక్షా, జనార్ధన్‌రెడ్డిగారు ప్రశాంతంగా వుంటే వారు అడిగిన ప్రశ్నలన్నింటికీ సమాధానం చెబుతాను. వారు మొదట ఎలుగుబంటి, చిరుతపులి గురించి చెప్పారు. అసలు అవి జూలో వున్నవి కావు, బయటి నుంచి వచ్చాయి, వాటిని జూ సిబ్బంది పట్టు కుని ఫారెస్టు డిపార్టుమెంటు వారికి అప్పగించారు. ఇటీవల కాలంలో జూ లో చిరుతపులి గానీ, ఎలుగు బంటి గానీ చనిపోలేదు. సాకీ గురించి వారు మాట్లాడారు. సాకీ సంఘటన చాలా కాలం క్రింద జరి గింది, అప్పుడు నేను పార్లమెంటులో ఉన్నాను. ఆ సాకీ చనిపోయిన తర్వాత, మన ప్రభుత్వం వచ్చిన వెంటనే ఇక్కడ ప్రొటెక్షన్ చాలా గట్టిగా ఏర్పాటు చేయడం జరిగింది. ఎప్పుడైనా సరే జనార్ధన్‌రెడ్డి గారు

జూ లోకి intrude అవడానికి ప్రయత్నం చేస్తే ఖచ్చితంగా జూ సిబ్బంది వారిని పట్టుకుంటారు, ఒకసారి ప్రయతించి చూడండి.

(సభలో నవ్వులు)

జీబ్రాలు రాలేదన్నారు. ఆల్‌రెడీ వాటిని బుక్ చేశాం సార్. అయితే quarantine కు సంబంధించిన ఫార్మాలిటీస్ రాలేదు, మార్గ మధ్యంలో వున్నాయి. మన దేశానికి నేరుగా వాటిని తీసుకురాలేం, ఫార్మాలిటీస్ పూర్తి చేసి త్వరలో జీబ్రాలు తీసుకొస్తాం . అవి వచ్చిన తర్వాత ప్రారంభోత్సవ సమయంలో జనార్ధన్ రెడ్డి గారిని కూడా తీసుకెళ్తాం .

మీరాలం ట్యాంకు – జూ కు మధ్య కంచె ఏర్పాటు చేయడం జరిగింది. పూర్తిగా ప్రొటెక్షన్ వుంది, అటువైపు వాళ్లు ఇటువైపు రాలేరు. అక్కడ ప్రొటెక్షన్ బాగా స్ట్రెంగ్తెన్ చేశాం . సాకీ లాంటి సంఘటనలు ఇటీవల కాలంలో జరగలేదు. జూ లో వున్న జంతువుల ఆరోగ్యం గురించి అడిగారు, it is our utmost responsibility. నిరంతరం అక్కడ వుండే వెటర్నరీ వైద్యుల పర్యవేక్షణలో వాటికి ఆహారం ఇవ్వడం జరుగుతోంది . జంతువులు గర్భిణీలైనప్పుడు వాటికి స్పెషల్ ట్రీట్‌మెంటు ఇస్తూ అవసరమైన విటమిన్లు కూడా ఇవ్వడం జరుగుతోంది. Contagious diseases రాకుండా కెమికల్స్ స్ప్రే చేస్తున్నాం . కావాలంటే we will constitute a committee over this issue.

శ్రీ కనుకుల జనార్ధన్‌రెడ్డిః కమిటీ వేస్తామని మంత్రిగారు చెప్పారు, చాలా సంతోషం . జంతువులకు ఇచ్చే ఆహారం విషయంలో క్వాలిటీ, క్వాంటిటీ అంతా కూడా అబద్ధమని అక్కడ వున్న సిబ్బంది చెబుతున్నారు. ఒక కమిటీ వేసి వాస్తవాలను వెల్లడి చేయాలి. పెద్ద ఎత్తున ప్రొటెక్షన్ ఉందని అంటున్నారు కదా, ఇప్పటికిప్పుడు కమిటీ వేసి అక్కడికి వెళ్లి చూడండి, వాస్తవాలు తెలుస్తాయి. చుట్టుప్రక్కల కంపె నీలు వచ్చాయి. వెనక చెరువు, ముందు రోడ్డు, తర్వాత గేటు. అక్కడ పని చేసే వాళ్లను పర్మనెంటు చేయలేదు. తిరుపతి యానిమల్ కేర్ యూనిట్‌లో చాలా మంది వుంటారు. వారిని పర్మనెంటు చేస్తారా? ఇక్కడ వీరిని కాంట్రాక్ట్ బేసిస్ మీద కొనసాగిస్తారా లేక పర్మనెంట్ చేస్తారా? చెప్పాలని కోరుతున్నాను.

శ్రీ కందుల లక్ష్మీ దుర్గేశ్ ప్రసాద్ః అధ్యక్షా, ఈ యానిమల్స్‌కు పెట్టవలసిన ఆహారాన్ని కొంత మంది సోషల్ యానిమల్స్ మేసేస్తున్నారన్నది కమిటీ ద్వారా తేల్చాలి. ఈ విషయంలో జంతు సంరక్షణ సంఘాల వారు తీవ్రమైన నిరసన తెలియజేసిన మాట వాస్తవమా? చనిపోయిన జంతువుల పోస్ట్‌మార్టం రిపోర్టులను ఇస్తారా?

جناب ابراہیم بن عبداللہ مسقطی (Sri Ibrahim Bin Abdullah Masquati): ایک منٹ چیرمین صاحب! ہمارا دودھ گھر اتنا اچھا ہے کہ ہم وہاں اچھے جانوروں کو لا رہے ہیں۔ پرسوں بھی میں نے اخبار میں پڑھا کہ زوو والے چیتا کہ جوڑوں کو لے کر آئے۔ مگر افسوس کی بات یہ ہے کہ میں منسٹر صاحب کے علم میں یہ بات لانا چاہتا ہوں کہ وہاں پر مردہ گایوں اور بھینسوں کو جو بیماریوں سے مر جاتے ہیں، جن کا علاج نہیں ہوتا، ان کے گوشت کو وہاں زو میں لے جا کر شیروں کو کھلا رہے ہیں، جس کی وجہ سے وہاں کے جانوروں کو نقصان ہوسکتا ہے۔ آج ہماری قوم کے پاس قیمتی جانور ہیں۔ آپ اس معاملہ کو verify کیجئے جو غذا آپ جانوروں کو دے رہے ہیں، اس کو verify کیجئے۔ اگر میری بات غلط ہو تو میں resign کرنے کے لئے تیار ہوں، ورنہ منسٹر صاحب کو resign دے دینا چاہئے، کیونکہ جو چیز وہاں ہو رہی ہے، اس سے قوم کا نقصان ہے، وہ کسی کی جاگیر نہیں ہے۔ ہم بہترین سے بہترین پیسہ خرچ کر رہے ہیں، اس کے باوجود بھی مردار چیز لے جا کر جانوروں کو کھلا رہے ہیں، یہ کون سا انصاف ہے صاحب؟

శ్రీ శత్రుచర్ల విజయరామరాజుః అధ్యక్షా, గౌరవ సభ్యులు దుర్గేశ్ గారు మాట్లాడుతూ,జంతువులకు ఆహారాన్ని సరిగా ఇవ్వడం లేదనే విషయాన్ని ప్రస్తావించారు. వాటికి కావలసిన ఆహారాన్ని టెండర్స్ ద్వారా ప్రొక్యూర్ చేస్తున్నాం . వాటికి ఆహారం పెట్టేటప్పుడు క్యూరేటర్ ఉంటారు, వెటర్నరీ డాక్టర్ వుంటారు. వాటికి నిర్ధేశించిన ఆహారాన్ని నిర్దేశించిన పరిమాణంలో ఇవ్వడం జరుగుతోంది. అలాగే డెయిరీ నుంచి మిల్క్, దాణా తీసుకరావడం జరుగుతోంది. పాములకు కప్పలు, మొసళ్లకు చేపలు తీసుకొచ్చి వేయడం జరుగుతోంది. ఇవన్నీ కూడా సక్రమంగా జరుగుతూనే వున్నాయి. ఏమైనా ఆహార లోపం వుంటే జంతువులను చూస్తే తెలుస్తుంది. జూలో జంతువులు ఎంత పుష్టిగా వున్నాయో వెళ్లి చూడండి.

10.40am

గౌరవ సభ్యులు పోస్ట్‌మార్టమ్ గురించి అడిగారు. సార్, ఏ జంతువైనా సహజంగా మరణించినా సరే, దానికి పోస్ట్‌మార్టమ్ చేయడం జరుగుతుంది.

جناب ستروچرلا وجئے راماراجو (Sri Satrucharla Vijayaramaraju): میں مسقطی صاحب کو اسی وقت سے جانتا ہوں جب کہ وہ مجلس میں تھے۔ میں بھی اس وقت MLA تھا۔ آپ جو بول رہے ہیں کہ مرے ہوئے جانوروں کا گوشت کھلاتے ہیں، یہ صحیح نہیں ہے، پھر بھی میں اس معاملہ میں inquiry کروں گا۔

جناب ابراہیم بن عبداللہ مسقطی (Sri Ibrahim Bin Abdullah Masquati): صاحب! آپ یہ کہہ رہے ہیں کہ وہ اچھا گوشت ہے، جبکہ جانوروں کے ڈاکٹر بھی نہیں پہچان سکتے کہ وہ گوشت زندے کا ہے یا مردہ کا ہے۔ میں اس لئے دعوے سے کہہ رہا ہوں کہ مرے ہوئے بھینسوں کا گوشت ان کے گتے دار لے کر جاتے ہیں۔

جناب ستروچرلا وجئے راماراجو (Sri Satrucharla Vijayaramaraju): جانوروں کو ایسا گوشت دینے سے ہمارے زو کے جانور بھی مر جائیں گے۔ جب وہ نہیں مرے ہیں، تو آپ کی بات صحیح نہیں ہو سکتی۔ اگر آپ کی بات صحیح ہو تو میں وہ ٹینڈر cancel کر دوں گا۔

శ్రీ కనుకుల జనార్ధన రెడ్డి ః అధ్యక్షా .....

MR. CHAIRMAN: (addressing Sri Kanukula Janardhan Reddy) I am not allowing. You come with a motion, I will allow half an hour discussion…..You tell your leader…It is very difficult to conduct the House in this way…..You come with a letter, so that I will allow it for half-an-hour discussion….. Why don't you come with a letter?....That is how, the House is running.

శ్రీ కనుకుల జనార్ధన రెడ్డి ః అధ్యక్షా, తమరు కోపిస్తే ఎలా? ఒక కమిటీని వేసి జూ పార్కును చూపించమనండి సార్. వారికీ తెలుస్తుంది, మాకు కూడా తెలుస్తుంది. వాస్తవాలు చాలా దారుణంగా ఉన్నాయి సార్. మా టర్మ్‌లోనైనా తీసుకువెళ్లి చూపిస్తే బాగుంటుంది.

శ్రీ శత్రుచర్ల విజయరామరాజు ః సార్, ఇంతకుముందు సభ్యులు చెప్పిన నీలుగాయి జింకలు సుమారు 3,4 సంవత్సరాల క్రితం జబ్బుచేసి చనిపోయాయి. బక్రీద్ సందర్భంలో చాలా మేకలు, గొర్రెలు వస్తాయి. వాటితోపాటు కొన్ని జబ్బులు కూడా వ్యాపిస్తాయి. ఆ అఫెక్ట్ వల్ల అవి చనిపోవడం జరిగింది.

శ్రీ కపిలవాయి దిలీప్‌కుమార్ ( వరంగల్, ఖమ్మం, నల్గొండ ) ః అధ్యక్షా, గతంలో ఇదే సభలో మంత్రిగారు బొటానికల్ గార్డెన్స్ గురించి ప్రశ్న వేసినప్పుడు ఒక కమిటీని వేసి తీసుకువెళ్లి చూపిస్తామని మంత్రిగారు వాగ్దానం చేయడం జరిగింది. ఇంతవరకూ అది జరగలేదు సార్.

శ్రీ శత్రుచర్ల విజయరామరాజుః బొటానికల్ గార్డెన్స్‌కు సంబంధించిన మొత్తం టెండర్లే రద్దు అయింది సార్. అందుకని తీసుకువెళ్లలేదు.

MR. CHAIRMAN: **LCQ No. 6051 (16) – POWER TARIFF OF MINERAL WATER PLANTS -** is postponed at the request of the Member.

**అల్పసంఖ్యాక వర్గాల వారికి శ్మశాన వాటికలు**

ప్రశ్న నెం. 6017 (17)

శ్రీ నారదాసు లక్ష్మణ్ రావు, ఎం .ఎల్.సి.

గౌరవనీయులైన మైనారిటీ సంక్షేమ శాఖ మంత్రిగారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియచేస్తారాః

అ) రాష్ట్రంలోని వివిధ పట్టణాలలో నివసిస్తున్న ముస్లిం మైనారిటీలు, క్రిస్టియన్ మైనారిటీలు స్మశానవాటికల కొరత వల్ల ఇబ్బందులను ఎదుర్కొంటున్నారన్న విషయం వాస్తవమేనా;

ఆ) సదరు ప్రయోజనాల కోసం ప్రయివేటు భూములను కొనుగోలు చేసే ప్రతిపాదన ఏదైనా ఉన్నదా;

ఇ) అయితే, ఇందు నిమిత్తం కేటాయించిన బడ్జెటు ఎంత?

**గౌరవనీయులైన మైనారిటీల సంక్షేమ శాఖామంత్రి : శ్రీ సయ్యద్ మహ్మద్ అహ్మదుల్లా**

అ)అవునండీ.

ఆ) అవునండీ, అవసరమైనపుడు ప్రైవేటు భూములను కొనుగోలు చేయడం కోసం భూపరిపాలన ప్రధాన కమీషనరుకు ప్రతిపాదనలు పంపమని 25-10-2008 తేది గల రెవెన్యూ (అసైన్‌మెంట్.1) శాఖ, జి.ఓ.ఎమ్ఎస్.నెం. 1235లో జిల్లా కలెక్టర్లందరికీ ప్రభుత్వం, ఉత్తరువులు జారీ చేసింది. ప్రతిపాదనలు ఇంకా అందవలసి ఉంది. అయితే, క్రైస్తవ ఆర్థిక సహాయ సంస్థ నుండి ఒక ప్రతిపాదన ఉన్నది.

సి) క్రైస్తవ స్మశానవాటికలకు భూమిని కొనుగోలు చేయడం కోసం క్రైస్తవ మైనారిటీల ఆర్థిక సహాయ సంస్థకు 2010-11 ఆర్థిక సంవత్సరంలో ప్రభుత్వం రూ.3.00 కోట్లు కేటాయించింది. అయితే,

గౌరవ ఆంధ్రప్రదేశ్ హైకోర్టు 2009, సెప్టెంబరులో స్టే విధించింది. దానిని 2011, సెప్టెంబరులో తొలగించడమయింది.

శ్రీ నారదాసు లక్ష్మణరావు ః అధ్యక్షా, కరీంనగర్‌లో బైపాస్ రోడ్డులో నాలుగు ఎకరాల స్థలాన్ని ముస్లిం మైనారిటీలకు ఇవ్వడం జరిగింది. అదే విధంగా రెండు ఎకరాల స్థలాన్ని అదే బైపాస్ రోడ్డులో క్రైస్తవ సోదరులకు ఇవ్వడం జరిగింది. కానీ, ఇంతవరకూ పట్టా కాగితాలు ఇవ్వలేదు. నీటిసౌకర్యం, కాంపౌండ్‌వాల్ వంటి సౌకర్యాలు ఏమీ కల్పించలేదు. కాబట్టి, పట్టా కాగితాలు ఇచ్చి అన్ని రకాల సౌకర్యాలు కల్పించే ప్రతిపాదన ఉన్నదా అని మంత్రిగారిని తమద్వారా అడుగుతున్నాను. అదేవిధంగా, మానకొండూరులో ఇల్లెందుకుంట మండలం, రేపాకలో కూడా భూములను ఇవ్వడం జరిగింది కానీ, ఎటువంటి సౌకర్యాలు కల్పించలేదు. వాటిపై ప్రభుత్వం ఎప్పటిలోగా నిర్ణయం తీసుకుంటుందని మీ ద్వారా మంత్రిగారిని కోరుతున్నాను.

جناب سید الطاف حیدر رضوی (Sri Syed Altaf Hyder Razvi): شکریہ چیرمین صاحب! قبرستانوں سے متعلق میں یہ کہنا چاہتا ہوں کہ آج جو urban areas اور بڑے اضلاع ہیں، وہاں پر قبرستانوں کی زمین کی کافی ضرورت ہے۔ لوگوں کو تدفین وغیرہ کے سلسلہ میں بہت دشواری ہو رہی ہے۔ ڈاکٹر وائی ایس راج شیکھر ریڈی صاحب کے زمانے میں کچھ G.Os. نکالے گئے تھے جن میں قبرستانوں کے لئے سرکاری زمینات دینے کی بات کی گئی تھی۔ تو اس سلسلہ میں میں منسٹر صاحب سے یہ پوچھنا چاہوں گا کہ ان G.Os. کے جاری ہونے کے بعد کتنے مقامات پر مسلم قبرستانوں کے لئے جگہ دی گئی۔ دوسری چیز یہ کہ منسٹر صاحب نے کہا کہ تین کروڑ روپے Christian Minority Finance Corporation کے ذریعہ عیسائیوں کو قبرستانوں کے لئے دئے گئے ہیں۔ میں جاننا چاہوں گا کہ کیا ریاست میں اس قسم کا کوئی proposal مسلم قبرستانوں کے لئے بھی ہے؟ اگر ہے تو وہ اس کے لئے کتنا بجٹ allocate کریں گے؟

శ్రీ సయ్యద్ మహ్మద్ అహ్మదుల్లా (కడప ) ః అధ్యక్షా, గౌరవ సభ్యులు అడిగిన ప్రశ్నకు సమాధానంగా ప్రభుత్వంలో గల జీ.వో ప్రకారం హిందూ, ముస్లిం, క్రైస్తవ శ్మశాన వాటికలకు సంబంధించి కలెక్టర్లకు ఆదేశించడమైనది. ప్రస్తుత కాలంలో భూముల విలువ పెరిగిపోయింది. కాబట్టి, ఎవరైనా భూమి కావాలనుకుంటే కలెక్టర్లకు అర్జీ పెట్టుకుంటే, అక్కడనుండి సి.సి.ఎల్.ఏ కు దానిని పంపించి ప్రభుత్వం ద్వారా అలాట్‌మెంట్ చేయడం జరుగుతుంది. క్రైస్తవులకు ఇచ్చిన మూడు కోట్లు విలువ గల స్థలాన్ని అప్పటి ముఖ్యమంత్రి శ్రీ వై.యస్. రాజశేఖర రెడ్డిగారు ఇవ్వడం జరిగింది. గతంలో క్రైస్తవ మతానికి చెందిన ఒక అసోసియేషన్ వారు వెళ్లి అడిగినప్పుడు వారు హామీ ఇచ్చారు కాబట్టి దానిని ఇవ్వడం జరిగింది. ఏదైనా కలెక్టరు ద్వారా రావలసిన అవసరమున్నది.

جناب ابراہیم بن عبداللہ مسقطی (Sri Ibrahim Bin Abdullah Masquati): جناب منسٹر صاحب! جتنے پیسے آپ عیسائیوں کو دے رہے ہیں، اتنے ہی پیسے آپ کو مسلمانوں کو بھی دینا چاہئے۔

جناب سید محمد احمد اللہ (Sri Syed Md.Ahmedullah): میں اس کے بارے میں بھی بولتا ہوں۔ Christian community کے ایک association نے جا کر ڈاکٹر وائی ایس راج شیکھر ریڈی صاحب سے ملاقات کی تھی اور ان سے گزارش کی تھی وہ بجٹ میں ان کے لئے تین کروڑ روپے الاٹ کریں۔ جبکہ ہمارے مسلمانوں میں سے کسی نے جا کر اس طرح سے ان سے ملاقات نہیں کی۔ اگر ہم میں سے بھی کوئی جا کر ان سے درخواست کرتے، تو وہ ہمیں بھی دیتے۔

جناب ابراہیم بن عبداللہ مسقطی (Sri Ibrahim Bin Abdullah Masquati): جناب منسٹر صاحب! آپ نے کہا کہ G.O. جاری ہوا، سب کچھ ہوا، کلکٹروں کو اطلاع دی گئی، اور کرسچن آ کر بھیک مانگے، تو آپ نے ان کے گلے میں بھیک ڈال دیا۔ آخر کیا ہم لوگ اسی لئے ہیں کہ اگر ہم جا کر آپ سے نہیں مانگے تو آپ ہم کو کوئی چیز دینے والے نہیں ہیں؟ کیا مطلب ہے آخر اس کا؟ اس جی۔او۔ کے جاری کرنے کے بعد آپ کا فرض ہے کہ آپ مسلمانوں کو پیسے الاٹ کریں۔ اس کے معنی یہ نہیں ہیں کہ مسلمانوں نے آ کر آپ سے درخواست نہ کی، اس وجہ سے آپ ان کو محروم کر دیں۔ یہ کوئی صحیح طریقہ کی بات نہیں ہے۔ حکومت کو عیسائیوں اور مسلمانوں، سب کو ایک نظر سے دیکھنا چاہئے۔

جناب سید الطاف حیدر رضوی (Sri Syed Altaf Hyder Razvi): صاحب! میرا specific question یہ تھا کہ حکومت نے in principle متفق ہونے کے بعد ہی urban areas میں قبرستانوں کے لئے زمینات دینے کے لئے جی۔او۔ جاری کیا تھا۔ سب سے بڑی دشواری urban areas ہی میں ہے۔ تو میں پوچھنا چاہتا ہوں کہ اس جی۔او۔ کے جاری ہونے کے بعد کوئی سرکاری زمین کسی جگہ قبرستان کے لئے allot کی گئی یا نہیں، جس کا محکمہ اقلیتی بہبود کو علم ہو، کیونکہ کوئی قبرستان الاٹ ہونے کے بعد محکمہ اقلیتی بہبود کو transfer ہوتا ہے، تو کیا اس طرح کا کوئی ریکارڈ موجود ہے یا آپ کے پاس ایسا کوئی proposal موجود ہے؟ آپ اتنا بتا دیجئے، کافی ہے۔

ఉ. 10.50

శ్రీ కె.ఆర్. ఆమోస్ ( అసెంబ్లీ ) : అధ్యక్షా, క్రిస్టియన్స్ అడిగారు కాబట్టి వారికొరకు శ్మశానవాటిక కోసం భూమిని యిస్తున్నట్లుగా జి.వొ. జారీ చేశామని మంత్రిగారు అంటున్నారు. అసలు ప్రశ్న ఏమిటంటే The Government's responsibility is there for creating Burial grounds and providing the lands for burial grounds. ఈ రెస్పాన్సిబులిటీని ప్రక్కకు తోసేసి వాళ్లు అడిగారు కాబట్టి భూమిని యిస్తున్నామని అంటే దాని అర్థం ఏమిటి ? జిల్లా కలెక్టర్లకు గవర్నమెంటు ఆదేశాలు జారీ

చేయడమయిందని అంటున్నారు. హైదరాబాదు నగరంలో ఉన్న ప్రజలకు చుట్టుప్రక్కల 30 కిలోమీటర్ల దూరం వెళితేగానీ చనిపోయిన వారిని ఖననం చేయడానికి స్థలం దొరకదు. గవర్నమెంటు భూమిని కంపెనీలకో, పరిశ్రమలకో, ఎస్.ఇ.జడ్‌లకో, రియల్ ఎస్టేట్ వ్యాపారులకో యిస్తున్నారు. చనిపోయినవారిని కూడా గౌరవించే సంస్కారాన్ని, సంప్రదాయాన్ని క్రిస్టియన్స్, ముస్లిమ్స్ ముందుగా పాటిస్తారు. ఈ పాటించడాన్ని గౌరవించవలసిన బాధ్యత కూడా ప్రభుత్వానికి ఉంటుంది. మేము బెగ్గర్స్‌లాగా పోయి అడిగితే, అసోసియేషన్ వాళ్ల ద్వారా అడిగితే యిస్తామని అంటున్నారు. ప్రభుత్వ భూమిని మాత్రమే వారు యిస్తున్నారు. వారు తమ స్వంత ఇంటి భూమిని మాకు యివ్వడం లేదు. గవర్నమెంటు భూమి యిస్తు న్నప్పుడు The Government has to do justice for all the people, but they cannot individualize and say this side or that side. క్రిస్టియన్స్ శ్మశానవాటిక స్థలం పూర్తిగా నగరంలో కవర్ అయిపోయింది. కాబట్టి హైదరాబాదు చుట్టు ప్రక్కల ప్రాంతాలలో అందరికీ ఉపయోగపడేలా శ్మశానవాటిక కోసం భూమిని వెంటనే ఐడింటిఫై చేయాలని ప్రభుత్వాన్ని తమరి ద్వారా కోరుతున్నాను.

మిస్టర్ ఛైర్మన్ : శ్మశానవాటిక కొసం భూమి కావాలని ఎవరికోసం మీరు అడుగుతున్నారు?

శ్రీ కె.ఆర్. ఆమోస్ : క్రిస్టియన్ల కోసం, ముస్లిమ్‌ల కోసం మరియు ఇతర అన్ని మతాల వారికోసం.

శ్రీ ఫారూక్ హుస్సేన్ ( నామినేటెడ్ ) : అధ్యక్షా, మంత్రిగారు శ్మశానవాటిక కోసం భూమి కావాలని క్రిస్టియన్స్ అడిగారు కాబట్టి వారికి భూమిని కేటాయించడం జరిగిందని చెబుతున్నారు. రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న అన్ని జిల్లాలలో ఉన్న పట్టణాలు, నగరాల లోని కొన్ని సంఘాలు ఆయా కలెక్టర్లకు, ఆర్.డి.ఓ లకు శ్మశానవాటిక కోసం భూమి కావాలని దరఖాస్తు చేసుకున్నది వాస్తవం. మంత్రిగారు 23 జిల్లాల కలెక్టర్ల నుంచి ఎక్కడెక్కడ శ్మశానవాటిక కోసం భూమి కావాలని దరఖాస్తులు వచ్చినవో రిపోర్టు తెప్పించుకుంటే వారికి తెలుస్తుంది. ఒక మనిషిని బొంద పెట్టాలంటే హైదరాబాదులో రూ. 10 వేలు లేదా రూ. 20 వేలు కట్టవలసిన పరిస్థితి ఉంది. ఈ డబ్బును బీద వారు చెల్లించలేని పరిస్థితి ఉన్నది. కాబట్టి మంత్రిగారు వెంటనే అన్ని జిల్లాల నుంచి వచ్చిన రిపోర్టులు తెప్పించుకుని క్రిస్టియన్స్, హిందూ, ముస్లిమ్ మరియు అన్ని మతాల వారికి ఉపయోగపడేలా భూమిని కేటాయిస్తే చాలా బాగుంటుంది. ఎందుకంటే గతంలో స్వర్గీయ వై.యస్.రాజశేఖరరెడ్డిగారు అధికారంలో ఉన్నప్పుడు క్రిస్టియన్లకు భూమిని కేటాయించడం జరిగిందని మంత్రిగారు చెబుతున్నారు. ప్రస్తుతం ముఖ్యమంత్రిగా శ్రీ కిరణ్‌కుమార్‌రెడ్డిగారు అధికారంలో ఉన్నారు కాబట్టి మంత్రిగారి బాధ్యత
ఏమిటంటే ముఖ్యమంత్రిగారితో మాట్లాడి అన్ని మతాల వారికి ఉపయోగపడేలా శ్మశానవాటికల కోసం భూమిని కేటాయించవలసిందిగా మంత్రిగారిని తమరి ద్వారా కోరుతున్నాను.

శ్రీ ఆర్. రెడ్డప్పరెడ్డి : అధ్యక్షా, శ్మశానవాటికలకు భూమిని కేటాయించడం కోసం ఎ.సి.డి.పి. నిధులును ఉపయోగించుకోవచ్చునని సంబంధిత జిల్లా కలెక్టర్లకు ఆదేశాలు జారీ చేసినట్లయితే, జిల్లా కలెక్టర్లు వెంటనే భూమిని కొని దరఖాస్తు చేసుకున్నవారికి శ్మశానవాటికలను యివ్వగలిగే ఆస్కారముంటుంది.

جناب پیر شبیر احمد (Sri Peer Shabbir Ahmed): صاحب! منسٹر صاحب نے ابھی کہا کہ مسلمانوں نے کوئی درخواست نہ دی، جبکہ میں نے خود سات اضلاع کے لئے درخواستیں دی ہیں، ڈاکٹر وائی ایس راج شیکھر ریڈی صاحب کو بھی دیا تھا، اوران کے بعد یہاں بھی درخواستیں دی۔ منسٹر صاحب یہ جو بول رہے ہیں، وہ غلط ہے، کیونکہ میں نے خود درخواستیں دی ہیں ۔

శ్రీ డి.రాజేశ్వరరావు ( నామినేటెడ్ ) : అధ్యక్షా, క్రైస్తవులు దరఖాస్తు చేసుకుంటే రూ. 3 కోట్లు నిధులు కేటాయిస్తూ జి.వొ. జారీ చేశామని మంత్రిగారు చెప్పారు. ఆ జి.వొ. ఆ రిప్రజెంటేషన్‌కు మాత్రమే పరిమితమా లేక ప్రతి సంవత్సరమూ శ్మశానవాటికలకు భూమిని కేటాయించడం కోసం రూ. 3 కోట్ల నిధులను విడుదల చేసి రాష్ట్రంలోని అన్ని జిల్లాలకు ఆ నిధులను పంచడం జరుగుతుందా ? దీనిపై సమాధానం చెప్పవలసిందిగా తమద్వారా మంత్రిగారిని అడుగుతున్నాను.

శ్రీ సయ్యద్ మహ్మద్ అహ్మదుల్లా : అధ్యక్షా, శ్మశానవాటికకు స్థలం చాలా అవసరమని మాకు కూడా తెలుసు. జిల్లా కలెక్టర్లందరికీ ఈ విషయంలో ఉత్తరాలు వ్రాయడం జరిగింది. జిల్లా కలెక్టర్లనుంచి మాకు ఎటువంటి రిప్లై రాలేదు. సభ్యులు శ్రీ మస్కటీగారు మేము అడుక్కుతినాలా అని బాధపడినారు. మేము అలా ప్రభుత్వం నుంచి అడుక్కుతినాలని అనలేదు. ఆ రోజు భూమి కావాలని వారు రిప్రజెంట్ చేసుకుంటే ముఖ్యమంత్రిగారు రూ. 3.00 కోట్లు నిధులు కేటాయిస్తూ జి.వో. జారీ చేయడం జరిగింది. సభ్యులు ఈ విధంగా మాట్లాడడం బాగాలేదు.

(సభలో నవ్వులు)

శ్రీ సయ్యద్ మహ్మద్ అహ్మదుల్లా: అధ్యక్షా, ఇంట్లో కూడా అమ్మ అడిగితేనే బువ్వ పెడుతుంది. అలాగే మాకు భూమి కావాలని ప్రభుత్వాన్ని ఎవరైనా అడగాలి కదా. తప్పకుండా ఈ విషయంలో కలెక్టర్లందరితో ఒక కాన్ఫరెన్స్ నిర్వహించి క్రిష్టియన్ల కోసం, హిందువుల కోసం, ముస్లిమ్‌ల కోసం మరియు ఇతర అన్ని మతాల వారికోసం అన్ని ప్రాంతాలవారికి ఉపయోగపడేలా శ్మశానవాటిక కోసం భూమిని యివ్వడానికి తప్పకుండా ఈ రాష్ట్ర ప్రభుత్వం ప్రయత్నిస్తుందని తమ ద్వారా సభ్యులకు తెలియచేస్తున్నాను.

## ఎస్సీ, ఎస్టీలపై అత్యాచారాల నిరోధక చట్టం

ప్రశ్న నెం.6238 (15)

శ్రీ చెరుపల్లి సీతారాములు, ఎం.ఎల్.సి.

గౌరవనీయులైన సాంఘిక సంక్షేమ శాఖ మంత్రిగారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా:

అ) 1989, ఎస్‌సి, ఎస్‌టి (పిఓఏ ) చట్టంలోని 21 (2) విభాగం క్రింద నేర విచారణలను పర్యవేక్షించడానికి, సదరు చట్టాన్ని సమర్ధవంతంగా అమలు చేయడం కోసం సమన్వయ కమిటీలను ఏర్పాటు చేయడం జరిగిందా;

ఆ) సదరు చట్టం క్రింద ఉన్న ఈ నియమావళిని అమలు చేయడం కోసం ఎవరేని ప్రత్యేక అధికారులను నియమించడమయిందా;

ఇ) ఏవేని అత్యాచారాలు ఎక్కువగా జరిగే అవకాశం వున్న ప్రాంతాలను గుర్తించడమయిందా?

సమాధానం

**గౌరవనీయులైన సాంఘిక సంక్షేమ శాఖా మంత్రి (శ్రీ పీతాని సత్యనారాయణ)**

అ) అవునండీ.
సదరు చట్టాన్ని అమలు చేయడం కోసం ప్రభుత్వం రాష్ట్రస్థాయి, జిల్లాస్థాయి, మండలస్థాయిలలో నిఘా, పర్యవేక్షణ కమిటీలను ఏర్పాటు చేయడం జరిగింది.

ఆ) అవునండీ.
31-10-2001 తేదీగల సాంఘిక సంక్షేమ (పిఓఏ-1) శాఖ జి.ఓ.ఎం.ఎస్ నెం.116 ద్వారా అత్యాచారాలు ఎక్కువగా జరిగే అవకాశం వున్న జిల్లాలకు ప్రత్యేక అధికారిగా ప్రభుత్వం, జిల్లా జాయింటు కలెక్టర్లను నియమించడం జరిగింది.

ఇ ) అవునండీ.

31-10-2001 తేదీగల సాంఘిక సంక్షేమ (పిఓఏ-1) శాఖ జి.ఓ.ఎం.ఎస్ నెం.116 ద్వారా అత్యాచారాలు ఎక్కువగా జరిగే అవకాశం వున్న ప్రాంతాలుగా ఈ క్రింది 12 జిల్లాలను గుర్తించడం జరిగింది.

1. ప్రకాశం 2. గుంటూరు 3. పశ్చిమ గోదావరి 4. నెల్లూరు 5. విజయనగరం 6. కర్నూలు 7. కడప 8. మహబూబ్‌నగర్ 9. నిజామాబాదు 10. కరీంనగర్ 11. ఖమ్మం 12. ఆదిలాబాదు.

శ్రీ చెరుపల్లి సీతారాములు : అధ్యక్షా, 1989, ఎస్‌సి, ఎస్‌టి (పిఓఏ ) చట్టంలోని 21 (2) విభాగం క్రింద నేర విచారణలను పర్యవేక్షించడానికి, సదరు చట్టాన్ని సమర్ధవంతంగా అమలు చేయడం కోసం సమన్వయ కమిటీలను నియమించడం జరిగిందని మంత్రిగారు చెప్పారు. ఆ కమిటీల విధి విధానాలు మరియు బాధ్యతలు ఏమిటి? వారి బాధ్యతలను వారు సక్రమంగా నిర్వహిస్తున్నారా? ఆ విషయాలన్నింటిపై స్పష్టంగా సమాధానమివ్వాలని మంత్రిగారిని తమరి ద్వారా కోరుతున్నాను.

మరొక విషయం ఏమిటంటే, గతంలో వినాయకచవితి పండుగ సంబరాల సందర్భంగా, ఖమ్మం జిల్లాలోని తిరుమలాయపాలెం మండలం సుబ్బులేడి గ్రామంలో దేవుడి ఊరేగింపులు జరిగాయి. ఆ రోజు ఎస్.సి., ఎస్.టి.కి చెందిన ప్రజలు అగ్రవర్ణాల వారి కంటే ముందుగా వారి ఊరేగింపు నిర్వహించారని, ఎస్.టి.లకు చెందిన వారిపై భూస్వామి శ్రీ నరేష్ రెడ్డి నాయకత్వంలో దాడి జరిగింది. ఆయనపై కేసును కూడా నమోదు చేయడం జరిగింది.

మిస్టర్ ఛైర్మన్ : ఈ సంఘటన ఎప్పుడు జరిగింది ?

శ్రీ చెరుపల్లి సీతారాములు : అధ్యక్షా, ఆరు నెలల క్రితం వినాయక చవితి పండుగ రోజున ఆ సంఘటన జరిగింది. అయితే ఈ విషయంలో కేసును నమోదు చేయడం జరిగింది. కానీ, అసలు దోషులను ఇంతవరకూ అరెస్టు చేయలేదు.

మహబూబ్‌నగర్ జిల్లాలో రెండు పరువు హత్యలు జరిగాయి. వాటి విషయంలో కూడా ఇంతవరకూ ఎవరి మీదా ప్రభుత్వం చర్యలు తీసుకోలేదు. సంవత్సరానికి ఐదు వేలు సంఘటనలు రాష్ట్రంలో చోటు చేసుకుంటున్నాయి. ఈ సంఘటనల మీద ఏ విధమైన చర్యలు తీసుకున్నారు? ఆ సంఘటనలలో పాల్గొన్న ఎంతమందిపై ఇంతవరకూ ఎన్ని కేసులు నమోదు చేయడం జరిగింది ? ఇంతవరకూ ఎన్ని చర్యలు తీసుకున్నారు? ఈ మండల కమిటీలు, ఎస్.పి.లు ఈ దాడులు, హత్యలు చేస్తున్నటువంటి వారిపై తగినటువంటి చర్యలు తీసుకుంటున్నారా?

ఉ11.00

జస్టిస్ పున్నయ్య కమిటీ ఒక రిపోర్టు ఇచ్చారు. ప్రతి నెల చివరి వారంలో ఎస్.ఐలు ఆ ప్రాంతాలలో సమన్వయ కమిటీ సమావేశం నిర్వహించాలి. అలాంటి గుర్తించిన ప్రాంతాలకు ఎస్.పి మరియు జిల్లా కలెక్టరు కూడా హాజరు కావాలని చాలా స్పష్టమైన ఆదేశాలున్నాయి. మన రాష్ట్రంలో ఇలాంటివి ఎన్ని ప్రాంతాలున్నాయి? వాటికి తీసుకున్న చర్యలను తెలియజేయమని సుప్రీంకోర్టు కూడా మన ప్రభుత్వాన్ని అడిగితే వాటికి కూడా చర్యలు లేవు. అందుకనే కొంచెం వివరణ ఇవ్వమని తమరి ద్వారా కోరుతున్నాను సార్.

శ్రీ వెంకట సతీష్ కుమార్ రెడ్డి సింగారెడ్డి ( అసెంబ్లీ ) ః అధ్యక్షా, ఎస్.సి, ఎస్.టి వ్యక్తిని హత్య చేస్తే అతని కుటుంబానికి కాంపన్సేషన్ ఇచ్చే పథకం ఏదైనా మన ప్రభుత్వం వద్ద ఉందా? తెలియజేయండి. అలాగే ఒక ఎస్.సి, ఎస్.టి వ్యక్తి హత్య జరిగితే నిందితుడి మీద ఎస్.సి, ఎస్.టి అట్రాసిటీ యాక్ట్ క్రింద కేసు పెట్టని పోలీసు ఆఫీసర్ మీద ఏమైనా చర్యలు తీసుకునే ప్రక్రియ ఉందా?

శ్రీ యం.సుధాకర్ బాబు ( అసెంబ్లీ ) ః అధ్యక్షా, ఎస్.సి, ఎస్.టిల పైన ఏమైనా దాడులు జరిగితే గతంలో పోలీసు స్టేషన్‌లో కంప్లైంట్ చేస్తే సి.ఐ వరకే దానిని చూసేవారు. అయితే డి.ఎస్.పి లెవల్‌లో కేసు చూడాలని నిబంధన పెట్టిన తర్వాత నిందితుల మీద యాక్షనే తీసుకోవడం లేదు. అలాగే పోలీసు స్టేషన్‌లో ఫిర్యాదు కూడా తీసుకోవడంలేదు. గత సంవత్సరం కర్నూలు జిల్లాలో కోడూరు మండలంలోని బుడబుక్క గ్రామంలో ఎస్.సి కేసు పెట్టిన తర్వాత కాంప్రమైజ్ కొరకు రానందుకు అతనిని దారుణంగా చంపడం జరిగింది. ఎస్.సి కేసులు పెట్టారని చంపుకుంటూ పోతే రేపు ప్రొద్దున కేసు పెట్టడానికి కూడా ఎవరూ ముందుకురారు. ఈ విధంగా కేసు పెట్టిన ఎస్.సిలకు ఆ కేసు తేలే వరకు ప్రభుత్వంవారే తగిన రక్షణ కల్పించి వారి ప్రాణాలను కాపాడాలని తమరి ద్వారా మంత్రిగారిని కోరుతున్నాను.

శ్రీ జి.శ్రీనివాసులు నాయుడు ( శ్రీకాకుళం, విజయనగరం, విశాఖపట్టణం ) ః అధ్యక్షా, ఎస్.సి, ఎస్.టి అత్యాచార నిరోధక చట్టం ఇంకా సమర్ధవంతంగా అమలుచేయడానికి, కొత్తగా మార్పులు, చేర్పులు చేయడానికి చట్టం ఏదైనా ప్రభుత్వం వద్ద ఉన్నదా? అదే విధంగా ఒక ఉన్నత స్థాయి అధికారి తన క్రిందనున్న ఉద్యోగిని పనిచేయమని కోరితే ఆ అధికారి మీద అత్యాచార చట్టం కింద అట్రాసిటీ కేసులు, తప్పుడు కేసులు పెట్టినపుడు వారి మీద తీసుకుంటున్న చర్యలకు ఏదైనా విధానం ఉంటే చెప్పమని కోరుతున్నాను.

శ్రీ జూపూడి ప్రభాకర రావు ః అధ్యక్షా, ప్రకాశం జిల్లాలో అత్యధిక కేసులు నమోదైనట్లుగా ఇక్కడ కనబడుతోంది. ప్రధానంగా గుంటూరు, ప్రకాశం జిల్లాలలోని దళితులకు జాగరూకత ఎక్కువగా

ఉంటుంది. వాళ్ళు ఎక్కువగా ప్రశ్నిస్తుంటారు. అలా ప్రశ్నిస్తున్న వారి మీద అనేక విధాలుగా కేసులు పెడ్తున్నారు. అట్రాసిటీ కేసుల విషయానికి వస్తే విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీలో దాదాపు పది సంవత్సరాలుగా ఒకే మనుష్యులు అందులో కొనసాగుతున్నారు. సభ్యుల మార్పు జరగడంలేదు. దీనివల్ల అక్కడ ఉన్న డి.ఎస్.పి, జాయింట్ కలెక్టరు, యంత్రాంగం వారందరూ విజిలెన్స్ అండ్ మానిటరింగ్ సభ్యులతో మాట్లాడుకొని కేసులన్నీ కాంప్రమైజ్ చేసుకొనే విధానం కనబడుతోంది. దయచేసి దీనికి స్పెసిఫిక్ పీరియడ్ ఏమైనా ఉన్నదా? అట్రాసిటీ కేసుల మీద సరియైన విచారణ జరిపి కాంప్రమైజ్ కాకుండా దోషులను శిక్షించగలిగితే ఈ చట్టానికి ఒక పరిపూర్ణత ఉంటుంది కనుక దానికి మంత్రిగారిని సమాధానం చెప్పమని మీ ద్వారా కోరుతున్నాను.

శ్రీ పితాని సత్యనారాయణ ( ఆచంట ) : అధ్యక్షా, గౌరవ సభ్యులు ఖమ్మం, మహబూబ్‌నగర్ కేసుల గురించి అడిగారు. వాటికి సంబంధించిన సమాధానం చెప్పడానికి మా వద్ద సరైన వివరాలు లేవు. ఆ కేసులకు సంబంధించిన వివరాలు తెచ్చుకొని ఏ రకమైన కేసులు కట్టుబడ్డాయి, వాటికి ఎటువంటి యాక్షన్ తీసుకున్నారో తెలుసుకొని గౌరవ సభ్యులకు ఆ సమాచారాన్ని అందచేసే కార్యక్రమాన్ని చేపడ్తాను. అదే విధంగా ఈ రాష్ట్రానికి చెందిన ఎస్.సి, ఎస్.టిలకు సంబంధించి ప్రివెన్షన్ ఆఫ్ అట్రాసిటీ చట్టం, ప్రొటెక్షన్ ఆఫ్ సివిల్ రైట్స్ యాక్ట్ 1955, రెండు కేసులకు ఇన్‌స్పెక్టర్ జనరల్ ఆఫ్ పోలీస్ శాఖ అధీనంలో ప్రత్యేకమైన పోలీసు యంత్రాంగంతో ఒక సపరేట్ సెల్‌ను కూడా 1976 సంవత్సరంలో ఏర్పాటు చేయడం జరిగింది. 12 మంది డి.ఎస్.పిలు, 95 మంది స్టాఫ్‌తో ఆ సెల్ పనిచేస్తుంది. అదే విధంగా, ఎస్.సి, ఎస్.టి అట్రాసిటీ కేసు వస్తే డి.ఎస్.పి పరిధిలో మాత్రమే విచారణ జరిగే కార్యక్రమాన్ని ఈ సెల్ చేపడుతుంది.

కేసులు సరిగ్గా పెట్టడం లేదని, పోలీసులే బలవంతంగా రాజీ చేస్తున్నారని అనేక మంది సభ్యులు తెలిపారు. అందులో పోలీసు యంత్రాంగం ఇన్‌వాల్వ్ అవుతుందని నేను అనుకోవడం లేదు. అయితే ఇరుపక్షాల వారు రాజీ అయ్యే ప్రయత్నాలు మాత్రం జరుగుతున్నాయనేది వాస్తవం. అలాగే అట్రాసిటీ కేసులు ఏ సంవత్సరానికి ఆ సంవత్సరం పరిశీలించినట్లయితే 2005 సం॥లో 3632, 2006 సం॥లో 4684, 2007 సం॥లో 4136, 2008 సం॥లో 4748, 2009 సం॥లో 5334, 2010 సం॥లో 5128, 2011 సం॥లో 3108 కేసులు రిజిస్టర్ చేయబడ్డాయి. అట్రాసిటీ కేసుల డేటాను చూస్తే మొదటి స్థానంలో కర్నూలు, రెండవ స్థానంలో కడప, మూడవ స్థానంలో ప్రకాశం జిల్లా ఉంది. అట్రాసిటీ కేసుల విషయంలో ఎవరైనా చనిపోతే ప్రస్తుతం రెండు లక్షల రూపాయల వరకు కాంపెన్సేషన్ ఇస్తున్నాము. కేంద్ర ప్రభుత్వం కొత్తగా ఇచ్చిన ఆదేశానుసారం ఇతర రాష్ట్రాలలో జరుగుతున్న ఎన్నికల అనంతరం త్వరలోనే సుమారు ఐదు లక్షల రూపాయల వరకు కాంపెన్సేషన్ పెంచి జీ.ఓ కూడా జారీ చేసే కార్యక్రమాన్ని చేపడతామని, దానికి సంబంధించిన గైడ్‌లైన్స్ కూడా తీసుకురాబోతున్నాము.

(అంతరాయం)

శ్రీ వెంకట సతీష్‌కుమార్ రెడ్డి సింగారెడ్డి ః అధ్యక్షా, ఎవరైనా ఎక్కడైనా ఎస్.సి, ఎస్.టి వ్యక్తి హత్య చేయబడిన తర్వాత ఎస్.సి ఎస్.టి అట్రాసిటీ యాక్ట్ వర్తించకుండా కేసు నమోదు చేసినట్లయితే ఆ అధికారి మీద మంత్రిగారు ఏమైన చర్య తీసుకుంటారా?

(అంతరాయం)

ఉ. 11.10

శ్రీ చేరుపల్లి సీతారాములు ః అధ్యక్షా, అసలు ఈ ప్రశ్న వేసిందే నేను ...

శ్రీ గాదె శ్రీనివాసుల నాయుడు ః అధ్యక్షా, ఈ చట్టాన్ని దుర్వినియోగం చేస్తున్నారేమో ఆలోచించండి ...

మిస్టర్ ఛైర్మన్ ః దుర్వినియోగం చేస్తే యాక్షన్ తీసుకుంటామని చెబుతారా? మీరు సీనియర్లు, ఇలా మాట్లాడితే ఎలా?

శ్రీ గాదె శ్రీనివాసుల నాయుడు ః అధ్యక్షా, ఈ చట్టాన్ని దుర్వినియోగపరిచే ప్రయత్నాలు కొంతమంది చేస్తున్నారు. వాటిని నిరోధించడానికి ఏమైనా చర్యలు తీసుకుంటున్నారా అని మీ ద్వారా మంత్రిగారిని అడుగుతున్నాను.

శ్రీ చేరుపల్లి సీతారాములు ః అధ్యక్షా, జిల్లాలలోనూ, మండలాలలోనూ సమన్వయ కమిటీలు వేశారు కానీ, అవి పని చేయడం లేదు. వాటిపై సమీక్షలు చేసి అసలు ఎన్ని కేసులు వచ్చాయి, ఎన్నింటిపై యాక్షన్ తీసుకున్నారనే దానిపై రెవ్యూ చేస్తే మంచి ఫలితాలు రావడానికి అవకాశం ఉంది. అసలు ఇంతవరకూ వీటిపై రెవ్యూ చేశారా? భవిష్యత్తులో రెవ్యూ చేయగలరా. ఎందుకంటే, జిల్లాల నుంచి ఎస్.పి., కలెక్టరు, మండలాల నుంచి ఎం.ఆర్.ఓ, ఎస్.ఐ.లు వారం వారం వెళ్ళి ఆ ప్రాంతాలను రెవ్యూ చేయాలి. జిల్లాలలో ప్రతి నెలా, మండలాలలో వారం వారం వెళ్ళి రెవ్యూ చేయాలనే నిబంధనలు ఉన్నాయి. దానిని మంత్రిగారు అమలు చేస్తారా, చేయిస్తారా? వీటికి సంబంధించి ఏ విధమైన చర్యలు తీసుకుంటున్నారో తెలియజేయాలని కోరుతున్నాను...

మిస్టర్ ఛైర్మన్ ః ఎలాగూ రెవ్యూ కమిటీలు కూడా ఉంటాయి కాబట్టి, అక్కడ కలెక్టరు, ఎస్. పి. ఉంటారు...

శ్రీ చేరుపల్లి సీతారాములు ః మేము అడుగుతున్నాము కానీ, అవి ఎక్కడా అమలు జరగడం లేదు...

శ్రీ ఎం.వి.ఎస్. శర్మ ః గత 10 సంవత్సరాల నుండి ఆ కమిటీలు పని చేయడం లేదు. మేము జిల్లాలకు, మండలాలలకు వెళ్ళినప్పుడు అవి ఎక్కడా అమలు జరగడం లేదు...

MR.CHAIRMAN: You come with a Petition or Privilege motion then I will allow you.

శ్రీ చేరుపల్లి సీతారాములు ః అసలు ఆ ఎస్.సి., ఎస్.టి., కమీషన్‌కు ఛైర్మన్ లేక మూడు సంవత్సరాలు అయింది. ఇది ఏమి దరిద్రం సార్. ఆ ఛైర్మన్ నియామకం జరుగుతుందా, జరగదా? ఎప్పటిలోగా నియమిస్తారో తెలియజేయాలి. అదేవిధంగా భూస్వామి నరేష్ రెడ్డి పేరు చెప్పాను. అతని మీద ఇంతవరకూ ఎఫ్.ఐ.ఆర్.లో పేరు నమోదు అయి సుమారుగా మూడు మాసాలు అయింది. ఇంతవరకూ అతనిని అరెస్ట్ చేయలేదు, మిగిలిన అందరినీ అరెస్ట్ చేశారు. అతనిని అరెస్ట్ చేస్తారా, చేయరా? ఇతనిని ఎప్పుడు అరెస్ట్ చేస్తారు? ఆ విషయాన్ని కూడా మంత్రిగారు తెలియజేయాలని కోరుతున్నాను.

శ్రీ పితాని సత్యనారాయణ ః సీతారాములు గారు, మీకు ఇందాక చెప్పాను. ఈ కేసుకు సంబంధించినంతవరకూ వివరాలు హోం డిపార్టుమెంటులో ఉన్నాయి. నేను అక్కడ నుండి సమాచారాన్ని తెప్పించి మీకు అందచేస్తాను. అదేవిధంగా విజిలెన్స్ అండ్ మానిటరింగ్‌కు సంబంధించినంత వరకూ జిల్లాల వారీగా, మండలాల వారీగా జరగవలసిన కార్యక్రమాలు ఏవైతే ఉన్నాయో, వాటికి సంబంధించి జిల్లాల వారీగా జరిగే కార్యక్రమానికి జిల్లా కలెక్టరు ఛైర్మన్‌గా ఉంటారు. అందులో పార్లమెంటు సభ్యులు, శాసన సభ సభ్యులు, శాసన మండలి సభ్యులు, ఆ జిల్లాకు సంబంధించిన మంత్రులు అందులో సభ్యులుగా ఉంటారు. వారి పర్యవేక్షణలో ఈ కార్యక్రమాలు జరుగుతున్నాయి. 2010-11 సంవత్సరంలో సుమారుగా 3, 4 సమావేశాల చొప్పున ప్రతి జిల్లాలలోనూ కార్యక్రమాలు జరిగాయి. వాటికి సంబంధించిన సమాచారం కూడా నా దగ్గర ఉన్నది. ఒక్క విశాఖ పట్టణం జిల్లాలో మాత్రం 2011-12 సంవత్సరంలో ఫెయిల్ అయింది. మిగిలిన జిల్లాలలో యావరేజ్‌గా 3, 4 సార్లు చొప్పున చేసిన కార్యక్రమాలు ఉన్నాయి. వీటికి సంబంధించిన సమాచారం కూడా నా దగ్గర ఉంది. గౌరవ సభ్యులు చెప్పిన విధంగా ఆయా జిల్లాలలో ఉన్నటువంటి కమిటీలపై తాము ఈ మధ్యనే రెవ్యూ చేయడం జరిగింది.

సుమారుగా ఏడు సంవత్సరాల నుంచి అవే కమిటీలు కొనసాగించడం జరుగుతోంది. ఈ మధ్యనే వీటిని పునర్నిర్మించేందుకు నిర్ణయం తీసుకోవడం జరిగింది. క్రొత్త కమిటీలను నియమించడం పై వెంటనే ఆయా జిల్లాల యంత్రాంగాన్ని ఆదేశించి....

SRI JUPUDI PRABHAKARA RAO: Sir, is their any tenure?

SRI PITHANI SATYANARAYANA: There is no tenure, collectors are continuing it, the issue had been brought to my notice and we are rectifying.

శ్రీ జూపూడి ప్రభాకర్ రావు ః సార్, మంత్రిగారిని రెండు సంవత్సరాలనో, మూడు సంవత్సరాలనో ఒక టెన్యూర్ పీరియడ్ ఫిక్స్ చేయమని చెప్పమనండి...

శ్రీ పితాని సత్యనారాయణ ః గౌరవ సభ్యులు చెప్పినట్లుగా కాల పరిమితి విధించే కార్యక్రమాన్ని చేపడతాను. ఇందులో కొన్ని సిస్టమ్స్ ఉన్నాయి. We have to discuss with the different departments and also with my department. అధికారులకు సంబంధించినంతవరకూ డిస్కస్ చేసిన తరువాత, డెఫినెట్‌గా కాలపరిమితి విధించే కార్యక్రమాన్ని చేపడతానని మీ ద్వారా గౌరవ సభ్యులకు తెలియజేస్తున్నాను. అలాగే ఎస్.సి., ఎస్.టి.లకు సంబంధించిన వారిపై అన్యాయంగా ఎవరిపై కేసులు పెడుతున్నారని, లేక పెట్టబోయిన వారిపై శిక్ష పడకపోవడమనే అంశానికి సంబంధించి ఏదైతే సభ్యులు అడిగారో...

శ్రీ వెంకట సతీష్ కుమార్ రెడ్డి సింగారెడ్డి ః ఒక ఎస్.సి., ఎస్.టి. వ్యక్తికి అతని మీద అట్రాసిటీ యాక్ట్ వర్తించకుండా, వేరే సెక్షన్ పెట్టకుండా కేసు నమోదు చేస్తే, ఆ అధికారి పైన ఏమైనా చర్యలు తీసుకుంటారా?

శ్రీ పితాని సత్యనారాయణ ః తప్పకుండా, మీరు చెప్పిన ప్రకారం ఎస్.సి., ఎస్.టి. లకు సంబంధించిన ఒక వ్యక్తి పై మర్డర్ గానీ, హత్యకు సంబంధించిన అంశపై పెట్టిన కేసు వర్తించలేదని అన్నప్పుడు, దానికి సంబంధించినంతవరకూ ఐ.పి.సీ., సి.ఆర్.పి.సి., గైడ్‌లైన్స్ ప్రకారం ఓన్లీ అట్రాసిటీ యాక్టే కాదు, దాని మీద I cannot give the details because there are two Acts. i.e., IPC, CRPC as well as Atrocity, ఇది కులానికి సంబంధించిన పరిస్థితులను బట్టి we have to take the cases. దానికి సంబంధించినంతవరకూ ...

SRI VENKATA SATISH KUMAR REDDY SINGA REDDY: Sir, two minutes. It’s a serious issue.

MR.CHAIRMAN: Please, take your seat. I am not allowing. I am not allowing. You are disobeying the order. I am not allowing. Please, take your seat. డి.ఎస్.పి. లెవెల్‌లో అట్రాసిటీ కేసు అయినా Non Atrocity Act క్రింద చేస్తున్నారు. అటువంటి వాటిపై మీరు ఏమైనా చర్యలు తీసుకుంటారా? సాధారణంగా అవకాశం ఉంటే, చర్యలు తీసుకోమన్నారు. Law will take the action మీరు ఏదైనా ఒక అంశానికి సంబంధించి స్పెసిఫిక్‌గా ఇస్తే, ఇది అంతా ఒక అలవాటు అయిపోయింది. Act, should not be misused మీరు ఏదో చేప్పేసి I will take up the action. You please bring to my notice I will refer the matter to the Chief Minister.

(శ్రీ వెంకట సతీష్ కుమార్ రెడ్డి సింగారెడ్డి చే అంతరాయం)

మిస్టర్ ఛైర్మన్ ః మీరు రెయిజ్ చేసిన ఇష్యూ అందరికీ తెలుసు. కరెక్ట్ అది. ఎందుకంటే, చాలా మంది ప్రతి చిన్న ఇష్యూని కూడా ఎస్.సి., ఎస్.టి. కేసుల క్రింద పెడుతున్నారు. నిజమైన కేసులు ఏమైనా వస్తే, వాటిని మిస్ యూజ్ చేయకూడదు. Act, should not be misused.

శ్రీ వెంకట సతీష్ కుమార్ రెడ్డి సింగారెడ్డి ః సార్, నేను చెప్పిన సమస్యను మీరు, మంత్రిగారు కూడా అపార్థం చేసుకున్నారు. I have already given clarity on my question.

శ్రీ ఎం. సుధాకర్ బాబు ః సార్, దళితులను అవమానపరుస్తున్నారు.

మిస్టర్ ఛైర్మన్ ః మినిస్టర్ గారున్నారు. ఆయన చెపుతారు. మీరు కూర్చోండి.

శ్రీ ఎం. సుధాకర్ బాబు ః సార్ మీరు ఆ ఛైర్‌లో కూర్చుని కూడా దళితులకు ఇంత అవమానం జరుగుతుంటే ఎలా సార్...

(అంతరాయం)

మిస్టర్ ఛైర్మన్ ః అది కాదు, మీరు అడిగే ప్రశ్న వేరు, ఇంతకు ముందు వచ్చిన ప్రశ్న వేరు. సభ్యులు అడిగిన దానికి మంత్రి సమాధానం ఇస్తున్నారు, మీరు కూర్చోండి...

శ్రీ పితాని సత్యనారాయణ ః సభ్యులు ఆవేశపడద్దు, ఒక్క నిముషం మేము చెప్పేది వినండి... ఛైర్మన్ గారి ఆలోచన ఒక్కటే...

మిస్టర్ ఛైర్మన్ ః సార్, దయచేసి అందరూ కూర్చోండి...

శ్రీ దాడి వీరభద్ర రావు ః సార్, సభ్యులు దానిని సీరియస్‌గా కమ్యూనిటీలోనికి తీసుకుంటున్నారు. నా సబ్మిషన్ ఏమిటంటే, ఇటీవల కొంతమంది రాజకీయ లబ్ధికోసం ఈ యాక్ట్‌ను వాడుకుంటున్నారు. వాడుకుంటూ, మిగిలిన వాళ్ళని హెరాస్ చేస్తున్నారు. అట్రాసిటీ లో సాధారణంగా కొట్టుకుంటారు. అలా కొట్టుకునేటప్పుడు ఎస్.సి., ఎస్.టి. అట్రాసిటీ కేసు క్రింద రిజిష్టరు చేస్తున్నారు. ఈ కేసు క్రింద ఎందుకు పెట్టారని మేము అధికారులను అడిగితే, మాకు చట్టం ఉంది, ఎవరైనా ఎస్.సి., కానీ, ఎస్.టి. కానీ కేసు పెట్టినట్లయితే, మేము కేవలం కేసు పెట్టడం వరకే, దానిని ఎంక్వైరీ చేసే అవసరం లేదని చెబుతున్నారు...

మిస్టర్ ఛైర్మన్ ః మిస్ యూజ్ చేసి...

శ్రీ దాడి వీరభద్ర రావు ః యూ ఆర్ రైట్ సార్. ఆ రకంగా మిస్ యూజ్ చేయడం వలన నిజమైనటువంటి అట్రాసిటీ కేసు ఏదైనా ఉంటే, దానిని ప్రక్కదారి పెట్టే పరిస్థితి రావడం జరుగుతోంది.

***ఉ.11.20***

అట్రాసిటీ కేసులను మిస్‌యూజ్ చేయడం వల్ల నిజమైనటువంటి అట్రాసిటీ కేసు ఉంటే దానిని సందేహపడే పరిస్థితి కూడా రావడం జరుగుతుంది. నిజమైన అట్రాసిటీ జరిగిందనుకోండి ఇమీడియట్‌గా ఒక కౌంటర్ కేసు వచ్చేస్తుంది. దీనిమీద తొందరపడి కాకుండా, (హోం మినిస్టరు గారు కూడా సభలో ఉన్నారు కాబట్టి) పోలీసు అధికారులు ఎగ్జామిన్ చేసి, ఇది రియల్ అట్రాసిటీనా, నాన్-అట్రాసిటీనా, ఎస్.సి, ఎస్.టి ఎవరైనా అవ్వచ్చు అట్రాసిటీనా లేదా ఆర్డినరీ క్రైమా, ఆ రెండిటిని డిస్క్రిమినేట్ చేసి దాని ప్రకారంగా చర్యలు తీసుకోవాలి. ఉదాహరణకు మా ప్రాంతంలోని మునిసిపల్ కమీషనరు, బాగా లంచాలు వసూలు చేసి దోచుకు తింటూంటే ప్రస్తుత కమీషనరు కాదు, పాత కమీషనరు, కమీషనరు ఈ రకంగా దండుకుంటున్నారని పేపరు వారు పత్రికలలో రాశారు. పోలీసు వారు పేపరు వారిని పిలిచి మేము, మీ మీద అట్రాసిటీ కేసు రిజిస్టరు చేస్తాము జాగ్రత్త అని చెపుతున్నారు. ఇలాగా మిస్‌యూజ్ చేసే వారు ఉన్నారు. ఒక ఆర్డినరీ పర్సన్ ఎం.ఆర్.ఒ దగ్గరకు వెళ్ళి, సార్ నాకు కార్డు ఇవ్వలేదు, కార్టు లేకపోతే నేను ఎలా బతుకుతానండీ, ఎందుకు మీరు ఇవ్వరు అంటే అతని మీద అట్రాసిటీ కేసు పెట్టారు. ఏమి చేస్తాము సార్? ఇటువంటి మిస్‌యూజ్ అవ్వకుండా చూడాల్సిన బాధ్యత ఉంది. నిజమైనటు వంటి కేసుల మీద చర్యలు తీసుకోండి. చాలా గట్టిగా చర్యలు తీసుకోవలసిన అవసరం ఉంది.

శ్రీ ఎం.సుధాకర్‌బాబు: అధ్యక్షా! దళితుల అత్మగౌరవాన్ని దెబ్బతీసే విధంగా ఈరోజు మాట్లాడుతున్నారు. అంటే మేము అన్నీ తప్పుడు కేసులు పెడుతున్నామా. మాకు కొంచెం సమయం ఇవ్వండి సార్.

మిస్టర్ ఛైర్మన్: చాలా సమయం ఇచ్చాను. I have called the Minister. The Minister is on his legs. Mr. Sudhakar Babu, please take your seat. I have already given half an hour time for this subject. మినిస్టరు గారు మాట్లాడుతారు. Mr. Sudhakar Babu, you can come with a Motion then I will allow.

శ్రీ పితాని సత్యనారాయణ: సుధాకర్ బాబూ ఒక్క నిమిషం కూర్చోండి. అధ్యక్షా! ఎస్.సి, ఎస్.టిలకు సంబంధించినంత వరకు ఏ కేసు పెట్టినా, పోలీసులు ముందు ఎఫ్.ఐ.ఆర్ చేసి, కేసుకు సంబంధించినంత వరకు అట్రాసిటీ వస్తుందా, రాదా అనేది ఒక డి.ఎస్.పి యొక్క పర్యవేక్షణలో జరగవలసినటువంటి కార్యక్రమం. కేసు ఒక సి.ఐ దగ్గరకు వెళ్ళినా కూడా డి.ఎస్.పి లెవల్లో ఒక ఉన్నతాధికారి పర్యవేక్షణలో విచారణ జరిగిన తరువాత మాత్రమే అది అట్రాసిటీకిందకు వస్తుందా, లేదా అనే విచారణ జరిగిన తరువాత మాత్రమే కేసు పెట్టడం జరుగుతుంది. దానికి సంబంధించినంత వరకు ఎవరైనా అట్రాసిటీని వయలేట్ చేసి, ఎవరైనా అధికారులు యదార్థాలను మభ్యపెట్టే ప్రయత్నం చేసినా కూడా సబ్-ఇన్స్పెక్టరు, సర్కిల్-ఇన్స్పెక్టరు, డి.ఎస్.పిలను సస్పెండు చేసి, వాళ్ళ మీద కేసులు పెట్టిన సంఘటనలు కూడా ఉన్నాయి. ఎస్.సి, అట్రాసిటీ కేసులను వయెలేట్ చేసే పరిస్థితిలో ఏ అధికారి ఉన్నా కూడా వారిని ఉపేక్షించే కార్యక్రమాలు ఈ ప్రభుత్వం దగ్గర లేవు. ఈ చట్టాన్ని పరిరక్షించే బాధ్యత ఈ రాష్ట్ర ప్రభుత్వం మీద ఉంది. అందుచేత ఎవరూ కూడా వారి ఆత్మగౌరవం కించపరిచే కార్యక్రమాలు చేశామని బావించవద్దు. మిస్‌యూజ్ చేయకూడదని మనందరం ముక్తకంఠంతో చెపుతున్నాము. ముద్దాయిలుగా వుండి ఎస్.సి, ఎస్.టికి సంబంధించిన వారు ఎవరైనా వస్తే వారిని వదిలే ప్రసక్తే లేదని ప్రభుత్వం యొక్క నిర్ణయం. థాంక్యూ.

MR CHAIRMAN: Now, Question Hour is over. Mr. Sudhakar Babu, please take your seat. You come with a Motion then I will allow for half an hour discussion on the subject.

శ్రీ వెంకట సతీష్ కుమార్ రెడ్డి సింగారెడ్డి : అధ్యక్షా, నాకు ఒక్క నిమిషం టైం ఇవ్వండి.

MR CHAIRMAN: No, No. I am not allowing you Mr. Sudhakar Babu. You come with a Motion then I will allow. I have given enough time. There is a specific time limit for each and every question during the Question Hour. You want to disobey that

procedure. I also know it is a very important subject. But, you can't insist the Chair like this. Please, take your seat.

శ్రీ వెంకట సతీష్ కుమార్ రెడ్డి సింగారెడ్డి: అధ్యక్షా! నా ప్రశ్నే అర్థం చేసుకోపోతే ఎలా, ఒక్క రెండు నిమిషాలు టైం ఇవ్వండి. నా ప్రశ్నకు సమాధానం రాలేదు. సప్లిమెంటరీకి కూడా ఆన్సర్ రాలేదు.

MR CHAIRMAN: I won't allow you. Please, take your seat.

శ్రీ దాడి వీరభద్రరావు: అధ్యక్షా! ఇంకా కొన్ని ప్రశ్నలు ఉన్నాయి.

మిస్టర్ ఛైర్మన్: ఇంకా రెండు ప్రశ్నలు ఉన్నాయి. మెంబరు లాస్ట్ మినిట్ లో అడ్జర్న్‌మెంట్ అడిగారు. That should be answered by the Minister. Now, it is already 11.25 a.m. Still we have to discuss on the Governor's Address and also General discussion on the Budget. Now, with the consent of the House I will close the Question Hour.

శ్రీ మహమ్మద్ జానీ: అధ్యక్షా! ఈ రోజే కాదు రోజూ అదే చేయండి.

మిస్టర్ ఛైర్మన్: ప్రతిరోజూ చేయమంటే చేద్దాము. ఇంకా బాగుంటుంది. Minister has to go by 11 'O' Clock to that House. ఇంకా మూడు ప్రశ్నలు ఉన్నాయి. ప్రతిరోజూ చేయమంటే ఇలానే చేస్తాను. We have to stick to the Rules. No problem to me. Everyone is happy. Only with the consent of the House I am going to close the Question Hour.

శ్రీ దాడి వీరభద్రరావు: అధ్యక్షా! ప్రశ్నలను పోస్ట్‌పోన్ చేయండి.

శ్రీ మహమ్మద్ జానీ: మీ (శ్రీ దాడివీరభద్రరావును ఉద్దేశించి) ప్రశ్నలను పోస్ట్‌పోన్ చేస్తే చేయండి, మిగతా ప్రశ్నలుంటాయి కదా. నా ప్రశ్న ఉంది సార్.

MR CHAIRMAN: I will post the remaining questions to the next due date.

Now, the House is adjourned for 15 minutes Tea Break.
(Then the House adjourned at 11.27 a.m.)

11.50am

**(AFTER TEA BREAK, THE HOUSE RE-ASSEMBLED AT 11.56 A.M.)**

**(HON'BLE CHAIRMAN IN THE CHAIR)**

**---**

PETITIONS

MR. CHAIRMAN: Petition presentation. Seetha Ramulu garu.

శ్రీ చేరుపల్లి సీతారాములు ః అధ్యక్షా, నల్గొండ జిల్లా, రామన్నపేట మండలం, సిరిపురం, కొమ్మాయిగూడెం మరియు చిట్యాల మండలంలోని శివునేరిగూడెం, వనిపాక గ్రామాల రైతుల భూములను ధర్మారెడ్డిపల్లి కాలువ పనుల నిమిత్తం ప్రభుత్వం సేకరించింది. తొమ్మిది సంవత్సరాల క్రితం కాలువ పనులు ప్రారంభించారు. రెండు సంవత్సరాల క్రితం భూసేకరణ జరిపారు. భూములు కోల్పోయిన రైతులు నష్టపరిహారం కొరకు ఆర్.డి.ఓ.గారి ఆఫీసు చుట్టూ తిరుగుతున్నారు. అది నేటికి ఇవ్వలేదు. కాలువ పనులు నత్తనడక నడుస్తున్నాయి. ఇటు భూసేకరణ డబ్బులు రాలేదు, అటు కాలువ పనులు పూర్తికాలేదు. సాగునీరు ఇప్పట్లో వచ్చే పరిస్థితిలేదు. భూములు కోల్పోయిన రైతులకు నష్టపరిహారం వెంటనే ఇప్పించాలనీ, కాలువ పనులు పూర్తిచేసి రైతులకు నీరందించాలనీ అక్కడి రైతాంగం కోరుతున్నారు. నా పాద యాత్ర సందర్భంగా అక్కడి రైతులంతా ఒక విజ్ఞాపన పత్రాన్ని ఇచ్చారు. ఆ విజ్ఞాపన పత్రాన్ని తమరికి అందిస్తున్నాను సార్. ప్రభుత్వం తగు చర్యలు తీసుకోనేందుకు తమరు ఆదేశించాలని కోరుతున్నాను.

(పిటిషన్‌ను అందజేశారు.)

శ్రీ కె.ఎస్. లక్ష్మణ రావు ః అధ్యక్షా, రాష్ట్రంలో 179 ఎయిడెడ్ డిగ్రీ కాలేజీలు ఉన్నాయి, వాటిలో లెక్చరర్ పోష్టులు గత పదిహేనేళ్లుగా భర్తీ చేయలేదు, కాని వాటిని నిషేదిస్తూ ప్రభుత్వం G.O.Ms.No.35 జారీ చేసింది. అయితే ఆ జీవోకు ముందే G.O.Ms. No.12 క్రింద 70 మంది లెక్చరర్స్‌ని అపాయింట్ చేయడం జరిగింది. వారి సర్వీసులని క్రమబద్ధీకరించాలని మీ ద్వారా పిటీషన్ కమిటికి పిటీషన్ అందచేయడం జరుగుతున్నది.

(పిటిషన్‌ను అందజేశారు.)

MR. CHAIRMAN: Now, we will go for discussion on Governor's address. Mr. Razvi, please go ahead.

SRI SYED ALTAF HYDER RAZVI: Mr. Chairman Sir, I would like to thank you for giving the opportunity and His Excellency Governor of Andhra Pradesh on the Motion to thank the Governor. Sir, it was a very extensive speech given by the Governor covering various programmes of the Government and a very extensive budget amounting to Rs.1,45,000 crores. At the same time, he has come with the Government's programme as to how this budget will be spent on various welfare schemes and various Government projects. In this, I would like to start with the issues faced by the people from below poverty line, minorities, backward classes. So, various

issues which are today faced by the State and there are various schemes obviously from the Government to eradicate those issues and problems faced by the public.

12.00 Noon

Similarly, as it has been mentioned in the Governor's address that the Government has taken up two phases of Rachabanda programme, in which, lot of applications have been received, especially for Ration Card for BPL families, Housing, Gas Connection and Kerosene. It was a good programme, but if we see the outcome of the programme, not much has been done. It was promised that lot of ration cards will be given to the poor, to the BPL families, but, merely few coupons were given to take the ration and that too has been withdrawn subsequently. No new ration cards have been issued during the programme.

***Housing -*** As regards 'Housing', it is very important programme, especially in Urban areas, where the housing has become very costly now. Even if the people have to pay the rents, it is very difficult. The Government, since they are doing various programs for poor, viz., Housing for poor in the City. Some areas must be identified and some Government lands too should be identified, on which, the housing should be taken up seriously, because, it is a very prestigious programme. Several applications for housing were received from the poor masses. Similarly there are some lands which were identified. Our Leader in Assembly had to almost lose his life, saving the Government lands from the clutches of land grabbers, where he had proposed housing for poor. It is very sad that the public representatives, who are trying hard to get the housing for poor in and around the City are being attacked. It is really sad that the Government is not taking enough interest and initiative to come up with such programmes. If the Housing is taken-up seriously, lot of problems can be solved. There are several poor families in and around the towns, for whom atleast a lakh houses can be built.

I would further draw the Government's attention to the developmental activities in twin cities. In the limits of Greater Hyderabad Municipal Corporation, lot of problems are being faced due to the projects, which are yet to be taken up viz., MMTS Phase II along with the Railways, the Hyderabad Metro Rail Project, Godavari waters and Krishna Phase-III. I would like to ask the Government through you Sir, as to when, these projects will be taken-up and is there any time frame for completing these projects?

Sir, there is also a mention in the Governor's address about the projects under the Government of India's flagship urban programme of Jawaharlal Nehru National Urban Renewal Mission (JNNURM) to improve the civic infrastructure in urban areas, where there are 252 such projects in pipeline. In these flagship programmes, there is some share of the State Government, which is yet to be released, for which, some of the projects are held-up. I hope Sir, even this share, which is due from the State Government will be released expeditiously.

As regards 'Minorities', I welcome the initiative, where the Hon'ble Chief Minister has raised the budget allocation, which is 62% over and above the allocation of the previous year. At the same time, lot of Minorities Welfare programmes were taken-up by the previous Government and most of them have been shed. There were bankable schemes, Self Help Groups. Special need is required to instruct the Bankers for reviving the Bankable Schemes, because several people are making the applications under the Bankable Schemes, but their applications are held up for some reason and when these people go to bank for getting the loans released, they are facing lot of problems. Thus, the Government should specifically instruct the Banks to release the loans as quickly as possibly to such applicants.

As regards Urdu Academy, Minorities Welfare Commission, there is dearth of personnel. In these institutions, lots of posts have yet to be filled-up. At the same time, as regards A.P. State Wakf Board, still lot of issues are pending and the Board is facing difficulties. There are more than 70000 Wakf Institutions in the State of Andhra Pradesh, covering the land in an extent of Ac. 1.5 Lakhs. There is only one Surveyor for the entire state to man this Ac.1.50 Lakhs of Acre. Repeatedly, the representations have been given to the Government to increase the cadre strength, so as to enable the Wakf Board to function smoothly. There are no sufficient personnel to take care of different works of the Board. Each employee has atleast 3 to 4 additional jobs to do, which is not possible practicably. For years together, the recruitment drive has not been taken-up. Now that the Hon'ble Chief Minister has taken-up the initiative to offer Government jobs to the youths, where about 1.28 Lakhs aspirants could be recruited, we welcome this step. I think, this is 'once in a life-time' opportunity and now, the youth will get the employment. At the same time, one institution, where the recruitments are specifically required is the 'Wakf Board', where, you have to protect thousands of acres of land and unless you have proper mechanism and man-power, the things will not go smoothly.

***Haj House*** – Haj House was promised during the Rachabanda Programme. The Hon'ble Chief Minister visited the old-city and he promised the people that he will come

out with the project. Though a sum of Rs. 12 Crore has been allocated, the project is yet to be taken-up by the Government.

***Urdu Language*** – In the 16 Districts, which are Minority concentrated Districts, the Government has declared 'Urdu' as Second Official Language. About 28 various Departments are conducting the tests for filling up the vacancies. We welcome the initiative of the Government in regard to recruitment of Police Constables, Sub-Inspectors for which, the examinations are being conducted in Urdu Language, considering our representation. Similarly, I request the Government through you Sir, that in all the Departments we have such an option, where a candidate intends to write the examination in Urdu Language, he or she may be permitted to do so. However, in some Departments, it is not being followed.

**(HON'BLE DEPUTY CHAIRMAN IN THE CHAIR)**

***Law and Order*** – Lot has been written in the Governor's address, giving a rosy picture about the Law and Order situation. Sir, I would like to bring to your kind notice that in the past few months, lot of cases were noticed, where especially youth were attacked after asking their names. Specifically speaking, these are the sorts of communal incidents and these incidents have been increased in the recent past. Incidents like chain snatching, vehicles theft are abundant. Crime rate in the City is going up and it is growing at fast pace. I would like to bring the attention of the Government to his particular thing so as to bring the law and order situation under control.

Lastly, regarding some of the promises which have been made to the victims of Macca Masjid blast, against whom cases were booked. I welcome this gesture. This is the first Government, which has compensated the people, who were acquitted by the Court as 'innocents'. However, in this incident, those people were compensated by the Government, who were acquitted by the Court. There are names of other people in the cases, who are shown as 'absconding'. Now that the Court gave its verdict and involvement of these people are not there, since those cases were falsely booked, their names should be withdrawn and the Criminal cases against them be closed.

Similarly, we have seen that when the agitation for separate Telangana was going on, several students were booked. There are many people who are 'first-time offenders'. Their names have come up for various reasons. As far as our knowledge goes, most of the students are very young and classified as history sheet. There are many 'first time offenders' and the cases against them should be withdrawn and the

History Sheets opened should be closed immediately, as promised by the Hon'ble Chief Minister in the A.P. Legislative Assembly.

12.10pm

Similarly, last time, one of the youths, who had strongly protested on that, had committed suicide due to police harassment. In old city of Hyderabad, when the police have opened the Communal History Sheet, about two years ago, there were communal riots in the old City. What has happened, when the Communal History Sheet were opened, these youths are repeatedly called to the Police Station in the name of various festivals. Normally, there are festivals every few days. They are called very now and then

جناب سید الطاف حیدر رضوی (Sri Syed Altaf Hyder Razvi): صاحب! اس میں ہوتا یہ ہے کہ ان کو اپنا کاروبار بند کر کے پولیس اسٹیشن میں جا کر بیٹھنا پڑتا ہے۔ ان کا کاروبار خراب ہوتا ہے اور ان کی آمدنی متاثر ہوتی ہے۔ پھر وہ اس کے بعد یا تو police informers بن جاتے یا پھر بھیک مانگنے پر مجبور ہو جاتے یا پھر کہیں سے سودی قرض لینے پر مجبور ہو جاتے، جس کے بعد وہ قرض واپس نہیں لوٹا سکتے۔ اس طرح سے انہیں کئی دشواریوں کا سامنا کرنا پڑتا ہے۔

I bring to the notice of the Government that where such harassment is being meted out by the Police, such concerned Officers should be punished, else,

جناب سید الطاف حیدر رضوی (Sri Syed Altaf Hyder Razvi): صاحب! پرانے شہر میں یہ پورا ایک syndicate بن گیا ہے۔ یہ informers اگر کسی علاقے میں کوئی well to do شخص ہو تو پولیس کو اس کا نام inform کر دیتے ہیں۔ پھر اس کے ذریعہ یہ پورا کام کرتے۔ اس چیز کو ایک بار سنجیدگی سے لینا چاہئے، کیونکہ لوگ خودکشی کرنے پر مجبور ہو رہے ہیں۔ ایک چوبیس سالہ نوجوان تجارت سے لگا ہوا تھا، جب اس کا کاروبار پورا ختم ہو گیا تو اس نے مجبور ہو کر خودکشی کر لی۔ مرنے سے پہلے اس نے ایک suicide note لکھی کہ پولیس ہراسانی سے تنگ آ کر وہ خودکشی کر رہا ہے۔

I strongly condemn the police atrocities. This should be stopped immediately.

At the same time, what the Budget, the Government has brought, there are several positive things. I appreciate that. At the same time, whatever issues have been raised, I think, the Government will seriously think about this. Thank you for giving me this opportunity.

శ్రీ చేరుపల్లి సీతారాములు : అధ్యక్షా, గవర్నరుగారి ప్రసంగంపై ధన్యవాదాలు తెలియచేయడానికి నాకు అవకాశం ఇచ్చిన మీకు ధన్యవాదాలు. కానీ, వినడానికైనా కనీసం మంత్రులు కొందరు ఉంటే బాగుండేది. సార్. ఏదేమైనా ఈ ప్రసంగం ప్రజలను మభ్యపెట్టే విధంగా, వాస్తవాలను దాచిపెట్టే విధంగా ఉందని నేను అభిప్రాయపడుతున్నాను. ఒక రకంగా ప్రజల చెవిలో పూలు పెట్టినట్లు అయిపోయిందని మనవి చేస్తున్నాను. గడచిన సంవత్సరం ఒక చారిత్రాత్మకమైన సంవత్సరం అని గవర్నరుగారి ప్రసంగంలో ఉన్నది సార్. గడచిన సంవత్సరం ఏ విధంగా చారిత్రాత్మకం? అభివృద్ధిలోనా! లేదా అభివృద్ధికి వ్యతిరేకమైన విషయాలలోనా! ఈ విషయంపై మాకు క్లారిటీ కావాలి. తెలంగాణా అంశంపై వారి ప్రసంగంలో ప్రస్తావించనేలేదు......

శ్రీ పాలడుగు వెంకట్రావు : సార్, గౌరవ సభ్యులు మాట్లాడుతుంటే నోట్ చేసుకోవడానికి మంత్రులు లేరు. తమ పక్కన ఉన్న బెంచెస్ కూడా ఖాళీగా ఉన్నాయి. అధికారులు ఎవరూ లేరు. ఈ విధంగా సభను అగౌరవపరుస్తున్నారు.

శ్రీ చేరుపల్లి సీతారాములు : సార్, అసలు కౌన్సిల్ అంటే అపహాస్యం అయిపోయింది.

శ్రీ పాలడుగు వెంకట్రావు : మంత్రుల విషయంలో ఒకరికి గానీ, పదిమందికి గానీ, డ్యూటీ ఉండి రాలేకపోవచ్చు. కనీసం వారి బాధ్యతను వేరే వారికి అప్పజెప్పితే, వారు వ్రాసుకుంటే బాగుండును. ప్రభుత్వాధికారులైనా ఉండాలి కదా! Then you can adjourn. When the Officers come, we can resume. అంతమాత్రం అధికారులు రాలేరా? ఫైనాన్స్ వారు గానీ, జి.ఎ.డి. అధికారులు గానీ ఎవరో ఒకరు రావాలి కదా! Sorry Sir, there must be some limit for patience and respect also. The Officers are expected to be here. There is no meaning in continuing like this.

MR. DEPUTY CHAIRMAN: Wait for two minutes. The officers may come.

SRI PALADUGU VENKATA RAO: I want apology from the Officers.

శ్రీ కొంపల్లి యాదవ రెడ్డి : ఒక్కరోజైతే చెప్పవచ్చు సార్, రోజూ ఇలాగైతే ఎలా? సభను వాయిదా వేయండిసార్.....

(అంతరాయం)

శ్రీమతి గల్లా అరుణకుమారి: అధ్యక్షా, మేము గౌరవ సభ్యులు చెప్పిన ముఖ్యమైన విషయాలను నోట్ చేసుకుంటున్నాము. అధికారులను పిలిపిస్తాము.

శ్రీ బి. వెంకటేశ్వర్లు ః అమ్మా మేము మీ గురించి మాట్లాడడం లేదు. కౌన్సిల్‌కు ఒక గ్రూప్ ఆఫ్ మినిస్టర్స్ ఉన్నారు. ' ఏ 'గ్రూపు, 'బి' గ్రూపు అని పేరుకే పెట్టారు గానీ, ఇక్కడ మాత్రం ఎవరూ ఉండడం లేదు.

శ్రీ బి. మోహన్ రెడ్డి ః అసలు శాసనమండలి అంటేనే చిన్నచూపు ఉన్నట్లుంది సార్.

శ్రీ కొంపల్లి యాదవ రెడ్డి ః దయచేసి సభను వాయిదా వేయండి సార్. ఇది ఒక మంచి సాంప్రదాయం అవుతుంది. Let it go on record. You adjourn the House Sir.

శ్రీ జూపూడి ప్రభాకర రావు ః అధ్యక్షా, అనేకమైన విషయాలమీద మనకు నచ్చకపోతే వాయిదా వేస్తున్నాము. But it is literally insulting the Upper House. This is not the way of running the House. All the Ministers and the Officers should be available here. సభను ఈ విధంగా ఎలా నడిపిస్తారు? హౌజ్‌ని ఈ విధంగా ఎలా నడిపిస్తారు? సభను వాయిదా వేయండి. రికార్డులలోకి వెళ్లనివ్వండి. సభాగౌరవాన్ని కాపాడండి. మేమేమీ పనిలేక ఇక్కడకు రాలేదు సార్. Why other responsible Ministers are unable to come to the House.

MR. DEPUTY CHAIRMAN: The House is adjourned for 10 Minutes.

(Then the House adjourned at 12.19 p.m., to meet again after 10 Minutes)

మ. 12.30

(THE HOUSE REASSEMBLED AT 12:36 P.M.)
(HON'BLE DEPUTY CHAIRMAN IN THE CHAIR)

శ్రీ చెరుపల్లి సీతారాములు : అధ్యక్షా, అధికారులు కానీ, మంత్రులు కానీ సభలో లేరని సభను కొంత సేపు తమరు వాయిదా వేశారు. మళ్లీ సభను ప్రారంభించిన తరువాత కూడా ఇంకా అధికారులు గానీ, మంత్రులు గానీ వచ్చినట్లు లేదు. ఇప్పటికైనా మన శాసన మండలి యొక్క గౌరవాన్ని నిలబెట్టడానికి తగు చర్యలు తీసుకోవాలని తమరి ద్వారా నేను ఈ రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరుతున్నాను. ఎందుకంటే ప్రతిసారీ సభలో చర్చ జరుగుతున్నది. కానీ, సభలో మంత్రులుగానీ, అధికారులు గానీ ఉండడం లేదని, వారు కూడా సభలో ఉండాలని ప్రతీసారీ మనం అనుకుంటున్నాము తప్ప వారు సభకు వచ్చేలా మనం చేయలేకపోతున్నాము. అధికారులు, మంత్రులు కూడా సభకు వచ్చేలా చూడడం ద్వారా ఈ కౌన్సిల్ యొక్క గౌరవాన్ని కాపాడి, ఈ సభను ముందుకు నడిపించాలని మరొక్కసారి విజ్ఞప్తి చేస్తున్నాను. గవర్నరుగారి ప్రసంగానికి ధన్యవాదాలు తెలిపే కార్యక్రమంలో భాగంగా ఈరోజు మనం సభలో మాట్లాడుతూ ఉన్నాము. మొదట్లోనే నేను గవర్నరుగారి ప్రసంగం అనే అంశాన్ని

ప్రస్తావనకు తీసుకురావడం జరిగింది. గడచిన సంవత్సరం చారిత్రాత్మక సంవత్సరం అని అన్నారు. కానీ గడచిన సంవత్సరాన్ని ఈ రాష్ట్రంలో ప్రభుత్వం ఉన్నదా లేదా అని అర్థం కాకుండా ఉన్నటువంటి సంవత్సరంగా మేము భావిస్తున్నాము. ఎందుకంటే తెలంగాణ ప్రత్యేక రాష్ట్రానికి సంబంధించి చాలా పెద్ద ఎత్తున తెలంగాణావాదులు ఉద్యమాన్ని చేపట్టడం జరిగింది. కాంగ్రెసు పార్టీకి చెందిన తెలంగాణ ప్రాంత మంత్రులందరూ ఆ సమయంలో తెలంగాణ రాష్ట్ర సాధన కోసం ఢిల్లీలో మకాం వేయడం జరిగింది. తెలంగాణ ఉద్యమ సమయంలో తెలంగాణ ప్రాంతానికి చెందిన మంత్రులు ఆంధ్ర ప్రాంతానికి వెళ్లలేనటువంటి పరిస్థితి, ఆంధ్ర ప్రాంతానికి చెందిన మంత్రులు తెలంగాణ ప్రాంతానికి రాలేకపోయనటువంటి పరిస్థితులు దాపురించాయి. గత సంవత్సరం 45 రోజులపాటు సకల జనుల సమ్మె జరిగింది. ఆ సకల జనుల సమ్మె ప్రభావం గురించి నిన్ననే ముఖ్యమంత్రిగారు శాసనసభలో చెప్పడం జరిగింది. ఇప్పుడు వాడుకోవలసిన నీటిని ఇంతకు ముందే మనం వాడేశాము. కారణం ఏమిటంటే, సకల జనుల సమ్మె జరిగిన సమయంలో బొగ్గు ఉత్పత్తి కాక, కరెంటు ఉత్పత్తి లేక ఇబ్బందులు ఎదుర్కోవడం వల్ల, ఎండాకాలంలో వాడే నీటిని వానా కాలంలోనే మనం వాడడం జరిగిందని స్వయంగా ముఖ్యమంత్రిగారే శాసనసభలో ప్రస్తావించడం జరిగింది. గత సంవత్సరం చారిత్రాత్మక సంవత్సరం అంటే, ఏ రకంగా గడచిన సంవత్సరాన్ని చారిత్రక సంవత్సరంగా అర్థం చేసుకోవాలో మాకు తెలియడం లేదు. తెలంగాణ సమస్యనుగానీ, సకల జనుల సమ్మె సమస్యనుగానీ, గవర్నరుగారి ప్రసంగంలో ఏమాత్రం ప్రస్తావించకపోవడం చాలా బాధాకరమైనటువంటి విషయం.

శ్రీ బి.మోహన్ రెడ్డి : అధ్యక్షా, ఇంతకు ముందు సభలో అధికారులు లేకపోవడం వల్ల తమరు సభను కొంతసేపు వాయిదా వేశారు. సభ మళ్లీ ప్రారంభం కాగానే అధికారులు వచ్చి మేము సభలో మాట్లాడుతున్న విషయాలను నోట్ చేసుకుంటారని ఆశించాము. మేము ఆశించిన స్థాయిలో సభలో మార్పు లేదు. మేము ఈ రోజు సభలో మాట్లాడే విషయాలను అధికారులెవరైనా నోట్ చేసుకుని, ఆ విషయాలను ముఖ్యమంత్రిగారి దృష్టికి తీసుకువెళితే, వారు ఆ విషయాలన్నింటిపై తగిన సమాధానమిచ్చే అవకాశముంటుంది. శాసన మండలి యొక్క గౌరవం ఉండాలా ? వద్దా ? కొంచెం ఆలోచన చేయండి.

మిస్టర్ డెప్యూటీ ఛైర్మన్ : జి.ఎ.డి. అధికారులను కౌన్సిల్‌కు రావలసిందిగా ఫోన్ చేయడం జరిగింది. అధికారులు సభకు వస్తున్నారు.

మ.12.40

(అంతరాయం)

శ్రీ పాలడుగు వెంకటరావు ః  మంత్రులందరూ వారి వారి డిపార్టుమెంట్‌కు ఒక మాట రాశారు. ముఖ్యమంత్రిగారికి హౌజ్ యొక్క భావాన్ని తెలియజేయవలసింది అధికారులే.

మిస్టర్  డెప్యూటీ ఛైర్మన్ ః  అధికారులు వచ్చేస్తున్నారు.

శ్రీ వై.వి.బి. రాజేంద్ర ప్రసాద్ ః సభ రేపటికి వాయిదా వేయండి సార్.

శ్రీ పాలడుగు వెంకటరావు ః  అడ్జర్న్‌మెంట్ వద్దు.  సభ జరగనివ్వండి.  ఎవరినైనా అధికారులను కూర్చొని రాసుకోమనండి.

(అంతరాయం)

శ్రీ పితాని సత్యనారాయణ ః  అధ్యక్షా,  సభ్యులకు సంబంధించినంతవరకు మా మంత్రి సోదరి సబితా ఇంద్రారెడ్డిగారు నోట్ చేసుకుంటున్నారు.  అంతేగాకుండా శాసనమండలిలో  ముఖ్యమంత్రికి సంబంధించి మీరు మాట్లాడిన ప్రతి మాటా కూడా రికార్డు చేసి వారికి అందచేయడం జరుగుతుంది. అలాగే మీకు జవాబు చెప్పడానికి సిద్ధంగానే ఉంటాము.

శ్రీ దాడి వీరభద్రరావు ( స్థానికసంస్థలు ) ః  అధ్యక్షా,  సభా సాంప్రదాయాలనేవి కొన్ని ఉంటాయి. సభలో సిస్టమ్స్ అనేవి కొన్ని ఉంటాయి.  అధికారులు చేసే పనులు మేము చేస్తాము, మేము రాసుకుంటామని మంత్రులంటున్నారు.  అది జరిగే పనికాదు.

శ్రీమతి సబితా ఇంద్రారెడ్డి ః మేము చేస్తాము.

శ్రీ దాడి వీరభద్రరావు ః  మీరు చేస్తారు కాదనడం లేదు.  చేయాల్సిన వాళ్ళు, రావల్సినటువంటి వాళ్ళు రాలేదు.  ఫైనాన్స్ డిపార్టుమెంట్, ఇతర డిపార్టుమెంట్  అధికారులు కూడా కూర్చోవాలి.  స్థలం చాలకపోతే బయట అయినా కూర్చోవాలి.  ఎవరూ రాని పరిస్థితులలో  ఇక్కడ సభ జరపడం కరెక్టు కాదు.  అధికార పార్టీ సభ్యులు, మేము  చేసిన సూచనలు రికార్డు చేసుకోవాలి.  ఒకసారి వాయిదా వేశారు. అయినా  ఇంకా అధికారులెవరూ రాలేదు.  అధికారులు సభకే గౌరవం  ఇవ్వలేని పరిస్థితి ఉంటే  దేనికి సార్ ఈ గోలంతా.  అధికారులు వచ్చేవరకు దయచేసి సభను వాయిదా వేయండి.

శ్రీ ఎల్లారెడ్డిగారి శివరామిరెడ్డి ( స్థానికసంస్థలు ) : అధ్యక్షా, నేను మాట్లాడాను. వాళ్ళు వస్తున్నారు. అదీగాక ఇక్కడ ప్రొసీడింగ్స్ నోట్ చేసుకుంటున్నారు. ఈ రికార్డులన్నీ కూడా పంపిస్తాను. కాబట్టి ఇప్పుడు సభను జరగనివ్వండి. వాళ్ళు త్వరలోనే వచ్చి మాట్లాడుతారు.

(అంతరాయం)

శ్రీ దాడి వీరభద్రరావు : అధ్యక్షా, అధికారులు వచ్చాక మాట్లాడనివ్వండి. ఆ ఛైర్‌కు గౌరవం ఏమి ఉంది. ఛైర్‌కు మేము గౌరవం ఇస్తాము.

శ్రీ జూపూడి ప్రభాకరరావు : అధ్యక్షా, అధికారుల కోసం ఎమ్మెల్సీలు, ఛైర్మన్ వెయిట్ చేసే పార్లమెంటరీ సాంప్రదాయం కాదు మనది. They have to follow the rules of the House. What you are going to give the message. మీరంతా ముఖ్యమంత్రిగారిని ఇన్‌సల్ట్ చేయదలచుకున్నారా? By not presenting the Ministers and concerned officers here, your duties are allocated సభను పది నిమిషాలు వాయిదా చేశారు. తిరిగి సమావేశం అయిన తర్వాత అందరూ వచ్చి కూర్చున్నాము. This is not the way of functioning the House. పార్లమెంట్ సాంప్రదాయం కూడా కాదు. దయచేసి రూల్స్ బుక్ తీసుకుని చూడండి. ఎవరున్నా, లేకపోయినా హౌజ్ పరువును, ప్రతిష్టను కాపాడగలిగితేనే మనం ఇక్కడుండాలి. మనం దానికి అతీతులుగా, ఎవరి కోసమో ఎదురు చూసే విధంగా హౌజ్‌ను నడపడానికి వీలు లేదు. ఇది పెద్దల సభ. అసెంబ్లీలో జరగకపోయినా, ఇక్కడ కాపాడుతున్నామనే భావన ప్రజలలో ఉంది. అధికారులు లేరు కాబట్టి అడ్జర్న్ చేసుకొని వెళ్ళిపోయారు అనే సాంప్రదాయాన్ని కొనసాగించవద్దు. వాళ్ళు వస్తారంటే అప్పటిదాకా మనం బయట ఉందాము.

శ్రీ ఎల్లారెడ్డిగారి శివరామిరెడ్డి : వాళ్ళ కోసం మనం బయటకు పోతే మంచిది కాదు. వాళ్ళు వస్తున్నారు. ఒక పది నిముషాలలో వాళ్ళుంటారు.

శ్రీ బి.మోహన్ రెడ్డి : అధ్యక్షా, సభా సాంప్రదాయాలను కాపాడాల్సిన అవసరం ఛైర్మన్‌గారిపై ఉంటుంది. అధికారులు లేరనీ, ఎవరూ నోట్ చేసుకునే వాళ్ళు లేరనీ, ఇది పద్ధతి కాదనీ చెప్పి సభను పది నిముసాలు వాయిదా వేశారు. తిరిగి తొందరగానే ప్రారంభం కాగానే అధికారులు వచ్చారేమో శాసనమండలికి విలువ వచ్చిందనుకున్నాము. అధికారులు లేరు మంత్రులు, రాసుకుంటున్నామన్నారు సంతోషం. అధికారులు రాసేదానికో, మంత్రులు రాసేదానికో, ముఖ్యమంత్రిగారికి రెప్రజెంట్ చేయడానికో తేడా ఉంటుంది. అధికారుల పనులు అధికారులు చేయాలి. మంత్రుల పనులు మంత్రులే చేయాలి. రెండు పనులు మేమే చేస్తామంటే ఎలా? విషయాన్ని మీకే వదిలేస్తున్నాము.

(అంతరాయం)

శ్రీ చుక్కా రామయ్య ః అధ్యక్షా, ఛైర్ పర్మిషన్ లేకుడా మాట్లాడే అలవాటు నాకు లేదు. సభ సజావుగా నడిపించాల్సిన బాధ్యత ప్రభుత్వానిది. ఇవాళ ఛైర్మన్ అడ్జర్న్ చేయడం ప్రభుత్వానికి ఒక హెచ్చరిక. సభ సజావుగా నడవడానికి విప్స్‌ను, అందరి అటెండెన్స్ కొరకు అధికారులను ఏర్పాటు చేసుకున్నారు. ఇంతమంది ఉన్నా కానీ సభను సజావుగా నడిపించలేనందుకు మనమందరమూ పశ్చాత్తాప పడాలి. అంతేకాదు అధికారులను భిక్షాటన చేసుకోవాల్సిన గతి వచ్చిందా? అని అడుగుతున్నాను. అయ్యా, మీరు మా ఇంటికి రండి, మా మొర వినండి అని అడగాల్సిన గతి వచ్చిందా? ఈ పరిస్థితికి కారణమైన అధికారుల మీద మీరు ఏమి చర్యలు తీసుకుంటున్నారో చెప్పండి. వాళ్ళు వస్తారు ఆపండి అని అడుగుతున్నారే, అది ఎంత అగౌరవంగా ఉందో చెప్పండి. రాకపోతే ఎందుకు రాలేదని అడిగే ధైర్యం మనకు లేదా అని నేను అడగదలచుకున్నాను.

శ్రీ సింగం బసవ పున్నయ్య ః అధ్యక్షా, ప్రస్తుతం ఎమ్మెల్సీల పని ఎలా ఉందనే దానికి ఒక కథ చెప్తాను ఇంకేమీ చెప్పను. ''ఒక డెబ్భై సంవత్సరాల మహిళ జన్మదినం చేసుకుంటోంది. అదే వయసు సన్నిహితులు ముందురోజు ఆమె వద్దకు వచ్చి రేపు మీ జన్మదినం కాబట్టి మీకు ఎలాంటి బహుమతి ఇష్టమో చెప్పమన్నారు. ఆమె బహుమతి వద్దంది. కానీ వారు చెప్పమన్నారు. అప్పుడు ఆ మహిళ మీరు తెచ్చే బహుమతి ఎందుకూ పనికి రానివి అయ్యి ఉండాలని, అలాగే బయట పడేయ్యడానికి కూడా వీలుండకూడదని అంది. రెండో రోజు భార్యా, భర్తలతో సహా అందరూ కలిసి వెళ్ళి టీ పార్టీ చేసుకున్నారు. ఏం బహుమతి తెచ్చారని సన్నిహితులను ఆమె అడిగితే, వారు ముసలి మొగుడ్ని బహుమతిగా చూపించారట. ఎందుకూ పనికిరాడు, బయటపడేయ్యడానికి వీలులేదు''. మా ఎమ్మెల్సీల కేసు కూడా అంతే. అంతకన్నా ఏమీ లేదు.

(అధికార, ప్రతిపక్ష సభ్యుల నవ్వులు)

శ్రీ పితాని సత్యనారాయణ ః లెజిస్లేటివ్ కౌన్సిల్ సభ అంటే ఎంతో గౌరవంగా భావిస్తున్నాము. సమస్యలు చర్చించి, వాటి పరిష్కారానికి మేధావులు లెజిస్లేటివ్ కౌన్సిల్‌లో ఉన్నారని ముఖ్యమంత్రి, అధికారులు, ప్రభుత్వ యంత్రాంగానికి శాసనమండలిపై ఎప్పుడూ ప్రేమా, గౌరవం ఉన్నాయి. పార్లమెంటరీ సిస్టమ్‌లోనూ, లెజిస్లేటివ్ సిస్టమ్‌లోనూ షార్ట్‌హ్యాండ్‌లో ప్రొసీడింగ్స్ రికార్డింగ్ అవుతూ ఉంటుంది. ఉన్నత అధికారులు లోపలకు వచ్చి ఇక్కడ పోడియంలో కూర్చొనే అవకాశం ఉంది. అలాగే కింది స్థాయి అధికారులు కూడా సభ వెలుపల కూర్చొని నోట్ చేసుకునే సాంప్రదాయం కొనసాగిస్తున్నారనే విషయం నా దృష్టికి వచ్చింది. ఈ రోజు జరిగిన వైఫల్యాన్ని ముఖ్యమంత్రిగారి దృష్టికి తీసుకువెళ్తాము.

మ. 12.50

భవిష్యతులో ఇటువంటివి ఉత్పన్నం కాకుండా, సభ సవ్యంగా నడిచే కార్యక్రమాలు చేపట్టవలసిందిగా డెప్యూటీ ఛైర్మన్‌ను కోరుతున్నాను. అలాగే సభ్యులందరూ కూడా సభ జరిగేవిధంగా సహకరించవలసిందిగా కోరుకుంటున్నాను.

శ్రీ డి. శ్రీనివాస్ ( అసెంబ్లీ ) : రామయ్య గారు చాలా గౌరవంగా చెప్పారు. ఆయన చెప్పిన దానికి మేము ఏకీభవిస్తున్నాము. ఇందులో పొరపాట్లు జరుగుతున్నాయి, దానిని మనమందరమూ గమనిస్తూ కూడా ఒక పొరపాటు చేస్తున్నాము. మనమే మనము ఈ సభను అగౌరవపరచుకుంటున్నాము, నేను అందరినీ కోరేదేమిటంటే దయచేసి ఆ విధంగా జరగనివ్వకండి. పొరపాటు చేస్తున్నవారికి వారి యొక్క స్టాట్యుటరీ డ్యూటీస్ ఎవరైతే చేయడం లేదో, అటువంటి వారిపై ప్రభుత్వం ఎటువంటి చర్యలు తీసుకోవాలో, తప్పకుండా తీసుకోవలసిందే. దీనికి ఛైర్మన్ గారు రికమెండ్ చేయవలసిందే. అంతేగాకుండా మీరు సభను అరగంట గానీ, గంట గానీ, ఏదైనా పరిస్థితికి అనుగుణంగా కొంతసేపు అడ్జర్న్ చేశారు, దాని తరువాత ఒక అరడజను మంది మంత్రులు వచ్చారు కానీ, అధికారులు రాలేదు. ఇటువంటిది మన కౌన్సిల్‌లో జరగకూడదు. "Council" it's an Upper House. It has its own Credibility, own Honor and own Respect, let us not try to bring it down. Therefore, one word from the Hon'ble Chair, ఈ రోజు సభలో హాజరు కావలసిన అధికారులు రానందువలన వారిపై చర్య తీసుకోవడానికి పెద్ద తీర్మానం చేయవలసిన అవసరం లేదు కానీ, Let us not give so much of importance. It's their official duty. కనుక ఛైర్మన్ గారు మీరు ఒక మాట చెప్పి దీనిపై సంబంధిత మంత్రులకు కానీ, ప్రభుత్వానికి గానీ ఏ రకంగా తెలియజేస్తారో kindly take action as per rules మనం మటుకు మన సభను అగౌరవపరచుకోకూడదు. ఈ సబ్జక్టును పొడిగించడం వలన సమయం వృధా అవుతుంది. కానీ, వారికి మేము సభకు వెళ్ళకుండా ఉంటే, కరెక్టు కాదు. ఇక్కడ జరుగుతున్న అంశాలను తెలుసుకోవడం వారికి పెద్ద పనేమీ కాదు. ఇక్కడున్నటువంటి స్క్రిప్ట్ రైటర్స్, రికార్డు మొదలైనవి ఉంటాయి. వాటి ద్వారా తెలుసుకుంటారు. అక్కడ అసెంబ్లీలో అయితే మంత్రుల గదులలో కూర్చుని వింటూ, వ్రాసుకుంటారు. కానీ Question is not that much important your presence is important. ఇక్కడ కొంచెం ఇన్‌కన్వీనియెన్స్‌గా కూడా ఉంది. దీనికి నేను ఒప్పుకుంటాను. కానీ, అడ్జస్ట్ చేసుకోవలసిన అవసరం ఉంది. కానీ, ఇంత గ్యాప్ వచ్చి, డిస్కషన్ జరిగిన తరువాత కూడా అధికారులు రాలేదు కనుక వారిపై తప్పనిసరిగా చర్యలు తీసుకోవాలని కోరుతున్నాను. I request the House to run in an Honorable and respected manner.

శ్రీ దాడి వీరభద్ర రావు : అధ్యక్షా, శ్రీనివాసులు గారు చెప్పింది కరక్టు. అయితే, దీనిని గాలికి వదిలేసే పరిస్థితి కాకుండా, మీరు ఉత్తరం వ్రాస్తారు, దానికి సమాధానం ఉండదు...

డెప్యూటీ ఛైర్మన్ : ఖచ్చితంగా ఉత్తరం వ్రాస్తాము, తప్పకుండా యాక్షన్ తీసుకుంటాము...

శ్రీ దాడి వీరభద్ర రావు ః కాదండీ, Government is here, Government should answer. ఈ రోజు కౌన్సిల్ తాలూకు డ్యూటీలను సెక్రటేరియట్ నుండి ఎవరెవరిని అసైన్ చేశారు, వారి పేర్లు, డిజిగ్నేషన్లు మాకు కావాలి. వారిమీద ఏమి చర్యలు తీసుకున్నారనేది మరొక విషయం. అసలు ఈ రోజు రావలసిన అధికారులు ఎవరైతే ఉన్నారో, వారు రాలేదు కాబట్టి, ఆ డ్యూటీలు ఎవరెవరికి వేశారు, ఎవరు వేశారు? అసలు డ్యూటీలు వేశారా, లేదా? వేసి ఉంటే, వారి పేర్లను రేపు ఉదయం సభ ముందు పెట్టవలసిందిగా మీరు ఒక ఆర్డర్ వేయండి.

మిస్టర్ డెప్యూటీ ఛైర్మన్ ః రైట్ సార్... అదేవిధంగా ఈ రోజు ఆబ్సెంట్ అయిన వారి లిస్టును మంత్రిగారు రేపు సభముందు పెడతారు.

శ్రీ పితాని సత్యనారాయణ ః అధ్యక్షా, ఛీఫ్ సెక్రటరీగారితో చెప్పి దానికి సంబంధించిన అధికారులను ఎవరిని కౌన్సిల్‌కు వేశారో, వారి లిస్టు తెప్పించి రేపు ఉదయం సభ ముందు పెట్టే ఏర్పాటు చేస్తాము.

శ్రీ చేరుపల్లి సీతారాములు ః గత సంవత్సరానికి సంబంధించిన అంశాలలో ఇప్పటికే కొన్ని విషయాలు మీ దృష్టికి తీసుకువచ్చాను. ఇందులో సకల జనుల సమ్మె, దాని ప్రభావం, తెలంగాణా సమస్య అపరిష్కృతంగా ఉండడం, అసలు గత సంవత్సరం అంతా రాష్ట్ర పరిస్థితి అస్థవ్యస్థంగా ఉంది. అసలు ఆ సమయంలో ప్రభుత్వం ఉందా, లేదా అనే పరిస్థితి కూడా దాపురించింది. అదేవిధంగా సకల జనుల సమ్మె కారణంగా ఒక ప్రాంతానికి మరొకరు వెళ్ళలేని పరిస్థితి మంత్రులలో ఉంది. ముఖ్యమంత్రి మాత్రం పన్నుల మీద పన్నులు వేయడం, ధరలు పెంచడమనేది జరిగింది. అప్పుడే బస్సు ఛార్జీలు పెంచడం, కరంటు ఛార్జీలు పెంచారు. అలాగే కోట్ల రూపాయల చొప్పున వ్యాట్ పెంచడం జరిగింది. ఆస్థి పన్ను, మున్సిపాలిటీలలో కూడా పన్నులు పెంచారు. ఈ విధంగా మన రాష్ట్రంలో పన్నులు పెంచడమే కాకుండా, కేంద్రంలో కూడా డీజిలు, పెట్రోలు మీద మరింత ధరలు పెంచి, ప్రజలపై అధిక భారం వేశారు. అంటే ఒక ప్రక్క ప్రభుత్వం పనిచేయడమే కాకుండా, ప్రజల మీద పన్నులు కూడా ఆగలేదు. ఈవిధంగా గత సంవత్సరం జరిగింది. గత సంవత్సరం అంతా ప్రజలకు చాలా అన్యాయం జరిగింది. అదేవిధంగా నేరాలు కూడా బాగా పెరిగిపోయాయి. గత సంవత్సరం నేరాల సంఖ్యను పరిశీలించినట్లయితే 2010-11లో హత్యలకు సంబంధించి 2,267 నుంచి 2,522కు పెరిగాయి. అల్లర్లు - 1,713 నుంచి 1,793కు, అత్యాచారాలు - 1,228 నుంచి 1,291కి, దోపిడీలు, బందిపోట్లు 597 నుంచి 638కి, మహిళలపై నేరాలు సుమారుగా - 20,180 నుంచి 22,134, అదేవిధంగా మహిళలపై వేధింపులు 9,720 నుంచి 10,020కి పెరిగింది. ఎస్.సి., ఎస్.టి.లపై అట్రాసిటీ కేసులు 2,405 నుంచి 2,415కు, ఆర్థిక నేరాలు -

8,222 నుంచి 8,299కి పెరిగాయి. సైబర్ నేరాలు 29 నుంచి 53కి, మాదక ద్రవ్యాల నేరాలు 309 నుంచి 357కు పెరిగాయి. అంటే, నేరాలు పెరుగుతూ పోతున్నాయి. దీనిని అరికట్టే పరిస్థితి లేదు. ఇది 2011కు సంబంధించిన ఘనమైన చరిత్ర. కానీ, గవర్నరు గారు జరిగిన పరిస్థితికి భిన్నంగా ప్రసంగించారు. ప్రభుత్వం ఆ విధమైన ఉపన్యాసాన్ని ఆయన చేత ఇప్పించింది. కావున గవర్నరు గారి ప్రసంగానికి మేము అభినందనలు చెప్పలేకపోతున్నాము. అలాగే సంక్షేమము, అభివృద్ధి అని పేర్లు చెప్పారు. ఇందులో 9 సంక్షేమ పథకాలను నా ప్రభుత్వం ప్రవేశపెట్టింది అన్నారు. అందులో రూపాయికి కిలో బియ్యం. రైతులకు వడ్డీ లేని పంట ఋణాలు, లైసెన్సులు కలిగిన సాగుదారుల చట్టం. బలహీన వర్గాల వారి ప్రయోజనం కోసం ఇందిరా జల ప్రభ, ఇందిరా క్రాంతి పథం, మహిళా స్వయం సహాయక బృందాలకు వడ్డీ లేని ఋణాలు, రాజీవ్ యువకిరణాలు, ఇవన్నీ క్రొత్త పథకాలా సార్. అన్నీ పాత పథకాలే. రెండు రూపాయలకు కిలో బియ్యం తీసివేసి, ఒక్క రూపాయికి కిలో బియ్యం ఇచ్చారు. సంతోషం, మాకేమీ అభ్యంతరం లేదు. ఒక రూపాయి మాత్రం ఎందుకు అధ్యక్షా, ఫ్రీగానే నెలకు 30 కిలోల బియ్యం ప్రజలకు ఉచితంగా ఇస్తేనే మంచిది.

శ్రీ బి. చెంగల్ రాయుడు ః అందులో 20 పైసలు డీలర్లకు, మరొక 20 పైసలు గోతానికి వెడుతున్నాయి...

శ్రీ చేరుపల్లి సీతారాములు ః అందుకనే ఊరికే ఇవ్వమనండి అధ్యక్షా. అలాగే కుటుంబానికి ఒక 30 కిలోల బియ్యాన్ని ఉచితంగా ఇస్తే, పేద ప్రజలకు ఉపయోగపడుతుంటే మాకు ఏమీ అభ్యంతరం లేదు. కానీ మీరు ఇచ్చింది వారు అడిగితే ఇచ్చింది కాదు, రాజకీయ ప్రయోజనాల కోసమూ, వై.ఎస్. రాజశేఖర్ రెడ్డి గారి పేరు మరిచిపోవడానికి ఉపయోగపడే పథకాలు తప్ప, క్రొత్త పథకాలైతే అర్థం చేసుకోవచ్చు.

***మ.1.00***

రాజకీయ ప్రయోజనాల కోసం కొన్ని పథకాలకు పేర్లు మార్చి ప్రకటిస్తున్నారు తప్ప ప్రజల మీద ప్రేమ, అభిమానాలు లేవని నాకున్నటివంటి అభిప్రాయం. అందుకనే తొమ్మిది పథకాలు నేను ప్రవేశ పెట్టానని చెప్పుకోవడం హాస్యాస్పదం. ఒక్కొక్క పథకం గురించి చెప్పాలంటే చాలా సమయం పడుతుంది. పథకాల పేర్లు చెప్పి ప్రజలను మభ్యపెట్టడం మోసగించడం తప్ప మరొకటి కాదని మీ దృష్టికి తీసుకువస్తున్నాను.

**<u>రాజీవ్ యువ కిరణాలు:</u>**

రాజీవ్ యువ కిరణాలు అని చెపుతున్నారు. ఇప్పటికే లక్షల మంది అవుట్ సోర్సింగ్, కాంట్రాక్ట్, గౌరవ వేతనం కింద ఉద్యోగాలు చేస్తున్నారు. వారికి జి.ఓ.నెం.3 అమలు కావడం లేదు. వాళ్ళకు ఉద్యోగ భద్రత లేదు, మెటర్నటీ లీవు లేదు రకరకాల ఆందోళనలు చేస్తున్నారు. రోజూ వేల మంది ఇందిరా పార్కు దగ్గర ధర్నాలు చేస్తున్నారు. కానీ ఇప్పుడు 15 లక్షల మందికి మేము ఉద్యోగాలు ఇస్తాము అని చెప్పారు. ఇల్లు అలకగానే పండగ కాదు. అవుట్ సోర్సింగ్, కాంట్రాక్ట్, గౌరవ వేతనం కింద పనిచేసే వారికి ఉద్యోగ గ్యారంటీ ఇవ్వండి, వారిని రెగ్యులరైజ్ చేయండి, జి.ఓ.నెం.3 అమలు చేయండి, మిగిలిన వారందరికీ కూడా ఇవ్వండి, ఉద్యోగాలు ఇవ్వడానికి మేము అభ్యంతరం చెప్పడంలేదు కానీ ఉద్యోగంలో ఉన్న వారి పరిస్థితి ఏంటి. దీని గురించి ఆలోచించకుండా ఏవో పథకాలు మార్చి, పథకాల పేర్లు చెప్పడం వల్ల ప్రయోజనం లేదని నేను తమరి దృష్టికి తీసుకువస్తున్నాను.

**సాగునీటి ప్రాజెక్టులు:**

సాగునీటి ప్రాజెక్టు గురించి అందరూ మాట్లాడినటువంటి అంశం, పెద్దలు వీరభద్రరావు గారు నిన్ననే చాలా విషయాలు మాట్లాడారు. వేల కోట్ల రూపాయలు ఖర్చు పెట్టాము. కానీ సాగునీరు లేదు. త్రాగునీరు కూడా సక్రమంగా అందే పరిస్థితి లేదు. ఇప్పటికైనా ప్రాధాన్యతా క్రమాన్ని ఎంచుకొని, దాని ప్రకారంగా ప్రాజెక్టుల నిర్మాణం జరగాలని నేను ప్రభుత్వం దృష్టికి తీసుకువస్తున్నాను. ప్రతి సంవత్సరం ప్రాధాన్యతా క్రమంలో ప్రాజెక్టుల నిర్మాణం చేస్తున్నామని చెపుతున్నారు కానీ అలాంటి ప్రాధాన్యతా క్రమాన్ని రూపొందించిందీ, అమలు చేసిందీ లేదు. పోయిన సంవత్సరం రూ.15 వేల కోట్లు ఇస్తే పాత బకాయిలకే రూ.9 వేల కోట్లు పోయాయి. బడ్జెట్ ప్రసంగం వచ్చినపుడు వాటి అంకెల వివరాలు మాట్లాడతాము. అప్పుడు ఆ విషయాన్ని ప్రస్తావిస్తాము. ఇప్పటికైనా ప్రాజెక్టుల ప్రాధాన్యతా క్రమాన్ని గుర్తు పెట్టుకోండి. వెనకబడిన ప్రాంతాలను దృష్టిలో పెట్టుకోండి వాటికి నిధులు ఇచ్చి ఖర్చు పెట్టాలని ఈ సందర్భంగా విజ్ఞప్తి చేస్తున్నాను.

**చిన్ననీటి వనరులు:**

సాధారణమైన చిన్ననీటివనరులకు సంబంధించిన విషయంలో, చిన్న నీటి వనరులు కూడా పూర్తి కానటువంటి పరిస్థితి. నల్గొండ జిల్లాకు సంబంధించినటువంటి మీకు తెలుసు, పిల్లాయిపల్లి కాలువ, ధర్మారెడ్డిపల్లి కాలువ, బునాదిగాని కాలువలు సంవత్సరాల తరబడి రూ.20/-, 15/-, 10/- కోట్లకు సంబంధించినవి. తొమ్మిది సంవత్సరాల క్రితం మంజూరు అయి పునాది రాళ్ళు వేశారు. ఈ రోజుకు ఆ పనులు పూర్తి కానటువంటి పరిస్థితి. మెట్ట ప్రాంతాలకు చిన్న నీటి వనరులు, తగిన నిధులు

ఇచ్చి సకాలంలో పూర్తి చేస్తే చెరువులు నిండేవి, భూగర్భ జలాలు పెరిగేవి, ప్రజలకు ఉపయోగపడేవి, రైతాంగం మిమ్మల్ని అభినందించేది. అలాంటి పరిస్థితి లేదు కాబట్టి ఇప్పటికైనా చిన్న నీటి వనరుల విషయంలో ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని ఈ సందర్భంగా మీ దృష్టికి తీసుకువస్తున్నాను.

**రచ్చబండ:**

గవర్నరుగారి ప్రసంగంలో రచ్చబండ గురించి చాలా గొప్పగా చెప్పారు. ముఖ్యమంత్రిగారు ఎక్కడ ఉపన్యాసాలు ఇచ్చినా కూడా రచ్చబండ గురించి చాలా గొప్పగా చెపుతారు. అసలు తెలంగాణా ప్రాంతంలో రచ్చబండ జరిగిందా, తెలంగాణా ప్రాంతంలో మంత్రులు గ్రామాలకు పోయారా అని అడుగుతున్నాను. రచ్చబండ, రొచ్చుబండ కింద మారిందని మంత్రులే మాట్లాడుతున్నారు సార్. మంత్రులే బాయ్‌కాట్ చేసి హాజరుకానటువంటి పరిస్థితి. కానీ గవర్నరుగారి ప్రసంగంలో 50 లక్షల కుటుంబాలకి న్యాయం జరిగిందని చెప్పారు ఇది వాస్తవమా. ఒట్టిగనే అంకెలు రాసుకోవడం కాదు. మేము చాలా గ్రామాలు తిరిగాము. అయ్యా రచ్చబండ లో మేము ధరఖాస్తులు ఇస్తే, మా దరఖాస్తులకు మోక్షం లేదు. మా ఇళ్ళు, పెన్షన్లు మంజూరు కాలేదని ఇప్పటికీ అనేక గ్రామాల్లో అంటున్నటువంటి పరిస్థితి. అంకెలు రాసుకొని గొప్పలు చెప్పుకోవడం, గవర్నరు గారిచేత అలాంటి ప్రసంగము చెప్పించడం చాలా బాధాకరం. కొంత మందికి కొన్ని ప్రాంతాలలో దరఖాస్తులు రావచ్చు కొన్ని జరగొచ్చి, కానీ 50 లక్షల కుటుంబాలకు రచ్చబండ వల్ల న్యాయం జరిగింది అనేది పచ్చి అబద్దం అధ్యక్షా. ఆ విధమైన ఉపన్యాసాలు ఇవ్వడం మంచిది కాదని మీకు చెప్పదలచుకున్నను.

**రాబడి:**

ఈ సంవత్సరం మేము రాబడి బాగా పెంచుకున్నాము అని చెప్పారు. వాస్తవమే, రాబడి మాత్రం చాలా దండిగా పెంచుకున్నారు. వ్యాట్ పేరుమీద, పన్నుల పేరు మీద, ధరల పేరు మీద, వాణిజ్య పన్నుల మీద 34% పెంచుకున్నట్లుగా, 95% వసూలు చేసుకున్నట్లుగా గవర్నరుగారి ప్రసంగంలో ఉంది. రాబడి పెరిగిన మాట, ప్రజల మీద భారం పడిన మాట వాస్తమే సార్. ఆ విషయంలో గవర్నరుగారి ప్రసంగాన్ని అభినందిచవచ్చు. మిగతా విషయాలలో అభినందించే ప్రసక్తే లేదు.

**ప్రజాపంపిణీ వ్యవస్థ:**

ప్రజాపంపిణీ వ్యవస్థ మెరుగుపరిచాము అని చెప్పారు. ఎక్కడ మెరుగుపరిచారు. ఎన్నికల మానిఫెస్టో లో బియ్యం 30 కిలోలు ఇస్తాము అని చెప్పారు. కానీ ఇస్తున్నది మనిషికి నాలుగు కిలోల చొప్పున 16 కిలోలు ఇస్తున్నారు. మంచి నూనె అరకేజీ కూడా ఇవ్వడం లేదు. గోధుమలు, కందిపప్పు

ఇవ్వడం బంద్ అయింది. చెక్కర ఒక కేజీ ఇస్తున్నారు. అసలు గ్యాస్ నూనె ఇచ్చే పరిస్థితే లేదు. ప్రజా పంపిణీ వ్యవస్థను నిర్వీర్యం చేస్తున్నటువంటి పరిస్థితి. అందుకనే ప్రజాపంపిణీ వ్యవస్థ సక్రమంగా అమలు జరగాలని, నిత్యావసరవస్తువులను అందించాలని, తద్వారా ధరల పెరుగుదల అదుపుచేయడానికి అవకాశం ఉంటుందని, ఇప్పటికైనా ప్రభుత్వం ఆ రకమైన చర్యలు తీసుకోవాలని తమ దృష్టికి తీసుకువస్తున్నాను.

**<u>రైతుల సంక్షేమం:</u>**

రైతుల సంక్షేమానికి ప్రభుత్వం కట్టుబడి ఉందని చెప్పారు. గత సంవత్సరం వరదలు, వడగళ్ళ వాన, అకాల వర్షాలు వచ్చినపుడు నష్టపోయిన రైతులకు ఇంతవరకు నష్ట పరిహారం ఇవ్వలేదు. నల్గొండ జిల్లాలో జరిగిన మీటింగులో నల్గొండ జిల్లాకి రూ.85 లక్షలు మంజూరు అయితే, ఇవాల్టికి పైసా ఇవ్వలేదు. రూ.225 కోట్ల రూపాయలు నష్ట పరిహారం అందించాలని అధికారులు, ప్రభుత్వం దృష్టికి తీసుకువస్తే అతీగతీ లేదు. దొంగలు పడ్డ ఆరు నెలలకు కుక్కలు మొరిగినట్టుగా కేంద్ర బృందం మొన్న వచ్చింది సార్. మా ప్రభుత్వ రైతాంగానికి మేము సేవలు చేస్తున్నాము అని గొప్పలు చెప్పుకుంటే, ఆచరణకి, వాగ్దానాలకు చెప్పే మాటలకు పొంతన లేనటువంటి పరిస్థితి. అందుకనే ప్రభుత్వం ఈ విషయాలు తీవ్రంగా ఆలోచించాలనీ, రైతులకు న్యాయం చేయాలని ఈ సందర్భంగా కోరుతున్నాను. మొన్నటిదాకా పత్తి ధర 4500 ఉన్నది. నాకు రోజూ రైతులు ఫోను చేస్తున్నారు 3200 లకు ఎవరూ కొనే వారు లేరు. ప్రత్తికి మార్కెటు ధర అందిస్తారా, అందించరా? పత్తి మీద ఆధారపడ్డ రైతుల పరిస్థితి దయనీయంగా ఉంది. పండ్ల తోటల మీద ఆధార పడ్డ రైతులు బత్తాయి చెట్లను మొత్తం కొట్టేసి వేరే పంటలకు వెళ్ళే పరిస్థితి ఉంది. రైతులకు ఏమి న్యాయం జరుగుతుందని, మాది రైతుల ప్రభుత్వం అని చెపుతున్నారు?

**<u>కరువు:</u>**

కరువు చాలా తీవ్రంగా వుంది. 878 మండలాలను కరువు మండలాలుగా ప్రభుత్వం ప్రకటించింది. ఒట్టిగనే కరువు మండలాలని చెప్పి వదిలేస్తే ప్రయోజనం ఉండదు. తగిన నిధులు ఇవ్వాలి, కరువు పనులు కల్పించాలి. ఆ విధమైన చర్యలు లేకుండా కేవలం 878 మండలాలను కరువు మండలాలుగా ప్రకటించామని చెప్పుకొని సంతృప్తి చెందితే ప్రయోజనం లేదు. కరువు నిధులు ఇవ్వాలని తెలియచేస్తున్నాను.

**<u>మంచినీటి సమస్య:</u>**

మంచినీటి సమస్య తీవ్రంగా ఉంది. ఇప్పటికే ఫ్లోరైడ్ ఎఫెక్టెడ్ ఏరియాలలో కృష్ణా జలాలను అందించడంలో జాప్యం జరుగుతున్నది. చాలా రకాలుగా ఇబ్బంది ఉన్న పరిస్థితి. ఈ విషయంలో కూడా జాగ్రత్తలు తీసుకోవాలని కోరుతున్నాను.

**కరెంటు సమస్య:**

కరెంటు సమస్య, కరెంటు ఏడు గంటలు కూడా రావడం లేదు. ఐదు, ఆరు గంటలే కరెంటు వస్తున్నది. రైతులు రెండెకరాల పంట వేసిన వారికి అప్పుడే ఎకరం ఎండిపోయింది. వ్యవసాయమే బందు పెట్టుకునేటువంటి పరిస్థితి అధ్యక్షా. క్రాప్ హాలిడే ప్రకటించారు కానీ వాస్తవంగా ఆఫ్ క్రాప్ హాలిడే అమలు జరుగుతుంది. కరెంటు కొరత తీవ్రంగా ఉంది. ట్రాన్స్‌ఫార్మర్లు కాలిపోతున్నాయి. 24 గంటల్లో ఆల్‌టర్నేటివ్ ట్రాన్స్‌ఫార్మర్లు ఇవ్వాలి కానీ ఇవ్వడం లేదు. ఆ విధంగా రైతాంగం తీవ్రమైన ఇబ్బందులలో వుందని తమరి దృష్టికి తీసుకువస్తున్నాను.

**చేతి, ఇతర వృత్తుల వారు:**

చేతి వృత్తుల వారు, మత్స్యకార్మికులు, చేనేత పనివారు, కల్లు గీత కార్మికులు, రజకులు, గొర్రెల, మేకల పెంపకం దారులు, క్షౌర, ఇతర వృత్తిదారులకు మేము చాలా చేశామని గొప్పగా చెప్పారు. ఈ సంవత్సరం బడ్జెట్‌లో కొంత పెరిగింది, కానీ పోయిన సంవత్సరం బడ్జెట్ పరిస్థితి ఏమిటి. 25 లక్షలు, 30 లక్షలు, 50లక్షలు ముష్టి వేసినట్లు వేశారు. ఫెడరేషన్లు పెట్టారు పైసలివ్వలేదు. పోయిన సంవత్సరం ఇచ్చిన నిధులు అమలు జరిగినవా, జరగలేదా, ఈ సంవత్సరం బడ్జెట్ కొంత పెంచారు కానీ ఇచ్చినవి అమలు జరుగుతాయా, జరగవా అనేది బడ్జెట్ ప్రసంగంలో మీ దృష్టికి తీసుకువస్తాను. అలాగే ఎస్.సి, ఎస్.టి సబ్‌ప్లాన్ నిధులు ఏమీ అమలు జరగడం లేదు. ఎంత ఆందోళన చేసినా ఆ నిధులు పక్కదారిన పోతున్నాయి.

1.10pm

శ్రీ చేరుపల్లి సీతారాములు : వడ్డీ లేని ఋణాలను మహిళలకు అందిస్తామన్నారు, బ్యాంకులు అప్పు ఇస్తే కదా! తమరికి తెలుసు బ్యాంకర్ల మీటింగు పెట్టాం, ఏ బ్యాంకు వారు అప్పులు ఇవ్వడం లేదు. దళితులకు, గిరిజనులకు, బలహీన వర్గాలకు, మహిళలకు చాలా నామినల్‌గా నైనా ఇవ్వడంలేదు అలాని మొత్తం ఇవ్వలేదా అంటే కొంత ఇచ్చారని చెప్పచ్చు, అది రూ.378 కోట్లు అప్పులు ఇచ్చారని చెప్పచ్చు, అది ఏ మేరకు సరిపోతుందని మీ ద్వారా ప్రభుత్వాన్ని అడుగుతున్నాను. కౌలుదారులకు అప్పులిస్తున్నామని చెప్పారు, 25 లక్షల కౌలుదారులలో ఏడున్నర లక్షల కౌలుదారులు ధరఖాస్తులు పెడితే, మనము అప్పులిచ్చింది కేవలం 1.96 లక్షల మందికి మాత్రమే అప్పులిచ్చారు. రాజీవ్ యువకిరణాల గురించి కూడా ఇంతకుముందే మాట్లాడడం జరిగింది. మైనారిటీల సంక్షేమం గురించి పెద్దలు జానీ గారు

మాట్లాడేటప్పుడు 19 దస్త్రాలు మాయమైనవి. వారికి డబ్బులు ఇవ్వాల్సిన అవసరం లేదు వారి సంక్షేమాన్ని దృష్టిలో పెట్టుకొని వారి భూములను కాపాడితే చాలు. వారి భూములను కాజేస్తున్నారు, ఎవరెవరికో అప్పజెబుతున్నారు. వారికి రూ.100 కోట్లు, రూ.150 కోట్లు, రూ.200 కోట్లు దానం ఇచ్చినట్లు ఇవ్వటం అనేది గౌరవంగా లేదు. స్వపరిపాలన గురించి గవర్నర్‌గారి ప్రసంగంలో చాలా గొప్పలు చెప్పారు, సంవత్సరం నుండి మున్సిపల్ ఎన్నికలు లేవు, స్థానిక సంస్థల ఎన్నికలు లేవు, అవి కూడా ఆరు నెలలు వాయిదా వేశారు. రాజ్యాంగాన్ని గౌరవించండి, ఎన్నికలు సకాలంలో జరపండి. గృహ నిర్మాణ శాఖ మంత్రి గారైన ఉత్తమ్‌కుమార్ రెడ్డి గారు రెవ్యూ మీటింగ్ పెట్టారు, అదీ కూడా వాయిదా వేయడం జరిగింది. ఈ రెవ్యూ మీటింగ్‌లు జిల్లాలలో పెట్టండి. ఒక ఇల్లు నిర్మాణం చేసుకోడానికి రూ.32 వేలు ఇస్తామన్నారు, అవి ఎక్కడికీ సరిపోవు, కనీసం లక్ష రూపాయల వరకు పెంచండి. అందరికీ ఇల్లు కట్టించండి, మీ ప్రభుత్వానికి మంచి పేరు తెచ్చుకోండి. ఆవిధమైనటువంటి ప్రయత్నం చేయాలని తమరి ద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాను. గిరిజన ప్రాంతాల పరిస్థితి కూడా అధ్వాన్నంగా ఉంది, ఇప్పటికీ కూడా ఐ.టి.డి.ఎ. నిధులు ఖర్చు పెట్టడం లేదు, ఉద్యోగాలు లేవు, సకాలంలో రోగులకు మందులిచ్చే పరిస్థితి లేదు. అదే విధంగా సంక్షేమానికి సంబంధించి కూడా తగిన చర్యలు తీసుకోవాలని కోరుతున్నాను. గవర్నర్ గారి ప్రసంగంలో ప్రభుత్వం చాలా పారదర్శకంగా, జవాబుదారీ తనంగా ఉందని చాలా గొప్పగా చెప్పారు. పారదర్శకత లేదు, జవాబుదారితనము లేదు. మనము సభను వాయిదా వేసుకున్నా, అధికారులు లేరు, మంత్రులు హాజరు కానటువంటి పరిస్థితి. మధ్యం విషయంలో చర్చ జరిగింది, చర్చ జరిగినా కూడా పారదర్శకత లేదు. గవర్నర్ గారి ప్రసంగం వాస్తవాలకు విరుద్దంగా వుంది. అందుగురించి గవర్నర్ గారి ప్రసంగానికి ధన్యవాదాలు చెప్పలేకపోతున్నాను. ఈ విషయాలన్ని తమరి ద్వారా ప్రభుత్వం దృష్టికి తీసుకువస్తూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ బి. మోహన్ రెడ్డి : గవర్నర్ గారి ప్రసంగానికి ధన్యవాదాలు తెలియజేయడానికి అవకాశం ఇచ్చినందుకు ముందుగా మీకు ధన్యవాదాలు తెలియజేసుకుంటున్నాను. ఒక్క రూపాయికి కిలో బియ్యం పెట్టినందుకు, పేద ప్రజలు తినడానికి ఇంత కూడు దొరుకుతుంది. అందుకు ఈ ప్రభుత్వాన్ని అభినందిస్తున్నాను. చాలా రోజులనుండి ప్రభుత్వ ఆఫీసులలో ఉద్యోగాలు ఇవ్వకుండా కంట్రాక్టు బేసిస్ మరియు అవుట్‌సోర్స్ ద్వారా నియమించేవారు ఇప్పుడు అనేక ఉద్యోగాలను ఏ.పి.పి.ఎస్.సి. ద్వారా భర్తీ చేస్తున్నందుకు ముఖ్యమంత్రి గారిని అభినందిస్తున్నాను. ఇంకా మా డిపార్టుమెంటులో ఆప్రెంటిషప్ విధానాన్ని రద్దు చేస్తే చాలా బాగుంటుందని నేను మీద్వారా ముఖ్యమంత్రి గారి దృష్టికి తీసుకువస్తున్నాను. ఈ సంవత్సరం వర్షపాతం చాలా తక్కువ, 878 మండలాలలో కరువు రావడం జరిగింది, కాబట్టి రైతులను ఆదుకోవలసిన అవసరం ఉందని మీ దృష్టికి తీసుకు వస్తున్నాను. నేను చాలా సంవత్సరాలనుండి చూస్తున్నాను, ఏ ప్రభుత్వం అధికారంలో ఉన్నా, కరువు వచ్చిన చాలా రోజులకు కేంద్ర బృందం వచ్చి పరిశీలిస్తున్నది, అంతకన్నా లేటుగా కరువు సహాయం అందుతుంది. ఎప్పుడైతే రైతులకు

సకాలంలో కరువు సహాయం అందుతుందో, అప్పుడు రైతులు బాగుపడతారు మరియు ధైర్యంతో ఉంటారనీ, అది నిజమైనటువంటి సహాయమని తెలియజేస్తూ మీ ద్వారా ప్రభుత్వం దృష్టికి తీసుకువస్తున్నాను. ముందుగా డబ్బులు పెట్టి, రోగాలు తక్కువ చేయించుకొని తరువాత డబ్బులు తీసుకోవడమనేదానికి స్వస్తి చెప్పి ముఖ్యమంత్రి గారు ఉపాధ్యాయులకు హెల్త్ కార్డ్స్ ప్రవేశ పెట్టడమనేది నిజంగా శుభసూచకమని తెలియజేస్తూ, దానిని త్వరలోనే ఉగాదికి గాని ప్రారంభిస్తే ఉపాధ్యాయ ఉద్యోగులు సంతోషపడతారనే విషయం మీ దృష్టికి తీసుకు వస్తున్నాను. సకలజనుల సమ్మెలో ఉపాధ్యాయులు 48 రోజులు సమ్మెలో పాల్గొనడం జరిగింది. దానికి ముఖ్యమంత్రిగారు ఉపాధ్యాయులకు ఆన్‌డ్యూటీ ఇవ్వడం జరిగింది. అందుకు ముఖ్యమంత్రి గారికి ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలియజేసుకుంటున్నాను. అదే విధంగా, సకల జనుల సమ్మెలో పాల్గొన్నటువంటి తెలంగాణ ఎన్.జీ.ఓస్. గురించి కూడా ప్రభుత్వం ఆలోచించాలి, వారు కూడా దీని వల్ల సకాలంలో జీతాలు పొందడం లేదు, ఇంక్రిమెంట్లు ఆగిపోయాయి, రిటైర్డ్ అయిన వారికి పెన్షన్స్ రావడం లేదు. ఉద్యోగస్తులు వేరు, ప్రభుత్వం వేరు అని కాకుండా ప్రభుత్వం పెద్ద మనస్సుతో ఆలోచించి త్వరలోనే తెలంగాణ ఎన్.జీ.ఓస్.ల సకలజనుల సమ్మె పీరియడ్‌ను కూడా రెగ్యులరైజ్ చేసే విధంగా ప్రభుత్వం ఆలోచన చేయాలని మీ ద్వారా ముఖ్యమంత్రి గారిని కోరుతున్నాను. ఆరోగ్య శ్రీ మొదటగా ఎంతమంచి పేరు ఉందో, అది రాను రాను బక్క చిక్కి పోతుంది. నేను గమనించిన విషయం చెబుతున్నాను, ఎందుకంటే మొదలు ఆసుపత్రికి వెళ్లగానే బాగా చూస్తారు, కాని ఎప్పుడైతే ఆరోగ్య శ్రీకి కార్డు చూపిస్తామో అప్పుడే ప్రైవేటు వ్యక్తుల లాగా ట్రీట్ చేస్తారు. అలా ప్రైవేటు వ్యక్తుల లాగా కాకుండా అందరిలాగా మంచి ట్రీట్‌మెంటు ఇచ్చే విధంగా శ్రద్ధ తీసుకోవాలని కోరుతున్నాను. ముఖ్యంగా ఉపాధ్యాయులెవరైతే సరిగా పని చేయడంలేదో వారిమీద చర్య తీసుకోబడుతుందని జి.వో. నెం. 131 తీసుకురావడం జరిగింది. విద్యా హక్కు చట్టం ప్రకారం ఆప్రెంటీస్ టీచర్ ఉండకూడదు, కంట్రాక్టు ఉపాధ్యాయుడు ఉండకూడదు, కంట్రాక్టు లెక్చరర్ ఉండకూడదు, పూర్తి జీతంతో ఉండే ఉపాధ్యాయులుండాలి. మరి దీనిని మాత్రం అమలుపరచరు. కాని క్రమశిక్షణ చర్యల గురించిన జి.వో. ముందే విడుదల చేశారు. మరి ఇక్కడ శిక్షించేటట్టు ఉంటే అక్కడి విద్యా హక్కు చట్టం ప్రకారం ఉన్న వసతులన్నీ కల్పించాల్సిన అవసరం ఉంటుంది.

1.20pm.

ఎయిడెడ్ కాలేజీలను తీసుకుంటే అక్కడ లెక్చరర్స్ లేరు, ఎయిడెడ్ స్కూల్స్‌లో టీచర్స్ లేరు, రిటైర్ అయిన వారి స్థానాలను మళ్లీ భర్తీ చేయడం లేదు. జీ.ఓ. 35 ద్వారా రిక్రూట్‌మెంట్ మీద ఆంక్షలు పెట్టారు. ఎయిడెడ్ స్కూల్స్, కాలేజీలలో లెక్చరర్స్, టీచర్స్ లేకపోతే ఏ తల్లిదండ్రులు తమ పిల్లలను పంపిస్తారు? పెద్దలు డి.శ్రీనివాస్‌గారు ఇక్కడే వున్నారు, వారు హైయర్ ఎడ్యుకేషన్ మినిష్టర్‌గా వున్న పుడు – సార్, జీ.ఓ.నెం .35 ను రద్దు చేయండి, ఎయిడెడ్ కాలేజీలు చచ్చిపోతున్నాయి, పిల్లలను కాలేజీ లకు పంపడానికి తల్లిదండ్రులు వెనకా ముందాడుతున్నారు, ఆ జీ.ఓ. ను రద్దు చేయండని కోరితే, వారు

టీచర్ ఎమ్మెల్సీలతో ఒక మీటింగ్ పెట్టారు. ఆ సమస్య ఇప్పటికీ పరిష్కారం కాలేదు. జీ.ఓ. నెం .35ను ఉపసంహరించడం లేదు, రిక్రూట్‌మెంటు జరగడం లేదు. రిక్రూట్‌మెంటు జరగాలి, రిటైర్ అయిన వారి స్థానాలను భర్తీ చేయాలి, అప్పుడే ఎయిడెడ్ కాలేజీలు బతకడానికి అవకాశం ఉంటుంది. గతంలో ప్రభుత్వాలు ఎయిడెడ్ టీచర్స్‌కు అన్‌ఎయిడెడ్ సర్వీసుకు ఇంక్రిమెంటు ఇవ్వడం జరిగింది. వాటిని ఆపుతూ 37/2005 చట్టం తీసుకొచ్చారు. దాన్ని రద్దు చేయమని కోరాం. అలాగే జీ.ఓ.నెం 330 ద్వారా భాషా పండితులకు గ్రేడ్-1 ఇచ్చి ఎమౌంటును రికవరీ చేయమని 1/2005 చట్టాన్ని తీసుకొచ్చారు. టీచర్ ఎమ్మెల్సీలంతా శాసనమండలిలో ముందుకు వచ్చి అక్కడ క్రింద కూర్చొని ఆందోళన చేస్తే మినిష్టర్‌గారు ఒక ప్రకటన చేశారు. నష్టం జరగదని, రికవరీ చేయమని చెబుతూ మినిష్టర్‌గారు శాసనమండలిలో ప్రకటన చేశారు. అది ఇంతవరకు అమలు కావడం లేదు. వాళ్లంతా రిటైర్ అయిపోతున్నారు, బాధ పడుతున్నారు. ఆ రెండు చట్టాలను విరమించుకుని లేదా సరిదిద్ది ఎమౌంటు రికవరీ గాకుండా చూడవలసిన ఆవశ్యకతను మీదృష్టికి తీసుకొస్తున్నాను.

ఆర్‌యంయస్‌ఏ ద్వారా 9569 స్కూల్ అసిస్టెంట్ పోస్టులు మంజూరయ్యాయి. ఈ పోస్టుల న్నింటినీ ఏకంగా ఫ్రెషర్స్‌తో నింపాలని జీఓ ఇచ్చారు. మేము ముఖ్యమంత్రిగారిని కలిసి - మొత్తం పోస్టులు ఫ్రెషర్స్‌తో నింపితే మాకు నష్టం కలుగుతుంది, ఇన్‌సర్వీస్ వారికి 70శాతం పోస్టులు వస్తాయని చెబితే, ముఖ్యమంత్రి గారు కన్విన్స్ అయి 70 శాతం పోస్టులు ఇన్ సర్వీస్ వాళ్లకు, 30 శాతం ఫ్రెషర్స్‌కు ఇచ్చేటట్లుగా ఆ జీఓ ను మార్చి ఇవ్వడం ద్వారా ఇన్‌సర్వీసు టీచర్స్‌కు ప్రమోషన్స్ వచ్చాయి. అందుకు ముఖ్యమంత్రిగారికి ప్రత్యేకంగా నా కృతజ్ఞతలు తెలియజేస్తున్నాను. ముఖ్యంగా స్కూల్స్‌లో గ్రేడ్-1 భాషా పండితులు లేరు. ఫిజికల్ డైరెక్టర్ల పోస్టులు లేవు. వాటిని మంజూరు చేసి అప్‌గ్రేడ్ చేసినట్లయితే ఉపాధ్యాయులకు లాభం జరుగుతుంది . అటు స్కూల్స్‌కు, ఇటు పిల్లలకు లాభం జరుగుతుందని మనవి చేస్తున్నాను.

అధ్యక్షా, గవర్నర్‌గారి ప్రసంగంలో ప్రత్యేక తెలంగాణా రాష్ట్రం గురించి అసలు ప్రస్తావించకపోవడం బాధ కలిగిస్తోంది. మేము జిల్లాలకు వెళ్లినపుడు - తెలంగాణా ప్రాంత శాసనమండలి సభ్యులుగా ప్రత్యేక తెలంగాణా రాష్ట్ర విషయంపై మీరేమి చేశారని మమ్ములను అడుగుతున్నారు. ఖచ్చితంగా కాంగ్రెస్ ప్రభుత్వంపై బాధ్యత వుంది. ఇస్తారా, ఇవ్వరా? చెబితే ఏవిధంగా తెలంగాణా రాష్ట్రం వస్తుందో, రాదో అనే విషయం తెలంగాణా ప్రజలకు తెలుస్తుంది. కాబట్టి గవర్నర్ గారి ప్రసంగంలో దాన్ని ప్రస్తావించక పోవడం వల్ల బాధ కలుగుతోంది. ఎట్టి పరిస్థితుల్లో ప్రత్యేక తెలంగాణా రాష్ట్రం ఇవ్వవలసిన అవసరం వుందనే విషయాన్ని మీద్వారా ప్రభుత్వానికి తెలియజేస్తున్నాను.

డ్వాక్రా గ్రూపులకు, మహిళా స్వయం సహాయక సంఘాలకు వడ్డీ లేకుండా రుణాలు ఇస్తున్నారు, వారంతా సంతోషంగా వున్నారు, ఇది అభినందించవలసిన విషయమే. 82 ప్రాజెక్టులని అంటున్నారు, 82, 92 అని సంఖ్య గాకుండా కొన్ని సెలెక్ట్ చేసి తొందరగా పూర్తి చేస్తే సార్థకత ఉంటుంది, నీళ్లొచ్చి పొలాలు పండడానికి అవకాశం ఉంటుంది. తెలంగాణాలో అతి పెద్ద ప్రాజెక్టు అయిన ప్రాణహిత-చేవెళ్ల ప్రాజెక్టు నిర్మాణానికి పకడ్బందీగా నిధులు ఇస్తామని గానీ, మహారాష్ట్రతో అడ్డంకులు తొలగిపోయాయని గానీ, లేక పోతే రాతపూర్వక అగ్రిమెంటు కుదిరిందని గానీ గవర్నర్‌గారి ప్రసంగంలో పొందుపరచలేదు. ఏదే మైనా ప్రాణహిత-చేవెళ్ల ప్రాజెక్టు పూర్తి చేస్తే తెలంగాణా ప్రాంత పొలాలకు నీటి వసతి ఏర్పడుతుంది. సార్, ఇంకా పాయింట్స్ వున్నాయి, సమయం లేదని మీరంటున్నారు . ఏదేమైనా గవర్నర్‌గారికి మీద్వారా ప్రత్యేకమైన కృతజ్ఞతలు తెలియజేస్తూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ నారదాసు లక్ష్మణరావుః అధ్యక్షా, గవర్నర్ గారి ప్రసంగం మీద మాట్లాడడానికి నాకు అవ కాశం ఇచ్చినందుకు మీకు ముందుగా ధన్యవాదాలు తెలియజేసుకుంటున్నాను. గవర్నర్ గారి ప్రసంగం అబద్ధాల పునాదుల మీద ఈ రాష్ట్ర ప్రభుత్వం తయారు చేసిచ్చిన ఒక అబద్ధాల రిపోర్టు, ఒక అబద్ధాల పుట్ట .

(అంతరాయం)

మొదలే మాగొంతు చిన్నది, దాంట్లో మొదలు పెట్టగానే నొక్కేసే, ఆటంకపరిచే ప్రయత్నం చేస్తున్నారు. గవర్నర్ గారి ప్రసంగాన్ని మేము బహిష్కరించినంత మాత్రాన అందులో ఏముందో తెలుసుకునే అవ కాశం మాకు లేదా? లేక రిపోర్టు చదివే అవకాశం మాకు లేదా? ఉన్నది. గవర్నర్ గారి ప్రసంగం – రోమ్ నగరం తగలబడుతుంటే రోమన్ చక్రవర్తి ఫిడేలు వాయించుకుంటున్నట్లుగా వుంది. ఎందుకంటే గత రెండు సంవత్సరాల నుంచి తెలంగాణ ప్రాంతమంతా బంద్‌లు, ధర్నాలు, రాస్తారోకోలు, రైలు రోకోలు, రహదార్ల దిగ్బంధం, సకల జనుల సమ్మెలు, విద్యార్థుల ఆత్మ బలిదానాలు – ఈ రకంగా అనేక రకాల ఆందోళనలతో అట్టుడికి పోతుంటే ఆ సమస్యనే పట్టనట్టు, అది వినబడనట్టూ, చూసినా చూడనట్టూ, కన బడినా కనబడనట్లు చేయడానికి ప్రయత్నించింది ఈ ప్రభుత్వం . ఆ ప్రభుత్వమే రాసి ఇచ్చిన రిపోర్టును గవర్నర్‌గారు చదివారు. గవర్నర్ గారి ప్రసంగంలో సకల జనుల సమ్మె గురించి గానీ, విద్యార్థులు చేసు కుంటున్న ఆత్మ బలిదానాల గురించి గానీ ప్రస్తావన లేదు. తెలంగాణాలో ఎటు చూసినా ఎండిన చెరువు లున్నాయి. ఎడారిగా మారిన భూములున్నాయి. శిలాఫలకాలు తప్ప చిప్పెడు నీరు అందించని ప్రాజెక్టు లున్నాయి. తట్టెడు మట్టి తీయని కాలువలున్నాయి. వాటి గురించి గవర్నర్ గారి ప్రసంగంలో ప్రస్తా వించలేదు. గవర్నర్ గారి ప్రసంగం మొత్తం చదివినప్పుడు – కనీసం తెలంగాణా అనే నాలుగు అక్షరాల పదం ఎక్కడా కూడా రాకుండా జాగ్రత్తపడి ఈ రాసిచ్చారు గవర్నర్ ఇది తెలంగాణా ప్రజల పట్ల చిన్న చూపు కాదా? ఇది నిర్లక్ష్యం కాదా? ఇది వివక్ష కాదా? తెలంగాణా ప్రజల హక్కులను, ఆకాంక్షలను

గుర్తించడమంటే ఇదేనా? అని ప్రభుత్వాన్ని అడుగుతున్నాను. గవర్నర్‌గారి ప్రసంగాన్ని మొత్తం పరిశీలించిన తర్వాత – సర్దార్ వల్లభాయ్‌పటేల్ ఒక సందర్భంలో చేసినటువంటి కొన్ని వ్యాఖ్యలు నాకు గుర్తుకొస్తున్నాయి. అవేమంటే – ' వాస్తవాలను గుర్తించకపోవడం మూర్ఖత్వం అవుతుంది. వాస్తవాలను, నిజాలను సరిగా ఎదుర్కొనని పక్షంలో , వాటిని నిర్లక్ష్యం చేసిన పక్షంలో అవి తిరుగుబాటుకు ప్రేరణ అయి ప్రతీకారం తీర్చుకుంటాయి ' అని చెప్పారు. ఈరోజు తెలంగాణాలో జరుగుతున్నటువంటి ఉద్యమాన్ని ప్రభుత్వం పట్టించుకోకపోవడమంటే – తెలంగాణా ప్రజలు ఈ రాష్ట్రంలో భాగం కాదని అనుకొంటున్నారా? ఈరోజు తెలంగాణా ప్రాంతంలో తెలంగాణా సమస్య తప్ప, తెలంగాణా రాష్ట్ర ఆవశ్యకత తప్పితే ఈ రెండు సంవత్సరాల కాలంలో ఈ రాష్ట్రంలో ఇంకా ఏదైనా సమస్య వున్నట్లు కనబడిందా? అనేక బంద్‌ల ద్వారా, ఆందోళనల ద్వారా, ఈరోజు తెలంగాణా అంశమే మన రాష్ట్ర రాజకీయాలను ప్రభావితం చేస్తూ, రాష్ట్రంలో పరిపాలన సాగనీయకుండా సకల జనుల సమ్మెలు, సహాయ నిరాకరణ కొనసాగుతున్న సందర్భంలో దాన్ని ఏమాత్రం కూడా పట్టించుకోకపోవడం, ప్రస్తావించకపోవడమంటే అది చిన్నచూపు కాదా? కలిసి ఉందామంటారు, కలిసి ఉందామనే వాళ్లు చూపించే సహకారం ఇదేనా? అని అడుగుతున్నాను. ఈ రోజు తెలంగాణా ప్రాంతం ఈ రాష్ట్రంలో భాగం కాదా? ఈ ప్రభుత్వ ఎంపికలో తెలంగాణా ప్రజలు భాగస్వాములు కాదా? ఆంధ్రప్రదేశ్ బడ్జెటులో తెలంగాణా ప్రజలనుంచి వసూలు చేసిన పన్నులు లేవా? తెలంగాణా ప్రజలు ఆదాయం పన్ను చెల్లించడం లేదా?గవర్నర్ తెలంగాణా ప్రజల ఆకాంక్షను గుర్తించక పోవడమంటే అది ఎంత దుర్మార్గం, ఎంత ఘోరం !

మ. 1.30

అధ్యక్షా, సకల జనుల సమ్మె జరిగింది. సకల జనుల సమ్మె విషయానికి వస్తే.. దాదాపు 10 లక్షల మంది ఉద్యోగులు, ఉపాధ్యాయులు, లెక్చరర్లు, డాక్టర్లు, విద్యార్థులు అనేక మంది, కులాలకు, మతాలకు, వర్గాలకు అతీతంగా 42 రోజులు సమ్మె చేశారు. ఈ సమ్మెకు తెలంగాణలో ఉన్నటువంటి 4.5 కోట్ల మంది ప్రజలు కూడా కులాలకు,మతాలకు, వృత్తులకతీతంగా ఏదో రూపంగా మద్దతు తెలుపుతూ వాళ్లు కూడా ఒకటి, రెండు రోజులు సమ్మెలో పాల్గొంటూ తమ ఆకాంక్షను తెలియజేయడం జరిగింది. అత్యంత శాంతియుతంగా, ప్రజాస్వామ్యబద్ధంగా, ప్రపంచ దృష్టిని ఆకర్షించే విధంగా జరిగినటువంటి సమ్మె "సకల జనుల సమ్మె". ఈ సకల జనుల సమ్మెకు ఈ ప్రభుత్వం ఏమి గుర్తింపునిచ్చింది? ప్రశాంతయుతమైన ఉద్యమాలకు ఈ ప్రభుత్వం స్పందించదా? శాంతియుత ఉద్యమాలతో సమస్యకు గుర్తింపు రాదా? బలప్రయోగాలు చేస్తేనే కాని ఈ ప్రభుత్వం దిగి రాదా? బలప్రయోగం చేస్తేనే ఈ ప్రభుత్వానికి సమస్య గురించి అర్థం అవుతుందా అనే విషయం మాకు అర్థం కావడం లేదు.?

విద్యార్థుల బలిదానాల విషయానికి వస్తే.. స్వరాష్ట్రం కోసం ఇప్పటివరకు తెలంగాణలో దాదాపు వెయ్యి మంది ఆత్మ బలిదానం చేసుకున్నారు. వాళ్లు ఈ రాష్ట్ర సంపద. దేశ సంపద. వాళ్లంతా పీ.జీలు,

పి.హెచ్.డీలు చేసి బంగారు భవిష్యత్తు ఉన్నటువంటి విద్యార్థులు. వాళ్లు పెరిగి, పెద్దవాళ్లయి వాళ్లను కని, పెంచినటువంటి తల్లిదండ్రులను పోషించి ఈ రాష్ట్రానికి, ఈ దేశానికి సేవలు అందించగలిగేటటువంటి మంచి జాతి రత్నాలు. అలాంటి వారు దాదాపు వెయ్యి మంది చనిపోతే.. ఎందుకు ఇంతమంది చనిపోతున్నారు? మీ సమస్య ఏమిటి? మీ సమస్య గురించి ఆలోచిస్తున్నాం. విద్యార్థులారా! చనిపోకండి. మేమున్నామని కనీసం ఒక ప్రకటన చేయడం ద్వారా బాధ్యతాయుతంగా ప్రవర్తించే అవసరం ఈ ప్రభుత్వానికి ఉందా? లేదా? అని చెప్పి మేము అడుగుతున్నాం. ఏదో ఒక ప్రమాదం వల్ల కాని, బస్సు ప్రమాదంలో కాని, రైలు ప్రమాదంలో కాని ప్రకృతి వైపరీత్యాల వల్ల కాని కొంతమంది చనిపోతే వాళ్లకు పార్లమెంట్‌లో కాని, శాసన సభలో కాని, శాసన మండలిలో కాని నివాళులర్పించే సాంప్రదాయం ఉంది. స్వరాష్ట్రం కోసం తెలంగాణలో వెయ్యి మంది విద్యార్థులు చనిపోతే ఒక్కసారి కూడా శాసనమండలిలో నివాళులర్పించినటువంటి లేక ప్రస్తావన తీసుకువచ్చినటువంటి సందర్భం ఈ రాష్ట్ర ప్రభుత్వంలో జరగలేదంటే.. వాళ్లు ఏ పాపం చేశారు? వాళ్లు ఈ రాష్ట్ర బిడ్డలు కారా? ఈ రాష్ట్రంలోని వాళ్ల తల్లిదండ్రులు, వాళ్లు ఈ ప్రభుత్వానికి ఓటు వేయలేదా? వాళ్ల తల్లిదండ్రులు ఈ ప్రభుత్వానికి పన్నులు కట్టడం లేదా? ఈ ప్రభుత్వం నడవడానికి వాళ్లంతా కృషి చేయడం లేదా? అని అడుగుతున్నాము. అందుకొరకే, విడిపోదామనే భావనలు వస్తున్నాయి.

అంతే కాకుండా, విద్యార్థులపై పెట్టిన కేసులు విషయానికి వస్తే.. ఒక్కొక్క విద్యార్థి మీద ఈ ప్రభుత్వం వేలాది కేసులు పెట్టింది. వేలాది విద్యార్థుల మీద రౌడీ షీట్లను ఓపెన్ చేశారు. విద్యార్థుల మీద పెట్టిన కేసులను ఎత్తివేయకపోవడంతో వాళ్లు ఇప్పుడు పోటీ పరీక్షలకు హాజరయ్యే పరిస్థితి లేకుండా పోతుంది. ఇప్పటికే ఉద్యోగాలన్నీ కాజేయబడ్డాయని ఒకవైపు బాధ పడుతుంటే.. ఉన్న ఉద్యోగాలకు కూడా వ్రాయడానికి అవకాశం లేకుండా పోతుంది. గతంలో ఈ ప్రభుత్వం ఇచ్చిన హామీ ప్రకారం విద్యార్థులపై పెట్టిన కేసులను వెంటనే ఎత్తివేయాలని మేము అడుగుతున్నాం. సకల జనుల సమ్మె విరమణ "ఓడు ఒడ్డు దాటే దాకా ఓడ మల్లప్ప, ఒడ్డు దాటిన తరువాత బోడ మల్లప్ప అన్నట్లు" ఈ ప్రభుత్వం వ్యవహరించింది. ఆనాడు సమ్మె విరమింపచేసుకోవడానికి, ప్రభుత్వం నడవడానికి ఉద్యోగస్థులతో ఈ ప్రభుత్వం ఒప్పందం చేసుకుంది. ఆ ఒప్పందాన్ని ఇప్పటివరకు అమలుచేయలేదు. తెలంగాణ పట్ల ఈ ప్రభుత్వానికి చిన్న చూపు ఉంది. ఈ ప్రభుత్వానికి ప్రాంతమంటే.. భూములు, గనులు, రియల్ ఎస్టేట్లు, వ్యాపారాలు, కాంట్రాక్టులు, ఉద్యోగాలు, నిధులు కాజేయడాలు తప్ప మరి ప్రాంతమంటే ప్రజలు, ప్రజల ఆకాంక్ష, వారి సెంటిమెంట్లు, సాంప్రదాయాలు, వారి అవసరాలు తీరుద్దామనే భావం లేదు. అందుకే, తెలంగాణ ప్రజలు ఎదుర్కొంటున్నటువంటి నీటి సమస్య కాని, కరవు బాధితుల సమస్యలు కాని, విద్యార్థుల సమస్యలు కాని ఏ సమస్యను కూడా గవర్నర్ ప్రసంగంలో ప్రత్యేకంగా ప్రస్తావించలేదు. ఇంత పెద్ద ఎత్తున ఉద్యమం జరుగుతున్నప్పుడు, ప్రత్యేక రాష్ట్రం ఇవ్వకపోయినా కూడా కలిసి ఉండాలనుకున్నప్పుడు కనీసం ఈ ప్రాంత ప్రజల మనోభావాలను గౌరవిద్దాం, కలుపుకోవడానికి ప్రయత్నిద్దాం, అన్నింటిని కాకపోయినా

కొన్నింటినైనా తీర్చుదామనే విజ్ఞతను ఈ ప్రభుత్వం కోల్పోయింది. అందువల్లనే ఇంకా ఎందుకు కలసి ఉండాలనే భావన ఈ ప్రాంత ప్రజలలో కలుగుతోంది.

అధ్యక్షా, భాష పేరుతో కలుపుకున్నారు. తెలుగువారంతా ఒక్కటి కావాలన్నారు కాని ఇక్కడ జరుగుతుందేమిటి? తెలంగాణ వాళ్లకు అసలు తెలుగే రాదంటున్నారు. తెలంగాణ వాళ్ల మాట్లాడేది తెలుగే కాదంటున్నారు. ఇక్కడ జరుగుతున్న అవమానాలను చూస్తే.. సీత శోకం లంక దహనానికి దారి తీసింది. ద్రౌపది వస్త్రాపహరణమే కురుక్షేత్ర యుద్దానికి నాంది అయింది. అదే విధంగా, తెలంగాణ ప్రజల యాస, భాషల అవమానాల ఫలితమే ప్రత్యేక రాష్ట్ర ఉద్యమానికి కారణమైంది. అందుకొరకే, ప్రత్యేక రాష్ట్రమైనా ఇవ్వండి లేకపోతే కలిసి ఉండాలంటే వివక్షత చూపకండని కోరుతున్నాం. కలిసి ఉంటే కలదు సుఖం అంటున్నారు. ఎవరికి సుఖం? కలిసి ఉంటే వారికి సుఖం మాకు దుఃఖం. ఏకపక్ష దోపిడికి ఏకైక సూత్రం కలిసి ఉంటే కలదు సుఖం. సమానత్వమే లేనప్పుడు సఖ్యత అనేది ఎక్కడుంటుంది అధ్యక్షా? సమైక్యత అనేది ఎక్కడ ఉంటుంది?

అదే విధంగా, సర్వ సత్తాక సార్వభౌమాధికారం కలిగిన కాంగ్రెస్ ప్రభుత్వం, 120 కోట్ల మంది ప్రజలకు నాయకత్వం వహిస్తున్నటువంటి కాంగ్రెస్ ప్రభుత్వం, అదే విధంగా ప్రపంచంలో అతి పెద్ద ప్రజాస్వామ్య దేశానికి నాయకత్వం వహిస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం 2009 వ సంవత్సరం, డిసెంబర్,9వ తేదీన చేసిన ప్రకటనలో రాష్ట్ర అసెంబ్లీలో తెలంగాణ ఏర్పాటుకు తీర్మానం పెట్టమని చెప్పింది. ఆఫ్టాల్ ఒక రాష్ట్ర విభజన విషయంలో తీర్మానం చేసేందుకు ఈ ప్రభుత్వం ఎందుకు వెనుకంజవేస్తుంది? ఎందుకంటే .. తెలంగాణ ప్రజలు ఏమన్నా, పడి ఉంటారనే భావనా లేక వెనుకబడిన వారు కనుక ఏదైనా చేయవచ్చనే అలోచనా? ఈ ప్రభుత్వం ఇచ్చిన మాటకు ఎందుకు కట్టుబడి ఉండడం లేదనేది ఈ సందర్భంగా మేము ఈ ప్రభుత్వాన్ని అడుగుతున్నాం. తెలంగాణ రాష్ట్రాన్ని ఇచ్చేది మేమే.. తెచ్చేది మేమే అంటున్నారు. ఎన్నడు ఇస్తారు? ఎన్నడు తెస్తారు? ఇంక ఎంతమంది చనిపోయిన తరువాత? ఎన్ని ఆత్మ బలిదానాలు జరిగిన తరువాత ఇస్తారు? తెస్తారని చెప్పి మేము అడుగుతున్నాం.

అదే విధంగా 610 జీవో అమలు ప్రస్తావన లేదు. కరవు బాధితుల గోడు లేదు. తరువాత, రాజీవ్ యువ కిరణాలన్నారు. రాజీవ్ యువకిరణాలన్నీ బోగస్ కిరణాలు, చీకటి కోణాలైనందునే ప్రధానమంత్రి గారు కూడా ఆ కార్యక్రమానికి రాలేకపోయారు. ఈరోజు రాష్ట్రంలో 104 ఉద్యోగస్థులు, ఐకెపి ఉద్యోగస్థులు, కంట్రాక్ట్ ఉద్యోగులు, డాక్టర్లు అనేకమంది ఒకవైపు మమ్ములను రెగ్యులరైజ్ చేయండని, మాకు ఉద్యోగ భద్రత కల్పించమని ఉద్యమాలు చేస్తుంటే లక్ష ఉద్యోగాలిస్తామని ఈ ప్రభుత్వం ప్రకటనలు చేస్తుంది. ఉన్న ఉద్యోగాలను కాపాడలేని ఈ ప్రభుత్వం లక్ష ఉద్యోగాలు ఇస్తామని ప్రకటనలు ఇవ్వడం ఎంత బోగస్సో అనేది అర్థమవుతుంది. గవర్నర్ గారి ప్రసంగంలో తెలంగాణ అంశం లేనందున, విద్యార్థుల బలిదానాల గురించి ప్రస్తావన లేనందున గవర్నర్ గారి ప్రసంగాన్ని మాత్రం

అభినందించలేకపోతున్నాం. మీకు మాత్రం ఈ అవకాశం ఇచ్చినందుకు ప్రత్యేక ధన్యవాదాలు తెలుపుకుంటూ ముగిస్తున్నాను. "జై తెలంగాణ".

MR. DEPUTY CHAIRMAN: Now, Lunch Break for half-an-hour.

(The House then adjourned at 1.38 p.m. for 30 minutes Lunch Break.)

2.10pm

(భోజన విరామానంతరం సభ మధ్యాహ్నం గం.2.15ని.లకు తిరిగి సమావేశ మయింది)

(గౌరవ డెప్యూటీ ఛైర్మన్ అధ్యక్ష స్థానంలో ఉన్నారు.)

శ్రీ కె. యస్. లక్ష్మణరావు : అధ్యక్షా, గవర్నరు గారి ప్రసంగంపై ధన్యవాదాలు తెలిపే తీర్మానం సందర్భంగా మాట్లాడే అవకాశమిచ్చినందుకు మీకు ధన్యవాదాలు తెలియచేస్తున్నాను. గవర్నరు గారు రాష్ట్రంలో ఉన్న అన్ని యూనివర్శిటీలకు ఛాన్సలర్‌గా వ్యవహరిస్తారు. ఉపాధ్యాయ ఎమ్.ఎల్.సిగా నేను గవర్నరు ప్రసంగాన్ని పరిశీలించినప్పుడు, ఉన్నత విద్యారంగానికి సంబంధించి గవర్నరుగారు ఎక్కడా ప్రస్తావించలేదు. ఇవాళ రాష్ట్రంలో ఉన్నత విద్యా రంగం సంక్షోభంలో ఉన్నదని నేను భావిస్తున్నాను. ప్రస్తుతం 14 యూనివర్శిటీలలో వైస్‌ఛాన్సలర్లు లేరు. దాదాపు 20 యూనివర్శిటీలలో ఎగ్జిక్యూటివ్ కౌన్సిల్స్ నియామకం జరగలేదు. వైస్ ఛాన్సలర్ల నియామకానికి సంబంధించి ' సెర్చ్ ' కమిటీలు కూడా అనేక వివాదాలకు గురై వాయిదాపడడం జరుగుతోంది. ఉదాహరణకు ఇటీవల ఆంధ్రా యూనివర్శిటీ వైస్ ఛాన్సలర్ ఎంపికకు వేసిన సెర్చ్ కమిటీ అనేక వివాదాలకు దారి తీయడంచ మనం పత్రికలలో చూశాము.

యూనివర్శిటీలకు 'బ్లాక్ గ్రాంట్స్' ఇవ్వడం లేదు. ఉదాహరణకు ఆంధ్రాయూనివర్శిటీకి రూ.70కోట్లు బ్లాక్ గ్రాంట్స్ అవసరమైతే కేవలం రూ.40కోట్లు మాత్రమే ఇవ్వడం జరిగింది. దీనివల్ల సొంత నిధులను జనరేట్ చేసుకునే పేరుతో కొన్ని యూనివర్శిటీలు వ్యాపార కేంద్రాలుగా మారుతున్న పరిస్థితిని కూడా మనం చూస్తున్నాము. ఉదాహరణకు – ద్రవిడ యూనివర్శిటీలో అక్కడ ఉన్న కొన్ని వేలమంది విద్యార్థులకు పి.హెచ్.డి అడ్మిషన్లు ఇవ్వడం జరిగింది. కానీ, అక్కడ ప్రొఫెసర్లు 12మంది మాత్రమే ఉన్నారు. సుమారు 8వేలమంది విద్యార్థులకు పిహెచ్.డి.లో అడ్మిషన్‌ను ఎక్కువ ఫీజుతో ఇవ్వడం వలన దానికి సంబంధించి పెద్ద వివాదం జరగడం మనం చూస్తున్నాము. అందుకని అన్ని యూనివర్శిటీలలో వైస్ ఛాన్సలర్లను, ఎగ్జిక్యూటివ్ కౌన్సిల్‌ను వెంటనే నియమించాలని తమ ద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

విద్యారంగంలో డా. వై.యస్. రాజశేఖర రెడ్డిగారి మానసపుత్రికలైన ట్రిపుల్‌ఐటీలను నేడు మనం గమనించవలసిన అవసరమున్నది. నూజివీడు, బాసర, ఇడుపుల పాయలలో ట్రిపుల్‌ఐటీలను స్థాపించారు. అక్కడ పిల్లలను చేరమని మేము కూడా ప్రోత్సహించాము. అద్భుతమైన తెలివితేటలుగల

పేద పిల్లలు ఎంతోమంది ట్రిపుల్ఐటీలలో చదువుతున్నారు. కానీ, డా. వై.యస్. రాజశేఖరరెడ్డిగారు మరణించిన తరువాత ప్రభుత్వ విధానాలలో ఎలాంటి మార్పు వచ్చిందో గమనించాలి. నేడు ట్రిపుల్ ఐటీలకు సంబంధించి రెండు ఇబ్బందులు ఏర్పడ్డాయి. ఆ యూనివర్శిటీలకు సంబంధించి నిధుల కేటాయింపు చాలా తక్కువగా జరుగుతోంది. కేటాయించిన నిధులు కూడా విడుదల కాకపోవడం జరుగుతోంది. ట్రిపుల్ఐటీలలో చేరే పిల్లల సంఖ్య పరంగా చూసినట్లయితే రెండువేల నుండి వెయ్యిమంది పిల్లలకు తగ్గించివేయడం జరిగింది. వీటన్నింటినీ దృష్టిలో పెట్టుకుని వాటికి తగిన నిధులను కేటాయించవలసిందిగా మీ ద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

పాఠశాలవిద్యకు సంబంధించి విద్యాహక్కు చట్టం అమలులోకి వచ్చింది. దానికి సంబంధించి ప్రభుత్వం ఇంతవరకూ ఒక నిర్దిష్టమైన విధానం గానీ, ఎలా అమలు చేయాలనేదానిపై విద్యారంగానికి సంబంధించిన మేధావులతో చర్చించడం గానీ చేయలేదు. విద్యాహక్కు చట్టాన్ని అమలు చేసే బాధ్యతను రాజీవ్విద్యామిషన్కు అప్పగించారు. అయితే, పాఠశాల విద్యకు సంబంధించి రాజీవ్ విద్యామిషన్ కార్యకలాపాలకు, పాఠశాల విద్యాశాఖకు ఎటువంటి సమన్వయం లేకుండా పోయింది. అందుకని విద్యాహక్కు చట్టం ఖచ్చితంగా అమలు చేయాలంటే దానికి సంబంధించిన విధివిధానాలను ఏవిధంగా రూపొందించాలనేదానిపై ఒక విద్యాకమీషన్ను ఏర్పాటు చేయాలని ప్రభుత్వాన్ని కోరుతున్నాను. ఆ విద్యా కమీషన్లో కొంతమంది మేధావులను, విద్యావేత్తలను, అనుభవమున్న ఉపాధ్యాయులను నియమించి విద్యాహక్కు చట్టం ఎలా అమలు చేయాలనేదానిపై వారి సలహాలు తీసుకోవాలని తమద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

మ. 2.20

సాంకేతిక విద్య గురించి గవర్నరుగారు తమ ప్రసంగంలో ప్రస్తావిస్తూ, 710 ఇంజనీరింగ్ కళాశాలలు ఈ రాష్ట్ర ప్రభుత్వం స్థాపించడం జరిగిందని చెప్పారు. అక్కడ సంఖ్య పెద్దదిగా కనబడుతుంది. రాశి కనబడుతుంది కాని, వాసి కనబడటం లేదు. ఇంజనీరింగ్ కళాశాలలు అమ్మకానికి కలవు అనే ప్రకటనలు ఈ రోజు మనం వార్తాపత్రికలలో చూస్తున్నాము. ఇంజనీరింగ్ విద్యకు సంబంధించి సూచనలు చేయడానికి ముగ్గురు సభ్యులతో కూడిన ఒక కమీషన్ను ఈ రాష్ట్ర ప్రభుత్వం నియమించడం జరిగింది. ఆ ముగ్గురు సభ్యులతో కూడిన కమీషన్ ఒక నివేదికను ప్రభుత్వానికి సమర్పించింది. ఆ నివేదికలో ఏముందనేది సభలోని సభ్యులెవరికీ ఇంతవరకు తెలియదు. ఇంజనీరింగ్ విద్యను మెరుగు పరచడానికి ఆ కమీషన్ లోని ముగ్గురు సభ్యులు ఎటువంటి సూచనలు చేశారు? ఆ కమిటీ నివేదికలోని అంశాలపై మన సభకూడా చర్చించి ప్రభుత్వం ఇంజనీరింగ్ విద్యలో నాణ్యతా ప్రమాణాలు పెంచడానికి తగినటువంటి కృషి చేయాలని ఈ సందర్భంగా మీ ద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

ప్రభుత్వం రాజీవ్ యువ కిరణాలు అనే పథకాన్ని ముఖ్యమంత్రిగారి చేతుల మీదుగా ప్రారంభించింది. ఈ పథకం ద్వారా రాష్ట్రంలోని నిరుద్యోగులందరికీ ఉద్యోగాలు వస్తాయని మనం ఆశిస్తున్నాము. మూడేళ్లలో 15 లక్షల ఉద్యోగాలు ఇస్తామని ప్రభుత్వం ప్రకటించింది. కానీ ఈ ఉద్యోగాల నియామకం ప్రభుత్వం ఏ విధంగా చేపడుతుందో, ఏ రంగాలలో ఉద్యోగాలు ఇస్తారో అనే విషయమై ఇంతవరకు ఒక స్పష్టమైన, నిర్దిష్టమైన విధానాన్ని ప్రకటించలేదు. ఇక్కడ రెండు సమస్యలున్నాయి. రాజీవ్ యువ కిరణాల ఉద్యోగాలకు సంబంధించి ప్రజా ప్రతినిధులు, అధికారులే ఇదంతా అమలు జరిగే కార్యక్రమం కాదులే అనేటటువంటి దృక్పథంతో ఉండటం చాలా చోట్ల మనం చూస్తున్నాము. రెండవది, నేడు రాష్ట్రంలో వివిధ శాఖలలో నాలుగున్నర లక్షల మంది కాంట్రాక్టు మరియు ఔట్‌సోర్సింగ్ ఉద్యోగులుగా పనిచేస్తున్నారు. ఈ ఉద్యోగులులో పదేళ్లు, ఏడేళ్లు, ఎనిమిది ఏళ్ల నుంచి చాలా తక్కువ వేతనాలతో రాష్ట్ర ప్రభుత్వంలోని అనేక విభాగాలలో పనిచేస్తున్న వారు కూడా ఉన్నారు. ఇటీవలే, కాంట్రాక్టు ఉద్యోగుల వేతనాలు పెంచడం కోసం ప్రభుత్వం జి.ఓ.నెం.3ను విడుదల చేసినప్పటికీ, ఆ జి.వొ.ను ఇంకా పూర్తిగా అమలు చేయని శాఖలు రాష్ట్రంలో చాలానే వున్నాయి. ఇలాంటి సందర్భంలో రాజీవ్ యువ కిరణాలు పథకం ద్వారా నిరుద్యోగులకు ఉద్యోగాలిచ్చి, కొన్ని సంవత్సరాల నుంచి ఈ కాంట్రాక్టు ఉద్యోగాల్నే నమ్ముకుని పనిచేస్తున్న లక్షల మంది ఉద్యోగుల్ని ఉంచడమా, ఊడగొట్టడమా అనే పరిస్థితిని మనం చూస్తూ ఉన్నాము. కాంట్రాక్టు మరియు ఔట్‌సోర్సింగ్ ఉద్యోగులకు తప్పకుండా న్యాయం చేయాలని మీ ద్వారా నేను రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

రాష్ట్రంలోని వివిధ ప్రభుత్వ శాఖలలో ఖాళీగా ఉన్న లక్ష ఉద్యోగాలకై నియామకం చేపడుతున్నామని ముఖ్యమంత్రిగారు చెప్పారు. ఆ ఉద్యోగాల కోసం దరఖాస్తు చేసుకునే అభ్యర్థులకు వయోపరిమితి మొన్నటి దాకా 34 సంవత్సరాలుంటే, దానిని రెండు సంవత్సరాలు మాత్రమే పెంచి 36 సంవత్సరాలుగా చేశారు. గతంలో ప్రభుత్వ ఉదోగ నియామకాలు జరగడం ఆలస్యం అయిన కారణంగా, అప్పటి ముఖ్యమంత్రిగా స్వర్గీయ వై.యస్. రాజశేఖర రెడ్డిగారు అధికారంలో ఉన్నప్పుడు ఆయన మరో అయిదేళ్లు అంటే వయోపరిమితిని 34 నుంచి 39 ఏళ్లకు పెంచడానికి నిరుద్యోగులు అడిగిన వెంటనే అంగీకరించారు. కాని నేడున్న ముఖ్యమంత్రిగారి దగ్గరికి వయోపరిమితి పెంచడానికి రిప్రజెంటేషన్ ఇవ్వడానికి నిరుద్యోగులు వెళితే, 39 ఏళ్లు, 44 ఏళ్లు వయసు కలిగిన వారు ప్రభుత్వ ఉద్యోగంలో జాయిన్ అయి ఏమి పని చేస్తారని ఆయన వ్యాఖ్యానించడం జరిగింది. ఈ విషయంలో నిరుద్యోగులందరూ హైదరాబాదులోని ఇందిరా పార్కు దగ్గర గత పది రోజులుగా పెద్ద ఎత్తున ఆందోళన చేస్తున్నారు. అందువల్ల ప్రభుత్వ ఉద్యోగాలకు దరఖాస్తు చేసుకునేందుకు వయోపరిమితిని 39 సంవత్సరాలకు పెంచాలని మీ ద్వారా నేను ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

దళితులు మరియు గిరిజనుల సంక్షేమం విషయానికి వస్తే, నేడు రాష్ట్ర జనాభాలో 17 శాతం దళితులు, 7 శాతం గిరిజనులు కలిపి మొత్తం 24 శాతం ఉన్నారు. దళితులు, గిరిజనుల సంక్షేమం కోసం మేధావులు, ప్రజా ప్రతినిధులు మరియు పౌర సమాజం మొత్తం కూడా చర్చించి వారికోసం ఒక సబ్ ప్లాన్ ఉండాలని కోరడం జరిగింది. దళితులు, గిరిజనుల కోసం ఒక సబ్ ప్లాన్ ఉండే విధంగా ఒక చట్టాన్ని , ఒక బిల్లును ప్రతిపాదించి శాసనసభ, శాసన మండలి రెండు సభలూ ఒక చట్టం చేయాలని నేను ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

2009 వ సంవత్సరం వరకూ రాష్ట్ర ంలో ఎస్.సి., ఎస్.టి. కమీషన్ ఉండేది. ఆ కమీషన్‌లో ఒక ఛైర్మన్, కొంత మంది సభ్యులు ఉండేవారు. ఎమ్.ఎల్.ఏ పదవికి పోటీ చేయడం కోసం శ్రీ నాగార్జున తన ఛైర్మన్ పదవికి 2009 వ సంవత్సరంలో రాజీనామా చేయడం వల్ల ఆ కమీషన్‌లో గత నాలుగేళ్ల నుంచి ఛైర్మన్‌నుగానీ, సభ్యులుగానీ లేకపోవడం, ఈ రాష్ట్ర ప్రభుత్వం వేరే వాళ్లని ఆ పదవులలో నియమించకపోవటం చాలా శోచనీయమైనటువంటి విషయం. ఆ కమీషన్‌లో ఛైర్మన్‌ను, సభ్యులను వెంటనే నియమించాలని మీ ద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాను. అదే విధంగా, గతంలో రాష్ట్రంలో మహిళా కమీషన్ ఉండేది. ఆ మహిళా కమీషన్‌లో కూడా ఛైర్మన్, సభ్యులు ఉండేవారు. రాష్ట్రంలోని మహిళలపై జరుగుతున్న అన్యాయాలు, అక్రమాలపై మహిళా కమీషన్ విచారణ జరిపి, వారికి న్యాయం చేకూర్చే దిశగా పనిచేస్తుంది. రాష్ట్ర మహిళా కమీషన్‌లో కూడా ఛైర్మన్‌ను, సభ్యులను ఇంతవరకూ నియమించలేదు కాబట్టి వెంటనే నియమించాలని మీ ద్వారా రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

నేడు రైతాంగానికి సంబంధించి రెండు ముఖ్యమైన అంశాలున్నాయి. నేడు రైతాంగం చాలా సంక్షోభంలో ఉందని ప్రతీ రాజకీయ పార్టీ మరియు ప్రభుత్వం కూడా అభిప్రాయపడడం జరుగుతుంది. కానీ, రైతాంగాన్ని సంక్షోభం నుంచి గట్టెక్కించడానికి ఎలాంటి చర్యలు తీసుకోవాలనేది గవర్నర్ గారి ప్రసంగంలో ఎక్కడా ప్రస్తావించలేదు. 2012 వ సంవత్సరం ఒక్క జనవరి నెలలోనే 127 మంది రైతులు ఆత్మహత్య చేసుకున్నారు. మేము సేకరించిన కొన్ని లెక్కల ప్రకారం ఈ ఆత్మహత్యలు చేసుకునేటటువంటి రైతులలో 90 శాతం మంది కౌలు రైతులు ఉన్నారు. కౌలు రైతుల కోసం ప్రభుత్వం ఒక చట్టం చేసింది. మేమందరం కూడా ఆ చట్టాన్ని బలపరిచాము, చాలా సంతోషాన్ని వ్యక్తపరిచాము. కానీ ఆ చట్టం అమలుకు సంబంధించిన రుణ అర్హత కార్డులు యిచ్చినపుడు రైతుల పేర్లను నమోదు చేయడం, వాళ్లకు రుణాలు యివ్వడంలో కూడా చాలా నిర్లక్ష్యపైఖరి కనపడుతుందని తమరి దృష్టికి తీసుకు వస్తున్నాను. రాష్ట్రంలో సుమారు 27 లక్షల మంది కౌలు రైతులు ఉన్నారు. కానీ ప్రభుత్వ లెక్కల ప్రకారం నమోదయిన కౌలు రైతులు కేవలం 1.93 లక్షలు మంది మాత్రమేనని గవర్నరుగారు తమ ప్రసంగంలో చెప్పారు. వారికి రుణాలు మంజూరు చేయడంలో కూడా కేవలం రూ. 300 కోట్లు మాత్రమే యిచ్చారు. ఉదాహరణకు గుంటూరు జిల్లాలో నలభై వేల మంది రైతుల పేర్లు నమోదు అయితే పది వేల మంది

రైతులకు మాత్రమే రుణాలనివ్వడం జరిగింది. స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ఆ జిల్లాలో 14000 మందికి రుణాలివ్వవలసి ఉంటే, కేవలం 284 మంది రైతులకు మాత్రమే రుణాలనిచ్చింది. ఈ చట్టాన్ని అమలు చేయడంలో భాగంగా రుణ అర్హత కార్డులున్న కౌలు రైతులకు రుణాలనివ్వడానికి బ్యాంకర్స్ కూడా ముందుకు రావడం లేదు. ప్రభుత్వం రాబోయే ఖరీఫ్ సీజన్ నాటికి ఎక్కువ సంఖ్యలో కొత్త కార్డులు ఇచ్చి, వారందరికీ రూణాలిచ్చే విధంగా తగిన చర్యలు తీసుకోవాలని మీ ద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

సంక్షేమ హాస్టల్స్ విషయానికి వస్తే, ఎస్.సి., ఎస్.టి. పిల్లల సంక్షేమ కోసం ఉన్న హాస్టళ్లు కొన్ని చోట్ల ఇంటిగ్రేటెడ్ హాస్టల్స్ అని ఏర్పాటు చేశారు. కానీ ఇంటిగ్రేటెడ్ హాస్టల్స్‌లో 80 శాతం వరకూ ఇంకా ప్రారంభమే కాలేదు. కొన్ని చోట్ల వాటి నిర్మాణమే ప్రారంభం కాలేదు. అందుచేత ఇంటిగ్రేటెడ్ హాస్టల్స్ యొక్క నిర్మాణాన్ని వెంటనే ప్రారంభించాలని కోరుతున్నాను. ఎస్.సి., ఎస్.టి. హాస్టళ్లలో ఉన్న పిల్లలకోసం యిచ్చేటటువంటి స్కాలర్‌షిప్స్ మరియు మెస్ ఛార్జీలను పెంచాలని కోరుతున్నాను. ఈరోజు మనం ఒక హోటల్‌కు టిఫిన్ తినడానికి వెళితే ఒక మినపట్టు ఖరీదు కనీసం రూ.18 లు ఉంది. కానీ ఈరోజు సంక్షేమ హాస్టళ్లలో ఉండే పిల్లలకు రెండు పూటలా భోజనం మరియు ఒక సారి టిఫిన్‌కు కలిపి ప్రభుత్వం కేవలం రూ.17 లు మాత్రమే యిస్తుంది. ఇదేమి న్యాయం ? గతంలో శాసనమండలిలో కూడా మనం ఈ విషయాన్ని అనేక సందర్భాలలో చర్చించాము. సంబంధిత మంత్రిగారు శ్రీ పితాని సత్యనారాయణగారు కూడా సభలో ప్రస్తుతం ఉన్నారు. సంక్షేమ హాస్టళ్లలో ఉండే పిల్లలకు ఆ మెస్ ఛార్జీలుపెంచే విధంగా ప్రభుత్వం కృషి చేయాలని తమరి ద్వారా నేను కోరుతున్నాను.

మనం నేడు జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం గురించి చాలా గొప్పగా మాట్లాడుతున్నాము. ఈ పథకంలో సామాజిక తనిఖీ అనే అంశం ఉంది. ఈ అంశానికి సంబంధించి నేడు ఈ రాష్ట్ర ప్రభుత్వం రూ. 18 వేల కోట్లు ఖర్చు చేస్తుందని గవర్నరుగారు తమ ప్రసంగంలో చెప్పారు. కానీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం అమలు విషయంలో దిగువ స్థాయిలో తీవ్రమైన అవినీతి జరుగుతూ ఉంది. అవినీతి ఆరోపణలు ఎదుర్కొని, ఉద్యోగం నుంచి సస్పెండ్ అయిన, తొలగించిన వారినే మళ్లీ కొన్ని రోజులలో తిరిగి ఉద్యోగంలోకి తీసుకోవడం జరుగుతుంది. జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం విజయవంతంగా అమలు జరగాలంటే ఆ పథకంలో ఉన్న అవినీతిపరమైన అంశాలన్నింటిని తొలగించాలని తమ ద్వారా రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

గవర్నరుగారి ప్రసంగాన్ని గురించి ఒక్క మాటలో చెప్పాలంటే " కొత్త సీసాలో పాత సారా " అనే తెలుగు సామెత గుర్తుకు వస్తుంది. ఇంతకు ముందున్న బడ్జెట్ పుస్తకాల మాదిరిగానే వారి ప్రసంగం కూడా ఉన్నది. కొత్త విషయాలు ఏమీ లేవు. అందువల్ల ఉన్న అంశాలను అవినీతి లేకుండా, నిర్దుష్టంగా,

సమర్థవంతంగా ఏ విధంగా అమలు చేయాలనే విషయాలపై ఈ రాష్ట్ర ప్రభుత్వం దృష్టి పెట్టాలని కోరుకుంటూ, సభలో మాట్లాడడానికి నాకీ అవకాశం యిచ్చిన తమకు కృతజ్ఞతలు తెలుపుకుంటూ ముగిస్తున్నాను.

మ.2.30

శ్రీ కపిలవాయి దిలీప్ కుమార్ ః అధ్యక్షా, గవర్నర్‌గారి ప్రసంగంపై మాట్లాడడానికి అవకాశం ఇచ్చినందుకు ధన్యవాదాలు తెలుపుతున్నాను. మొత్తం ఆంధ్రప్రదేశ్‌ను అతలాకుతలం చేసిన తెలంగాణ సమ్మె గురించి గానీ, తెలంగాణా రాష్ట్ర సాధనకు ప్రాణ త్యాగం చేసిన 650 మంది విద్యార్థుల గురించి గానీ ఎక్కడా నామ మాత్రంగా కూడా ప్రస్తావన లేకుండా గవర్నర్ గారి స్పీచ్‌ను రూపొందించారు.

ఒక రకంగా చెప్పాలంటే తెలంగాణ సమ్మె సమయంలో పరిపాలన అంతా స్థంబించిపోయి, మొత్తం మంత్రివర్గం కూడా సగంగా చీలిపోయి, ఎటువాళ్ళు అటు పరిమితమైపోయి మరో ప్రాంతాలకు వెళ్ళలేని పరిస్థితి ఉండేది. ఉద్యోగస్థులంతా కూడా ఇళ్ళల్లో కూర్చున్నారు. అయినా కూడా ఏమీ జరగనట్లు మన ఆంధ్రప్రదేశ్ అంతా బ్రహ్మాండంగా ఉందని ఒక నివేదిక రాసి ఆయనకు ఇస్తే పాపం పెద్దమనిషి చదివారు. కాబట్టే ఆయనకు ధన్యవాదాలు చెప్పాలంటే మాకు బాధగా అనిపిస్తుంది. కొన్ని సందర్భాలలో రకరకాల యాస్పెక్ట్స్ అందులో చూశాను. కేసుల విత్‌డ్రాయల్ గురించి గవర్నమెంటే ప్రస్తావించింది. ఆ విషయమై ఇక్కడ సభలోనూ, అక్కడ పార్లమెంట్‌లోనూ గొడవైంది. ఉదయం సభలో కేసుల విత్‌డ్రాయల్ గురించి ఇంత గొడవ జరిగినపుడు ఒకే ఒక మంత్రిగారున్నారు. మరి అధికారులు ఎంతమంది ఉన్నారో నాకు తెలియదు. ప్రతీదీ రికార్డవుతుంది, రేపు సమాధానం వస్తుందని మీరు హామీ ఇచ్చారు కాబట్టి నేను కొన్ని ముఖ్యమైన విషయాలు ప్రస్తావిస్తాను. I am hoping that Government will take note and will respond tomorrow when the answer is being furnished to us. కేసులు విత్‌డ్రాయల్ ఏమైంది? ఆందోళన సందర్భంగా ఇన్ని కేసులు బుక్ అయినాయి, ఇన్ని విత్‌డ్రాయల్ చేశామని కనీసం నామ మాత్రంగా అయినా చెప్పలేదు. ఇంత కాల పరిమితిలో అయినా విత్‌డ్రా చేస్తామనే ఒక్క మాట అయినా చెప్పాల్సిన బాధ్యత ప్రభుత్వానికి ఉండాల్సిందే. ఎందుకంటే ఆ కేసుల విత్‌డ్రాయల్‌కు ఒక ముఖ్యమైన అంశం ఉంది. ఈ రోజు రాజీవ్ యువకిరణాలుగానీ, మరో సందర్భంగాగానీ ఒక లక్ష ఉద్యోగాలు ఇస్తామంటున్నందుకు, అలాగే సుదీర్ఘకాలంగా రిక్రూట్‌మెంట్ మానేసిన తర్వాత తిరిగి చేస్తామంటున్నందుకు మిమ్మల్ని అభినందించాల్సిందే. కానీ ఈ ప్రాంతానికి చెందిన విద్యార్థులు అప్లికేషన్ పెట్టుకోవాలంటే కేసులు అడ్డం వస్తున్నాయి. ఈ ప్రాంతానికి చెందిన ఎమ్పీలు, ఎమ్మెల్యేలు, మంత్రులు ముఖ్యమంత్రిగారి దగ్గరకు వెళ్ళి పరీక్షలు వాయిదా వేయమని అడిగారు. అయినా పట్టించుకోకుండా పరీక్షలు కండక్ట్ చేశారు. ఈ ప్రాంతానికి చెందిన విద్యార్థులు ఎంతమంది ఆ ఉద్యోగ అవకాశాన్ని కోల్పోయారో కూడా అంచనా

వేయాల్సిందిగా కోరుతున్నాను. కనీసం మీ సమాధానంలో అయినా సరే విద్యార్థులకు ఊరట కలిగించడానికి ఎప్పటివరకు కేసులు విత్‌డ్రాయల్ చేస్తారనేది ప్రస్తావించవలసిందిగా మిమ్మల్ని కోరుతున్నాను.

ఈ రోజు బీచ్ శ్యాండ్‌ను విశాఖపట్నంలో ఒకే ఒక వ్యక్తికి కట్టబెట్టారు. మొత్తం కోస్టల్ ఏరియాకంతా ఏకైక వ్యక్తి అతను. బీచ్ శ్యాండ్‌ను ప్రాసెసింగ్ పేరు మీద ఆయన సెమీ ప్రాసెసింగ్ చేస్తున్నారు. ఒక టన్నుకు పదివేల రూపాయలకు అతను మీకు రాయల్టీ కడుతున్నారు. నిజానికి బీచ్ శ్యాండ్‌ను సరియైన పద్ధతిలో, సైంటిఫిక్‌గా కన్‌వర్ట్ చేస్తే అందులో నుంచి మన అణు అవసరాలకు పనికివచ్చే పదార్థం ప్రొడ్యూస్ అవుతుంది. అప్పుడు దాని విలువ టన్నుకు రెండు లక్షల రూపాయలుంటుంది. అవునా, కాదా మీరు నోట్ చేసుకుని రేపు నాకు సమాధానం చెప్పాలి. అది నిజమే అయితే మీరు ఆ కాంట్రాక్టును రద్దు చేస్తారా?

రెండవది రెడ్ శ్యాండల్ గురించి. దీనిని కాపాడడం కోసం ఒక ప్రత్యేక చట్టం రూపొందిస్తున్నారనీ, కేంద్ర ప్రభుత్వానికి రాయడం జరిగిందని పేపర్‌లో వచ్చింది. అది చట్టంగా రూపొందించడానికి కొన్ని అడ్డంకులు ఉన్నాయని, వాటిని తొలగించడానికి అవినీతి గురించి ఏ విధంగా కోర్టులు తరచూ జోక్యం చేసుకుంటోందో అదే విధంగా రెడ్ శ్యాండల్‌కు సంబంధించిన చట్టం గురించి కూడా సుప్రీం కోర్టు జోక్యం చేసుకుని పార్లమెంట్ ద్వారా ఒక చట్టం చేయమని కేంద్ర ప్రభుత్వానికి ఒక డైరెక్షన్ కూడా ఇచ్చింది. ప్రపంచంలో ఎక్కడా లేకుండా మన వద్ద మాత్రమే ఉండడం రెండ్ శ్యాండల్ యొక్క ప్రత్యేకత. రెడ్ శ్యాండల్ పోతే శాశ్వతంగా పోయినట్లే. కాబట్టి ఆ రెడ్ శ్యాండల్ ఎంత స్మగ్లింగ్ అవుతోందో, అది ఎన్ని ప్రాంతాలకు వెళ్ళిపోతోందో, దానిని కాపాడుకోవడంలో మనం ఎంత అసమర్థతో విఫలమయ్యామో అందరికీ తెలుసు. రెడ్ శ్యాండల్‌పై ఎక్స్‌పోర్టు స్మగ్లింగ్ ఆపినా, బ్యాన్ ఉన్నా సరే యథేచ్ఛగా బయటకు స్మగ్లింగ్ అవుతోంది. అందుకే సుప్రీంకోర్టు జోక్యం చేసుకోవాల్సి వచ్చింది. రెడ్ శ్యాండల్స్ ఉత్పత్తి చేయడానికి ఏ విధమైన చర్యలు తీసుకుంటున్నారో చెప్పాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని నేను రిక్వస్ట్ చేస్తున్నాను.

లిబియాలో యుద్ధం జరిగిన సందర్భంగా శాంతి సమావేశానికి ఒక కమిటీ వెళితే అందులో అదృష్ట వశాత్తు నేను కూడా సభ్యుడుగా ఉన్నాను. లిబియాలో ఒక ఫైవ్‌స్టార్ హోటల్‌కి వెళ్తే అక్కడ గెలాక్సీ గ్రానైట్ కనబడింది. దాని గురించి విచారిస్తే అది ఒక్క ప్రకాశం జిల్లాలో తప్ప ప్రపంచంలో మరెక్కడా లేదని తెలసింది. అలాంటి గెలాక్సీ గ్రానైట్ ఒక్క క్యూబిక్ మీటర్‌ను తీస్తే నలభైవేల రూపాయల ఎపియండిసికి రాయల్టీ కడతామని ప్రభుత్వంతోఒప్పందం కుదుర్చుకున్న వ్యక్తులకు యథేచ్ఛగా త్రవ్వుకోడానికి లీజులకు ఏ విధంగా ఇస్తున్నారో కూడా మీరు చెప్పాలి. కోట్లాది రూపాయలు

పోతున్నాయి. ఆ గేలాక్సీ గ్రానైట్ కనుక ఒకసారి అయిపోయిందంటే ప్రపంచంలో మరెక్కడా దానిని చూడలేము. మన సంపద ఆ విధంగా తరలిపోతోంది. ఆ కాంట్రాక్టరును మీరు బ్లాక్ లిస్ట్‌లో చేశారా? లేదా? ఒకవేళ బ్లాక్ లిస్ట్ చేస్తే ఏ విధంగా లీజు కొనసాగుతోంది? వేలాది కోట్ల రూపాయలు రాష్ట్రానికి నష్టం వస్తుందా లేదా అనేది దయచేసి ఆలోచించవలసిందిగా కోరుతున్నాను.

మన రాష్ట్రం నుంచి బొగ్గు ఓపెన్ క్యాస్ట్ మైనింగ్ చేస్తున్నారు. ఉదాహరణకు గత వంద సంవత్సరాల నుండి సింగరేణి కంపెనీ మొత్తం ప్రొడ్యూస్ చేసిన బొగ్గును కూడా ఓపెన్ క్యాస్ట్ మైనింగ్ ద్వారా కేవలం మూడు, నాలుగు సంవత్సరాలలోనే తీసేస్తున్నారు. ఇంకొక ఐదు సంవత్సరాలు తెలంగాణలో ఓపెన్ క్యాస్ట్ మైనింగ్ కొనసాగితే బొగ్గు ఎట్లుంటుందో విదేశాలకు పోయి చూసి రావల్సి వస్తుంది. ఈ ప్రాంతంలో అది కనబడదు. ఈ నిల్వలు రాబోయే కాలంలో జనరేషన్ టు జనరేషన్ ఎంజాయ్ చేయడానికి ప్రకృతి సృష్టించిన సహజమైన నిల్వలు. అట్లాంటి నిల్వలను ఓపెన్ క్యాస్ట్ కోసం ఎందుకు తీస్తున్నారు? ఎవరి కోసం తీస్తున్నారు? ఆ రాయల్టీని ఎవరికి కడ్తున్నారు. అది తెలంగాణా ప్రాంతంలో ఉపయోగిస్తారా? ఉపయోగించరా? అసలు పరిశ్రమలకు ఆ బొగ్గు అవసరం ఉందా, లేదా అని నేను మీ ద్వారా ప్రశ్నిస్తున్నాను. ఎందుకు మీరు ఎవరి కోసం ఈ మైనింగ్ చేస్తున్నారు? అండర్‌గ్రౌండ్ మైనింగ్ అనేది సైంటిఫిక్‌గా బెస్ట్ అని ప్రూవ్ అయ్యాక, అక్కడ ఉన్నటువంటి సర్‌ఫేస్ సాయిల్‌ను మీరు చేధించకుండా అండర్‌గ్రౌండ్ మైనింగ్ చేసుకొని దానిని రీఫిల్ చేయడానికి అవకాశం ఉన్న తర్వాత కూడా ఈ విధంగా చేయడం మనకు నష్టాన్ని కలిగిస్తుంది. ఈ రోజు సత్తుపల్లి, మణుగూరు, కొత్తగూడెం, ఇల్లెందు ఎక్కడకు వెళ్ళి చూసినా పెద్ద పెద్ద మానవ నిర్మితమైన మౌంటైన్స్ కనబడుతున్నాయి. అక్కడ ఏ మొక్క పెట్టినా పెరగదు. అడవులు శాశ్వతంగా నష్టపోతున్నాయి. ఈ దిశగా మీరు ఎక్స్‌ప్లాయిట్ చేసిన వెల్త్ ఈ రాష్ట్రం కోసమని అనుకుంటున్నారు. కానీ ఎక్కడ ఖర్చు పెడ్తున్నారు? తెలంగాణా ప్రాంతానికి ఎంత పెడ్తున్నారు. ఓపెన్ క్యాస్ట్ మైనింగ్ ఎవరి ప్రయోజనాల కోసం ప్రెస్ చేస్తున్నారు. కేవలం కొంతమంది కాంట్రాక్టర్ల కోసం చేస్తున్నారే తప్ప వేలాది కోట్లాది రూపాయలు ఒక వ్యక్తి దగ్గర చేరిన తర్వాత మీరు మేల్కొని గగ్గోలు పెడితే ప్రయోజనం ఏమీ లేదు. ఒక వ్యక్తో, పది వ్యక్తుల దగ్గరో ఆ డబ్బులు చేరడానికి వీలులేదు. అది జాతీయ సంపద. కాబట్టి దాని దిశగా కూడా మీకు రిక్వస్ట్ చేస్తున్నాను. ఖచ్చితంగా ఆలోచించండి. ఈ రోజు ఓపెన్ క్యాస్ట్ మైనింగ్ తక్షణం ఆపకపోతే మణుగూరు కావచ్చు, ఇల్లెందు కావచ్చు ప్రజలకు ఆఖరుకు త్రాగునీరు కూడా లేని పరిస్థితి ఉంటుంది. కనుక దయచేసి ప్రభుత్వం దానిమీద దృష్టిపెట్టాలి.

సెంట్రల్ గవర్నమెంట్ స్కీమ్స్ గురించి మేము ఈ మధ్య ఖమ్మంకు ఒక రెవ్యూ మీటింగ్‌కు పోయాము. ఎక్స్‌ట్రీమెస్ట్ ఎఫెక్టెడ్ జిల్లాలకు కేంద్రప్రభుత్వం నిధులిస్తుంది. ఆ నిధులు ఏ రకంగా ఖర్చు పెట్టాలో మమ్మల్ని సలహాలడగడానికి మీటింగ్‌కు పిలిచి రెండు రోజులు కాలయాపన చేశారు. రెండు

రోజుల కాలయాపన తర్వాత మాకు అనుమానం వచ్చి స్కీమ్ గురించి అధికారులను అడిగాము. అసలు ఆ స్కీమ్ గురించి అధికారులకు తెలియదన్నారు. చివరికి ఏ విధంగా ప్రతిపాదనలు పంపాలి? ఎట్లా పంపిస్తే అదనపు నిధులు వస్తాయి, ఉన్న నిధులు ఎలా ఖర్చుపెట్టాలో తెలియకుండా మా సమయాన్ని, మొత్తం జిల్లా సమయాన్ని వెచ్చించాక అధికారులకు ఏమీ తెలియదని తెలిసింది. మంత్రిగారు ఉన్నారు కాబట్టి చెప్తున్నాను దయచేసి మీరు నోట్ చేసుకోండి. ఎక్స్ట్రీమెస్ట్ ఎఫెక్టెడ్ జిల్లాలలో అదనంగా అదిలాబాద్, ఖమ్మం జిల్లాలే కాకుండా కరీంనగర్, శ్రీకాకుళం, విశాఖపట్నం జిల్లాలను చేర్చారు. చాలా సంతోషం. You have done an excellent job. కానీ ఈ రోజు నిధులు ఖర్చు పెట్టే లిస్ట్‌లో చూస్తే మన రాష్ట్రం చివరిలో ఉంది. మొత్తం దేశంలో నిధులు ఖర్చు పెట్టే ఇతర రాష్ట్రాలన్నీ కూడా నిధులను వాడుకుంటూబోతే మీరు మాత్రం యుటిలైజేషన్ సర్టిఫికేట్ ఇవ్వలేదు. అదనపు నిధులు తెచ్చుకునే అవకాశం ఉండి కూడా చేజేతులా బంగారం లాంటి అవకాశాన్ని మీరు కోల్పోతున్నారనే విషయాన్ని మీ దృష్టికి తీసుకువస్తున్నాను. దయచేసి అదనపు నిధులు తెచ్చుకోండి. అది నిరంతరంగా సాగే స్కీము.

శ్రీ కందుల లక్ష్మీ దుర్గేష్ ప్రసాద్ ః ఎక్స్ట్రీమెస్ట్ యాక్టివిటీస్‌ను సమర్ధవంతంగా నిర్వహించిన రాష్ట్రాలలో ఆంధ్రప్రదేశ్ అగ్రగామిగా ఉందనేటటువంటి మాట మన ప్రధానమంత్రిగారు చెప్పారు. అది కూడా మీరు పరిగణనలోకి తీసుకోండి. దాని కోసం మనం డబ్బు ఖర్చు పెడుతున్నాము.

(అంతరాయం)

శ్రీ కపిలవాయి దిలీప్ కుమార్ ః నా పాయింట్ మీరు అర్థం చేసుకోవాలి. మంత్రిగారు మీ స్కీమ్‌ను కూడా నేను అప్రిషియేట్ చేసి ఉన్నాను. అక్కడ అవకాశం మీకు ఉంది. యుటిలైజేషన్ సర్టిఫికేట్ ఇచ్చుకోండి. ప్రాపర్ పద్ధతిలో నివేదికలు ఇచ్చుకోండి. ఈ రోజు ఆ నిధులు వాడుకున్న రాష్ట్రాలలో అట్టడుగున ఆంధ్రప్రదేశ్ ఉంది. కాదని చెప్పండి మీరు. ఎంత వచ్చినాయి, ఎంత ఖర్చు పెట్టారు? మీరు చివరిలో ఉన్నారా లేదా చెప్పండి. ఆ అవకాశాన్ని వాడుకోమంటున్నాము.

అదే విధంగా రూరల్ డెవలప్‌మెంట్ విషయానికి వస్తే డి.ఆర్.డి.ఏలో వాటర్ డెవలప్‌మెంట్‌కు, వేస్ట్ ప్లాంట్ డెవలప్‌మెంట్‌కు మనకు అపారమైన నిధులున్నాయి. మీరు ఎన్ని స్కీములు కావాలంటే అన్నీ ఇవ్వడానికి గవర్నమెంట్ ఆఫ్ ఇండియా సుముఖంగా ఉంది. కానీ ఈ రోజు వేల కొద్దీ ఎన్.జీ.ఓలు పుట్టుకొచ్చి కేంద్ర ప్రభుత్వం ఇచ్చిన ఆ నిధులను వృథా చేస్తున్నారు. 75 శాతం ఎన్.జీ.ఓలకు పోతే, 25 శాతం ప్రజలకు పోతున్నాయి. ఇది దుర్వినియోగం కాదా. అలాగే ఇది కూడా ఒక అన్ ఎండింగ్ స్కీమ్. ఇందులో కూడా ఎంత ఖర్చు పెడితే అంత ఇస్తారు. మీరు ఎన్ని ప్రాజెక్టులిస్తే అంతా ఇస్తుంది. మన రాష్ట్రం నుంచి ఎన్ని ప్రాజెక్టులు వెళ్ళాయి. మీరు దయచేసి చెప్పాలి. మీరు ప్రాజెక్టులు ఇవ్వడంలో కూడా

ఎందుకు అలసత్వం చూపిస్తున్నారు. అదనంగా వేల కోట్ల రూపాయలు నిధులకు అవకాశం ఉంటే మీరు దాని కోసం పట్టించుకోకుండా ఉన్న వాటిని ఖర్చు పెట్టలేకపోవడం చాలా దారుణం. అది చాలా సులభంగా వచ్చే డబ్బు. గవర్నమెంట్ ఆఫ్ ఇండియా నుండి ఎట్లాంటి నిధులు వస్తాయో సభాపతిగారికి కూడా తెలుసు.

మ. 2.40

అంతేగాకుండా, త్రాగునీటి విషయంలో మన రాష్ట్రం ఘోరంగా విఫలమవుతోంది. ఈ రోజు కరీంనగర్ జిల్లాలో త్రాగునీటి ప్రాజెక్టు కోసం భారత ప్రభుత్వం సుమారు రూ. 10 కోట్ల రూపాయలను మంజూరు చేసింది. ఈ పథకం ఇంతవరకూ అమలయ్యిందా అనే విషయమై మన సభ్యులు శ్రీ నారదాసు లక్ష్మణ రావు గారు చెప్పాలి. రాష్ట్ర ప్రభుత్వం కేవలం 30 శాతం మ్యాచింగ్ గ్రాంట్ ఇస్తామంటే, కేంద్ర ప్రభుత్వం సుమారు రూ.270 కోట్లు ఇవ్వడానికి సిద్ధంగా ఉంది. ముందుగా ఈ రూ.10 కోట్లను మాత్రం ఇచ్చింది. మన రాష్ట్రంలో ఆ డబ్బును మాత్రం ఖర్చు పెట్టారు. రాబోయే రూ.270 కోట్లను మన రాష్ట్రానికి రాకుండా బ్లాక్ చేస్తున్నారు. త్రాగునీటికి సంబంధించి ఈ రాష్ట్రంలో ఎక్కడైనా ఇబ్బందులు ఉన్నాయంటే, వాటికి వెంటనే నిధులు మంజూరు చేయడానికి కేంద్ర ప్రభుత్వం సిద్ధంగా ఉంది. ఈ విషయమై నేనే ప్లానింగ్ కమీషన్ ఛైర్మన్‌ను స్వయంగా కలిసి అడిగాను. మీరు ఆ ప్రపోజల్స్‌ను ఎందుకు ఇవ్వలేకపోతున్నారని ఆయన నన్ను అడిగారు. అలాగే ఆంధ్రప్రదేశ్‌లో రకరకాల ఆరోగ్య పథకాలకు సంబంధించి ఎన్నో వేల కోట్ల రూపాయలు కేంద్రం వద్ద ఉన్నాయి. ఆ నిధులను మన రాష్ట్రంలో కనుక ఉపయోగించినట్లయితే, కేంద్రం మరిన్ని నిధులను మంజూరు చేయడానికి అవకాశం ఉంటుంది. ఉదాహరణకు ఎయిడ్స్ ప్రాజెక్టు కావచ్చు, మరొక ప్రాజెక్టు కానీ ఏదైనా మనకు కొన్ని వనరులు ఉన్నాయి. మన రాష్ట్ర ప్రభుత్వానికి నేను చేసే విజ్ఞప్తి ఏమిటంటే, మేము గతంలో ఢిల్లీకి వెళ్ళినప్పుడు ఏ.పి. భవన్‌లో కేంద్ర స్కీములకు, రాష్ట్ర స్కీములకు సంబంధించి ఒక వ్యక్తి కో-ఆర్డినేషన్ చేయడానికి ఉండేవారు. ఇప్పుడు అక్కడ అటువంటి వ్యక్తులు ఎవరూ లేరు. సుదీర్ఘకాలంగా ఆ పోస్టును ఖాళీగా ఉంచారు. ఏ.పి. భవన్‌లో ఫెసిలిటేషన్ సెంటర్‌కు మేము వెడితే, అక్కడ టైప్ చేయడానికి ఒక మనిషి లేరు, మేము ఏదైనా సమాచారం తెలుసుకోవాలన్నా, అక్కడ ఎవరూ అందుబాటులో ఉండడం లేదు. అసలు ఆంధ్రప్రదేశ్ భవన్‌లో వ్యక్తులను ఎందుకు ఉంచరు. ఆ భవనం ఆంధ్రప్రదేశ్ నుంచి వచ్చిన వారి కోసమే ఉంది కదా. నేను అనేది కేవలం మా కోసమే కాదు, మాకు ఏమైనా లెటర్లు టైపు చేయించుకోవాలంటే, బయటకు వెళ్ళి చేయించుకుంటాము. సమస్య అది కాదు, అసలు మన రాష్ట్రానికి సంబంధించిన పథకాలను ఎం.పి.లు పట్టించుకోవడం లేదు సరికదా, ఆ అంశాలను తెలియజేసే వ్యక్తి కూడా అక్కడ లేరు. కనుక ఈ అంశానికి సంబంధించి ప్రభుత్వం తగిన చర్య తీసుకోవాలని మీ ద్వారా కోరుతున్నాను. అదేవిధంగా, పార్లమెంట్‌లో బడ్జెట్ కంటే ముందు ఒక మీటింగ్ పెట్టుకుంటారు. అదే తమిళనాడులో కనుక చూసినట్లయితే, అన్ని రంగాలలోనూ ముందుండి, రకరకాల స్కీములకు సంబంధించి కేంద్ర ప్రభుత్వం మీద ప్రెషరైజ్ చేసి

తెచ్చుకుంటున్నారు. ఎందుకంటే, రాష్ట్రం ముందుకు వెళ్ళాలంటే, అటువంటి పథకాలే కీలకం. అలాగే మన రాష్ట్రానికి సంబంధించిన పార్లమెంటు సభ్యులు ఈ పథకాలన్నీ మన రాష్ట్రానికి వచ్చే విధంగా తగు ప్రయత్నం చేయాలనీ, అదేవిధంగా ఏ.పి. భవన్‌లో కూడా ఒక వ్యక్తిని నియమించడం ద్వారా ఒక మంచి వ్యవస్థను సృష్టించడానికి, మరియు అన్ని పార్లమెంటు పథకాల గురించి కో-ఆర్డినేషన్ చేయడానికి వీలవుతుందని తెలియజేస్తున్నాను.

అదేవిధంగా మన రాష్ట్రంలోని రైల్వే లైన్లకు సంబంధించి గతంలో శాన్షన్ అయిన రైల్వే లైన్లు మనోహరాబాదు - కరీంనగర్ ; కోవూరు - భద్రాచలానికి సంబంధించి ఈ రోజువరకూ కూడా స్థల కేటాయింపుపై సర్వే పూర్తి కాలేదు. కేంద్రంలో బడ్జెట్‌ను ప్రొవైడ్ చేశారు, కానీ ఇక్కడ లాండ్ అక్విజి షన్ పూర్తి చేయలేదు. మన ప్రభుత్వం కనుక ఆ లాండ్ అక్విజేషన్ చేసి, సకాలంలో భారత ప్రభుత్వానికి ఒక లెటరు ఇచ్చినట్లయితే, మరిన్ని స్కీములు మన రాష్ట్ర ప్రభుత్వానికి వస్తాయి. గత బడ్జెట్‌లో ఈ రైల్వే లైన్లకు సంబంధించి శాన్‌క్షన్ అయిన నిధులకు మన రాష్ట్రం ఇప్పటివరకూ లాండ్ ప్రొక్యూర్ చేసి ఇవ్వలేకపోతే, క్రొత్త రైల్వే లైన్లకు సంబంధించి నిధులను ఏ రకంగా ఇస్తారు? కాబట్టి, ఈ అంశంలో కూడా తప్పు మన దగ్గర ఉందని మీ ద్వారా గౌరవ మంత్రులకు తెలియజేస్తున్నాను. మరొక అంశానికి సంబంధించి బీహార్ ప్రభుత్వం గతంలో ఏ విధంగా ఉంది, ఇప్పుడు ఏ విధంగా ఉన్నదో చూస్తున్నాము. ఈరోజున వారికి సుమారు రూ.1,91,000 ల పెట్టుబడులు బయట నుంచి ఆఫర్లు వస్తే, ఆ రాష్ట్రంలో మీరు ఆశ్చర్యపోయేదేమంటే, కేవలం రూ.3,750 కోట్లు అగ్రికల్చర్ రోడ్లకే ఖర్చు పెడుతున్నారు. అది కూడా బయట వాళ్లు వచ్చి పెడుతున్నారు. అలాగే ఆ రాష్ట్రానికి ఏషియన్ డెవలప్‌మెంట్ బ్యాంకు సుమారు రూ.300 మిలియన్ డాలర్లు లోన్ ఇస్తోంది. కేవలం ఆ రాష్ట్రంలో రోడ్లను అభివృద్ధి చేయడానికి ఈ బ్యాంకు లోన్లు ఇస్తోంది. అంటే, మన రాష్ట్రానికి అటువంటి లోన్లు దొరకవా? మనం అటువైపు ఎందుకు ప్రయత్నం చేయడం లేదని మీ ద్వారా ప్రభుత్వాన్ని అడుగుతున్నాను. అంతేకాకుండా, సుమారు రూ.28,000ల కోట్లు పవర్ ఇన్‌వెస్ట్‌మెంట్ ప్రపోజల్ చేస్తున్నారు. ఈ రోజున మన రాష్ట్రంలో తెలంగాణా ప్రాంతంలో లక్షల కోట్ల రూపాయల పెట్టుబడికి ప్రభుత్వం ముందుకు వస్తోందని అన్నారు, చాలా సంతోషం. కానీ మాకు తెలుసు, 95 శాతం అది వేరే ప్రాంతానికని మాకు తెలుసు. ఆ ప్రాంతమన్నా సుఖంగానూ, సుభిక్షంగానూ ఉండాలని కోరుకుంటున్నాము. అందులో రూ.28.000ల కోట్లు పవన్ ఇన్‌వెస్ట్‌మెంట్ ప్రపోజల్ క్రింద మన రాష్ట్రానికి వచ్చాయా? ఎందుకంటే, ఆ రాష్ట్రానికి వరల్డ్ బ్యాంక్ లోన్లు వస్తున్నాయి. అలాగే రాబోయే ఐదు సంవత్సరాలలో విద్యుత్‌కు సంబంధించి సుమారుగా 29,368 మెగావాట్ల అదనపు సామర్ధ్యాన్ని సృష్టించడానికి వరల్డ్ బ్యాంక్ ఆ రాష్ట్రానికి లోన్లు ఇస్తున్నారు. అటువంటి ప్రతిపాదన ఏదైనా మన రాష్ట్రానికి వచ్చిందా? ఒక సారి మన రాష్ట్ర ప్రభుత్వం ఇతర రాష్ట్ర ప్రభుత్వాల బడ్జట్‌ను కనుక పరిశీలించినట్లయితే, వారు ఏరకంగా ముందుకు వెడుతున్నారో తెలుస్తుంది. గతంలో వెనకబడిన బీహార్ రాష్ట్రం ఈ అంశాలపై దృష్టి కేంద్రీకరించడానికి కారణం ఏమిటనే విషయాలను

పరిశీలించినట్లయితే, ఎన్నో అంశాలు మన దృష్టికి వస్తాయి. కాబట్టి ఏ రకంగా చూసినా మన రాష్ట్రానికి చాలా అన్యాయం జరుగుతోంది. ఇటువంటి ప్రధాన సమస్యలపై మన ప్రభుత్వం శ్రద్ధ పెట్టినట్లయితే, కేంద్రం నుంచి మరిన్ని నిధులను మన రాష్ట్రానికి తెచ్చుకోవచ్చు. అలాగే, మన రాష్ట్రంలో పవర్ కట్‌కు సంబంధించి అర్ధరాత్రి కరెంటు ఇవ్వడం వలన అనేక మంది కరెంట్ షాకుకు గురై చనిపోతున్నారు. మీరు అర్ధరాత్రిపూట కరంటు ఇవ్వడం వలన ఆ రైతు పొలానికి వెళ్ళి చనిపోతున్నాడు. మీ తప్పు వలన అతను చనిపోతున్నాడు. మా దగ్గర ఇటువంటివి ఎన్నో సంఘటనలు ఉన్నాయి. కనుక వారికి కాంపెన్‌సేషన్ ఇవ్వండి. ఈ ప్రభుత్వం ఒక సిస్టమును పెట్టుకొంటే బావుంటుంది. ఆ మరణాలను మీరు రిజిస్టర్ చేసుకుని, వారికి నష్టపరిహారం ఇచ్చి, రైతులను ఆదుకునే ప్రయత్నాలు చేయాలని మీ ద్వారా మంత్రిగారిని కోరుతున్నాను. అలాగే ఆరోగ్య పథకాలు కూడా ఎన్నో ఉన్నాయి. మీకు కావాలంటే, ఆ పథకాలకు సంబంధించిన వివరాలన్నీ ఇస్తాను. కేంద్ర ప్రభుత్వం నుండి మన రాష్ట్రానికి వస్తున్న అనేక పథకాలను మనం వాడుకోలేకపోతున్నాము. అధ్యక్షా, సుమారు నాలుగు కోట్ల మంది ప్రజలు తెలంగాణాకు సంబంధించి ఆవేదన చెందుతున్నారు. అయినా, నేను ఒక్క మాట కూడా ప్రస్తావించకుండా మాట్లాడాను. ఎందుకంటే, దీనికి ఒక సమస్య క్రియేట్ అయిందనీ, మీరే చెబుతున్నారు, దానికి సొల్యూషన్ కూడా కావాలి. ఆఖరుకి సభ్యులు శ్రీ దాడి వీరభద్ర రావు గారు కూడా చెప్పారు, మీరు చెపితే మేము ఒక లెటర్ ఇవ్వడానికి రెడీగా ఉన్నామని అన్నారు. ఇక మిగిలింది మీరే చెప్పాలి కదా. ఇంతమంది తెలంగాణా కోసం ఆకాంక్షిస్తున్న సందర్భంలో అవునా, కాదా అని తేల్చకుండా, సుదీర్ఘకాలంగా దీనిని పెండింగులో పెట్టడం వలన తప్పనిసరిగా మన రాష్ట్ర అభివృద్ధి కుంటుపడుతుంది. మీరు అటువంటి అభూత కల్పనలను వ్రాసుకుని మనందరిని మభ్యపెట్టే ప్రయత్నాలు చేస్తున్నారు. కావున అధ్యక్షా, గవర్నరుగారి ప్రసంగంలో వాస్తవాలను ప్రతిబింబించలేదు కాబట్టి తెలంగాణా గురించి ఎక్కడా ప్రస్తావించ లేదు కాబట్టి, వారి మనోభావాలను దెబ్బతీసేవిధంగా ఉంది కాబట్టి, ఆయన ప్రసంగాన్ని అభినందించలేకపోతున్నాను. నాకు ఈ అవకాశాన్ని ఇచ్చినందుకు హృదయపూర్వకంగా ధన్యవాదాలు తెలియజేసుకుంటున్నాను, జై తెలంగాణా.

శ్రీ వై. శివరామిరెడ్డి : అధ్యక్షా, గవర్నరుగారి ప్రసంగంపై ధన్యవాదాలు తెలియజెప్పే అంశంపై నాకు మాట్లాడడానికి అవకాశం ఇచ్చినందుకు ముందుగా మీకు ధన్యవాదాలు తెలియజేసుకుంటున్నాను...

శ్రీ దాడి వీరభద్ర రావు : ఈ రోజు విప్ గారు కూడా మాట్లాడుతున్నారే, కంగ్రాట్స్...

శ్రీ వై. శివరామిరెడ్డి : ఏదో మీతో ట్రైనింగ్ అవుదామని. అధ్యక్షా, ముఖ్యంగా గవర్నరుగారి ప్రసంగంలో ఆంధ్రప్రదేశ్‌ను ఎలా ముందుకు తీసుకువెళ్ళాలి అనే అంశానికి సంబంధించిన పథకాలు, అలాగే గతంలో చేపట్టిన కార్యక్రమాలను క్లుప్తంగా తెలియజేసి, రాష్ట్ర ప్రజానీకాన్ని ముందుకు

తీసుకువెళ్ళేందుకు క్లుప్తంగా చెప్పారు. ఈ రోజు అన్ని రకాలుగా ముందుకు వెళ్ళడానికి కారణం ఈ ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలే కారణమని ఆయన ప్రసంగంలో స్పష్టంగా చెప్పడం జరిగింది. ఇది రైతు ప్రభుత్వం అని చెప్పి, రైతాంగాన్ని అన్ని రకాలుగా ముందుకు తీసుకువెళ్ళడానికి తగిన చర్యలు తీసుకున్నందువల్లనే ఈరోజు రైతులు సగర్వంగా మేము రైతాంగం పనిచేస్తున్నామని చెప్పే పరిస్థితిని ఈ ప్రభుత్వం కల్పించిందన్న విషయాన్ని సభాముఖంగా తెలియజేస్తున్నాను. గతంలో ఉన్న ప్రభుత్వాలు వ్యవసాయమంటే శుద్ధ దండగ అని చెప్పి, ఆనాడు రైతాంగంలో నిరుత్సాహాన్ని నింపిన ఆ ప్రభుత్వాన్ని, ఆ బాధలన్నీ మరిపించడానికి ఎనిమిది సంవత్సరాల కాలం కూడా తక్కువ అయ్యే పరిస్థితి ఉంది...

శ్రీ బి. వెంకటేశ్వర్లు ః ఒకసారి మార్కెట్లోకి వస్తే పరిస్థితి తెలుస్తుంది...

శ్రీ వై. శివరామిరెడ్డి ః అబద్ధాలకు కేర్ ఆఫ్ అడ్రస్ మీరు. మేము చెప్పేది వినండి...

(శ్రీ బి. వెంకటేశ్వర్లు, శ్రీ వై.వి.బి. రాజేంద్ర ప్రసాద్ తదితరులచే అంతరాయం)

శ్రీ వై. శివరామిరెడ్డి ః మీరు చెప్పిన అంశాలన్నీ మేము విన్నాము. ఏవైనా సర్దుబాట్లు చేసుకోవడానికి అవకాశం ఉంటుంది. కేవలం పొగడడమే కాదు, ఏది చెప్పినా సద్విమర్శగా చెప్పాలి. దాడి వీరభద్ర రావు గారు కూడా ఎన్నో సలహాలు ఇచ్చారు. తప్పొప్పులు ఉంటే సరిదిద్దుకుంటాము. మీకు సంబంధించిన అంశాలు ఏవైనా ఉన్నప్పుడు వినాలి.

*మ.2.50*

మేము చెప్పినపుడు మీరు వినాలి. మీకు అవకాశం వచ్చినపుడు మీరు మాట్లాడండి. మేము మాట్లాడినపుడు వినే ఓపిక లేకపోతే ఎలా.

శ్రీ రుద్రరాజు పద్మరాజు: You can avail your opportunity .......

శ్రీ పితాని సత్యనారాయణ: కొంచెం వినండి. సలహాలు, విమర్శలు ఇస్తున్నారని భావించవద్దు. ఏదైనా మాట్లాడుతున్నారంటే అందులో మంచి, చెడు ఉంటాయనే ఆలోచనతో ప్రభుత్వం ఉంది. గతంలో చేసిన తప్పులు ఇలా వున్నాయి, దాని వల్ల మీరు ప్రభుత్వంలో లేకుండా పోయాయని చెపుతున్నారాయన. అంతకంటే వేరేది ఏమీ లేదు.

శ్రీ వై.వి.బి.రాజేంద్రప్రసాద్: 2014 సంవత్సరంలో మేము రాబోతున్నాము కాబట్టి ముందే చెపుతున్నారన్న మాట.

మిస్టర్ డెప్యూటీ ఛైర్మన్: శివరామిరెడ్డిగారు, మీరు కానీయండి

శ్రీ ఎల్లారెడ్డిగారి శివరామి రెడ్డి: ఇవన్నీ వాస్తవాలా కాదా, పుస్తకాలు చదివితే వారికి వాస్తవాలు తెలుస్తాయి. రైతాంగంలో పూర్తి నమ్మకాన్ని నింపడానికి ఎనిమిది సంవత్సరాలుగా తీవ్రంగా కృషిచేస్తున్నప్పటికీ గత ప్రభుత్వం వారు చేసిన నిర్వాకం వల్ల రైతుల సమస్యలను పూర్తి చేయలేకుండా వున్నాము. ఇంకా వ్యవసాయానికి చేయవలసింది ఎంతో ఉందని మా ప్రభుత్వం పదే పదే చెపుతుంది. అందులో బాగంగానే పాస్ పుస్త కం వున్న ప్రతివ్యక్తికీ ఋణాన్ని ఇచ్చే కార్యక్రమాన్ని ఈ ప్రభుత్వం చేపట్టిందని సభాముఖంగా తెలియచేస్తున్నాను. రైతాంగం అప్పులలో కొట్టుమిట్టాడకుండా లక్ష రూపాయల వరకు వడ్డీ లేని ఋణాన్ని ఇచ్చే కార్యక్ర మం, మూడు లక్షల వరకు పావలా వడ్డీ కార్యక్రమాన్ని ఈ ప్రభుత్వం తీసుకుందన్న విషయాన్ని ఆలోచన చెయాల్సిన అవసరం ఉంది. ఇంత తీవ్రమైన దుర్భిక్షంలో కూడా పంటలు పండించడంలో ముందు ఉన్నామంటే ఈ ప్రభుత్వం ఉచిత కరెంటును రైతాంగానికి ఇవ్వడం వల్లనే సాధ్యమైందన్న వాస్తవాన్ని గ్రహించాల్సిన అవసరం ఎంతైనా ఉంది. సుమారు ఏడు లక్షల మందికి, ఏడు సంవత్సరాల కాలంలో ఉచిత విద్యుత్తు ఇచ్చే కార్యక్రమాన్ని ఈ ప్రభుత్వం చేపట్టి రైతాంగానికి అండగా మేము వున్నామని చెప్పడమే కాకుండా, ధరలు సామాన్య వినియోగదారులకు అందుబాటులో ఉంచడానికి కూడా ఈ ప్రభుత్వం తీసుకున్న చర్యలే కారణం అని తెలియచేసుకుంటున్నాను. ఉచిత కరెంటు తీగలకు ఉరేసుకుంటున్నారని మీరు అంటున్నారు కానీ కరెంటు అందని పరిస్థితే ఉంటే ఇప్పుడు వున్న పరిస్థితుల్లో రూ.200 కిలో బియ్యం అయినా ఆశ్చర్య పడాల్సిన పని లేదు. మేము మా ప్రభుత్వం చేసిన చర్యల వల్లనే సామాన్య మానవుడు కూడా అన్నీ కొనగలిగిన పరిస్థితుల్లో ఉన్నాడు.

గతంలో ఎనిమిదిన్నర సంవత్సరాలు అధికారంలో ఉన్న మీ ప్రభుత్వం ఒక యూనిట్ విద్యుత్‌ని కూడా తీసుకురావడానికి చర్యలు తీసుకోలేదని అంకెలతో పాటు మొన్న భానుప్రసాద్ గారు స్పష్టంగా చెప్పడం జరిగింది. గత ప్రభుత్వంలో కోటీ యాభైలక్షల మంది గృహ వినియోగదారులు ఉంటే, ఈసారి రెండు కోట్ల ముప్పైఆరు లక్షల మంది గృహ వినియోగదారులు ఉన్నప్పటికీ ప్రొడక్షన్‌కి ఎలాంటి ఇబ్బందులూ లేకుండా చర్యలు తీసుకున్న ఘనత ఈ ప్రభుత్వానిదే. ట్రాన్స్‌మిషన్ డిస్ట్రిబ్యూషన్ లాసెస్ 24% వాళ్ల ప్రభుత్వంలో ఉంటే ఈ ప్రభుత్వం వచ్చిన తరువాత ప్రజాధనానికి బాధ్యతగా ఉండాలి, ఏ ఒక్క పైసా కూడా దుర్వినియోగం చేయకూడదనే ఉద్దేశ్యంతో సుమారుగా 17.7% తగ్గించడం వల్ల దాదాపు వెయ్యి కోట్లు రూపాయలు ఆదాచేసిన ఘనత ఈ ప్రభుత్వానిదే అని గమనించాలి.

మద్యతరగతి కుటుంబీకులు, రైతులు, రైతు కూలీలను దృష్టిలో పెట్టుకుని మేము సంక్షేమ కార్యక్రమాలను చేపడుతున్నాము. ప్రతి పేద కుటుంబంలో కూడా ఆణిముత్యాల్లాంటి పిల్లలు ఉన్నారు, వారి కలగా మిగిలిపోయే ఉన్నత చదువులను ఛాలెంజ్‌గా తీసుకొని వారందరికీ విద్య చెప్పే బాధ్యతని ఈ ప్రభుత్వం తీసుకోవడం వల్ల ఏ పేద విద్యార్థి బాధపడకుండా పెద్ద పెద్ద చదువులు చదువుకునే పరిస్థితి ఈ ప్రభుత్వం కల్పించింది. ప్రతి సంవత్సరం సుమారు రూ.3,800 కోట్ల నుంచి రూ.4,000 కోట్లు వరకు విద్యకు ఖర్చు చేయాలని మా ప్రభుత్వం నిర్ణయించింది. ఈ రోజు మైనారిటీలకు 4% రిజర్వేషను ఇచ్చి అట్టడుగున వున్న మైనారిటీలను అత్యున్నత స్థాయికి తీసుకురావడానికి ప్రయత్నాలు జరుగుతున్నాయి. పల్లెటూర్లలో ఉన్న దళిత రైతులు ఇబ్బంది పడకూడదనే ఉద్దేశ్యంతో బోర్లు వేసి 10 లక్షల ఎకరాల వరకు సాగు నీరు ఇచ్చి వారిలో ఆత్మ స్థైర్యాన్ని నింపి మీ వెనక మేము ఉన్నాము, మీరు భయపడవలసిన పనిలేదని మనోధైర్యాన్ని ఇచ్చిన ప్రభుత్వం ఈ ప్రభుత్వం. ఈ కార్యక్రమాలు చేయడం వల్లనే ఈ రోజు పల్లెలలో రైతులు కాలరు ఎగరేసుకుని తిరిగే పరిస్థితికి వచ్చారు. మద్దతు ధరను 560 రూపాయల నుంచి 1020 రూపాయలకు పెంచి రైతాంగానికి చేసిన మేలు, అలాగే సుమారుగా 40,000 పశువులను పేదలకు ఇచ్చి ఈ రాష్ట్రంలో పాడిని పెంచాలనే ఆలోచన కూడా ఈ ప్రభుత్వానిదే.

ఒక కోటి ఇరవై ఎనిమిది లక్షల మహిళా గ్రూపులకు రూ.5 లక్షల వరకు వడ్డీలేని ఋణాలను ఇస్తున్నది. గత ప్రభుత్వం ఉన్న కాలంలో కేవలం రూ.20 వేలు, 15 వేలు ఇచ్చి ప్రగల్భాలు చెప్పుకుంటే, మా ప్రభుత్వంలో ఏమీ చెప్పకుండానే పార్టీలకు, గ్రూపులకు అతీతంగా కరెక్టుగా వాయిదాలు కట్టిన వారికి పూర్తిగా వడ్డీ లేకుండా ఋణాలు ఇచ్చే కార్యక్రమాన్ని ఈ ప్రభుత్వం చేపట్టింది. ఇలాంటి కార్యక్రమాలు ఎన్నో చేస్తున్న ఈ ప్రభుత్వాన్ని అభినందించాల్సిన అవసరం ఎంతైనా ఉంది. ప్రతి పేదవారికి ఒక రూపాయికే కిలో బియ్యం ఇచ్చి సుమారుగా రెండు కోట్ల ఇరవై ఎనిమిది లక్షల మందికి తెల్ల రేషన్ కార్డులు ఇచ్చి, ఏడున్నర కోట్ల జనాభాకు బాసటగా ఉన్నామని చెప్పిన పరిస్థితి మా ప్రభుత్వానిది. వారు (తెలుగుదేశం) ప్రభుత్వంలో ఉన్నప్పుడు హాస్టల్స్‌లో ఉన్న పిల్లలకు సబ్బులు కూడా సరిగా ఇవ్వకుండా, ఒక పూట తిండి కూడా సరిగా పెట్టకుండా ఉన్న పరిస్థితి.

ఇన్ని మంచి ఫెసిలిటీలు ఇచ్చారని సగర్వంగా చెప్పే పరిస్థితి ఈ ప్రభుత్వానికి ఉందని తెలియచేస్తున్నాను. అలాగే రైతు ఉపాధికి సంబంధించి ఈ రోజు ఏ పేద వాడు కూడా ఇతర గ్రామాలకు వలస వెళ్ళకుండా, మీకు బాసటగా మేము ఉంటామని ఉపాధి హామీ పథకాన్ని పెట్టి 70,80 రూపాయల నుంచి 100,120 రూపాయల వరకు డబ్బులు ఇచ్చి, ఆ డబ్బులు సద్వినియోగం కావాలనే ఉద్దేశ్యంతో ఆడిట్ చేసే కార్యక్రమాన్ని పెట్టడం జరిగింది.

3.00pm

శ్రీ ఎల్లారెడ్డిగారి శివరామి రెడ్డి : ఆడిట్ పెట్టే కార్యక్రమాన్ని ఈ ప్రభుత్వమే తీసుకున్నదన్న విషయాన్ని గమనించాలని కోరుతున్నాను. ఇంతకుముందు గత ప్రభుత్వం పనికి ఆహార పథకం పెడితే కేవలం తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు దోచుకున్నారే తప్ప, ఆడిట్ పెట్టలేని పరిస్థితి వాళ్లది. ఏ డబ్బుకైనా, బాధ్యతగా ఉండి ప్రభుత్వం చేయాల్సిన పనిని గత ప్రభుత్వం చేయలేదంటే, ఇంతకన్న హీనమైన పరిస్థితి ఏమైనా ఉన్నదా?

శ్రీ బి. వెంకటేశ్వర్లు : మీరు మాట్లాడుతుంటే ఉన్న మంత్రి గారు కూడా బయటకు వెళ్లారు.

శ్రీ జూపూడి ప్రభకర రావు : విప్ గారు మాట్లాడుతుంటే మీరు వినాలి గాని ఎవరున్నారు, ఎవరు లేరు.... (నవ్వులు.. )

శ్రీ ఎల్లారెడ్డిగారి శివరామి రెడ్డి : అలాగే, పేదవాడికి ఆరోగ్యాన్ని అందించే లక్ష్యమే ధ్యేయంగా పెట్టుకొని ఆరోగ్య శ్రీ పథకాన్ని పెట్టిన ఘనత ఈ ప్రభుత్వానిదే అన్న విషయాన్ని ఘనంగా చెప్పుకుంటున్నాము. భవిషత్తులో కూడా ఎన్నో మంచి, మంచి కార్యక్రమాలు చేస్తూ భారతదేశంలో ఈ రాష్ట్రాన్ని మొట్టమొదటగా నిలిపేందుకు ముందుకు పోతామనీ, ముందుకు పోవడానికి చర్యలు తీసుకుంటున్న మా ప్రభుత్వానికి మరియు గవర్నర్ గారికి ధన్యవాదాలు తెలియజేసుకుంటూ ముగిస్తున్నాను.

శ్రీ బలసాని లక్ష్మీనారాయణ ( అసెంబ్లీ ) : అధ్యక్షా, సభలో మంత్రులు ఒక్కరు కూడా లేరు, ఇంతకుముందే మనము మంత్రులెవరూ లేరని సభను పది నిమిషాలు వాయిదా వేసుకున్నాము, అసెంబ్లీలో మధ్యంమీద జరుగుతున్నటువంటి చర్చకు మంత్రులందరు సమాధానం చెప్పలేక ఒకరి కొకరు కట్టకట్టుకొని ఆ సభలో కూర్చొని, ఈ సభను మాత్రం గాలికి వదిలేశారు. ఇంతకన్నా అవమానము ఏమన్నా ఉన్నదా సార్? ఈ నెల పదమూడవ తేదీన గవర్నర్ గారు ప్రవేశ పెట్టినటువంటి బడ్జెట్, ప్రభుత్వం తయారు చేసినటువంటి కరపత్రం ఏదైతో ఉందో వాస్తవాలకు విరుద్ధమైనటువంటిది, అబద్దాల పుట్ట అయినటువంటిది. అలాంటి ప్రసంగం మీద మాట్లాడే అవకాశం కల్పించినందుకు డిప్యూటి ఛైర్మన్ గారికి ప్రత్యేకంగా అభినందనలు తెలియజేసుకుంటూ, ఉభయ సభలను ఉద్దేశించి ప్రసంగించినందుకు గవర్నర్ గారికి ధన్యవాదాలు తెలియజేసుకుంటున్నాను. ఆంధ్ర రాష్ట్రం వెలిగిపోతోందని, స్వర్ణ యుగమని ప్రభుత్వం వారు చెబుతున్నారు. ఒక ప్రక్క లైలా తుఫాన్, మరొక ప్రక్క జెల్ తుఫాన్ దీనికితోడు 104, 108, ఐ.కే.పి. ఉద్యోగులు, వ్యాట్ గురించి వ్యాపారస్థులు ఇలా అనేక రకాలుగా ఉద్యమాలు గాని నిరసనలు గానీ అనేక కార్యక్రమాలు జరుగుతూవుంటే, 42 రోజులు రాష్ట్రంలో ఒక ప్రాంతానికి సంబంధించి పాలన మొత్తం స్థంభించింది. కనీసం ఎర్రబస్సు కూడా గ్రామానికి వెళ్లలేని

పరిస్థితి ఈ ప్రభుత్వానిది, దానికి కూడా మా ప్రభుత్వం బ్రహ్మాండంగా ఉంది అని గొప్పలు చెప్పుకుంటుంది కాంగ్రెస్ ప్రభుత్వం. మద్యానికి సంబంధించి మీ అధికారులు తయారు చేసినటువంటి, ఏ.సీ.బి. రిమ్మైండు రిపోర్టును బయటపెట్టమని అడిగాము దానికి ఐదు రోజులు సభా సమయం వృధా అయిన తరువాత, ఈరోజు మీరు చర్చ పెడుతామంటున్నారు, అదే మొదటి రోజు పెట్టివుంటే ఈ సమయమంతా వృధా అయి ఉండేది కాదు, దీనికంతా మీ ప్రభుత్వమే కారణం. ఈ సంవత్సరానికి మన రాష్ట్రంలో 865 కరువు మండలాలుగా ప్రకటించారు. దానికి సంతోషమే, కాని ఒక్క రూపాయి కుడా నిధులు విడుదల చేశారా అని నేను అడుగుతున్నాను? కేంద్రంలో మీకు సంబంధించినటువంటి ప్రభుత్వం అధికారంలో ఉంది, ఈ రాష్ట్రం నుండి 33 మంది ఎం.పీ. లను ఎంపిక చేసి కేంద్రానికి పంపించారు, కాని కరువు పరిశీలించడానికైనా, కరువు బృందం రాష్ట్రానికి రాని పరిస్థితి ఈరోజుంది. ఇంకా జెల్, లైలా తుఫాన్లు, కరువు ఎప్పుడో వస్తే, మన హరితాంధ్రప్రదేశ్, దిల్‌కుషా గెస్ట్‌హౌజ్‌కు కరువు బృందం ఇప్పుడొచ్చిందండి, కనీసం ఇప్పుడు గడ్డి కూడా ఉండదు. రైతాంగం కోసం మేము పావలా వడ్డీ ఇచ్చాం, రాబోయే రోజులలో లక్ష రూపాయలు వడ్డీలేని రుణం ఇస్తాం అంటున్నారు. సరే, కొన్ని మంచి కార్యక్రమాలు చేస్తే సంతోష మే, సకాలంలో కట్టినటువంటి రైతుకు వడ్డీ రిబేటు అనేది ఆనాడు తెలుగుదేశం కాలంలో కూడా ఉంది. తరువాత కాంగ్రెస్‌లో కూడా ఉంది. ఈరోజు మీరు పావలా వడ్డీ అంటున్నారు. మా ప్రభుత్వానికి, మీకు కంపారిజన్ చేసుకుంటే దానికి దీనికి పెద్ద తేడా ఏమీ లేదు. ఈరోజు మార్కెట్ యార్డుకెళితే మిర్చి, పత్తి గాని కొనేవారు లేరు, తగులపెట్టుకుంటున్నారు. పశువులు కొనేవారు లేరు, రైతులు ఆత్మహత్యలు చేసుకుంటున్నారు. ఇవన్నీ ఈ ప్రభుత్వానికి కనబడడంలేదా? గడిచిన సంవత్సరం నష్టం జరిగినందుకు, రాబోయే రోజులలోనైనా మా ప్రభుత్వం రైతుల పంటలకు గిట్టుబాటు ధర కల్పిస్తామన్న భరోసా ఇస్తున్నారా సార్? మా ప్రభుత్వ బడ్జెట్ లక్షా నలభైఆరు వేల కోట్లని పేరుకు చెప్పుకుంటారు. అందులో రైతులకు పది కోట్లో, ఇరవై కోట్లో, వెయ్యి కోట్లో, రెండు వేల కోట్లో రేపు ధరలు నియంత్రించడం కోసం లేదా గోడౌన్లలో పెట్టి రైతుకు అవసరమైనప్పుడు మేమున్నామని ఎక్కడైనా చెప్పారా సార్ ఈ ప్రభుత్వం? ఈ రోజు రైతుకు పండినటువంటి పంటను దాచుకోడానికి గోడౌన్లు లేవు? ఈ ఎనిమిది సంవత్సరాలలో పెట్టినటువంటి బడ్జెట్‌లో పూర్తిగా ఖర్చుపెట్టింది ఏనాడు లేదు. మీ ప్రభుత్వం ప్లానింగ్‌కు గాని నాన్‌ప్లానింగ్ కు గాని ఫలానా సోర్సు ఉందని ఈ బడ్జెట్‌లో ఎక్కడా చూపించలేదు. అందుకని పన్నులేసే పరిస్థితి ఉందని ప్రజలందరికి అర్థమవుతుంది. ఈ బడ్జెట్ అంకెల గారడితోటి ప్రజలందరిని మాయ చేసినటువంటి బడ్జెట్ తప్ప, వాస్తవానికి విరుద్దమైనటువంటి బడ్జెట్ అని ఈ సంధర్బంగా మీ అందరికి తెలియజేసుకుంటున్నాను.

3.10 p.m.

ఉచిత కరెంటు ఇస్తామన్నారు, సంతోషం . కానీ ఆ ఉచిత కరెంటు ఉట్టికెక్కింది. ఊర్లల్లో ఉట్లుంటాయి. గ్రామాలలో లేబర్ పనికి పోయేటపుడు తమ ఆహార పదార్థాలు పిల్లులు, కుక్కలకు అందకుండా ఉట్టిని

చూరుకు కట్టి అందులో దాచుకుని పోతారు. మీరిస్తామన్న ఉచిత కరెంటు ఉట్టికెక్కింది. అసలు గ్రామాలలో కరెంటు ఉంటోందా? కాంగ్రెస్ పార్టీయా, తెలుగుదేశం పార్టీయా అన్నది పక్కన బెట్టండి, విమర్శించడం కాదు. రెండు గంటల కరెంటైనా ఉండడం లేదు. మీరు మొన్న ఎన్నికల టైములో. 9గంటల కరెంటు ఇస్తామన్నారు ఏడు గంటలు కూడా లేదు. ఏడు గంటలు కాదు, మూడు గంటలు కూడా ఉండడం లేదు.

శ్రీ వై. శివరామిరెడ్డిః మూడు గంటలు ఒకసారి, నాలుగు గంటలు మరొకసారి ఇస్తున్నాం కదా!

శ్రీ బాలసాని లక్ష్మీనారాయణః మూడు గంటలు ఇస్తున్నామని విప్‌గారు ఒప్పుకున్నారు, దానికి వారిని నేను అభినందిస్తున్నాను. కరెంటు విషయంలో సరైన ప్రణాళిక లేకుండా చేస్తున్నారు. కరెంటు గురించి మేము కూడా చెబుతాం, మా ప్రభుత్వ హయాంలో ఏవిధంగా ఉత్పత్తి చేశామో చెబుతాం . వారి హయాంలో ఒక్క యూనిట్ కూడా ఉత్పత్తి చేయలేదు.

అధ్యక్షా, రెండు రూపాయలకు కిలో బియ్యం పథకాన్ని యన్.టి. రామారావు గారు ప్రవేశపెట్టారు. తర్వాత కొద్ది రోజులు ఆగిపోయినా మళ్లీ రాజశేఖర్ రెడ్డి గారు దాన్ని ప్రవేశపెట్టారు. ఇప్పుడు రూపాయికి కిలో బియ్యం పథకం పెట్టారు. ప్రజలు ఏమనుకుంటున్నారన్నది, లేకపోతే ప్రతిపక్షాల వాళ్లు ఏమనుకుంటున్నారన్నది వదలేయండి. సమావేశాలలో, బహిరంగ సభలలో పాలకపక్షంలో ఉన్న మంత్రులే చెబుతున్నారు ఈ పథకం శుద్ధ దండగని . ముఖ్యమంత్రిగారు కేవలం ఆయనకు పేరు రావడం కోసమే ఈ పథకం పెట్టుకున్నారు తప్ప ఇది ప్రజలకు ఉపయోగపడే పథకం కాదని కేబినెట్ మంత్రులే చెప్పిన సందర్భాలున్నాయి. ఇంతకంటె అవమానం ఏదైనా ఉంటుందా? ఇంకా ఈ పథకాన్ని మీరు పొగడుతున్నారా? కేబినెట్ మంత్రే కాదు, రాజమండ్రి పార్లమెంటు సభ్యుడు కూడా చెప్పారు, ఇది శుద్ధ దండగ, ఫాల్స్ ప్రెస్టేజీ కోసం పెట్టారు ముఖ్యమంత్రిగారు, ఆయనకు ఒక గౌరవం, గుర్తింపు ఉండాలని చెప్పి ఈ విధంగా చేస్తున్నారని వారు చెప్పారు. సరే, రూపాయికి కిలో బియ్యం ఇచ్చారు, బాగానే వుంది . కానీ మీరు ఎన్నికల్లో వాగ్దానం చేసిన 30 కిలోల బియ్యం ఏమైంది? ఎనిమిదిన్నర సంవత్సరాలు గడచిపోయింది, ఎప్పుడు ఇస్తారు 30 కిలోలు? మీకు రోజులు దగ్గర పడ్డాయి, ఇంకేదైనా వుంటే సర్దుకోండి . రూపాయికి కిలో బియం ఇచ్చారు కానీ, చింతపండు, ఉప్పు, పప్పు, నూనె ధరలు ఎలా వున్నాయో తెలుసా? వీటి ధరలు ఆకాశాన్ని అంటుతున్నాయి. జేబు నిండా డబ్బులు తీసుకెళితే సంచి నిండా సరుకులు వచ్చే పరిస్థితి లేదు మీ ప్రభుత్వ పరిపాలనలో. ఇంత అవినీతిగా మీ ప్రభుత్వం వుంటే మీరింకా గొప్పగా చెప్పుకుంటున్నారు, జనరంజకంగా వుంది మాపాలన అని చెప్పుకుంటున్నారు . ఆహా, ఓహో అంటున్నారు. వాస్తవాలు నువ్వు చెప్పినా, నేను చెప్పినా రేపు ప్రజలే న్యాయ నిర్ణేతలు . ఈ ప్రభుత్వం సామాన్య ప్రజానీకానికి వ్యతిరేకమైన బడ్జెటును పెట్టింది.

అధ్యక్షా, రచ్చబండ కార్యక్రమం గురించి చెప్పారు. ఒకప్పుడు ప్రజల వద్దకు పాలన పెట్టారు, చంద్రబాబు నాయుడు గారు జన్మభూమి కార్యక్రమం పెట్టారు . రాజశేఖర్ రెడ్డి గారు వచ్చిన తర్వాత పల్లెబాట, నగర బాట కార్యక్రమం పెట్టారు. రచ్చబండ అంటే ఒక గ్రామ కూడలిలో కూర్చుని, ఆ గ్రామ సమస్యలపై చర్చించుకుని, చిన్నచిన్న పంచాయతీలు చేసి సమస్యలను పరిష్కారం చేసుకుంటారు. అది రచ్చబండ కార్యక్రమం . మీరు రచ్చబండ కార్యక్రమంలో ఒకసారి గ్రామాలకు వెళ్లి దరఖాస్తులు తీసు కొచ్చారు. మళ్లీ వెళ్లడానికి ధైర్యం చాలక మండల హెడ్‌క్వార్టర్స్‌లో పెట్టి, ఏడు వేలో పది వేలో జనం వస్తే, ఒక వెయ్యి మంది పోలీసులను పెట్టి మీరు దరఖాస్తులను తీసుకొచ్చి వాటిని బుట్టలో వేసి, మా రచ్చబండ కార్యక్రమం పెద్ద ఎత్తున జరిగిందని చెప్పుకుంటున్నారు. అదొక పెద్ద రొచ్చుబండ . తీసు కున్న కాగితాలే ప్రభుత్వానికి ఇవ్వలేదు.

శ్రీ వై. శివరామిరెడ్డిః ఈ కార్యక్రమం వల్ల 50లక్షల కుటుంబాలు బాగుపడితే దీన్ని రొచ్చుబండ అంటారా? ఇది రొచ్చుబండగా కనబడుతోందా మీకు? మీరు ధనవంతులు కాబట్టి పేద ప్రజల కష్టాలు మీకు తెలియడం లేదు.

శ్రీ బాలసాని లక్ష్మీనారాయణః సార్, 8కోట్ల జనాభాలో కేవలం 50 లక్షల మందికి లబ్ధి కలిగితే అది గొప్పా? అసలు ఎటువంటి బెనిఫిట్ కలగలేదు. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తర్వాత శాచ్యురేషన్ పద్ధతి పెట్టారు. అంటే ఇళ్లు లేని ప్రతి పేద వాడికి ఇళ్లు, రేషన్ కార్డు లేని ప్రతి వ్యక్తికి రేషన్ కార్డు ఇస్తామ న్నారు. కనీసం 50 శాతమైనా ఇచ్చారా? అని అడుగుతున్నాను. ఏదైనా ఒక గ్రామానికి పోదాం, నేను ఛాలెంజ్ చేస్తున్నాను.

శ్రీ కందుల లక్ష్మీ దుర్గేశ్ ప్రసాద్ః ఈరోజు మనం బయటకు వెళదాం, చర్చ ఎక్కడైనా సరే మేము రెడీ.

శ్రీ రుద్రరాజు పద్మరాజుః ఈ రాష్ట్ర ప్రభుత్వం 72 లక్షల పెన్షన్లు ఇచ్చింది, మీరిచ్చిన 17 లక్షల పెన్షన్లెక్కడ, మేము ఇచ్చిన 72 పెన్షన్లెక్కడ?

శ్రీ బి. వెంకటేశ్వర్లుః వరంగల్‌కు ఇప్పుడే పోదాం, రండి.

(అంతరాయం)

శ్రీ బాలసాని లక్ష్మీనారాయణః సార్, ఈ వేదిక ద్వారా, ఈ సమావేశాల ద్వారా వారు చెబుతు న్నారు. చేసిన పనికి వ్యతిరేకంగా మేము చెప్పడం లేదు. ఎక్కడ ఏ గ్రామాన్ని తీసుకున్నా అక్కడ అక్ర మాలు జరిగాయని తెలుస్తోంది. ఒక కాంగ్రెస్ లీడర్ వుంటే అతను 5 ఇళ్లు కట్టుకున్నాడు, ఊర్లో లేని వారి పేర్ల మీద ఇళ్లు కట్టుకున్నారు సార్ వీళ్లు . లెక్కలు చెప్పడం కాదు, గ్రామాలకు పోదాం రండి. ఏ గ్రామా నికైనా సరే వెళదాం, ఛాలెంజ్ వేసి చెబుతున్నాను. ప్రతి పథకంలో అవినీతి పెట్టుకుని మీరా మాట్లాడేది? అధ్యక్షుల వారిని ఒక కమిటీని వేయమనండి, వాస్తవాలు వెల్లడవుతాయి. ఏ గ్రామానికైనా సరే, వెళ్దాం పదండి. ఒక మూడు, నాలుగు జిల్లాలలో ఒక మూడు గ్రామాల పేర్లు చెబుతాను, వారిని రమ్మ నండి సార్. నేను ఛాలెంజ్‌కు నిలబడుతాను.

శ్రీ దాడి వీరభద్రరావుః గ్రామాలలో పర్యటించడానికి నలుగురు, ఐదుగురు ఉత్సాహంగా ఉన్నారు, రేపు వాళ్లను అక్కడకి పంపిస్తే సభ కూడా ప్రశాంతంగా ఉంటుంది. (సభలో నవ్వులు)

శ్రీ బాలసాని లక్ష్మీనారాయణః సార్, పాలకపక్షానికి ఓపిక ఉండాలి. వాస్తవాలు వినే ఓర్పు వారికి ఉండాలి సార్. అన్యాయం జరిగిందని చెబుతున్నాను, వారు వినాలి. ఉపాధి హామీ పథకం గురించి చెప్పారు వాళ్లు. తెలుగదేశం హయాంలో ఏమి జరిగిందో చెప్పారు. రూ.18వేల కోట్లు ఖర్చు పెట్టాం ఈ పథకం క్రింద అని వాళ్లు లెక్కలు చెబుతున్నారు. దీని వల్ల ప్రజలకు ఎంత ఉపయోగం జరి గిందో లెక్కచూస్తే చివరకు ఏమీ జరగలేదని తేలింది. రూ.18వేల కోట్లు ఖర్చు పెట్టినపుడు ఒక రోడ్డు గానీ, ఒక కెనాల్ గానీ, ఒక చెరువైనా నిర్మాణం జరగాలి కదా !

మ.3.20

అధ్యక్షా, ఈ ఉపాధి హామీ పథకం కాంగ్రెస్ కార్యకర్తలకు ఉపాధిగా తయారైంది. గౌరవ మంత్రివర్యులు సభలో ఉన్నారు కాబట్టి వారిని నేను ఒకటి కోరుతున్నాను. భవిష్యత్తులోనైనా చిన్న, సన్నకారు, గిరిజన, బడుగు, బలహీన వర్గాలకు చెందిన రైతులు చేసుకొనేటటువంటి వ్యవసాయానికి ఈ ఉపాధి హామీ పథకం క్రింద వచ్చే నిధులను కొంత మళ్లించి 50 శాతం రైతులు భరించేటట్లుగా, మిగతా 50 శాతం ఈ ఉపాధి హామీ పథకంలో ఇచ్చే విధంగా రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయం తీసుకొని కేంద్ర ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపించవలసిందిగా మీ ద్వారా మంత్రిగారిని ప్రత్యేకంగా కోరుతున్నాను.

శాంతి, భద్రతల విషయానికి వస్తే.. రాష్ట్రంలో శాంతి, భద్రతలు బ్రహ్మాండంగా ఉన్నాయని గవర్నర్ గారి ద్వారా చదివించారు. శాంతి భద్రతలు రాష్ట్రంలో ఏ విధంగా ఉన్నాయో ఒక ఉదాహరణ చెబుతాను. నేను బయట గురించో, ఇంకొకరి గురించో చెబితే మీరు ఏమన్నా అనుకోవచ్చు. నిన్నటిదాకా మంత్రిగా ఉన్న దళితవర్గానికి చెందిన శంకర్రావు గారు ఇక్కడెక్కడో రౌడీ షీటర్‌తో గొడవైందని

పరామర్శించడానికి పోతే హోం మినిస్టర్ కొడుకే అక్కడ కొంతమందిని పెట్టించి మంత్రి గారిని కొట్టించారు. రాష్ట్ర క్యాబినెట్ మంత్రిని కొట్టించారు. ఇంకెక్కడ శాంతి,భద్రతలు ఉన్నాయి? ఇదెక్కడో జరిగింది కాదు. హైదరాబాద్ నడిబొడ్డులో జరిగిన సంఘటన. మరొక ఉదాహరణ.. హైదరాబాద్ నడిబోడ్డులో ఎం.ఐ.ఎం పక్ష నాయకుడు , శాసన సభ్యుడైన శ్రీ అక్బరుద్దీన్ గారిపై కాల్పులు. ఇదండీ రాష్ట్రంలో శాంతి, భద్రతల పరిస్థితి.

మరొక విషయం. ఇంతకు ముందు గౌరవ సభ్యులు శ్రీ కె.దిలీప్ కుమార్ గారు కూడా చెప్పారు. ఖమ్మం జిల్లాకు ఎల్.డబ్ల్యు.ఈ స్కీం (లెఫ్ట్ వింగ్ ఎక్స్ట్రీమిజం) క్రింద కేంద్ర ప్రభుత్వం నుండి దాదాపు ఆరేడు వందల కోట్ల రూపాయల వరకు వచ్చాయి. ఈ స్కీం క్రింద దేశ వ్యాప్తంగా ఎంపిక చేసిన 35 జిల్లాలలో ఖమ్మం జిల్లా కూడా ఉన్నందుకు మేము కూడా సంతోషించాం. ఈ నిధులను ఎక్కడ, ఏ విధంగా ఖర్చు పెట్టాలనే దాని మీద దాదాపు రెండు నెలలు మీటింగులు జరిగాయి. ఒక్కొక్కసారి రెండు, మూడు రోజులు కూడా మీటింగులు జరిగాయి. చివరకు పోలీస్ డిపార్ట్‌మెంట్‌కు, కలెక్టర్‌కు తోచిన విధంగానే ఖర్చు పెట్టారు. దీనిలో రూ.200కోట్లు గిరిజన ప్రాంతాలలో పాఠశాలల భవనాల నిర్మాణం కోసం ఎస్టీ సబ్-ప్లాన్ ఏరియాలో ఇచ్చారు. మిగతా నాలుగైదు వందల కోట్లు రోడ్ల నిర్మాణానికి ఇచ్చారు. ఈ రోడ్ల నిర్మాణానికి ఇక్కడనే ఎక్సెస్ వేశారు. ఒక 5 శాతం ఎక్సెస్ అని తీసుకున్నారు. ఈ స్కీం క్రింద కేంద్ర ప్రభుత్వం నిధులిస్తే, రాష్ట్ర ప్రభుత్వం కాంట్రాక్టర్లకు ఏ విధంగా దోచి పెట్టిందనే దానికి నిదర్శనం చెబుతున్నాను. కాంట్రాక్టర్లకు మొబిలైజేషన్ అడ్వాన్స్ ఇచ్చారు. అసలే 5 శాతం ఎక్సెస్ వేశారు. వాళ్లకు మరల మొబిలైజేషన్ అడ్వాన్స్ అంటూ ఒక్కొక్క కాంట్రాక్టర్‌కు యాభై లక్షల రూపాయల నుండి కోటి రూపాయల వరకు ఇచ్చారు. ఇస్తే ఇచ్చారు సంతోషం. తొందరగా పనులు అవుతాయనీ, తొందరగా ఫండ్స్ రిలీజ్ అవుతాయని మేమనుకున్నాం. ఆ పనులలో జరిగిన అక్రమాలు, అన్యాయాలు ఏ విధంగా ఉన్నాయంటే.. అసలు రోడ్డు మీద మట్టి పోసిన నాథుడే లేడు సార్. ఈ విషయాన్ని కలెక్టర్ గారికి, ఈ.ఎన్.సీ గారికి, మంత్రి గారికి అందరికీ చెప్పి, చెప్పి మా నోరు నొప్పిపుట్టింది, పలుమార్లు వ్రాయడంతో పెన్నులో ఇంక్ అయిపోయింది తప్ప ఎవరూ చర్యలు తీసుకున్న దాఖలాలు లేవు. ఇప్పుడు రెండవ ఇన్‌స్టాల్‌మెంట్ క్రింద రావలసిన కోట్ల రూపాయలు రాలేదు. ఇది ఈ ప్రభుత్వం అసమర్థతకు నిదర్శనం.

చివరిగా, జలయజ్ఞం విషయానికి వస్తే.. ఇది జల యజ్ఞం కాదు, ధన యజ్ఞమని మేము అప్పుడే చెప్పాం. కాదు అని వారు అప్పుడు ఎదురుదాడి చేశారు. ఈవేళ ఎం జరిగింది? 2012వ సంవత్సరంలో మనం అడుగు పెట్టినా 2005-06 వ సంవత్సరంలో ప్రారంభించిన ఒక్క ప్రాజెక్ట్ కూడా కనీసం కాలువల నిర్మాణం పూర్తి కాలేదు. కాలువల నిర్మాణం పూర్తయితే అక్కడ ప్రాజెక్టులు కట్టనటువంటి పరిస్థితులు ఉన్నాయి. ఒక్క ఖమ్మం జిల్లాలోనే చూస్తే.. రాజీవ్ సాగర్, ఇందిరా సాగర్, పాలెం వాగు, బోడిగుంట వాగు అని అన్నారు. బోడిగుంట వాగుకైతే 2006 వ సంవత్సరంలో రెండు కోట్ల రూపాయాలు

మొబిలైజేషన్ అడ్వాన్స్ క్రింద ఇచ్చినా ఈరోజు వరకు పనులు మొదలుపెట్టలేదు. ప్రాజెక్టు కోసం రెండు కోట్ల రూపాయలు అడ్వాన్స్ కాంట్రాక్టర్ తీసుకొని ఆ డబ్బుతో వైజాగ్‌లో రియల్ ఎస్టేట్ చేసుకుంటున్నాడు.

పాలెం వాగు విషయానికి వస్తే.. మనకు ఎప్పుడైనా పుట్టిన రోజు వస్తే సంవత్సరానికి ఒకసారి బర్త్‌డే పార్టీ చేసుకుంటాం. లేకపోతే ఏదైనా ఇనాగ్యురేషన్ కోసం ఫలానా డే అనేది ఉంటుంది. కాని "బ్రీచ్‌డే"అని ఎక్కడైనా ఉంటుందా? 2006 వ సంవత్సరంలో మొదలు పెట్టి 2007వ సంవత్సరంలో పూర్తయినా, ఆగస్టు, 4 వ తేదీన పాలెం వాగు బ్రీచ్ అయిందన్నారు. బ్రీచ్ అయిన తరువాత మరల కొంత ఇచ్చారు. మరల మొదలు పెట్టి 2008 వ సంవత్సరంలో పూర్తయిందనీ, కరెక్ట్‌గా ఆగస్టు,4 వ తేదీన మరల బ్రీచ్ అయిందన్నారు. బ్రీచింగ్ డే అని ఉంటుందా సార్? తెగిపోయిన దానికి డే అంటూ ఉంటుందా? ఫౌండేషన్ డే ఉంటుంది, ఓపెనింగ్ డే ఉంటుంది కాని బ్రీచింగ్ డే ఉంటుందా? ఇదే అంశంపై శాసన మండలిలో నాతోపాటు మిత్రులు సుధాకర్ రెడ్డి గారు, పువ్వాడ గారూ మాట్లాడాం. కాంట్రాక్టర్ నాసిరకం మెటీరియల్ వాడటం వల్ల రెండు సార్లు బ్రీచ్ అయిందని చెప్పాం. అసలు ప్రాజెక్టుకు రూ.75కోట్లు అయితే, బ్రీచ్ అయిన దానికి, గండి పూడ్చటానికి రూ.83కోట్ల కాంట్రాక్ట్‌కు అదే కాంట్రాక్టర్‌కు ఈ ప్రభుత్వం ఇచ్చింది. ఇంత దౌర్భాగ్యకరమైన ప్రభుత్వం ఇంక ఎక్కడైనా ఉంటుందా? ఇంత పెద్ద ఎత్తున దోచి పెట్టడమా? ఈ అంశాన్ని శాసన మండలిలో పెట్టినా, శాసన సభలో పెట్టినా, ఎవరితో మాట్లాడినా, ఏ కాంట్రాక్టర్ అయితే దోచుకొని తిన్నాడో అదే కాంట్రాక్టర్‌కు మరల కట్టబెట్టినటువంటి గొప్ప ప్రభుత్వం ఈ ప్రభుత్వం. అందుకని, గవర్నర్ గారి ప్రసంగానికి మేము అభినందనలు చెప్పడానికి ఏ మాత్రం ఎటు చూసినా అవకాశం లేదు సార్. ఈ అవకాశం కల్పించినందుకు మీకు ధన్యవాదాలు తెలుపుకుంటున్నాను.

శ్రీ దాడి వీరభద్రరావు : అధ్యక్షా, ఇంతకు ముందు పవర్ జనరేషన్ గురించి నిన్న, ఈరోజు కూడా సభలో డిస్కషన్ వచ్చింది. దీనిలో నేను కొంత క్లారిఫికేషన్ ఇవ్వాలనుకుంటున్నాను. అది ఏమిటంటే.. 1993-94 వ సంవత్సరం వరకు మన రాష్ట్రంలో ఉన్నటువంటి ఇన్‌స్టాల్డ్ పవర్ కెపాసిటీ 6100 మెగా వాట్లు. 1993-94 వ సంవత్సరం నుండి అంటే తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వచ్చిన తరువాత 2004-05 సంవత్సరం పూర్తయ్యేసరికి ఇన్‌స్టాల్డ్ కెపాసిటీ 11,105 మెగా వాట్లుకు చేరుకుంది. అంటే.. 1993-94 నుండి 2004-05 వరకు ఉన్న తెలుగుదేశం ప్రభుత్వ హయాంలో ఉత్పత్తి అయిన ఇన్‌స్టాల్డ్ కెపాసిటీ సుమారు అయిదువేల మెగా వాట్ల పైచిలుకు ఉన్నది. తరువాత 2004-05 నుండి ఈ సంవత్సరం జనవరి వరకు, ఏపీ జన్‌కో వాళ్లు ఇచ్చిన ఫిగర్స్ ప్రకారం జనవరి, 2012 నాటికి అంటే క్రితం నెల వరకు ఇన్‌స్టాల్డ్ కెపాసిటీ 16010 మెగా వాట్లుగా ఉంది. అంటే కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో వచ్చినటువంటి ప్రొడక్షన్ కేవలం 4905 మెగా వాట్లు మాత్రమే. ఇది వరకు అతి తక్కువ బడ్జెట్ ఉన్న టైంలోనే రూ.25వేల కోట్లు, రూ.30 వేల కోట్ల బడ్జెట్ ఉన్న టైంలోనే దాదాపు అయిదువేల మెగా వాట్ల ప్రొడక్షన్

చేయడం జరిగింది. ఇప్పుడు చాలా లక్షల కోట్ల రూపాయల రాబడి వస్తున్నటువంటి సమయంలో ఈ కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో 4905 మెగా వాట్లు మాత్రమే ప్రొడక్షన్ చేయడం జరిగింది. ఇది సభ్యులకు క్లారిఫికేషన్ కోసం తెలియపరుస్తున్నాను.

3.30pm

శ్రీ గాదె శ్రీనివాసులు నాయుడు : అధ్యక్షా, సంక్షేమం, అభివృద్ధి అనే నినాదానికి కట్టుబడి కాంగ్రెస్ ప్రభుత్వం వివిధ సంక్షేమ కార్యక్రమాలను చేపట్టడం జరిగింది. అందులో భాగంగా రూపాయికి కిలోబియ్యం పథకం, రైతులకు వడ్డీలేని పంట ఋణాలు, ఆంధ్రప్రదేశ్ భూమి లైసెన్స్ పొందిన సాగుదారీ చట్టం-2011, బలహీన వర్గాల కోసం ఇందిర జలప్రభ, ఇందిరాక్రాంతి పథకం క్రింద మహిళా స్వయం సహాయక బృందాలకు వడ్డీ లేని ఋణాలు, రైతులకోసం పాల మిషన్, రాజీవ్ యువకిరణాల పేరిట నిరుద్యోగ యువతకు ఉద్యోగావకాశాలు కల్పించడం, మీ సేవ వంటి వాటిని ప్రవేశపెట్టి సమర్థవంతంగా వాటిని అమలు చేయడం, అదే విధంగా స్థిరమైన పాలనను అందిస్తున్న గౌరవ ముఖ్యమంత్రి శ్రీ ఎన్.కిరణ్‌కుమార్ రెడ్డిగారికి, వారి మంత్రివర్గ సహచరులకు, అధికార యంత్రాంగానికి హృదయపూర్వక అభినందనలు తెలియచేస్తున్నాం.

రచ్చబండ కార్యక్రమంలో భాగంగా ఒకటవ దశ, రెండవ దశ పూర్తయ్యేనాటికి యాభై లక్షల కుటుంబాలకు ప్రయోజనం కలిగింది. ఈ విధంగా ప్రభుత్వం ఎంతో సమర్థవంతంగా ఈ కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది. రూపాయికి కిలో బియ్యం పథకం క్రింద ఒక్కొక్కరికి నాలుగు కిలోల చొప్పున కుటుంబానికి ఇరవై కిలోల బియ్యం ఇవ్వడం జరుగుతోంది. అలా కాకుండా మనిషికి ఆరుకిలోల చొప్పున కార్డుకి ముప్పై కిలోల బియ్యాన్ని ఇచ్చినట్లయితే పేదలకు మరింత మేలు జరుగుతుందని తెలియచేస్తున్నాను. పేదప్రజలకు బియ్యంతోపాటు పామోలివ్ ఆయిల్, కందిపప్పు, చక్కెర, కిరోసిన్ ప్రస్తుతానికి అందిస్తున్నప్పటికీ, ఇంకా చింతపండు, మిరపకాయలు, అల్లం, ఉప్పు లాంటి వస్తువుల ధరలు కూడా ఎక్కువగా ఉండడం వల్ల వాటిని కూడా కొనుక్కోలేని పరిస్థితిలో ఉన్నవారు చాలామంది ఉన్నారు. ముఖ్యంగా వృద్ధాప్యంలో ఉన్నవారు చాలా ఇబ్బంది పడుతున్నారు. కాబట్టి, వాటిని కూడా రేషన్ డిపోల ద్వారా ఒక ప్యాకేజీ క్రింద అందచేసినట్లయితే పేదలకు మరింత సహాయం చేసినవారమవుతామని తమ ద్వారా మనవి చేస్తున్నాను.

రైతుల విషయానికి వస్తే 95లక్షలమందికి ప్రయోజనం చేకూరేట్లు సక్రమంగా ఋణాన్ని కట్టేవారికి వడ్డీలేని ఋణాన్ని ఇవ్వడం చాలా సంతోషించతగ్గ విషయం. రైతులకు కేవలం వ్యవసాయమే కాకుండా పాడి పరిశ్రమ ద్వారా ఆదాయాన్ని పెంచుకునే విధంగా పాల మిషన్ పథకాన్ని ఏర్పాటు

చేయడంలో ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ తీసుకోవడమనే అంశాన్ని గవర్నరుగారి ప్రసంగంలో పేర్కొన్నందుకు ధన్యవాదాలు.

**మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధిహామీ పథకం**

దాదాపు అన్ని జిల్లాలలోనూ ఈ పథకాన్ని కేంద్ర సహాయంతో అమలు చేయడం జరుగుతోంది. అయితే, విజయనగరం జిల్లా అధికార యంత్రాంగం మరియు మంత్రివర్యులు శ్రీ బొత్సా సత్యనారాయణగారు చిత్తశుద్ధితో మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధిహామీ పథకం క్రింద అనేక కార్యక్రమాలను అమలుచేయడంలో కృషి చేసినందువల్ల ఈ రాష్ట్రంలో అయిదు జిల్లాలను ఎంపిక చేస్తే, అందులో విజయనగం జిల్లా అత్యంత సమర్ధవంతంగా, ఎక్కువ నిధులను వాడుకున్న జిల్లాగా పేరు గడించి ప్రధానమంత్రిగారి చేతులమీదుగా అవార్డును తీసుకోవడం జరిగింది సార్. పేద ప్రజలు పనులకోసం ఇతర జిల్లాలకు, పక్క రాష్ట్రాలకు వలస వెళ్లడానికి స్వస్తి పలికే ఇటువంటి కార్యక్రమాన్ని కేంద్రప్రభుత్వ సహాయంతో మన రాష్ట్ర ప్రభుత్వం విజయవంతంగా అమలు చేస్తున్నందుకు ధన్యవాదాలు తెలియచేస్తున్నాము సార్.

**జలయజ్ఞం**

జలయజ్ఞం ద్వారా అనేక ప్రాజెక్టులు పూర్తయినట్లు, కొన్ని ప్రాజెక్టులు మధ్యలో ఉన్నట్లు, మరికొన్ని తయారు చేస్తున్నట్లు గవర్నరు గారు వారి ప్రసంగంలో తెలియచేశారు. కానీ, అన్నం పెట్టే రైతన్నకు పంటనష్టం కలుగకుండా పంట దిగుబడి రావాలంటే తప్పనిసరిగా ప్రాజెక్టులను అత్యవసరంగా భావించి, వాటిని పూర్తయ్యేలా చేయకపోతే రానున్న రోజులలో ధరలు మరింతగా పెరిగి వాటిని పూర్తి చేయలేని పరిస్థితి ఎదురవుతుంది. కాబట్టి, ప్రాజెక్టులను త్వరగా పూర్తిచే సేందుకు తగిన చర్యలు తీసుకోవాలని కోరుతున్నాను.

**విద్యుత్తురంగం**

విద్యుత్తు రంగానికి సంబంధించి నేడు మన రాష్ట్రం తీవ్ర సంక్షోభానికి గురవుతున్నది. విద్యుత్తు లేనిదే ఏ కార్యక్రమం జరగనటువంటి పరిస్థితి నెలకొంది. దీనిని పరిరక్షించుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉన్నది. ఇందుకు సౌర శక్తి ద్వారాగానీ, వేస్టేజి మెటీరియల్ ద్వారా గానీ రకరకాల మార్గాలను అన్వేషించి విద్యుత్తును ఉత్పత్తి చేసి భావి తరాలవారికి ఎటువంటి విద్యుత్తు కోత, కొరత లేకుండా అందించే పథకానికి రూపకల్పన చేయవలసిన అవసరం ఉన్నది. ఆ దిశగా ప్రభుత్వం ప్రయత్నం చేయడం లేదని మేము అనడం లేదుగానీ, ఇంకా మంచి ప్రయత్నం చేయాలని తమ ద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాను అధ్యక్షా.

## మధ్యాహ్నభోజన పథకం

ప్రభుత్వ పాఠశాలల్లోని విద్యార్థులకు పౌష్టికాహారం అందించడం కొరకు మధ్యాహ్న భోజన పథకాన్ని అమలు చేస్తున్నారు. కానీ, వారానికి రెండు రోజులు మాత్రమే పిల్లలకు భోజనంలో గ్రుడ్డు ఇవ్వడం జరుగుతోంది. అలా కాకుండా ప్రతిరోజు వారికి గ్రుడ్డు ఇచ్చే విధంగా చేసినట్లయితే బాగుంటుంది. బాలికలకు ఇచ్చే పౌష్టికాహారాన్ని ప్రత్యేకంగా ఐసిడిఎస్ ద్వారా ఏదైతే అందిస్తున్నామో, వాటిని చిన్న తరగతులనుండీ ఇచ్చినట్లయితే, వారు పెద్దయ్యాక ఆరోగ్యవంతమైన పిల్లలకు జన్మనిచ్చే తల్లులుగా ఉంటారు. అలా చేయనట్లయితే, వారు బలహీనపడి, ఆరోగ్యాన్ని సంరక్షించుకోలేక అనారోగ్య శిశువులకు జన్మనివ్వడం వల్ల, ఆ పిల్లలు వారికి భారం అయ్యే పరిస్థితి వస్తున్నది. కాబట్టి, విద్యార్థి దశనుండే ప్రభుత్వం తగిన జాగ్రత్తలు తీసుకుని, విద్యార్థులకు పౌష్టికాహారాన్ని అందించినట్లయితే, తప్పనిసరిగా భవిష్యత్తులో మంచి పౌరులుగా తయారయి దేశానికి మంచి పేరు తెస్తారనడంలో ఎటువంటి సందేహం లేదు.

## రాజీవ్ యువకిరణాలు

రాజీవ్ విద్యా ఉపాధి మిషన్ క్రింద ప్రభుత్వం రాజీవ్ యువకిరణాలనే పథకాన్ని తీసుకురావడం నిరుద్యోగులపాలిటి ఒక వరం లాంటిది. మూడు సంవత్సరాలలో పదిహేను లక్షలమందికి ఉద్యోగులను కల్పించడం కోసం, వివిధ ప్రభుత్వ శాఖలలో ఖాళీగా ఉన్న లక్షా ఇరవై వేల ఉద్యోగాలను నోటిఫికేషన్ ద్వారా భర్తీ చేయడం కోసం ప్రభుత్వం అనేక ప్రయత్నాలు చేస్తున్నది. రాజీవ్ యువకిరణాలు పథకాన్ని పారదర్శకంగా నిర్వహిస్తున్నారు. కానీ, దీనికి సంబంధించి అనేక ప్రభుత్వోద్యోగ పరీక్షలకు హాజరయ్యే పేద విద్యార్థులకు ఫీజుకు సంబంధించి ఎటువంటి ఖర్చు లేకుండా వారు పరీక్షలకు హాజరయ్యేలా మనం అవకాశం కల్పించాలని తమ ద్వారా కోరుతున్నాను.

## ప్రభుత్వ వసతి గృహాలు

ఎస్సీ, ఎస్టీ, బిసీ హాస్టళ్లకు సంబంధించి ప్రభుత్వం ప్రస్తుతానికి బాగానే నిర్వహిస్తున్నప్పటికీ, విద్యార్థుల సంఖ్య పెరుగుతున్నది కాబట్టి, పెరుగుతున్న విద్యార్థుల సంఖ్యకు అనుగుణంగా ఆయా హాస్టళ్లలోని మౌలిక సదుపాయాలను పెంచాలనీ, వీలైతే కొత్త భవనాలను నిర్మించాలని మీ ద్వారా ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తున్నాను. గురుకుల పాఠశాలల్లో ఏపి సోషల్ వెల్ఫేర్, ఏపి ట్రైబల్ వెల్ఫేర్ కొత్తగా బాలికలకోసం కసూర్బా గాంధీ బాలికా విద్యాలయాలను ప్రారంభించారు. అయితే ఈ పాఠశాలల్లో

ఒక్కొక్క సొసైటీలో ఒక్కొక్క రూల్ ఉండడంవల్ల ఆయా పథకాల ప్రయోజనాలు విద్యార్థులకు, ఉపాధ్యాయులకు సక్రమంగా అందడం లేదు. కాబట్టి, అన్ని గురుకుల పాఠశాలల్లో ఒకే విధానం, ఒకే పద్ధతి ఉన్నట్లయితే మంచి ఫలితాలను సాధించవచ్చునని తెలియచేస్తున్నాను. త్రాగునీరు, పారిశుధ్యం విషయానికి వస్తే పాఠశాలల్లో అపరిశుభ్రంగా ఉంటున్నది. విద్యార్థినీ, విద్యార్థులు టాయిలెట్స్‌కు వెళ్లడానికి చాలా ఇబ్బంది పడవలసి వస్తోంది. ముఖ్యంగా బాలికలకు చాలా ఇబ్బందికర పరిస్థితులు ఉంటున్నాయి. నిధులు కేటాయిస్తున్నాము గానీ, రన్నింగ్ వాటర్ లేని కారణంగా, మరికొన్ని లోపాలవల్ల టాయిలెట్స్ సరిగ్గా ఉపయోగపడడం లేదు.

ఈ కార్యక్రమాలన్నీ సరిగ్గా నిర్వహించాలంటే, ఈ పథకాల యొక్క ప్రయోజనాలు, పేద ప్రజలకు సక్రమంగా అందాలంటే ఉద్యోగులు వాటి బాధ్యతను తమ భుజస్కంధాలపై వేసుకోవాలి కాబట్టి, ముందు ఉద్యోగులకు వచ్చే చిన్న చిన్న ఇబ్బందులను పరిష్కరించడం కోసం కేబినెట్ హోదాగల ఛైర్మన్ ఆధ్వర్యంలో ఒక కమిటీని వేయాల్సిన అవసరమున్నది. ఆ విధంగా చేసినట్లయితే, ఇందిరాపార్కు వద్ద ధర్నాలు చేయకుండా, ఎవరికి ఏ కష్టం వచ్చినా కమిటీ ద్వారా సానుకూలంగా వారి సమస్యలను పరిష్కరించుకోవడానికి కమిటీ దోహదపడుతుంది. ఉద్యోగుల సర్వీసు విషయాలను చూడడానికి ఒక ప్రత్యేక కమిటీని వేసి, మంచి పరిపాలనను అందించడానికి ప్రభుత్వం ముందుకు రావలసిందిగా తమద్వారా కోరుతున్నాను.

**ఆరోగ్యశ్రీ**

ఆరోగ్యశ్రీ పథకం ద్వారా పేద ప్రజలకు విజయవంతంగా వైద్య సేవలను అందించడం జరుగుతున్నది. ఇటీవల ముఖ్యమంత్రిగారు లిస్టులో ఉన్న కొన్ని జబ్బులను ప్రైవేటు ఆసుపత్రులనుండి తీసివేసి, ప్రభుత్వ ఆసుపత్రులకు ఇవ్వడం జరిగింది. దానివల్ల ప్రభుత్వాసుపత్రుల పరిస్థితి కొంత మెరుగైందన్న మాట వాస్తవం. అదేవిధంగా ఉద్యోగులు, ఉపాధ్యాయులు, కార్మికులకు హెల్త్‌కార్డులు ఇస్తామని ముఖ్యమంత్రిగారు హామీ ఇవ్వడం జరిగింది. కానీ, గవర్నరు ప్రసంగంలో అందుకు సంబంధించిన సరైన తేదీ ప్రస్తావించలేదు. కనీసం ఈ సంవత్సరం ఉగాదికైనా ఉద్యోగ, ఉపాధ్యాయ, కార్మికులకు హెల్త్‌కార్డుల విధానం అమలయ్యే విధంగా నిర్ణయం తీసుకుని ఒక ప్రకటన చేయాలని కోరుతున్నాను.

**ఉన్నత విద్య**

అధ్యక్షా, ఉన్నత విద్యకు సంబంధించి కొత్త కొత్త విశ్వవిద్యాలయాలను ప్రారంభించడం జరిగింది. అయితే, వాటికి సంబంధించి మౌలిక వసతులు కల్పించడంలో గానీ, అధ్యాపకులను, అధ్యాపకేతర సిబ్బందిని నియమించడంలో జాప్యం జరుగుతోంది. ఏవైతే మంచి ఆశయాలతో ఆయా విశ్వవిద్యాలయాలను ఏర్పాటు చేశామో, వాటిల్లో మంచి బోధన జరగడానికి కావలసిన వసతులను అందించడానికి ప్రత్యేకంగా ప్రభుత్వం శ్రద్ధ తీసుకోవాలని మీ ద్వారా కోరుతున్నాను. విశ్వవిద్యాలయాలలోని అధ్యాపకుల వేతనాలకు సంబంధించి 6వ పే కమీషన్ ప్రకారం యు.జి.సి. ఎరియర్స్ వారికి అందించవలసిన అవసరమున్నది. అది ఇంకా పెండింగ్‌లో ఉన్నది. ఆ విషయంలోకూడా బడ్జెట్ కేటాయించి తప్పకుండా అధ్యాపకులకు తగిన న్యాయం చేయవలసిందిగా కోరుతున్నాను.

**మాధ్యమిక విద్య**

మాధ్యమిక విద్యా విధానంలో ఖాళీలను భర్తీ చేసి, ఉపాధ్యాయుల కొరత లేకుండా చేయడం జరిగింది. కానీ, పాఠశాలల్లో ఇస్తున్నటువంటి కంప్యూటర్లు, ఖరీదైన ఇతర సామగ్రిని మనం కాపాడుకోవలసిన అవసరమున్నది. అందుకు తప్పనిసరిగా ప్రతి పాఠశాలకు, నైట్ వాచ్‌మేన్, బోధనేతర సిబ్బంది ఉండవలసిన అవసరం ఎంతైనా ఉన్నది. అన్నీ ఇస్తున్నారు కానీ నైట్ వాచ్‌మేన్ , కాంపౌండ్ వాల్స్ ఉండడం లేదు. మేము గతంలోకూడా వీటిని సూచించడం జరిగింది. వీలైనంత త్వరలో ప్రభుత్వం వీటిని అమలు చేసినట్లయితే గుణాత్మకవిద్యను అందించడానికి అవకాశం ఉంటుందని మనవి చేస్తున్నాను.

**సాంకేతిక విద్య**

ఐటిఐలలో చాలామంది విద్యార్థులు చదువుకుంటున్నారు. వారికి పాలిటెక్నిక్‌లో రెండవ సంవత్సరానికి అడ్మిషన్ ఇచ్చినట్లయితే, వారు మంచి టెక్నీషియన్లుగా తయారవడానికి ఆస్కారముంటుంది. కానీ విద్యారంగంలో పార్ట్‌టైం టీచర్లని, కాంట్రాక్ట్ టీచర్లని, గెస్ట్ టీచర్లనే విధానాన్ని అవలంబించడంవల్ల అనేక అనుమానాలకు దారితీస్తున్నది. ఇది శ్రమ దోపిడీ విధానం వంటిదనే నింద ప్రభుత్వంపై పడే అవకాశముంటుంది. కాబట్టి విద్యారంగంలో ఒకే విధానాన్ని అమలు చేయాలని కోరుతున్నాను.

ఇటీవల డియస్సీ పరీక్షల కోసం ప్రభుత్వం నోటిఫికేషన్ జారీచేయడం జరిగింది. ఇది నిరుద్యోగులకు మంచి అవకాశం. అయితే, అందులో ఎస్.జి.టి పోస్టులకు బి.ఇడి అభ్యర్థులకు అర్హత లేదని చెప్పడంవల్ల దాదాపు 6లక్షల 50వేలమంది బి.ఇడి చదివిన అభ్యర్థులు రోడ్డు పాలైయ్యారు. కాబట్టి

ఏదైనా ఒక దానిని అమలు చేసేటప్పుడు ప్రభుత్వం అందరినీ దృష్టిలో పెట్టుకుని రెండు సంవత్సరాలుగానీ, మూడు సంవత్సరాలుగానీ సమయం తీసుకున్నట్లయితే యువతకు మంచి భవిష్యత్తును ఇచ్చినవారవుతారు.

టెట్ పరీక్షకు సంబంధించి ఇతర రాష్ట్రాలవారు మూడు సంవత్సరాల తరువాత అమలు చేస్తామని చెబితే, మన రాష్ట్రంలో ఇప్పుడే దానిని అమలు చేయడంవల్ల చాలామంది విద్యార్థులు డియస్సీ పరీక్ష వ్రాయడానికి అర్హత కోల్పోతున్నారు.

**ప్రాథమిక విద్య**

ప్రాథమిక పాఠశాల స్థాయిలో విద్యను పట్టించుకోవలసిన అవసరం ఎంతైనా ఉన్నది. ప్రాథమక పాఠశాలల్లో తప్పనిసరిగా క్లాసుకు ఒక టీచర్, అలాగే ప్రతి స్కూలుకు హెడ్ మాస్టర్ ఉండేలా చూడాలి. హైస్కూలు విధానంలో నవోదయా మోడల్ స్కూల్స్ ఏ విధంగా ఉన్నాయో, అదే విధంగా ప్రాథమిక పాఠశాలల్లో ఆ రకమైన మోడల్ స్కూల్ విధానం ప్రవేశపెట్టినట్లయితే బాగుంటుంది. ఏదేమైనా, ఎటువంటి కష్ట సమయంలోనైనా సరే, స్థిరమైన పాలనను అందిస్తూ, పేదప్రజలను ఆదుకోవాలని, వారికి ఎటువంటి ఇబ్బంది కలుగకుండా, వారి కనీస అవసరాలను తీర్చాలని ఈ ప్రభుత్వం చేస్తున్న కార్యక్రమాలను గవర్నరుగారి ప్రసంగంలో తెలియపరచినందుకు ధన్యవాదాలు. అధ్యక్షా, ప్రభుత్వవిధానాల యొక్క తీరుతెన్నులకు అద్దం పట్టే విధంగా గవర్నరుగా ప్రసంగం మాకు అందించినందుకు మా కృతజ్ఞతలు తెలియజేస్తున్నాం. ఈ అవకాశం ఇచ్చిన తమకు కృతజ్ఞతలు తెలియజేస్తూ, సెలవు తీసుకుంటున్నాను.

మ. 3.40

శ్రీ ఎం. సుధాకర్ బాబు : అధ్యక్షా, గవర్నరు ప్రసంగానికి ధన్యవాదాలు తెలిపే కార్యక్రమంలో భాగంగా మాట్లాడడానికి నాకు ఈ అవకాశం యిచ్చినందుకు తమరికి ముందుగా కృతజ్ఞతలు తెలుపుకుంటున్నాను. గడచిన సంవత్సరం ఒక చారిత్రాత్మక సంవత్సరం అని చెప్పడం జరిగింది. గత సంవత్సరం లైలా మరియు జల్ అని పిలవబడే రెండు తుఫానులు, సకలజనుల సమ్మె, తెలంగాణ ఉద్యమం వచ్చినా ప్రజలకు ఎలాంటి ఇబ్బంది లేకుండా ముఖ్యమంత్రి శ్రీ ఎన్. కిరణ్ కుమార్ రెడ్డిగారి నాయకత్వంలో నీతి నియమాలు గల ఈ రాష్ట్ర ప్రభుత్వం ప్రజలందరూ సుఖ సంతోషాలతో జీవించగలిగేలా చేసినందుకు నిజంగా గడచిన సంవత్సరం చారిత్రాత్మక సంవత్సరం.

గతంలో రాష్ట్రాన్ని పాలించిన ప్రభుత్వం రూపాయి పావలా వడ్డీకి మహిళలకు రుణాలు యివ్వడం జరిగితే, నేడు రాష్ట్రంలో కాంగ్రెసు పార్టీ అధికారంలోకి వచ్చిన తరువాత కేవలం పావలా వడ్డీకే మహిళలకు రుణాలనివ్వడం జరుగుతుంది. అలా మహిళలకు మేలు చేయడం, మహిళల కోసం ప్రత్యేక బ్యాంకును నెలకొల్పడం నేరమయిందా?

అధికారంలో ఉన్నప్పుడు రైతుల నడ్డి విరిచిన ప్రతిపక్షం వారు ఈ రోజు రైతులపై మొసలి కన్నీరు కారుస్తూ ఉరూరా తిరుగుతున్నారు. ఒక ప్రక్క రైతులు చనిపోతున్నా వారిని ఆదుకునేందుకు, వారి సంక్షేమం కోసం అసలు పట్టించుకోకుండా ఉండే ఆనాటి నాయకులు ఈ రోజు పొలాల వెంట తిరుగుతూ రైతుల కోసం అది చేస్తాం, ఇది చేస్తాం అని రైతుల చుట్టూ తిరుగుతున్నారు. ఈ రోజు రైతులకు వడ్డీలేని రుణాలను కాంగ్రెసు పార్టీ యిస్తుంది. గత ఎనిమిది సంవత్సరాలుగా కాంగ్రెసు పార్టీ ప్రభుత్వం రైతులకు ఉచిత విద్యుత్తును యిస్తుంది.

ఈనాడు కాంగ్రెసు పార్టీ అమలు చేస్తున్న రూపాయికే కిలో బియ్యం పథకం గురించి చాలా మంది సభ్యులు ఆవేదన చెందడం జరిగింది. తెలుగుదేశం పార్టీ అధికారంలో ఉన్నప్పుడు కిలో బియ్యం ధర ఐదు రూపాయలు మార్కెట్‌లో ఉన్న సమయంలో రెండు రూపాయలకే పేదలకు కిలో బియ్యాన్ని అందచేయడం ఘనతగా చెప్పుకోవచ్చా? అదే తెలుగుదేశం పార్టీ మార్కెట్‌లో కిలో బియ్యం ఎనిమిది లేక పది రూపాయలు ఉంటే ఆ రెండు రూపాయల బియ్యాన్ని ఐదు రూపాయలకు పెంచి పేద ప్రజలకు అందచేయడం ఘనతగా చెప్పుకోవచ్చా ? కానీ, నేడు కాంగ్రెసు ప్రభుత్వం అధికారంలో ఉండగా, మార్కెట్‌లో నేడు కిలో బియ్యం రూ.25 ల నుంచి రూ. 30 ల ధర ఉన్నప్పుడు మా కాంగ్రెసు ప్రభుత్వం పేద ప్రజలకు కడుపునిండా అన్నం పెట్టే మంచి ఆలోచనతో కేవలం ఒకే ఒక్క రూపాయికే కిలో బియ్యాన్ని అందివ్వడం కొంత మంది అన్యాయంగా ఫీలవుతూ, వారికి కడుపులో బాధగా ఉంది.

గతంలో శ్రీ చంద్రబాబు నాయుడుగారు ఈ రాష్ట్రంలో ముఖ్యమంత్రిగా అధికారంలో ఉన్నప్పుడు వారి మంత్రులు, ఎమ్.పి.లు, ఎమ్.ఎల్.ఏ.లంతా అన్ని జిల్లాలలో మద్యాన్ని అమ్ముకుని బాగుపడిన తరువాత బియ్యం పేరుతో మద్యపాన నిషేధాన్ని ఎత్తివేశారు. మేము ప్రజలకోసం ఏమి చేసినా అది తప్పో, ఒప్పో ప్రజలే నిర్ణయిస్తారు. ఆనాడు రాష్ట్రంలో అధికారంలో ఉన్న శ్రీ చంద్రబాబు నాయుడుగారి ప్రభుత్వం కేవలం రూ. 4 వందలు మాత్రమే చెల్లించి టీచర్లతో, రూ. 3 వేలు మాత్రమే చెల్లించి కాంట్రాక్టు లెక్చరర్లతో విద్యార్థులకు పాఠాలు చెప్పించేవారు. కేవలం రూ.1600 లు మాత్రమే చెల్లించి డ్వాక్రా మహిళలతో ఊడిగం చేయించేవారు. కానీ, ఈనాడు శ్రీ కిరణ్ కుమార్ రెడ్డిగారి నాయకత్వంలో అధికారంలో ఉన్న రాష్ట్ర కాంగ్రెసు ప్రభుత్వం గ్రూపులలో పనిచేస్తున్న డ్వాక్రా మహిళలకు నెలకు రూ. 7500 లు, కాంట్రాక్టు లెక్చరర్లకు రూ.18 వేలు, టీచర్లకు రూ. 14 వేలుగా చెల్లిస్తుంది. కానీ,

ఇంత మంచి పనులు చేస్తున్నా ఒక్క ప్రతిపక్ష నాయకుని నోట కూడా మంచి మాట రాలేదు. ఇది చాలా బాధాకరం.

మొబిలైజేషన్ అడ్వాన్సుగా డబ్బు యివ్వడం అనే విషయం గురించి చెప్పాలంటే, అసలు ఆ స్కీము మొదలుపెట్టడం శ్రీ చంద్రబాబు నాయుడుగారి హయాంలోనే జరిగింది. ఈ రాష్ట్రంలో అపద్ధర్మ ముఖ్యమంత్రిగా అధికారంలో ఉండి జూరాల ప్రాజెక్టుకు డబ్బును రిలీజ్ చేసిన ఏకైక వ్యక్తి తెలుగుదేశం పార్టీ ముఖ్యమంత్రి శ్రీ చంద్రబాబు నాయుడుగారు. కాంగ్రెసు పార్టీకి చెందిన ముఖ్యమంత్రులు ఏనాడూ ఆ విధంగా చేయలేదు. మా పార్టీలో మాట్లాడడానికి ప్రతి ఒక్కరికీ అవకాశముంది. మీకు అలా మాట్లాడే అవకాశమే లేదు. ఎంతసేపూ చంద్రబాబు, చంద్రబాబు, చంద్రబాబు అని తప్ప. మీకు ఎదగడానికి మీ పార్టీలో ఎటువంటి అవకాశాలూ లేవు. మా కాంగ్రెసు పార్టీలో ప్రతి ఒక కార్యకర్తకు కూడా ముఖ్యమంత్రి అయ్యే అవకాశం ఉంది. గతంలో ఎస్.సి., ఎస్.టి.,బి.సి మరియు మైనారిటీ వారిని కూడా ముఖ్యమంత్రులగానూ, ఆల్ ఇండియా కాంగ్రెసు ప్రెసిడెంట్సగానూ చేసిన ఘనత ఒక్క కాంగ్రెసు పార్టీకే ఉందని చెప్పగలను. కీర్తిశేషులు బాబు జగ్జీవన్‌రామ్, దామోదర సంజీవయ్య వంటి పెద్దలను జాతీయ స్థాయిలో ఉన్నత స్థానాలలో నియమించి, ప్రజలకు సేవలనందింపజేసిన ఘనత మా కాంగ్రెసు పార్టీకి మాత్రమే ఉంది. మీరు ఒక్కనాడైనా కలలో కూడా అనుకోలేదు. కాంగ్రెసు కార్యకర్త ఎపుడైనా, ఏ కలనైనా కనవచ్చు. కాంగ్రెసు పార్టీ ప్రజాస్వామ్య పార్టీ. ప్రజాస్వామ్యం లేని పార్టీలో ప్రతిపక్ష సభ్యులున్నారు. దయచేసి వినండి. ఈరోజు ప్రధాన ప్రతిపక్షం వారు అధికారం కోసం ఎలాంటి వారితోనైనా చేతులు కలపడానికి సిద్ధం.ఆనాడు మసీదులు కూల్చే భారతీయ జనతా పార్టీతో పొత్తు కుదుర్చుకుని అధికారంలోకి వచ్చి ఈ దేశంలో అల్లకల్లోలాలు సృష్టించారు, అనేక మంది మైనారిటీల ప్రాణాలు తీయగలిగినారు. భవిష్యత్తులో కాంగ్రెసు పార్టీ అధికారంలో ఉన్నా లేకపోయినా ప్రజాపక్షమే కాంగ్రెసు పక్షం.

చాలా మంది సభ్యులు రచ్చబండ కార్యక్రమం గురించి మాట్లాడడం జరిగింది. 25 లక్షల తెల్లకార్డులు, పెన్షన్లు, ఇళ్లు అన్నీ కలిపి మొత్తం 50 లక్షల కార్డులను కాంగ్రెసు పార్టీ రాష్ట్రంలోని పేద ప్రజలందరికీ అంద చేయడం జరిగింది. తెలుగు దేశం పార్టీ తాను అధికారంలో ఉన్నప్పుడు రూ. 75 రూపాయల పెన్షన్‌ను ప్రతి నెలా వికలాంగులకు ఇవ్వడానికి బదులుగా, ఐదారు నెలలకొకసారి డేరాలు వేయడానికి, కుర్చీలు వేయడానికి కొన్ని వేల రూపాయలు వృధాగా ఖర్చు పెట్టి వికలాంగులకు ఆలస్యంగా అతి తక్కువ మొత్తాన్ని పెన్షన్‌గా అందచేసేవారు. వికలాంగులకు 75 రూపాయలు యివ్వడానికి ఆనాటి తెలుగుదేశం పార్టీ ఐదారు నెలలు ఆలస్యం చేసేది. కానీ, ఈనాటి కాంగ్రెసు ప్రభుత్వం ప్రతీ నెలా జీతం యిచ్చినట్లుగా వికలాంగులకు పెన్షన్‌ను గత ఎనిమిది సంవత్సరాలనుంచి నెలకు రూ.

200 చొప్పున చెల్లిస్తుంది. తెలుగుదేశం పార్టీ వారు అధికారంలో ఉన్న సమయంలో ఎప్పుడైనా అలా చేశారా? అని సభాముఖంగా నేను ప్రశ్నిస్తున్నాను.

ప్రభుత్వానికి నా విన్నపం ఏమిటంటే, ఈ కాలంలో అరవై సంవత్సరాలు నిండిన తలిదండ్రుల బాగోగులను చాలా మంది పిల్లలు సరిగా చూడడం లేదు. వారు వృద్ధాప్యంలో ఎన్నో యిబ్బందులు ఎదుర్కొంటున్నారు. మొన్ననే వార్తాపత్రికలో ఒక విషయాన్ని చదవడం జరిగింది. తల్లి చనిపోతే కొడుకు వచ్చి కూడా ప్రేక్షక పాత్ర వహించిన సంగతి. అరవై సంవత్సరాలు నిండిన వారికి దయచేసి కులం, మతం అని భేదం లేకుండా ప్రభుత్వం ద్వారా నెలకు రూ. 5 వంద లు పెన్షన్‌గా యిప్పించగలిగితే బాగుంటుందని తమరి ద్వారా ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తున్నాను. ఎందుకంటే వృద్ధాప్యంలో తలిదండ్రులకు పిల్లలు అన్నం కూడా పెట్టడంలేదు. వారి పిల్లలు వారిని సరిగా చూసినా, చూడకపోయినా ప్రభుత్వం పెన్షన్‌గా యిచ్చే రూ. 5 వందలతో వారు కనీసం అన్నం తిన్నైనా బ్రతకగలరు.

3.50pm.

ఈ విషయాన్ని ప్రభుత్వం వారిని ఆలోచించవలసిందిగా మీ ద్వారా నేను కోరుతున్నాను.

(అంతరాయం)

శ్రీ యం.సుధాకర్ బాబుః (పతిపక్ష సభ్యులను ఉద్దేశించి) దయచేసి మిమ్మల్ని మీరు కించపరచుకోవద్దు. మీకు మంచి కరెక్టు ప్లేస్ ఇది. మమ్మల్ని తిడుతుండాలి. మేము పడుతుండాలి. ఎందుకంటే మీరు ఆ స్థానాన్ని మారద్దండి.

శ్రీ బలసాని లక్ష్మీనారాయణ ః అందుకే ఆయన ఆ స్థానం నుండి ఈ స్థానంలోకి వచ్చారు. (సభ్యులు శ్రీ యం.సుధాకర్ బాబుగారు ప్రతిపక్ష సభ్యులున్న స్థానంలో ఉండి మాట్లాడుతున్నందున)

శ్రీ యం.సుధాకర్ బాబుః మీకు ఆ స్థానం బాగుంటుంది. ఈ విషయంలో నేను ప్రజా పక్షమండి. నేను పార్టీలో నలభై సంవత్సరాల సుదీర్ఘ రాజకీయంలో ఉన్నాను. పుట్టింది కాంగ్రెస్సే, పెరిగింది కాంగ్రెస్సే, చచ్చేది కాంగ్రెస్సే. ఇంకో రకంగా ఆలోచించే వాడినికాను. నా పార్టీ గొప్ప పార్టీ. పేదలకు సేవ చేసేది, ఈ దేశ ప్రజలను ఆదుకునే పార్టీ కాబట్టి ఆ పార్టీలో ఉన్నాను. ఈ విషయాలను మీ ద్వారా ప్రభుత్వానికి తెలియజేస్తున్నాను. ఇంత మంచి కార్యక్రమాలను చేస్తున్న ఈ ప్రభుత్వానికి, గవర్నర్‌గారికి మనస్ఫూర్తిగా ధన్యవాదాలు తెలుపుతూ నా ప్రసంగాన్ని ముగిస్తున్నాను సార్.

శ్రీ చుక్కా రామయ్య ః అధ్యక్షా, కనీసం మాట్లాడడానికైనా అవకాశం ఇచ్చినందుకు మీకు కృతజ్ఞతలు. నేను గవర్నర్‌గారి ప్రసంగానికి ధన్యవాదాలు తెలపాలనే ఉద్దేశ్యంతోనే కూర్చున్నాను. అంతేగాక నా అభిప్రాయాలను రాష్ట్ర ప్రజలకు తెలియజేయాలనే ఉద్దేశ్యంతోనే ఇంతసేపు ఇక్కడ కూర్చున్నానని మనవి చేస్తున్నాను. గత ఐదు సంవత్సరాల నుండి గవర్నర్‌గారి ప్రసంగం వింటున్నాను. ప్రతి గవర్నర్ ప్రసంగం చూసినపుడు గానీ, చదివినపుడుగానీ వారి ప్రసంగం చాలా గొప్పదనిపిస్తుంది. అందులోని వాఖ్యలన్నీ నిజమైతే నా దేశంలోపల దారిద్ర్యం, ఆకలి, నిరక్షరాస్యత లేకుండా పోతుందనే అభిప్రాయం నాకు ఉండేది. కానీ వాస్తవాలకు, గవర్నర్ ప్రసంగానికి ఉన్న అగాధం చూసి మనసు క్షోభిస్తున్నదని మాత్రమే చెప్పదలిచాను. అయితే ఏ దేశంలో కూడా గవర్నర్ ప్రసంగమంటే మామూలు విషయం కాదు. 'బడ్జెట్' అనేది అంకెలు లేదా ఫైనాన్షియల్ పొజిషన్‌ను నిర్ణయిస్తే, గవర్నర్ ప్రసంగం ప్రభుత్వానికి ఉన్న పాలసీలను నిర్ణయిస్తుంది. అలాంటి గవర్నర్ ప్రసంగం చూసినా, లేక చదివినా చదివినా నాలాంటి వ్యక్తులకు ఆశాభంగం కలుగుతుంది. కాబట్టి దీనిని ఒప్పుకోవడానికైనా, అంగీకరించడానికైనా సిద్ధంగా లేనని మనవి చేస్తున్నాను. అన్నింటికన్నా ప్రధానంగా గవర్నర్ ప్రసంగంలో చెప్పుకోబడేది ప్రభుత్వ సంక్షేమ కార్యక్రమాలే. ప్రపంచం యొక్క చరిత్ర మీరు చూడండని మనవి చేస్తున్నాను. ఈనాడు సంక్షేమ కార్యక్రమాలు ప్రజల యొక్క ఏ అవసరాలను తీర్చి ప్రజల యొక్క జీవన ప్రమాణాలు పెంచుతున్నదో మీరొక్కసారి ఆలోచించాలి. ప్రాథమిక అవసరాలు తీర్చగలిగితే ప్రజల యొక్క ఆత్మ విశ్వాసం పెరిగి వారియొక్క జీవన ప్రమాణం పెరుగుతుంది. రూపాయికి కిలో బియ్యం గొప్పదే నేను కూడా ఒప్పుకుంటాను. 1960లోనూ, 1970లోనూ రూపాయికి కిలో బియ్యం లాంటి కార్యక్రమాలు చేశారు కానీ ఇప్పుడు దేశంలో ఎక్కడా లేవు. ఈనాడు మాత్రం నాణ్యమైన చదువు, ఉచిత వైద్యం చేయడం లాంటి ప్రాథమిక అవసరాలను తీర్చగలిగితే ప్రజలయొక్క సంక్షేమం పెరిగే అవకాశముంటుంది. నేను ప్రభుత్వాన్ని కోరేదొక్కటే రూపాయి కిలో బియ్యంకన్నా నాణ్యమైన చదువు ఇప్పించండి. వారు చదువుకొని ధైర్యంగా తన యొక్క సంపాదన సంపాదించుకుని ఆత్మవిశ్వాసం పెంచుకుంటాడు. దేశంలోని ప్రజలకు ఆత్మవిశ్వాసం కలిగించాలేగానీ, నిర్వీర్యం చేయడం ప్రగతి కాదని నేను మీకు మనవి చేస్తున్నాను. దయచేసి ప్రజలకు మాత్రం మంచి విద్యనివ్వండి. విద్య గురించి గవర్నర్‌గారి ప్రసంగంలో చాలా గొప్పగా ప్రశంసించారు. నేను కూడా ఒప్పుకుంటున్నాను. అన్నింటికన్నా ఉపాధి కల్పించే రంగం విద్యారంగం. 21వ శతాబ్దంలో ఎక్కువైన ఉద్యోగాలన్నీ కూడా ఉన్నత విద్యారంగం నుంచే వస్తున్నాయి. ఆ పేరు మీదనే 30 యూనివర్సిటీలు ఇక్కడ పెట్టారు. యూనివర్సిటీలంటే అప్‌గ్రేడెడ్ ప్రైమరీ స్కూల్స్ కావు.

(అంతరాయం)

నేను ఏ పార్టీవాడిని కాను. ఎవరికీ ఓపిక లేదు. నాకు ఎంత చితుక్కంటుందంటే నా మాట వినడానికి ఎవరూ సిద్ధంగా లేరు. యూనివర్సిటీల ప్రోగ్రెస్ చూస్తుంటే ఏ ఒక్క యూనివర్సిటీ అయినా దేశ ఆర్థిక రంగానికి వెనుక నిలుచుంటుందా అని ఆలోచిస్తున్నాను. 30 యూనివర్సిటీలు పెట్టారంటే నేను చాలా ప్రశంసించాను. యూనివర్సిటీల వల్ల మానవుని సంపద పెంచి, మనిషిని మనిషియొక్క సంపదగా మార్చాలి. అలాంటిపని మనం చేస్తున్నామా లేదా ఆత్మవిమర్శ చేసుకోవాలి. అంతేగానీ అవి నిరుద్యోగ కేంద్రాలుగా కాకూడదు. ఉపాధి సృష్టించే కేంద్రాలుగా కావాలి. కనీసం రెండు యూనివర్సిటీలనైనా ప్రామాణికమైన రీసెర్చ్ యూనివర్సిటీలుగా మార్చాలి. అప్పుడు ఉపాధికి పనికివచ్చే మనుష్యులు తయారవుతారు. రీసెర్చ్‌కు ప్రాధాన్యత రావాలంటే కనీసం రెండు యూనివర్సిటీలనైనా సిద్ధం చేయమని నా మనవి. అంతేకాదు యూనివర్సిటీ యొక్క సిలబస్ చూసినట్లయితే యూనివర్సిటీలకు, ఇండస్ట్రీస్‌కు సంబంధం లేకుండా ఉంది. తీర్థానికి తీర్థం, ప్రసాదానికి ప్రసాదం. ఇతర దేశాలలో యూనివర్సిటీలకు, పరిశ్రమలకు దగ్గరి సంబంధం కలుపుతున్నారు. పరిశ్రమదారులతో కన్‌సల్ట్ చేసి యూనివర్సిటీ యొక్క సిలబస్‌తో డిజైన్ చేస్తున్నారు. అక్కడ యూనివర్సిటీ నుండి వచ్చిన మనిషి ఉపాధికి ఏ విధంగా పనికి వస్తాడని అడుగుతున్నారు. విద్యార్థి కాలేజీ నుంచి రాగానే అతను ఉద్యోగానికి అర్హుడైన మనిషిగా తయారవుతున్నాడా? లేదా? ఒకసారి మీరు పరిశ్రమలవారిని అడగండి. ఏం లాభమండీ? ఉద్యోగానికి తీసుకున్న తరువాత జాబ్‌కు పనికి వచ్చే మనిషిగా తయారవలేదంటున్నారు. ఈ పరిస్థితి కొనసాగితే యూనివర్సిటీ నుండి వచ్చే విద్యార్థులకు నిరుత్సాహం వస్తుంది. ఇందువలన సామాజిక సంక్షోభానికి దారితీసే పరిస్థితులు ఏర్పడతాయి. ఈ రోజు you are creating slums for the unemployed youth. యూనివర్సిటీలు ఎంప్లాయిమెంట్‌కు కేంద్రం కాకూడదు.

సా.4.00

దయచేసి యూనివర్శిటీలలోని విద్యార్థులను ఉద్యోగాలకు తగిన అర్హత కలిగిన వారుగా తయారయ్యే విధంగా మీరు తగిన ప్రయత్నం చేయండి. అలాగే ట్రిపుట్ ఐటిలపైన ఎన్నో ఆశలు పెట్టుకున్నాను. ఒక్కొక్క దానిలో సుమారు 2,000 మందిని తీసుకుంటున్నారు. అలాగే గ్రామాలనుండి కూడా వారికి ఎన్నో ఆశలను కల్పించి విద్యార్థులను తీసుకువచ్చారు. దానిని నిర్వహించే మనుషులు, సామాజిక స్పృహ కలిగిన వారు ఈనాడు మనకు మంత్రులుగా ఉన్నారు. నాకు ఈ రోజున చాలా సంతోషంగా ఉంది. ఆ వర్గం నుంచి వచ్చిన వారు ఈ రోజు విద్యారంగంలో మంత్రులు అయినంత మాత్రాన సరిపోదు, సామాజిక మార్పును తీసుకురావాలి. అలాగే డా. బి.ఆర్.అంబేద్కర్ కల గన్న పరిస్థితి నిజమవుతుంది. ఒక సారి మీరు ఆలోచించండి, ఈ ట్రిపుల్ ఐటిలలో రెండు వేల మందిని తీసుకుంటామని చెప్పి, ఒక సంవత్సరం దాటక ముందే వెయ్యి చేశారు. ట్రిపుల్ ఐటిలలోని విద్యార్థులను వెయ్యికి తగ్గించిన తరువాత, మరింక తక్కువ చేసే పరిస్థితి ఉంటోంది. ఇందులో రెండు సంవత్సరాలు పనిచేసిన వారిని మీరు పనికిరారని

చెప్పి, వారిని తీసేయడం జరిగింది. ఈ విధంగా నది దాటకముందు ఒక మాట, నది దాటిన తరువాత ఒక మాట అనడం, ఈ విధమైన ప్రవర్తన మంచిది కాదు. బహుశా రాజనర్సింహ గారు జోక్యం చేసుకోకపోయినట్లయితే, అంతా రోడ్డు మీద పడే వాళ్ళం. ఆయన ఎంతో సామాజిక స్పృహతో వారి ఉద్యోగాలను నిలబెట్టగలిగారు. ఈ అవకాశాన్ని పురస్కరించుకుని వారికి అభినందనలను తెలియజేస్తున్నాను. వారికి ఉద్యోగాలు ఇవ్వడం సమస్య కాదు, వారికి భద్రత కూడా కల్పించాలి. అలాగే నేను మూడు యూనివర్శిటీలకు సంబంధించిన క్లాసులలో పిల్లలతో పాటు కూర్చున్నాను. అమెరికాలో చెప్పే పద్ధతులను ఇక్కడ కొనసాగించడం మంచిది కాదు, కానీ అవే పద్ధతులను ఇక్కడ కొనసాగిస్తున్నారు, దానివలన పిల్లలకు పాఠాలు ఏమీ అర్ధం కాక తెల్లబోతున్నారు. వారు మరొక నాలుగు సంవత్సరాల తరువాత బయటకు వస్తారు, వారికి ఉద్యోగాలు దొరక్కపోతే వారి భవిష్యత్తు ఏమిటి? మనం ఇప్పటికైనా దానికి సంబంధించి అస్సెస్‌మెంట్ చేసుకోవలసిన అవసరం ఉంది. ట్రిపుల్ ఐటికి సంబంధించి ఒక కమిటీని వేయండి, ఇప్పటివరకూ పిల్లలకు ఏ విధమైన చదువు చెప్పడం జరిగింది, వారు బయటకు వచ్చిన తరువాత ఉపాధి దొరికే అవకాశం ఉందా, లేదా? అంతేగాక మీరు పారిశ్రామిక వేత్తలతో అస్సెస్మెంట్ చేయించినట్లయితే, చేతులు కాలిన తరువాత ఆకులు పట్టుకునే పరిస్థితి తప్పుతుంది. కాబట్టి వారిలో నిరుత్సాహం లేకుండా చేయండి. ఈ విషయమై మేము గత 10 సంవత్సరాల నుండి మొత్తుకుంటున్నాము. కార్పొరేట్ రంగానికి మీరు అప్పగించారు, దేశం అంతా కుళ్ళిపోతుందని చెపితే, మా మాటలను మీరు లెక్కచేయలేదు. ఈ రోజున భారత ప్రభుత్వం ఏసిటి వాళ్ళు, ఐఐటి వాళ్ళు నిన్ననే ఒక కరపత్రం ఇచ్చారు, అందులో 2010-11లో పరీక్షా ఫలితాలను చూసి, మా పద్ధతిని మార్చుకున్నామని చెప్పారు. ఈ రోజు మేము చెప్పేదేమిటంటే ఆంధ్రప్రదేశ్‌లో ఒక రాచపుండు తయారయింది. మొత్తం దేశంలోపల అదంతా చీముగా తయారయింది. ఐఐటీలలో 1400, 1500 సీట్లు ఉంటే, అందులో 1,000 సీట్లు ఆంధ్రప్రదేశ్‌కు వచ్చాయని చెబుతున్నాను. వాళ్ళు అదే ఆశ్చర్యపోతున్నారు. ఈ వెయ్యి సీట్లకు సంబంధించిన పిల్లలు ఐఐటీలకు వెళ్ళారో, ఎంత శ్రేష్ఠులైన మనుషులు కావలసి ఉందో, ఆ పిల్లలను చూసి, దేశం లోపల ఐఐటీకి పుట్టగతులు ఉండవనే స్థితి వచ్చిందనే విషయాన్ని మీకు గుర్తు చేస్తున్నాను. ఒకప్పుడు ఐఐటీకి నాలుగవ ర్యాంకు ఉండేది. ఈ నాడు 140వ ర్యాంకు. మన ర్యాంకును కనుక మీరు చూసినట్లయితే, మన పిల్లల భవిష్యత్తు ఎలా ఉందో పరిశీలించండి. ఎక్కడో మారుమూల ఉన్న సింగాపూర్ అనే గ్రామం వెడితే అక్కడ 27వ ర్యాంకు. మొన్న వచ్చిన చైనా దేశం కూడా మూడవ ర్యాంకులో ఉన్నది. అలాగే జపాన్ దేశం కూడా ముందంజలో ఉన్నది. జపాన్ ఎక్కడకు వస్తున్నది, మనం ఎక్కడకు పోతున్నామో ఒకసారి ఆలోచించమని మనవి చేస్తున్నాను. మనం కాలేజీలు పెట్టగానే సరిపోదు, ప్రమాణాలను ఎక్కడకి తీసుకువెడుతున్నామో ఆలోచించాలి. అది ప్రపంచంలో మన స్థాయి ఏ విధంగా ఉన్నదో ఆలోచించండి. అదే మన స్థానాన్ని నిర్ణయిస్తున్నది. కాబట్టి మిమ్మల్ని కోరేదేమంటే, ట్రిపుల్ ఐటీలను, యూనివర్శిటీలను నెలకొల్పి పిల్లలను నాలుగు, ఐదు సంవత్సరాల పాటు నిరర్ధకులుగా తయారు చేసిననట్లయితే, మన దేశ భవిష్యత్తు ఏ విధంగా తయారవుతుందో ఒకసారి ఆలోచించండి. ఆ

దుగ్ధతోనే నేను ఆలోచిస్తూ, ఇక్కడ కూర్చున్నాను. ఈ రోజు సభలో నాకు మాట్లాడడానికి అవకాశం రాదనుకున్నాను. కనీసం నేను మాట్లాడేటప్పుడు వినే మనుషులు కూడా సభలో ఉండరనుకున్నాను. కానీ ఛైర్మన్‌గారికి కాకుండా సభలో మీరందరూ కూర్చుని నా ప్రసంగాన్ని విన్నందుకు ముందుగా మీకు కృతజ్ఞతలు చెబుతున్నాను. యూనివర్శిటీలకు సంబంధించి మరొక విషయం చెప్పి నా ప్రసంగాన్ని ముగిస్తాను. ఇప్పటికైనా యూనివర్శిటీలను రీసెర్చ్ యూనివర్శిటీలుగా మార్చుకోకపోతే, ఇండస్ట్రీలతో సంబంధం పెట్టుకోకపోతే, యూనివర్శిటీలకు భవిష్యత్తు ఉండదు. యువకులలో నిరాశ కలిగేటటువంటి అవకాశం ఏర్పడుతుందనే నా యొక్క విజ్ఞప్తి అని మనవి చేస్తున్నాను. ప్రైమరీ ఎడ్యుకేషన్‌కు సంబంధించి దేశంలో ప్రైమరీ ఎడ్యుకేషన్ పర్సంటేజ్ 67శాతం ఉంటే, మన ఆంధ్ర ప్రదేశ్‌లో 63 శాతం. అన్ని రాష్ట్రాలకన్నా మన రాష్ట్రంలో ప్రైమరీ ఎడ్యుకేషన్‌కు ఎక్కువ డబ్బులు ఖర్చు పెడుతున్నాము. ఇది నేనంటున్న విషయం కాదు. ఒకసారి మీరు పబ్లిక్ అకౌంట్స్ కమిటీ యొక్క నివేదిక చూడండి. మనం మధ్యాహ్న భోజన పథకానికి సంబంధించి ఏవైతే డబ్బులు ఇచ్చామో, ఆ డ బ్బును కూడా మనం ఉపయోగించుకోలేక పోయాను. తిరిగి ఆ డబ్బును సరెండర్ చేశాము. మన ప్రక్కన ఉన్న మద్రాస్ ప్రభుత్వం వంటశాలల కోసం డబ్బులు ఇస్తే, అన్ని చోట్లా వంటశాలలు కట్టించుకుంటే, మనం మన రాష్ట్రానికి కేటాయించిన డబ్బును కేంద్ర ప్రభుత్వానికి సరెండర్ చేయడం జరిగింది. ఇది మన పరిస్థితి. ప్రైమరీ ఎడ్యుకేషన్‌ను అభివృద్ధి చేయడానికి సర్వశిక్షా అభియాన్‌ను మనం తీసుకువస్తే, అందులో ఎడ్యుకేషనలిస్టులను అపాయింట్ చేయాలి. అలా కాకుండా మనం డెప్యూటీ కలెక్టర్లను అపాయింట్ చేసుకున్నాము. ఎక్కడ డబ్బు ఉంటుందో, అక్కడ ఈగలు వాలుతాయి. ఆ రకంగా అటువంటి మనుషులను మనం పెట్టుకున్నాము. ఇదేనా ప్రైమరీ ఎడ్యుకేషన్‌ను అభివృద్ధి చేసే పద్ధతి? అది పోనివ్వండి, దానితో సహా కస్తూర్‌బా స్కూల్స్‌ను పెట్టారు. అది ఎవరికోసమో తెలుసా. బాలికా విద్య ఎక్కడైతే తక్కువగా ఉందో, అక్కడ కస్తూర్‌బా స్కూల్స్‌ను పెట్టడం జరిగింది. మన రాష్ట్రానికి కూడా ఆ పాఠశాలలను ఇచ్చారు. కాని అపాయింట్ చేసింది ఎవరినంటే వాటికి కూడా అడ్మినిస్ట్రేటర్లుగా పేర్లు పెట్టి, డెప్యూటీ కలెక్టర్లను ప్రిన్సిపాల్స్‌గా నియమించారు. కానీ, అక్కడ ఎడ్యుకేషనలిస్టులను అపాయింట్ చేయాలి. ఆడపిల్లలకు చదువు చెప్పడం ప్రధానమైన విషయం. మీరు పరిశీలించినట్లయితే, ప్రైమరీ ఎడ్యుకేషన్ బాగుపడాలనే ఉద్దేశ్యంతో కేంద్ర ప్రభుత్వం ఒక ప్రణాళికతో డైట్‌ను ప్రారంభించింది. అందులో నియమించిన వారికి ప్రొఫెసర్ స్కేల్స్ ఇచ్చారు. కానీ, ఆ డైట్ ప్రొఫెసర్స్ పనిని ఎవరికి ఇచ్చామో ఒకసారి ఆలోచించండి. అంటే, ప్రైమరీ ఎడ్యుకేషన్ కోసం ఎంత డబ్బు ఇవ్వబడుతోందో, అది ఎవరి జేబులోకి వెడుతోందో ఒకసారి మీరందరూ ఆలోచించండి. ప్రాథమిక విద్య చాలా క్రుంగిపోతోంది. ఈ ఒక్క విషయమే కాదు, నేను కేవలం ప్రైమరీ ఎడ్యుకేషన్ గురించే చెప్పడమే కాదు. ఇప్పుడే మా మిత్రులు చెప్పారు. ఇందులో సుమారుగా 274 గ్రామాలను 5వ షెడ్యూలులో చేర్చకపోవడం వలన వారికి రావలసిన సౌకర్యాలు కూడా రాకుండా మనం చేసేశాము. అంటే, మన యొక్క అడ్మినిస్ట్రేషన్ చాలా నిర్లక్ష్యంగా ఉంటున్నది.

*సా.4.10*

వీటన్నిటినీ చూస్తుంటే ఎడ్యుకేషన్ యొక్క భవిష్యత్తు ఏమవుతుందాఅని నాకు భయం కలుగుతుంది. నేను ఈ మాట ఎందుకు అంటున్నానంటే, నిన్ననే సెంట్రల్ గవర్నమెంటు కాన్ఫరెన్సు జరిగింది. ఆ కాన్ఫరెన్సు నోటు చూడండి మీకే అర్థం అవుతుంది. ఆంధ్రప్రదేశ్ పేరు పెట్టలేనిది కానీ 2010-2011 సంవత్సరాల యొక్క రిజల్ట్సు రూపంలో ఒక రాచపుండులా తయారయింది. కార్పోరేటు బాడీస్ యొక్క ఫైనాన్సులు రాష్ట్రం యొక్క ఫైనాన్సుల కంటే ఎక్కువ అయిపోయాయి. మేము వారిని కంట్రోలు చేయాల్సిన పరిస్థితి లేదు కాబట్టి పరీక్షల యొక్క సంస్కరణలు చేయాల్సిన అవసరం వచ్చిందని అన్నారు. పరీక్షా విధానమే మార్చాలి. ఈ రోజు కార్పోరేటు విద్యాసంస్థలకు భవిష్యత్తు లేకుండా చేశారు. క్వాలిఫైయింగ్ ఎగ్జామ్‌లో మూడు రకాలైన సంస్కరణలు తీసుకువచ్చారు. క్లాసు రూము చదువుకు కొన్ని మార్కులు, పిల్లవాడి యొక్క లాజిక్ కు కొన్ని మార్కులు, పిల్లవాడి అడ్వాన్స్ స్టైల్ కు కొన్ని మార్కులు పెట్టారు. అంటే ఎడ్యుకేషన్‌లో చాలా ప్రధానమైన మార్పులు తీసుకురాబోతున్నారు. కార్పోరేట్ బాడీస్ అన్నింటికీ తాళం వేయాలనే ఉద్దేశ్యంతోని కేంద్ర ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకుంది. అందుకనే ఈ సంస్కరణలకు హృదయ పూర్వకంగా స్వాగతం చెపుతున్నాము. కాబట్టి మిత్రులారా, ఈ నాడు జరుగుతున్నటువంటి పరిణామాలకు, కార్పోరేటు వ్యవస్థకు, మన ఆంధ్రప్రదేశ్ కేంద్రబిందువు అయిపోయింది. మన పిల్లల యొక్క భవిష్యత్తు మనకు చాలా వాపుగా కనపడుతుంది కానీ అది నిజమైన బలం కాదు, దిన, దినం క్రుంగి పోతున్నదని మీకు మనవి చేస్తున్నాను. ఈజీగా తీసుకునే విషయం కాదు. దయచేసి ఆలోచించండి. ఒక్క విషయంలో మాత్రం ముందంజ వేశాము. సోషల్‌వెల్ఫేర్, ట్రైబల్ వెల్ఫేర్ డిపార్టుమెంట్లలో మాత్రం ఒక కొత్త ప్రయోగాన్ని తీసుకువచ్చాము. చాలా గొప్ప ఫలితాలు వచ్చాయి. ఏ రాష్ట్రంలో లేని రెసిడెన్షియల్ సిస్టం ఈ రాష్ట్రంలో నాగోలులో వుంది, నలభైమందిలోనుండి పదిహేను మంది ఎస్.సి. ఎస్.టి విద్యార్థులు స్కూల్ ఆఫ్ ఎక్సలెన్సీస్‌కు పోయారు. ఇంత గొప్ప మార్పు తీసుకువచ్చింది. దాని చూసిన తరువాత ట్రైబల్ వెల్ఫేర్ వారు ఇంకొక రెసిడెన్షియల్ స్కూల్ పెట్టారు. ఏమైనా కొద్ది మార్పు వచ్చిందంటే సోషల్ వెల్ఫేర్ కమిట్‌మెంట్ వల్లనో లేదా అధికారుల వల్లనో చాలా గొప్ప మార్పు వచ్చింది. ఈ బడ్జెట్ చదివి నువ్వు గొప్పనా నేను గొప్పనా అని అనుకోకుండా రాబోయే పాలసీలకు ఒక ఇండికేషన్ అని భావించాలని నేను కోరుతున్నాను.

రాష్ట్రంలో గత సంవత్సరం యొక్క ప్రస్తావన లేకుండా పోయింది. తెలంగాణా కోసం సుమారు 600 మంది విద్యార్థులు చనిపోయారు, ఆ ప్రస్తావన లేదు ఆ పిల్లలు చనిపోయారు రేపు నా పిల్లలు చనిపోరా అనే ప్రస్తావన ఉండదా అని నాకు బాధ కలుగుతుంది. ఒక్క సారి ఆలోచించండి. ఎందుకు

చనిపోయారు. అమెరికాలో 10 మంది చనిపోతే దాని మీద ఎంక్వయిరీ కమిటీ వేసి ఇంటర్నేషనల్ రిపోర్టును తీసుకువస్తాము, 600 మంది చనిపోతే ఏమీ దానిగురించి ప్రస్తావన చేయకపోవడం ఆ సమస్య పట్ల ఉన్న నిర్లక్ష్య మే కారణం అని మనవి చేస్తున్నాను. ఆ సమస్య మీద ఏకీభవించవచ్చు ఏకీభవించకపోవచ్చు కానీ మనుషులు చనిపోయారు, ఆ విషయం మీద చర్చకి రాకపోవడం దురదృష్టకరమని అనుకుంటున్నాను. చివరగా, నేను సాయుధ పోరాటంలో పాల్గొన్న మనిషిని. అప్పటికీ బహుశా మీరందరూ కూడా పుట్టలేదు. భూస్వామ్య వ్యవస్థకు వ్యతిరేకంగా పోరాటం చేసిన మనిషిని. కాబట్టి తెలంగాణా సమస్య ప్రాంతీయ సమస్య కాదని మనవి చేస్తున్నాను. సామాజిక సమస్యగా చూసి, ఆలోచించండి ప్రాంతీయ సమస్యగా ఎంతో మంది ఆంధ్రా కామ్రేడ్స్ చనిపోయారు. సుందరయ్యగారు వారి జీవితం ఇరవై సంవత్సరాలు ఇక్కడ గడిపారు. సుందరయ్యగారి పుస్తకం చదివితే మీకే అర్థం అవుతుంది. తెలంగాణా ప్రజల కోసం బాధ పడ్డారు. ఎక్కడ పీడిత ప్రజానీకం ఉంటారో, అక్కడే త్యాగులు ఎక్కువ పుడతారని మనవిచేస్తున్నాను. అదే విధంగా సుందరయ్య గారు గడిపారు, బసవపున్నయ్య గారు చనిపోయారు.

శ్రీ సింగం బసవ పున్నయ్య: మైక్ లేకుండా బసవ పున్నయ్య నేను కాదు.

శ్రీ చుక్కారామయ్య: బసవ పున్నయ్య వారు కాదు కానీ, ఆ బసవపున్నయ్య గారికి వున్న తెలివితేటలు ఈయనలో కనపడుతున్నాయని చెపుతున్నాను.

(సభలో నవ్వులు)

ఆయన ఒక్కరే కాదు. రామారావు గారు, ఎక్కడో గుంటూరులో పుట్టినతను చెన్నూరు నుంచి ఎం.ఎల్.ఏ అయ్యారు కాబట్టి మిత్రులారా ఇది ప్రాంతీయ ఉద్యమంగా చూడకుండా ఒక సామాజిక ఉద్యమంగా చూడండి. తెలంగాణా ప్రజల గురించి ఆలోచించి, తెలంగాణా ఉద్యమం మీ ఉద్యమంగా భావించమని కోరుతూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ డి.వి. సూర్యనారాయణ రాజు ( స్థానిక సంస్థలు ) : అధ్యక్షా! గవర్నరుగారి ప్రసంగానికి ధన్యవాదాలు తెలియచేయడానికి నాకు అవకాశం ఇచ్చినందుకు ప్రథమంగా మీకు ధన్యవాదాలు తెలియచేసుకుంటూ, గవర్నరుగారి ప్రసంగం అంతా కూడా వాస్తవంగానే ఉంది. మా ప్రభుత్వం ఏ ఏ సంక్షేమ కార్యక్రమాలు చేస్తుందో, ఆ కార్యక్రమాలను ఈ ప్రసంగంలో పొందుపరచడం జరిగిందని చెప్పి గమనించాలని నేను మనవి చేస్తున్నాను. ఎందుకంటే 2004 సంవత్సరం నుంచి ఇప్పటివరకు పేదలకు ఇచ్చే సంక్షేమ కార్యక్రమాలను కొనసాగించడంతోపాటూ, రైతులకోసం, యువకులకోసం, విద్యార్థుల కోసం

ఎన్నెన్నో కార్యక్రమాలను పెట్టడం జరుగుతుంది. రైతులకు ఏ ప్రభుత్వం చేయని కార్యక్రమాలను మా ప్రభుత్వం చేసిందని గుర్తుంచుకోవాలి. ఉచిత విద్యుత్తు నుంచి, వడ్డీ మాఫీ, అసలు మాఫీ, పావలా వడ్డీ, వడ్డీలేని ఋణం, ఇన్‌పుట్ సబ్సిడీ వరకు ఇంకా అనేక కార్యక్రమాలతో ముందుకు వెళ్ళడం జరుగుతుంది. హరిజన, గిరిజనుల కోసం ఏడు లక్షల ఎకరాల భూమిని సాగుచేయడానికి ఇవ్వడం జరిగింది. కేవలం భూమి పట్టాలిచ్చి చేతులు దులుపుకోకుండా ఇందిరాక్రాంతి పథకం అనే మంచి పథకాన్ని పెట్టి, వారికి కావలసిన భూమిని చదును చేయడం, నీటి సదుపాయం కలిగించడం వంటిఅన్ని సదుపాయాలు కలిగించి, భూమి ఉపయోగపడేట్లుగా తీర్చిదిద్దేటువంటి పథకాన్ని మా ప్రభుత్వం ప్రవేశపెట్టింది. విద్యకోసం ఎన్నో విధాలైన సంస్కరణలు చేసింది. హాస్టళ్ళు పెట్టడమే కాదు, స్కూలు బిల్డింగులే కాదు, కస్తూర్‌బా పాఠశాల కానీ, మోడల్ పాఠశాలలు కానీ ప్రతీదానిలో విద్యారంగం అభివృద్ధి చెందాలనే కోరిక ప్రభుత్వానికి పూర్తిగా వుంది, అందులో సఫలీకృతం అవుతుందని గుర్తుంచుకోవాలని మనవిచేస్తున్నాను. యువకుల విషయానికివస్తే ఏ ప్రభుత్వం, ఎప్పుడూ చేయని విధంగా ఒక లక్ష మందికి ప్రభుత్వ ఉద్యోగాలు ఇచ్చేటువంటి నిర్ణయం తీసుకోవడం జరిగిందని మనం గుర్తుంచుకోవాలి. అలాగే 15 లక్షల మందికి మూడు సంవత్సరాలలో ఉపాధి కలిగించి వారి కాళ్ళ మీద వారు నిలబడేలా చేసి మంచి భవిష్యత్తు ఆ యువకులకు ప్రసాదించడానికి ఈ ప్రభుత్వం కట్టుబడి ఉందనే సంగతి గుర్తుంచుకోవాలి.

4.20 pm

గవర్నర్ గారి ప్రసంగం చాలా సత్య దూరంగా ఉంది అని చెప్పడం చాలా విడ్డూరమైనటువంటి మాట. రేషన్ కార్డు విషయంలో చాలా మంది ఏం రేషన్ కార్డ్స్ ఇచ్చారని అడిగారు? ఈ రోజు రాష్ట్రంలో ఎనిమిది కోట్ల మంది జనాభా ఉంటే ఏడున్నర లక్షల మందికి రేషన్ కార్డ్స్ ఇచ్చేందుకు ఈ ప్రభుత్వం సంకల్పించింది. రెండు రూపాయల బియ్యాన్ని రూపాయి చేసింది, ఫామ్ ఆయిల్, పప్పు ధాన్యాలు ఇవ్వడం జరుగుతుంది. ఎన్నో సంక్షేమ కార్యక్రమాలను ఈ ప్రభుత్వం అమలుపరుస్తోంది. అమలుపరిచేటువంటి ప్రతి కార్యక్రమాన్ని గవర్నర్ గారి ప్రసంగంలో పొందుపరచడమే తప్ప, అందులో ఇంకొక విషయం ఏమి లేవని తెలియజేస్తు, ఇంత చక్కటి ప్రసంగాన్ని ప్రభుత్వం తరుపున చేసినందుకు గవర్నర్ గారికి హృదయ పూర్వకంగా ధన్యవాదాలు తెలియజేసుకుంటున్నాను.

శ్రీమతి బలశాలి ఇందిర ( నామినేటెడ్) : అధ్యక్షా, గవర్నర్ గారి ప్రసంగానికి ధన్యవాదాలు తెలిపే కార్యక్రమానికి నాకు అవకాశం కల్పించినందుకు డెప్యూటీ ఛైర్మన్ గారికి నా హృదయ పూర్వకమైన కృతజ్ఞతలు తెలియజేసుకుంటున్నాను. శ్రీ నల్లారి కిరణ్ కుమార్ రెడ్డి గారి ఆధ్వర్యంలో మా ప్రభుత్వంలో చేపట్టిన అనేక సంక్షేమ కార్యక్రమాలు. అలాగే ఇప్పటి వరకు పెద్దలందరు చెప్పినట్టు రూపాయికి కిలో బియ్యం కానివ్వండి, రైతులకు, మహిళలకు వడ్డీలేని రుణాలు అందిస్తూ, వారి సంక్షేమానికి ఎనలేని కృషి

చేస్తుంది ఈ ప్రభుత్వం. ఎ.సి., ఎస్.టి. రైతులు వారి భూమిని సాగుకు అనుకూలంగా తెచ్చుకోడానికి జలప్రభ అనే కార్యక్రమాన్ని రూపొందించడం జరిగింది. ఇందిరా క్రాంతి పథకం ద్వారా మహిళలకు, యువతకు అనేక కార్యక్రమాల్ని రూపొందించి వారి సంక్షేమానికి ఇతోధికంగా సేవలందించడం జరిగింది. రచ్చబండ ద్వారా యాభై లక్షల పేద కుటుంబాలకు అనేకమైనటువంటి లబ్ది చేకూర్చడం జరిగింది. కాంగ్రెస్ ప్రభుత్వం సుదీర్ఘమైనటువంటి, ప్రణాళికా బద్ధమైనటువంటి మరియు ఎక్కువ కాలంపాటు ప్రతిఫలాన్నిచ్చేటువంటి ప్రాజెక్టులను రూపొందించడం వాటి ద్వారా ప్రజా సంక్షేమాన్ని కాంక్షించడం జరుగుతుంది. అదే క్రమంలో వ్యవసాయ రంగానికి పెద్దపీట వేసి, అనేకమైనటువంటి ప్రాజెక్టులను కాంగ్రెస్ ప్రభుత్వంలో స్థాపించడం, వాటి ద్వారా వ్యవసాయాన్ని మరింత ముందుకు తీసుకువెళుతూ సుదీర్ఘకాలంగా రైతులు, ప్రజలు సంక్షేమ బాటలో నడిచే విధంగా కార్యక్రమాలు రూపొందించడం జరిగింది. అతి సాహసోపేతమయినటువంటి నిర్ణయంగా సాగు మరియు కౌలు రైతులకు ఎటువంటి హామీ లేకుండా వ్యవసాయం సాగు చేసుకోడానికి ప్రోత్సహించే విధంగా వారికి ఋణాలు అందించి, 1.93 లక్షల సాగు రైతులకు రూ.378 కోట్ల పరపతిని అందించడం జరిగింది. ఇటువంటి కార్యక్రమాల ద్వారా దీర్ఘకాలిక ప్రయోజనాలను ఆశిస్తూ నల్లారి కిరణ్ కుమార్ రెడ్డి గారి ఆధ్వర్యంలో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా రంజికంగా తన పరిపాలన సాగిస్తుంది. మహిళలకు, వితంతువులకు నేషనల్ ఫ్యామిలీ బెనిఫిట్ స్కీమ్ క్రింద ఐదు వేల రూపాయల పథకాన్ని అమలు చేసే వాళ్లం. అయితే ఈ మధ్య కాలంలో కొద్దిగా కుంటుపడి మండలానికి మూడు, నాలుగు అప్లికేషన్స్ మాత్రమే క్లియర్ చేయడానికి అవకాశం వస్తుంది. వందలాదిగా పేరుకుపోతున్న ఆ అప్లికేషన్స్ వారికి కూడా వచ్చే కాలంలో ఆర్థిక సహాయాన్ని అందించి వారి సంక్షేమానికి కూడా బాటలు వేయాలని మీ ద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాను. ఆపద్బంధు పథకంలో ఇదివరకు యాభై వేలు ఇచ్చే వాళ్లం, ఇప్పుడది ఇరవై వేలకు కుదించడం ద్వారా, అటువంటి నష్టాన్నీ, ఒక కుటుంబంలో సంపాదన పరుడైన వ్యక్తి చనిపోతే ఈ ఇరవై వేలు రూపాయలు ఏ పరిస్థితిలోనూ సరిపోవు కాబట్టి అది కూడా పెంచి అటువంటి కుటుంబాల్ని ఆదుకోవాలని తమరి ద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాను. వృద్దులు, చేనేత కారులు, వితంతువులు మరియు వికలాంగులు వీరందరికీ కూడా పెన్షన్స్ ఇస్తూ వారియొక్క ఇతోధికిమైనటువంటి అభివృద్ధికి ప్రభుత్వం సేవ చేస్తుందని మీ ద్వారా ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలియజేసుకుంటున్నాను. రాజీవ్ విద్యా మిషన్ ద్వారా ప్రతి మారుమూల గ్రామానికి ఒక పాఠశాల, దానికి మంచి ఫర్నిచర్, విద్యావంతులైన, మేధావులైనటువంటి వారిని అపాయింట్‌మెంట్ చేసి విద్యకు పెద్ద పీట వేసిన మా ప్రభుత్వానికి నా కృతజ్ఞతలు తెలియజేస్తున్నాను. 2004-05 నుండి యాభై ఏడు లక్షల గృహ నిర్మాణాలు చేయడం జరిగింది. గత సంవత్సరంలో రెండవ రచ్చబండ కార్యక్రమంలో కొత్తగా ఆరు లక్షల గృహాలు మంజూరు చేయడం జరిగింది. అలాగే ఈ గృహ నిర్మాణంలో కూడా ఎస్.సి., ఎస్.టి. వారి ఆర్థిక పరిస్థితిని దృష్టిలో పెట్టుకొని వారికి అదనంగా ఇరవై వేల రూపాయలను ఇవ్వడమనేది చాలా ముదావహమైనటువంటి విషయం. అలాగే మత్స కారులు కూడా చాలా వెనుకబడినటువంటి పరిస్థితిలో ఉన్నారు. కాబట్టి, వారికి కూడా ఇరవై వేల రూపాయలు అదనంగా

ఇప్పించి వారికి ఇతోధికంగా తోడ్పడాలని తమ ద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాను. పశు సంవర్ధక శాఖ, దేశీయ పశు గణంలో రాష్ట్ర వాటా పది శాతానికి పైబడి ఉండి. గుడ్లు, మాంసము ఉత్పత్తిలో ప్రథమ స్థానంలో ఉంది. పాల ఉత్పత్తిలో రెండవ స్థానంలోనూ, మధ్యం ఉత్పత్తిలో దేశంలో రెండవ స్థానంలో ఉంది. సముద్రపు రొయ్యల్లో గాని, మంచినీటి రొయ్యల ఉత్పత్తిలో దేశం మొత్తం మీద మన రాష్ట్రం నుండి నలభై శాతం అందిస్తున్నాం. గవర్నర్ గారి ప్రసంగం ద్వారా వ్యక్తమైన విషయం ఏమంటే మత్స్య పరిశ్రమ ద్వారా రూ.11 వేల కోట్లు మన రాష్ట్రానికి వార్షిక ఆదాయం లభిస్తుంది. అలాగే మన రాష్ట్రం తొమ్మిది జిల్లాలతో దేశంలో అతి పెద్ద తీర ప్రాంతంగా కలిగి ఉంది. తీర ప్రాంతం వెంబడి ఉన్న మత్స్య కారులకు ప్రత్యేకమైన ప్యాకేజీలు ఇచ్చి అభివృద్ధి కార్యక్రమాలను ఇంప్లిమెంటు చేసినట్లయితే, మత్స్య కారుల ద్వారా వచ్చేటటువంటి రూ.11 వేల కోట్ల ఆదాయాన్ని మరింత పెంచుకొనే అవకాశం లేకపోలేదు. ఈ సంవత్సరం ప్రభుత్వం మత్స్య శాఖకు రూ.234 కోట్లను కేటాయించారు. ఇది గత సంవత్సరం కంటే 130 శాతం అధనంగా ఇవ్వడం జరిగింది. దీని ద్వారా నేను ప్రభుత్వానికి అప్పీలు చేయడమేమిటంటే, ఇప్పుడు ఫిఫ్టీ పర్సెంట్ సబ్సిడీతో వలలు, బోట్లు సప్లయి చేయడం జరుగుతుంది. అయితే వంద శాతం సబ్సిడీతో వారికి సప్లయి ఇచ్చినట్లయితే, ఈ పిఫ్టీ పర్సెంట్ డబ్బులు కూడా కట్టుకోలేని అనేక వేల మంది, లక్షలమంది మత్స్యకారులు వాటిని పొందలేరు కాబట్టి, వారికి ఇతోధికమైనటువంటి సహాయం కొంత కాలమైన మనము అందించినట్లయితే వారి స్కిల్స్ మరింత డెవలప్ చేసుకుంటూ మరింత ఆర్థిక పరిపుష్టి పొందగలిగే అవకాశం ఉంటుందని తమ ద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

సా.4.30

అధ్యక్షా, వేట విరామ సమయంలో వాళ్లకు కుటుంబానికి నెలకు కేవలం 30 కేజీల బియ్యం చొప్పున చాలా కొద్ది మందికి మాత్రమే ఇచ్చి మనం తప్పించుకుంటున్నాం. ప్రక్క రాష్ట్రాలైన తమిళనాడు, పాండిచ్చేరిలలో నెలకు నాలుగు వేల రూపాయలు చొప్పున ప్రతి కుటుంబానికి ఇస్తున్నారు. అలాగే, మన రాష్ట్ర ప్రభుత్వం కూడా కనీసం ఐదు వేల రూపాయలను ప్రతి కుటుంబానికి ఇచ్చినట్లయితే వేట విరామ సమయంలో మత్స్యకారులు దొంగతనంగా వేటకు వెళ్లడం జరగదు. దొంగతనంగా వేటకు వెళ్లినప్పుడు వీరు అనుకోని ప్రమాదాలకు గురై ప్రాణాలు పోగొట్టుకోవడం జరుగుతోంది. నెలకు కుటుంబానికి ఐదు వేల రూపాయలు ఇచ్చినట్లయితే అటువంటి వాటిని నివారించడానికి అవకాశం ఉంటుందని తమ ద్వారా తెలియజేస్తున్నాను.

50 సంవత్సరాలు దాటిన మత్స్యకారులు చలిలో, నీళ్లలో నిలబడలేని పరిస్థితులు వచ్చి వేటకు వెళ్లలేక ఇళ్ల దగ్గరే ఉండిపోవడం వల్ల వారు కుటుంబానికి భారంగా నిలబడిపోతున్నారు కాబట్టి వారికి నెలకు రూ.500లు చొప్పున పెన్షన్ ఇవ్వాలని తమ ద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాను. అలాగే, మన రాష్ట్రంలో ఉన్న మత్స్యకారుల జీవన స్థితిగతులు చాలా దయనీయమైన పరిస్థితుల్లో ఉంటున్నాయి. ఏదో

కొద్ది పాటి చదువుకున్న కుటుంబాలు బయటకు వచ్చి బ్రతికే వాళ్లు ఒక రకంగా ఉన్నారు కాని, తీరం వెంబడి నివసిస్తూ, అదే వృత్తిగా స్వీకరించి బ్రతికే వాళ్లు మాత్రం చాలా హీనమైన స్థితిలో ఉన్నారు కాబట్టి వీరిని ఎస్టీలుగా గుర్తించాలని చాలా కాలం నుండి మేము పోరాటం చేయడం జరుగుతోంది. కనీసం మన ప్రక్కనున్న తమిళనాడు రాష్ట్రంలో లాగా వీరిని ఎం.బీ.సీలుగా (మోస్ట్ బాక్‌వార్డ్ క్లాస్) గుర్తించి, ఎస్సీ, ఎస్టీలకు కల్పిస్తున్న రాయితీలను వీరికి కూడా కల్పించి తద్వారా వీరి జీవన స్థితిగతులను మెరుగుపరచాలని తమ ద్వారా ప్రభుత్వానికి తెలియజేస్తున్నాను.

ఫిష్ కల్చర్ విషయానికి వస్తే.. రెండు, మూడు అంగుళాలు ఉన్న చేప పిల్లలను ఇవ్వమని మేము గత సంవత్సరం కమీషనర్ గారికి చాలా సార్లు రెక్వెస్ట్ చేసినా అంగుళం పిల్లలనైతే ఇవ్వగలుగుతాం కాని అంతకుమించి పెంచడానికి అవకాశం లేదంటూ తిరస్కరించడం జరిగింది. అంగుళం పిల్ల అయితే, దానిని నీళ్లల్లో వేయగానే పెద్ద చేపలు మ్రింగివేయడం, చాలా వరకు నీళ్లల్లో కొట్టుకుపోవడం వల్ల చాలా రకాలుగా ఇవి నాశనమైపోతాయి. అవి పెరిగినా వాటికి రెసిస్టెన్స్ ఉండదు. కనీసం మూడు అంగుళాల వరకైనా పెంచి వాటిని రిజర్వాయర్లు, పాండ్స్‌లో వేసినట్లయితే ఎటువంటి లోపభూయిష్టమైన మేత లేకుండా, సహజ సిద్దంగా ప్రకృతి సిద్దంగా అవి పెరిగి మంచి మాంసకృత్తులు, మంచి పోషకాహారాలు కలిగి ఉన్నటువంటి వాటిని మనకు అందించడానికి అవకాశం ఉంటుంది. ఫిష్ కల్చర్‌ను పెంచి దాని ద్వారా సీడ్‌ను బాగా సప్లయ్ చేసి రిజర్వాయర్లలో వేసినట్లయితే, మత్స్యకారులకు మంచి వేట ఉండి వారికి జీవనోపాధి కలుగుతుందని తమ ద్వారా తెలియజేస్తున్నాను.

మలేషియా, కౌలాలంపూర్, ఇండోనేషియాలలో మాదిరిగా మెకనైజ్డ్ బోట్స్‌లో వాడుతున్నటువంటి టెక్నాలజీని మనం కూడా డెవలప్‌చేసి ఇక్కడున్న ఫిషర్‌మెన్‌కు అందించినట్లయితే జాతీయ సంపదను పెంచడానికి వారు ఇతోధికమైన సహకారాన్ని అందిస్తారని తమ ద్వారా ప్రభుత్వానికి తెలియజేస్తున్నాను. అలాగే, మెరైన్ ఫిషింగ్ రెగ్యులేషన్ యాక్ట్ ద్వారా సముద్రంలో 25 కిలోమీటర్లు దాటి లోపలకు అంటే మారిటైం బెల్ట్‌ను దాటి లోపలకు వెళ్లడానికి వీలులేదని ఈ మధ్య కాలంలో కేంద్ర ప్రభుత్వం ఒక చట్టాన్ని తీసుకువచ్చింది. దాని వల్ల వేటకు వెళ్లే వారు నష్టపోయి సరైన విధానంలో పరిపుష్టి కాలేక పోతున్నారు కాబట్టి ఈ చట్టాన్ని సవరించి కేసుల నుండి వీరికి విముక్తి కలిగించాలనీ, వేటను సవ్యంగా చేసుకొనేందుకు వీలు కల్పించాలని తమ ద్వారా తెలియజేస్తున్నాను.

మత్స్యకారుల పిల్లల చదువు విషయానికి వస్తే.. తీరం వెంబడి ఉండే మత్స్యకారులు అస్తమానం మూడు, నాలుగు నెలల పాటు ఒక ప్రాంతం నుండి మరొక ప్రాంతానికి వలసపోతుంటారు. వీళ్లు వలస పోతున్నప్పుడు పిల్లలను కూడా వీరితోపాటు తీసుకెళ్లడం వల్ల పిల్లల చదువులు పోతున్నాయి. దీని వల్ల వీరి పిల్లలకు చదువు అనేది సరిగా సాగడం లేదు కాబట్టి తీరం వెంబడి ఉన్నటువంటి మండలాల్లో కనీసం

మండలానికి రెండు రెసిడెన్షియల్ స్కూల్స్ ఫిషర్‌మెన్ వర్గానికి ప్రత్యేకంగా ఏర్పాటు చేసినట్లయితే.. కచ్చితంగా వారందరూ డ్రాపవుట్స్ కాకుండా మంచి విద్యను నేర్చుకోవడం ద్వారా మంచి భవిష్యత్తును కల్పించుకోవడానకి అవకాశం ఉంటుంది కాబట్టి తీరం వెంబడి ఉన్న మండలాల్లో మోడరన్ రెసిడెన్షియల్ స్కూల్స్‌ను వీరి కోసం ఏర్పాటు చేయలని తమ ద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాను. ఈ రెండింటిలో ఒకటి ఆడపిల్లలకు, ఒకటి మగ పిల్లలకు ఉండాలి.

తీరం వెంబడి ఉన్న "పర" ప్రాంతం మత్స్యకారులకు భగవంతుడిచ్చిన వరం అధ్యక్షా. ఈ పర ప్రాంతాన్ని ఆ వృత్తికి కాని, ఆ ప్రాంతానికి కాని సంబంధం లేని వ్యక్తులు అన్యాక్రాంతం చేస్తూ, దానిని ఆక్రమించి అక్కడ వేట చేస్తున్నటువంటి మత్స్యకారులను కేసులలో బంధించి చాలా ఇబ్బందులకు గురి చేస్తున్నారు. వారి నుండి మత్స్యకారులకు విముక్తిని కల్పించాలనీ, ఆ "పర" ఏరియాను ప్రభుత్వం పరిరక్షించి మత్స్యకారులకు ప్రసాదించాలని తమ ద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

అనేక సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టి పేద ప్రజలకు అనేక విధాలుగా తమ తోడ్పాటును అందిస్తున్నటువంటి కాంగ్రెస్ ప్రభుత్వానికి, ఈ సంక్షేమ పథకాల ద్వారా ప్రజలకు కలుగుతున్న అభివృద్ధిని తెలియజేసినటువంటి గవర్నర్ గారికి తమ ద్వారా ధన్యవాదాలు తెలియజేసుకుంటున్నాను.

(ట్రెజరీ బెంచెస్ నుండి హర్షధ్వానాలు)

శ్రీమతి అంగూరి లక్ష్మి శివ కుమారి ( నామినేటెడ్ ) : అధ్యక్షా, గవర్నర్ గారి ప్రసంగానికి ధన్యవాదాలు తెలియజేసుకోవడానికి ఈ విధంగా చట్ట సభలలో స్థానం కల్పించినటువంటి గౌరవ ముఖ్యమంత్రి శ్రీ కిరణ్‌కుమార్ రెడ్డి గారికి ధన్యవాదాలు తెలియజేసుకుంటున్నాను. అలాగే, ఈ ఆవకాశం కల్పించిన గౌరవ అధ్యక్షులకు నా హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేసుకుంటున్నాను.

ఇలాంటి స్థానంలో మాట్లాడతానని కలలో కూడా ఊహించలేని ఒక ఎస్.హెచ్.జి (ఐకెపి) మహిళగా ఉన్న నాకు ఈ రోజు ఈ సభలో మాట్లాడటానికి గవర్నర్ గారి కోటాలో, సోనియా గాంధీ అమ్మ గారి దయతో, గౌరవ రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు ఈ అవకాశాన్ని కల్పించినందుకు ధన్యవాదాలు తెలియజేస్తున్నాను. ఈ రాష్ట్ర కోటా 38 మంది మహిళల తరపున నేను ఇక్కడకు వచ్చానని మొట్టమొదటగా సభలో ఉన్న గౌరవ సభ్యులందరికీ తెలియజేసుకుంటున్నాను. ఎస్.హెచ్.జీ మహిళల గురించి గౌరవ సభ్యులు మాట్లాడడం నేను ఇక్కడకు వచ్చిన దగ్గర నుండి వింటూనే ఉన్నాను. మాట్లాడటానికి నేను కూడా ఒక మంచి అవకాశాన్ని తీసుకోవాలనే ఉద్దేశంతో అడగడం జరిగింది. ఈరోజు నాకు ఈ అవకాశం కల్పించినందుకు మరొకసారి కృతజ్ఞతలు తెలియజేసుకుంటున్నాను.

ఇందిరా క్రాంతి పథం అమలులో మన రాష్ట్రం దేశంలోనే మొట్టమొదటి స్థానంలో ఉంది. ఇది ఒక మంచి కార్యక్రమం. ఈ రోజు కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ప్రవేశపెట్టినటువంటి పథకాలను ప్రతి పేద కుటుంబంలోని మహిళలు తెలుసుకొని వాటిని ఎలా సద్వినియోగం చేసుకోవాలనేటటువంటి జ్ఞానాన్ని నేర్పించింది ఈ కాంగ్రెస్ ప్రభుత్వం.

(ట్రెజరీ బెంచెస్ నుండి హర్షధ్వానాలు)

4.40pm

గతంలో కూడా మేము స్వయం సహాయక బృందాలలో సభ్యులుగా ఉన్నాము. ఎన్నో ప్రభుత్వాలు వచ్చాయి. కానీ, ఎవరూ మాకు ఇంత గుర్తింపుని తీసుకురాలేదు. ఇది చెప్పాలని ఎన్నో రోజులుగా ఈ సభలో ఎదురుచూస్తున్నాను. ఈ నాడు రాష్ట్రంలోని మహిళలు ఎన్నో రంగాలలో ముందుండడానికి కారణం కాంగ్రెస్ ప్రభుత్వం. గతంలో బ్యాంకునుండి ఋణాలు తీసుకోవాలంటే ఎంతోమంది దళారులు మధ్యలో ఉండేవారు. కానీ, ఇప్పుడు బ్యాంకుకు వెళ్లి ఋణం తీసుకోవాలంటే దర్జాగా వెళ్లి బ్యాంకు మేనేజరుతో మాట్లాడే అవకాశం కల్పించింది ఈ ప్రభుత్వం. అంతే కాదు, 2003-04లో ఐ.కె.పి. పథకాన్ని ప్రవేశపెట్టి, దానిద్వారా ఒక్కొక్క మండలానికి రూ.90లక్షలతో చిన్న చిన్న వ్యాపారాలు చేసుకోవడానికి ఉపాధిని కల్పించింది. స్వయం సహాయక సంఘాలలో పనిచేసే మావంటి మహిళలు ఒక జిల్లానుండి మరొక జిల్లాకు వెళ్లి అక్కడ ఉన్న మహిళల కష్టసుఖాలను తెలుసుకునే అవకాశం కల్పించిన ఘనత ఈ ప్రభుత్వానికే దక్కుతుంది. ప్రభుత్వ ఖర్చుతో ఇటువంటి మంచి బాట వేయడం ఎంతో ముదావహం. ఇటువంటి సమాఖ్యలు సమావేశాలను నిర్వహించుకోవడంలో ఎంతో శ్రద్ధ, చొరవ తీసుకుని చేస్తున్న ప్రభుత్వం కృషిని ఎప్పటికీ మరచిపోలేము. సమావేశాలను స్వంత భవనాలలో చేసుకోవాలనే మంచి ఉద్దేశ్యంతో ఒక్కొక్క మండల సమాఖ్యకి రూ. 25లక్షలు ఖర్చుపెట్టినటువంటి ఘనత శ్రీ ఎన్. కిరణ్‌కుమార్‌రెడ్డిగారికి చెందుతుంది. వాటినే స్త్రీశక్తి భవనం అంటారు. సమాఖ్యలను మేమే స్వంతంగా కట్టుకోవడానికి శంకుస్థాపన చేసుకోవడం కూడా జరుగుతోందని ఈ సందర్భంగా మనవి చేస్తున్నాను.

ఇంతవరకు వడ్డీలేని ఋణాన్ని ఏ ప్రభుత్వమైనా ఇచ్చిందా? చాలామంది సభ్యులు మాట్లాడారు కానీ దీనిగురించి ఎవరూ మాట్లాడలేదు. అధ్యక్షా, ఇంతవరకూ మేము సభలోకి రాకపోయినా, సంఘాలలో ఉన్నప్పుడు టి.విలలో శాసన సభ, శాసనమండలి సమావేశాలను చూసేవాళ్లము. ఇంతవరకూ ఎవరూ ఈ పథకం యొక్క ప్రస్తావన తీసుకురాలేదు. అడగకుండానే వడ్డీ లేని ఋణ పథకాన్ని ముఖ్యమంత్రిగారు ప్రవేశపెట్టారు. ఇందుకు రాష్ట్రంలో ఉన్న మహిళల తరపున మరొక్కసారి కృతజ్ఞతలు తెలియజేస్తున్నాను. అభయహస్తం పథకం క్రింద అరవై సంవత్సరాలు నిండిన మహిళలకు

సభ్యులు దాచుకున్న మొత్తానికి అంతే మొత్తం కలిపి ఇవ్వడం జరుగుతోంది. ఇది ఒక రకంగా ఇన్‌సూరెన్స్ పథకం వంటిది. ఈ లోపల ఏదైనా ప్రమాదం సంభవిస్తే వారికి ఇన్‌సూరెన్స్ కూడా వస్తుంది. 8,9,10వ తరగతి మరియు ఐటిఐ చదివే పిల్లలకు స్కాలర్‌షిప్స్ కూడా వస్తున్నాయి. పురుషులకు కూడా ఇన్‌సూరెన్స్ పథకం వర్తింపచేయాలని మేము కోరినప్పుడు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల సమన్వయంతో వారికి కూడా రూ.300లను కట్టించుకుని ఇన్‌సూరెన్స్ సౌకర్యం కలిగించినందుకు మేము ప్రత్యేకంగా కాంగ్రెస్ ప్రభుత్వానికి మీ ద్వారా ధన్యవాదాలు తెలియచేస్తున్నాను. వెయ్యి కోట్ల రూపాయలతో స్త్రీనిధిని ఏర్పాటు చేయడం జరిగింది. దీనిపై కూడా చాలామంది చాలా ఆరోపణలు చేశారు. క్షేత్రస్థాయికి వెళ్లి పరిశీలించినప్పుడు ఈ పథకం ఎంత విజయవంతమైందో అర్థమవుతుంది. గ్రామ స్థాయిలోని మహిళలు ఎవరైతే అత్యవరసర పరిస్థితులలో ఉంటారో, వారికి ఆ నిధి ద్వారా అప్పు తీసుకునే అవకాశం కల్పించింది ఈ కాంగ్రెస్ ప్రభుత్వం. ప్రతి గ్రామ సంఘం లీడర్‌కు సెల్‌ఫోన్ ఇవ్వడం జరిగింది. చదువుగానీ, పెళ్లి గానీ, వ్యవసాయానికి సంబంధించిగానీ మరే ఇతర అవసరమైనా 24 గంటల్లో ఎస్.ఎమ్.ఎస్ చేస్తే చాలు ఆ డబ్బులు అందుబాటులోకి వచ్చే రీతిలో ఈ పథకం ఏర్పాటు చేయడమైనది. అంతేకాదు, ఈ కార్యక్రమలన్నింటికీ మాకు ప్రోత్సాహం ఇస్తూ కుల,మత భేదం లేకుండా పేద మహిళలందరకూ చేయూతనివ్వడం శ్లాఘించదగ్గ విషయం. ఈ ప్రభుత్వం మహిళా పక్షపాతి అనడంలో ఎటువంటి సందేహం లేదు. మహిళలు ఏదైనా కోరికను మనసులో దాచుకోకుండా అడిగి తీసుకునే అవకాశం కల్పించారు. కొన్ని జిల్లాలవారీగా, కొంతమందిని పరిశీలించినప్పుడు పెన్షన్ కోల్పోయిన మహిళలు బయట ఉన్నారు. అతి తొందరలో వారికి ఆ సహాయం అందించినట్లయితే బాగుంటుంది. రేషన్ కార్డులవిషయంలో కూడా చాలామందికి ఇంకా రాలేదు. దానిని కూడా పరిశీలించాలని తమద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాను. ముఖ్యంగా వికలాంగుల విషయానికి వస్తే వారి గురించి సర్వే చేయించి, బ్యాంకుల ద్వారా వారికి ఋణాలు ఇప్పించి, సర్టిఫికేట్ తీసుకునే విషయంలో, పెన్షన్ తీసుకునే విషయంలో కూడా విధివిధానాలను రూపొందించడంలో ఈ ప్రభుత్వం యొక్క పాత్ర ప్రశంసనీయమైనదని సభా ముఖంగా తెలియచేస్తున్నాను.

నా తోటి మహిళల తరపున ఒక విన్నపం చేయదల్చుకున్నాను. చాలామంది కుటుంబాలలో ఇద్దరు లేక ముగ్గరు ఆడపిల్లలు ఉంటున్న కుటుంబాలు మన రాష్ట్రంలో ఉన్నాయి. వారికి పెళ్లిళ్ల విషయంలో ఏ కుటుంబంలోనైనా ఇద్దరు లేక ఒక్క ఆడపిల్లకైనా ప్రభుత్వం తరపున పెళ్లి ఖర్చులు ఇచ్చినట్లయితే మహిళలు చాలా సంతోషిస్తారని నేను కోరుతున్నాను.

పరిశ్రమల విషయానికి వస్తే జాతీయపరిశ్రమల వృద్ధి రేటు 3.93 శాతమైతే మన రాష్ట్రంలోని పరిశ్రమలకు సంబంధించి వృద్ధి రేటు 7.33శాతం ఉన్నది.

మ. 4.50

2012 వ సంవత్సరంలో గౌరవ రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు శ్రీ ఎన్.కిరణ్ కుమార్ రెడ్డిగారు 243 పరిశ్రమలతో ఒప్పందం కుదుర్చుకుని రూ. 6.48 లక్షల కోట్ల 6.78 లక్షల ఉద్యోగాలు యివ్వడానికి సిద్ధంగా ఉన్నారు. లక్షా పదహారువేల ఉద్యోగాలతో భారీ ఎత్తున రాజీవ్ యువకిరణాలు అనే పథకాన్ని తీసుకురావడం నిజంగా సంతోషించదగ్గ విషయంగా సభలో నేను విన్నవించుకుంటున్నాను. దక్షిణ భారతదేశంలో మన రాష్ట్రం పరిశ్రమల రంగంలో మొదటి స్థానంలోనూ, భారతదేశంలో మూడవ స్థానంలోనూ ఉంది. ఇన్ని రకాల ఆలోచనలతో గౌరవ ముఖ్య మంత్రిగారు చక్కని కార్యక్రమాలు నిర్వహిస్తూ ఈ రాష్ట్ర ప్రజలను ముందుకు నడిపిస్తున్నారు. నాకు సభలో మాట్లాడడానికి ఈ అవకాశం యిచ్చిన గౌరవ అధ్యక్షులకు మరియు సభ్యులందరికీ నా హృదయపూర్వక నమస్కారాలు తెలుపుకుంటూ శెలవు తీసుకుంటున్నాను.

శ్రీ సింగారెడ్డి వెంకట సతీష్ కుమార్ రెడ్డి ( అసెంబ్లీ ) : అధ్యక్షా, ఈ నెల 13 వ తేదీన మన రాష్ట్ర గవర్నరు శ్రీ ఇ.ఎస్.ఎల్. నరసింహన్‌గారు చేసిన బడ్జెట్ ప్రసంగానికి ధన్యవాదాలు తెలియచేసే సందర్భంలో సభలో మాట్లాడడానికి నాకు అవకాశం యిచ్చిన తమరికి, మా లీడర్ ఆఫ్ ది అపోజిషన్ శ్రీ దాడి వీరభద్రరావు గారికి మరియు సభ్యులందరికీ నా హృదయపూర్వక ధన్యవాదాలు తెలియచేస్తున్నాను.

కొన్ని వేల కోట్లు లేదా లక్షల కోట్ల రూపాయలు ప్రజల నుంచి వివిధ పన్నుల రూపేణా రాష్ట్ర ప్రభుత్వం రాబడుతున్నది. ఈ రాబట్టిన మొత్తాన్ని మన రాష్ట్ర అభివృద్ధి కోసమో, రాష్ట్రంలో ఉన్న ప్రజలందరి సంక్షేమం కోసమో మరియు ప్రజలందందరికీ ఉపయోగకరమైన పనుల కోసమో ఖర్చు చేయడానికి మన బాధ్యతలను మనం నిర్వహిస్తున్నాము. కానీ ఈ రోజు మనమందరం ఒక్కసారి మన గుండెల మీద చెయ్యి వేసుకుని ఆలోచిస్తే ప్రజా సంక్షేమ కార్యక్రమాలన్నీ సవ్యంగా జరుగుతున్నాయా, ప్రజల నుంచి పన్నుల రూపంలో వసూలు చేస్తున్న సొమ్మంతా ఒక పద్ధతి ప్రకారం ప్రజోపయోగకరమైన పనులకు ఉపయోగపడి ప్రజలకు లాభం చేకూరుతుందా, ప్రజల సొమ్ము విషయంలో ఏమైనా అవకతవకలు జరుగుతున్నాయా అని మనమందరం ఆలోచించవలసిన అవసరం ఉంది. ఒక ప్రక్క అధికారంలో ఉన్న కాంగ్రెసు ప్రభుత్వం రైతు ప్రభుత్వం అని చెప్పుకుంటుంది. ఇక్కడ సభలో ఉన్న సభ్యులలో కొంతమంది వ్యవసాయ రంగంలో ఉన్నవారు కూడా ఉన్నారు. గుండెల మీద చేయి వేసుకుని కాంగ్రెసు ప్రభుత్వంలో ఉన్న సభ్యులను చెప్పమనండి. నేడు రాష్ట్రంలో ఉన్న రైతులందరూ సుభిక్షంగా ఉన్నారా? అని నేను ప్రశ్నిస్తున్నాను. రాష్ట్రంలో వ్యవసాయం చేస్తూ సుభిక్షంగా ఉన్నాను, కుటుంబమంతా సంతోషంగా జీవించగలుగుతున్నామని చెప్పే రైతులు ఎంతమంది మన రాష్ట్రంలో ఉన్నారటగ్గిట మనమంతా ఆలోచించవలసిన అవసరముంది.

ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ కార్యక్రమాలు యింకా రాష్ట్రంలో చాలా మంది ప్రజలకు చేరలేదు. ఈ రాష్ట్ర ముఖ్యమంత్రిగారు నేడు ప్రజల సంక్షేమం కోసం వడ్డీలేని రుణాలివ్వాలని సాహసోపేతమైన నిర్ణయాన్ని తీసుకున్నారు. నిజానికి నాయకుడు ఎవరైనా, పార్టీ ఏదైనా మంచి కార్యక్రమాలు చేస్తున్నపుడు అభినందించడానికి మేము ఎప్పుడూ వెనుకడుగు వేయమని ఈ సందర్భంగా స్పష్టం చేస్తున్నాను. మా పార్టీ తరపున మాత్రమే కాదు, రాష్ట్రంలో ఉండే రైతులందరి తరపున కూడా ఈ స్కీము ప్రవేశపెడితే అందరికీ ప్రయోజనకరంగా ఉంటే ముఖ్యమంత్రిని ప్రతి ఒక్కరూ అభినందిస్తారని నేను తెలియచేస్తున్నాను. కాకపోతే, వడ్డీలేని రుణాలను యిచ్చే పథకంతో రైతులందరూ బాగుపడతారా అంటే అది వాస్తవం కాదనే విషయం మీరంతా గుర్తు పెట్టుకోవాలి. ఈ రోజు వ్యవసాయం చేసే వాళ్లు ఎన్నో ఇబ్బందులు పడుతున్నారు.

మరీ ముఖ్యంగా పంటలు పండించడం ఒక సమస్య అయితే పండించిన పంటను అమ్ముకోవడంలో చాలా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. రైతులు కొన్ని వేల, లక్షల టన్నులు పండ్లు లేదా కూరగాయల రూపంలో పండిస్తున్నారు. పండ్ల తోటలు పెంచే రైతులు ఎన్నో సమస్యలు ఎదుర్కొంటున్నారు. మార్కెట్‌లో ఈ పండ్ల రేటు నేడు రెండు రూపాయలుంటుందో, ఇరవై రూపాయలుటుందో చెప్పలేని పరిస్థితిలో పండ్లు, కూరగాయలు పెంచే రైతులు ఉన్నారు.ఆ రైతుల సంక్షేమం గురించి ఈ ప్రభుత్వం ఏమి చర్యలు తీసుకుంటున్నదో ఒకసారి ఆలోచించవలసిన అవసరం ఉంది. ఉదాహరణకు ఎన్నో లక్షల సొమ్ము ఖర్చు చేసి రైతులు పండిస్తున్న పుచ్చకాయ, బొప్పాయి, అరటిపండ్లు, ఏ పండు తీసుకున్నా పండు ఒక్కంటికి మార్కెట్‌లో రేటు రెండు రూపాయలుంటుందో, ఇరవై రూపాయలుంటుందో చెప్పలేని పరిస్థితి ఉంది. ధరల వ్యత్యాసం ఒక్కోసారి పది రెట్లకు కూడా పెరిగిపోతున్నాయి లేదా పది రెట్లు తగ్గిపోతున్నాయి. కాయలు, పండ్లు తోటలోనే కుళ్లబెట్టే సంఘటనలు ఎన్నో ఉన్నాయి. ఇటువంటి పరిస్థితుల నుంచి రైతులను బయటకు తీసుకురావాలంటే వారిని ఏ రకంగా ఆదుకోవాలని ప్రభుత్వం కొంచెమయినా ఆలోచించవలసిన అవసరం ఉంది. ఒక ప్రక్క గతంలో తెలుగుదేశం ప్రభుత్వం అధికారంలో ఉన్నప్పుడు పండ్లు, కూరగాయల రైతులను ఆదుకోవాలని రైతు బజారులను ఏర్పాటు చేసింది. పంటను పండించిన రైతులు ఆ రైతుబజారులలో కూర్చుని వారే ప్రత్యక్షంగా వారి సరుకును అమ్ముకునే అవకాశముండేది. ఈ రోజు ఆ రైతు బజారుల వ్యవస్థను దళారుల చేతులకు అప్పజెప్పిన పరిస్థితి ఉంది. పండిన పండ్లన్నీ నిలువ చేయడానికి కోల్డ్ స్టోరేజి సదుపాయాలు లేవు. ఎన్నో హార్టీకల్చర్ ఉత్పత్తులు వస్తున్నాయి. వాటిని అన్నింటినీ ప్రాసెసింగ్ చేయడానికి పరిశ్రమలు స్థాపించాలి. ఆ పరిశ్రమలకు చేయూతనివ్వడానికి కొంచెమైనా మనం సపోర్టునివ్వాలని రాష్ట్ర ప్రభుత్వం ఆలోచిస్తున్నట్లుగా కనపడడం లేదు. ఒక ప్రక్కగత సంవత్సరం అరవై, అరవై ఐదు రూపాయలు ప్రత్తి ధర పలికితే ఈ రేటు 32 రూపాయలుకు కూడా అడిగే పరిస్థితిలో

లేదు. ఏమిటి ఈ జూదం? రైతులు ఏమైనా జూదం ఆడుకుంటున్నారని అనుకుంటున్నారా? రైతులు పండించిన పంటకు జూదంలో ఆడే పరిస్థితి ఉందా? రైతులు పండించిన పంటకు కేవలం రెండు రూపాయలు రావచ్చు లేదా ఇరవై రూపాయలు రావచ్చు. ఈ పరిస్థితిలో మార్పును తీసుకు రావలసిన అవసరం, బాధ్యత కూడా ఈ ప్రభుత్వంపై ఉన్నది. ఈ బాధ్యతను ప్రభుత్వం తీసుకోవాలి. ధరల వ్యత్యాసం ఇంత ఎక్కువగా ఉంటే రైతులు ఎక్కడికి పోతారు? వారు ఎంతో కష్టపడి, పెట్టుబడి పెట్టి పండించిన పంటను కిలో రెండు రూపాయలకు అమ్ముకోవలసి వస్తే వారు ఏ రకంగా బ్రతకగలుగుతారో మీరంతా ఆలోచన చేయండి. వారు పండించిన పంటను కోల్డ్ స్టోరేజి ప్లాంటు లేదా ప్రాసెసింగ్ ప్లాంటు నెలకొల్పి వారికి గిట్టుబాటు ధరను యిప్పించవలసిన అవసరం ఉంది.

ఈ రాష్ట్ర ప్రభుత్వం తాము రైతుల ప్రభుత్వం అని చెప్పుకుంటున్నారు. ఎరువులు ధరలు ఏరకంగా ఉన్నాయో మీరంతా ఆలోచన చేయండి. యూరియా ధర గత సంవత్సరం ఎంత ఉంది, ఈ సంవత్సరం ఎంత ఉంది? డి.ఎ.పి. ధర గత సంవత్సరం ఎంత ఉంది, ఈ సంవత్సరం ఎంత ఉంది? గత సంవత్సరం రూ. 150 లు ఉన్న యూరియా ధర ఈ సంవత్సరం రూ. 330 లు ఉంది. గత సంవత్సరం రూ. 350 లు ఉన్న డి.ఎ.పి. ధర ఈ సంవత్సరం రూ. 1050 లు ఉంది. ఒకటి, రెండూ కాదు మూడు, నాలుగు రెట్లు కంటే ఎక్కువగా ధరలు పెరుగుతున్నాయి. వీటన్నింటినీ నియంత్రించవలసిన బాధ్యత ఈ రోజు రాష్ట్ర ప్రభుత్వం పైన ఉంది.

నేడు ఇన్సూరెన్సు పథకం గురించి మనం ఆలోచించినట్లయితే, ఈ ఇన్సూరెన్సు పాలసీ లోపభూయిష్టంగా ఉంది. నష్టపోయినటువంటి రైతుకు అతనికి జరిగిన నష్టాన్ని పూర్తిగా భర్తీ చేయలేనటువంటి పాలసీ ఈ రోజు అమలులో ఉంది. ఈ పాలసీ గురించి కూడా ఈ ప్రభుత్వం పునరాలోచించి నష్టానికి తగిన నష్టపరిహారాన్ని యిచ్చే రకంగా ఈ పథకాన్ని అమలు చేయాలని ఈ సందర్భంగా తమరి ద్వారా రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

సా.5.00

'రైతు ప్రభుత్వం' అని చెప్పిన ఈ ప్రభుత్వం ఈ రోజు కరెంట్‌ను రాత్రిపూట ఒక నాలుగు గంటలు, ఉదయం పూట ఒక మూడు గంటలు మాత్రమే ఇస్తోంది. రాత్రిపూట కరెంట్ ను ఫ్రీగా ఇస్తున్నాము కాబట్టి మీరు భిక్షగాళ్ళలాగ పోయి పట్టుకోవాలని రైతులనంటే, రైతుల పట్ల మీకు ఏ మాత్రం గౌరవం ఉందో మీరందరూ కూడా ఆలోచించుకోండి.

శ్రీ వై.శివరామిరెడ్డి ః సార్, వారు అధికారంలో ఉన్నపుడు ఎప్పుడు ఇచ్చారు?

శ్రీ బి.చెంగల్ రాయుడు : (మైక్ లేకుండా) అధ్యక్షా, 15వ తేదీ నుంచి ఉదయం నాలుగు గంటల నుంచి పదకొండు గంటల వరకు ఒక షిఫ్ట్, ఉదయం పదకొండు నుండి సాయంత్రం నాలుగు గంటల వరకు ఒక షిఫ్ట్ పట్టపగలు రైతులకు కరెంటు ఇచ్చిన ఘనత ఈ కిరణ్‌కుమార్‌రెడ్డి గారి ప్రభుత్వానిదే.

(ట్రెజరీ బెంచెస్ నుండి హర్షధ్వానాలు)

శ్రీ వెంకట సతీష్ కుమార్ రెడ్డి సింగారెడ్డి : అవన్నీ జరగాలనే మేము మాట్లాడుతున్నాము. ఈరోజు మీ మీద బురద చల్లే కార్యక్రమం కాదు. ప్రజలకు ఏ కార్యక్రమాలు అవసరమో మీమీద ఒత్తిడి పెంచి ఆ పనులన్నీ చేయించే బాధ్యత ప్రతిపక్షాలది. ఈరోజు వరకు కూడా రైతులు అర్ధరాత్రి నీళ్ళు పట్టుకునే దౌర్భాగ్యమైన పరిస్థితి ఉంది.

(అంతరాయం)

శ్రీ వై.శివరామిరెడ్డి : డబ్బులు తీసుకుని కరెంట్ ఏ టైమ్‌కిచ్చారో చెప్పండి.

శ్రీ బి.చెంగల్‌రాయుడు : గత పదిరోజుల నుంచి ప్రతిరోజూ నేను ఉదయం విమానంలో బయలుదేరి వచ్చి రాత్రి విమానంలో తిరిగి వెళ్తున్నాను కాబట్టి కరెంట్ విషయం నేను అబ్జర్వ్ చేశాను.

(అంతరాయం)

శ్రీ వెంకట సతీష్ కుమార్ రెడ్డి సింగారెడ్డి : రాజకీయం గురించి మాట్లాడకుండా మంచి జరిగిన కార్యక్రమాన్ని అభినందనలతో మొదలుపెడితే నన్ను రాజకీయాలలో ఇన్‌వాల్వ్ చేయడమనేది సరైన పద్ధతి కూడా కాదు. వాస్తవ సమస్యలు ఎలా ఉన్నాయి, వాటికి సభ ద్వారా ఏ విధమైన సమాధానం దొరుకుతుందో అని చాలామంది చూస్తుంటారు. అంతో ఇంతో మేలు జరిగితే సంతోషించేవాళ్ళం మేము. కాబట్టి దయచేసి అంతరాయం కలిగించకండి. నేనేమీ రాజకీయం మాట్లాడడం లేదు. మీ ముఖ్యమంత్రిగారిని మీరెంత గౌరవిస్తున్నారో, మీకంటే ఎక్కువ నేను కూడా గౌరవిస్తాను.

శ్రీ వై.శివరామిరెడ్డి : మేము మాట్లాడినపుడు మీరు కూడా మాట్లాడకుండా కూర్చోవాలి కదా.

శ్రీ వెంకట సతీష్ కుమార్ రెడ్డి సింగారెడ్డి ః మీరెప్పుడూ బురద జల్లడానికో లేక బురద జల్లేవారికి, అవినీతిపరులకు బాగా డోలు కొడ్తారు, కానీ పనిచేసే వాళ్ళకు ఎక్కడ డోలు కొడ్తారు. కాంగ్రెస్‌లో ఉన్న లోపమే అది. మీ అందరి కంటే 'ఐకెపి' అనే ఆమె చాలా బెటర్. ఆమెకు మంత్రి పదవి ఇచ్చి ఉంటే మీ అందరికంటే కూడా సమర్థవంతంగా పనిచేసి ఉండేది.

శ్రీ బి.చెంగల్‌రాయుడు ః మీరు రెకమండ్ చేశారు కాబట్టి ఆమెను కూడా మేము రెకమండ్ చేస్తాము.

శ్రీ వెంకట సతీష్ కుమార్ రెడ్డి సింగారెడ్డి ః అధ్యక్షా, రైతులకు రాత్రిపూట కేవలం నాలుగు గంటలు కరెంటు ఇవ్వడమనేది చాలా దౌర్భాగ్యంగా ఉంది. చెంగల్‌రాయుడుగారు కరెంటు కోతను తీస్తామన్నారు. దీనిని అష్యూరెన్స్‌గా తీసుకోవాలా? అదే సంబంధిత మంత్రిగారో, ముఖ్యమంత్రిగారో ఆ విషయం చెబితే మేము కూడా స్వాగతిస్తాం. మరలా అభినందనలు తెలుపుతాం. అదీగాకుండా ఈరోజు అనేక సంక్షేమ పథకాలు, ఎడ్యుకేషన్ ఇన్‌స్టిట్యూషన్స్, గవర్నమెంట్ హాస్పిటల్స్ సమర్థవంతంగా నిర్వహించవలసిన బాధ్యత కూడాఈ ప్రభుత్వం మీద ఉంది.

అలాగే ఎన్నివేల కోట్లు ఈ ఎడ్యుకేషన్ మీద ఖర్చు పెడ్తున్నామనేది ఒకసారి ఆలోచించండి. కేశవరెడ్డి స్కూలులో టాప్ టెన్‌లో 9 స్థానాలు , నారాయణ స్కూలులో టాప్ టెన్‌లో 8 స్థానాలు అని ఈ రోజు ఏ న్యూస్ పేపరు, టీవీలో చూసినా కనబడుతోంది. మరి నారాయణ ఇనిస్టిట్యూట్ టాప్ టెన్‌లో 8 మందికి స్థానం కల్పించినపుడు, కేశవరెడ్డి స్కూలు టాప్ టెన్‌లో 8, 9 స్థానాలు సంపాదించినపుడు మన ప్రభుత్వ పాఠశాలలు ఎన్ని ర్యాంకులు సంపాదిస్తుందనేది మనమందరమూ కూడా ఆత్మ విమర్శ చేసుకోవాలి. మరి ఎందుకు ఈ రిజల్ట్ రావడం లేదు. ఎక్కడ లోపముందనేది పరిశీలించి దానిని సరిదిద్దవలసిన బాధ్యత మనందరి మీదా ఉందా లేదా అని మనందరమూ ప్రశ్నించుకోవాలి. ముఖ్యంగా ఇన్ని వేల కోట్లు ఖర్చు పెట్టేటప్పుడు చాలా బాధగా ఉంది. గ్రామాలలో చిన్న చిన్న కాన్వెంట్ స్కూల్స్‌లో టెన్త్‌క్లాస్ కూడా చదవని డ్రాపవుట్స్ పిల్లలు కాన్వెంట్ పేరుతో కూర్చొని చదువు చెబితే పిల్లలు చదువుకోవడానకి అక్కడికి వెళ్తున్నారు. అంతేగానీ ప్రభుత్వం ఇన్ని వేల కోట్లు ఖర్చు పెట్టి వేలకి వేలు జీతాలు వెచ్చిస్తున్నా కూడా గ్రామాలలోని ప్రభుత్వ పాఠశాలకి పిల్లలు పోవడం లేదంటే తప్పు ఎక్కడ ఉందనేది ఈ ప్రభుత్వం ఒకసారి ఆత్మ పరిశీలన చేసుకోవాల్సిన అవసరం ఉంది. ప్రజల నుండి లక్ష కోట్లు ట్యాక్స్ రాబట్టుతున్నాము. వారికి సంబంధించిన డబ్బును వారికి ఉపయోగకరమైన కార్యక్రమాలకే ఖర్చు చేయాలి. ఆ డబ్బులను సమర్థవంతంగా ఖర్చు చేయలేనపుడు మనం తప్పుకోవడం మేలు కానీ ఆ కార్యక్రమాన్ని మర్చిపోకూడదని తెలియజేసుకుంటున్నాను.

ప్రభుత్వ ఆసుపత్రులు చాలా దారుణమైన పరిస్థితులలో ఉంది. మా కడపలో రిమ్స్ ఆసుపత్రి అని గొప్ప ఆసుపత్రి కట్టారు. దానికి కొన్ని వందల కోట్లు ఖర్చు పెట్టారు. బిల్డింగ్స్ చాలా బ్రహ్మాండంగా ఉన్నాయి. కానీ కడపలోనే 7 రోడ్ల సర్కిల్‌లో ఒక చిన్న యం.డి డాక్టర్ హాస్పిటల్ పెడ్తే అక్కడికి వెళ్ళేటంతమంది రోగులు కూడా రిమ్స్‌కు వెళ్ళడంలేదు. దీనికి కారణమేమిటి. ఈ రోజు ప్రజలలో ప్రభుత్వం వైద్యం మీద చాలా అనాసక్తి ఉంది. దీనిని ఏ రకంగా మెరుగుపరచాలి. ఏ రకంగా ప్రజలకు ఉపయోగపడాలనే విధానం మీద మనం ఒకసారి చర్చించుకొని సమర్థవంతంగా చేయాల్సిన అవసరం ఉంది. మన ప్రభుత్వ ఆసుపత్రులను సరిగ్గా నిర్వహించకుండా ఆరోగ్య శ్రీ ద్వారా కార్పొరేట్ హాస్పిటల్స్‌కు డబ్బులన్నీ దోచిపెడ్తున్నారు.

(అంతరాయం)

శ్రీ వై.శివరామిరెడ్డి ః వాళ్ళ నాయకుడు చంద్రబాబునాయుడుగారు ఈ ఆరోగ్య శ్రీని కార్పొరేట్ హాస్పిటల్స్‌కు ఇవ్వద్దని చెప్పమనండి. ఈ పథకాన్ని నిలబెట్టమని చెప్పండి. తప్పకుండా మా నాయకుని మీద కూడా ప్రెజర్ తీసుకువచ్చే ప్రయత్నం చేస్తాము.

(అంతరాయం)

శ్రీ పోట్ల నాగేశ్వరరావు ః ఎనిమిది సంవత్సరాలైంది ఇంకా ఏ మొహం పెట్టుకొని చెబుతున్నారు. ఈ రాష్ట్రాన్ని బాగుచేస్తామని వీరతాళ్ళు కట్టుకొని వచ్చారు. ఇంకా ఏ మొహాలు పెట్టుకొని మాట్లాడ్తారు.

(అంతరాయం)

శ్రీ వై.శివరామిరెడ్డి ః అవునండీ మీ ఖర్మ అంతా కడుక్కోవడానికే మాకు సరిపోతోంది. ఇంకా ఎన్ని సంవత్సరాలైనా పోవడం లేదు.

శ్రీ పోట్ల నాగేశ్వరరావు ః ఇంకా చెప్తారా మాకు.

శ్రీ బి.చెంగల్‌రాయుడు ః మీరు వీర గంధం పూశారు. ఆల్ ఫ్రీ అన్నారు. మరిచిపోయారా?

శ్రీ పోట్ల నాగేశ్వర రావు ః యస్. చేస్తాము మేము. రాష్ట్రం వచ్చేవరకు చేస్తాము మేము. మీకేంటి బాధ.

(సభలో నవ్వులు)

శ్రీ వెంకట సతీష్ కుమార్ రెడ్డి సింగారెడ్డి ః ఈ రోజు రెండు రకాలైన వైద్య సౌకర్యాలు ప్రజలకు అవసరమా అనే విషయాన్ని మనమందరమూ కూడా క్లారిటీతో రావాల్సి ఉంది. ఈ డబ్బులను తీసుకొని చిత్తశుద్ధిగా మీరు పనిచేసి, అక్కడున్న వైద్య సిబ్బందితో సరైన వైద్యం అందించినట్లయితే ఆరోగ్య శ్రీ వైద్యానికి కార్పొరేట్ హాస్పిటల్స్‌కు పోవలసిన అవసరం ఎందుకుంటుందనే విషయం ఒకసారి ఆలోచన చేసుకోవాలి. ఈ రోజు ఆరోగ్య శ్రీ రోగులకు ఏమైనా గౌరవం దక్కుతుందా అంటే కార్పొరేట్ ఆసుపత్రులకు వెళ్తే అక్కడ డబ్బులు కట్టే రోగులకు ఒక గౌరవం, ఆరోగ్య శ్రీ రోగులను సెకండ్ గ్రేడ్ సిటిజన్స్‌గా భావిస్తున్నారు. కాబట్టి ఈ స్కీమును, వైద్య ఆరోగ్య శాఖను ఏ రకంగా మెరుగు పరచాలి. ఏ రకంగా ప్రభుత్వం హాస్పిటల్స్ పట్ల ప్రజలలో నమ్మకం కలిగించాలనే ఆలోచన చేసుకొని సమర్థవంతంగా మీరు డబ్బు ఖర్చు పెట్టిన రోజే దాని ఫలితాలు వస్తాయని చెప్పి నేను తెలియజేసుకుంటున్నాను.

శ్రీ బి.చెంగల్ రాయుడు ః అధ్యక్షా, ఈ ఆరోగ్య శ్రీ మీద ఒక అరగంట చర్చ అలౌ చేయండి. రాష్ట్ర ప్రజలకు విషయాలు తెలియాలి కదా.

మిస్టర్ డిప్యూటీ ఛైర్మన్ ః తరువాత పరిశీలన చేద్దాము.

(అంతరాయం)

శ్రీ వెంకట సతీష్ కుమార్ రెడ్డి సింగారెడ్డి ః అధ్యక్షా, ప్రైవేట్ హాస్పిటల్సే కాదు ప్రభుత్వ ఆసుపత్రులు కూడా చిత్తశుద్ధితో పనిచేసినపుడు బాగుంటాయనేదానికి ఒక్కటే ఒక్క ఉదాహరణ చెప్తున్నాను. పాండిచ్చేరిలో జిప్‌మర్ అనే ప్రభుత్వ ఆసుపత్రికి కొన్ని వేలమంది వెళ్తారు. అక్కడ ప్రజలకు నమ్మకం ఉంది. మా జిల్లా నుండి కూడా ఎంతో మంది ఆరోగ్యం కోసం ఉచితంగా వైద్యం జరుగుతుందని జిప్‌మర్ ఆసుపత్రికి వెళ్తారు. ఆ తర్వాత వేలూరులోని సి.యం.జి ఆసుపత్రికి పోతారు. అక్కడ కూడా ఫ్రీ గా వైద్యం జరుగుతుంది. మరి అటువంటి ఆసుపత్రులను ఇక్కడ నెలకొల్పలేమా? ఒకసారి ఇప్పుడున్నటువంటి ప్రభుత్వం కూడా కళ్ళు తెరిచి ఆ వైద్య విధానాన్ని, ఆ హాస్పిటల్ రంగాన్ని సంస్కరించి ఒక మంచి పద్ధతిలో నడిపించినపుడే ప్రజలు గుర్తిస్తారు, ప్రజలలో గౌరవం ఉంటుందని ఈ సందర్భంగా తెలియజేస్తున్నాను.

సా. 5.10

అధ్యక్షా, పులివెందుల ప్రాంతంలో ఒక పశు పరిశోధన కేంద్రం మొదలు పెట్టారు. అది దాదాపు పూర్తి అయి రెండు సంవత్సరాలు అయింది. దీనికి సుమారు రూ. 400 కోట్లు ఖర్చు పెట్టి ఒక ఫైవ్ స్టార్ భవనం లాంటిది కట్టారు. మరి అంత ప్రజాధనాన్ని ఖర్చు పెట్టినప్పుడు అక్కడ ఏమి జరుగుతోందో తెలుసుకోవలసిన కనీస బాధ్యత ప్రభుత్వానికి లేదా అధ్యక్షా? అక్కడ కనీసం ఒక 5, 6 పశువులు లేకుండా, ఒక అటెండరు కూడా లేకుండా తీవ్రమైన అసాంఘిక కార్యక్రమాలన్నీ ఆ ఖరీదైన భవనంలో జరుగుతుంటే ప్రభుత్వం ఏం చేస్తోందని ఈ సభ ద్వారా ప్రశ్నిస్తున్నాను. ఈ రకంగా చెప్పుకుంటూ పోతుంటే జలయజ్ఞం కానీ, ఏ కార్యక్రమం చేసినా చిత్తశుద్ధితో పని చేయడం లేదు. నేను ముఖ్యమంత్రి అవినీతిపరుడని చెప్పడం లేదు అధ్యక్షా. ఆయన ఒక్కరే నీతిమంతులు అయినంత మాత్రాన ఈ రాష్ట్రానికి ఏమీ మేలు జరగదు. ఈ రాష్ట్రంలోని అన్ని శాఖలలోనూ అవినీతిని దూరం చేసినప్పుడే అవినీతి లేకుండా, నీతిమంతమైన పాలనను ఈ రాష్ట్రం అంతటా తీసుకువచ్చినప్పుడే ఇది సాధ్యం అవుతుంది తప్ప, నాయకుడు ఒక్కడే నీతిమంతుడైతే ఎటువంటి లాభం ఉండదు. అధ్యక్షుల వారు సమయం లేదంటున్నారు కావున ఒక్క విషయం చెప్పి ముగిస్తాను. అధ్యక్షా ఈ విధంగా చెప్పుకుంటూ పోతుంటే కొన్ని వందల సంఘటనలు ఉన్నాయి. అన్ని చోట్లా ప్రజాధనం దుర్వినియోగమవుతోంది. ఈ దుర్వినియోగాన్ని అంతా అరికట్టలేని పరిస్థితులలో ఈ రాష్ట్ర ప్రభుత్వం ఉంది కాబట్టి, ప్రజాధనం ఎంతో వృధా అవుతున్నది కావున నేను గవర్నరు గారి ప్రసంగంపై ధన్యవాదాలను తెలియజేయలేకపోతున్నాను.

శ్రీ జి. తిప్పేస్వామి ( అసెంబ్లీ ) : అధ్యక్షా, గవర్నరుగారి ప్రసంగానికి ధన్యవాదాలు తెలిపే కార్యక్రమంలో నాకు ఈ చర్చలో పాల్గొనడానికి అవకాశం ఇచ్చినందుకు ముందుగా మీకు ధన్యవాదాలు తెలుపుతూ, ఈ సభ వచ్చి దాదాపు ఐదు సంవత్సరాలు అవుతోంది. ఇంతవరకూ దిగువ సభ మాత్రమే ఉండేది. దివంగత ముఖ్యమంత్రి డా. వై.ఎస్. రాజశేఖర్ రెడ్డి గారు వచ్చిన తరువాత ఈ సభను తిరిగి నెలకొల్పడం జరిగింది. సభ వచ్చినప్పటి నుంచి నేటివరకూ కూడా అసెంబ్లీ ఏవిధంగా జరుగుతుందో తెలియదు కానీ, కౌన్సిల్ మాత్రం చాలా చక్కగా జరుగుతోంది. ఈ సభలో అర్ధవంతమైనటువంటి విషయాలను చర్చిస్తారు. కౌన్సిల్‌లో విషయ పరిజ్ఞానం ఉన్న వారు మరియు మహా మహా మేధావులు ఉన్నారు. మేము కౌన్సిల్ సమావేశాలు జరిగేటటువంటి తీరు తెన్నులను పరిశీలించాలి, చూడాలి, నేర్చుకోవాలనే ఆలోచన ఈ రాష్ట్ర ప్రజలకు ఉండేది. కానీ, దురదృష్టవశాత్తూ మొన్న మూడు, నాలుగు రోజుల పాటు అసెంబ్లీ కంటే ఎక్కువగా ఈ కౌన్సిల్ సభలను, సమావేశాలను స్థంభింపచేయడం జరిగింది. నేను అన్ని పక్షాల సభ్యులను కూడా కోరేదేమిటంటే, అందరూ ఒకసారి ఆత్మ పరిశీలన చేసుకోండి. తెలుగు దేశం పార్టీని కాంగ్రెస్ పార్టీ తిట్టడానికి, కాంగ్రెస్ పార్టీని కమ్యూనిస్ట్ పార్టీ తిట్టడానికి బయట బహిరంగ సభలు, సమావేశాలు, మైకులు ఉన్నాయి. అక్కడ తిట్టుకోవచ్చు, దూషించుకోవచ్చు. ఈ చట్టసభలు రాష్ట్ర

ప్రజానీకానికీ, సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలపైన చర్చించి, రాష్ట్ర ప్రజలకు ఉపయోగపడే విధంగా నిర్ణయాలు తీసుకునే బాధ్యత ఈ చట్టసభల మీద పెట్టడం జరిగింది. అందులో భాగంగా పాలకపక్షానికి ప్రజలకు ఏ విధంగా పరిపాలించాలి, వారికి ఉపయోగపడే కార్యక్రమాలను తీసుకురావాలనే బాధ్యత వారికి ఉంటుంది. మరి ప్రతిపక్షానికి సంబంధించి పాలకపక్షం తీసుకున్న నిర్ణయాలను, దానిలో ఉన్న లొసుగులను కనిపెట్టి, సలహాలు సూచనలు ఇస్తూ, నిర్మాణాత్మకమైన సద్విమర్శలు చేసే బాధ్యత ప్రతిపక్షం పైన ఉంటుంది. మరి ఇవన్నీ గాడి తప్పుతున్నాయి. ఇంత మంది మేధావులు ఉన్నటువంటి ఈ సభలో మేము కూడా గత ఐదు సంవత్సరాల నుంచి ఉన్నాము కానీ, ఎప్పుడూ ఇటువంటి సంఘటన జరగలేదు. గత మూడు నాలుగు రోజుల నుంచి ఒక సబ్జక్టు పత్రికలలోనూ, మీడియాలోనూ వచ్చింది. దానిపై మన సభను స్తంభింపచేశారు. ఏదైనా ఒక సమస్య వచ్చినప్పుడు దానిపై చర్చించాలి. దానిపైన చర్చించకూడదని చెప్పే వారు ఎవరూ లేరు. ప్రభుత్వం క్షుణ్ణంగా చెప్పింది, ఎవరైతే చర్చకు సంబంధించి అనుమానాలు లేవదీశారో, ఆ చర్చకు సంబంధించిన అనుమానాలను నివృత్తి చేయడానికి ప్రభుత్వం సిద్ధంగా ఉన్నది. దానికి తగిన సమయము, సందర్భాన్ని కేటాయించండి అని పదే పదే చెబుతున్నది. అయినప్పటికీ కూడా ప్రతిపక్ష సభ్యులు మూడు, నాలుగు రోజులపాటు సభా సమావేశాలను దుర్వినియోగపరచడం చాలా బాధాకరమైన విషయం. భవిష్యత్తులో అయినా ఇటువంటి సంఘటనలు జరగకుండా ప్రతిపక్షం, పాలకపక్షం, అన్ని పక్షాలు సవివరమైన ఆలోచనలు చేసి, ఈ సభకు పూర్వ వైభవం తీసుకువచ్చే విధంగా ఈ సభను సజావుగా నడపవలసిందిగా మీ ద్వారా గౌరవ సభ్యులందరినీ కోరుతున్నాను. గవర్నరుగారి ప్రసంగంలో అన్ని విషయాలు చెప్పారు. అధ్యక్షా, ప్రజాస్వామ్యంలో ఏ ప్రభుత్వం కానీ, ఏ ముఖ్యమంత్రి గానీ ప్రజలకు అవసరమైన అన్ని కార్యక్రమాలు చేశామని అనుకుంటారు కానీ, అన్ని సౌకర్యాలను సమకూర్చామని చెప్పే నాయకుడు ఎవరూ లేరు. ఎవరన్నా ఉన్నారనుకుంటే, వారి కన్నా మూర్ఖత్వం ఎవరికీ లేదు. ఏ ప్రభుత్వమైనా మేము ప్రజలకు అన్నీ చేసి పెట్టాము, ఇంకా ఏమీ అవసరం లేదని చెపితే వారికంటే మూర్ఖులు ఎవరూ లేరు. కానీ, చేసేటటువంటి ప్రక్రియలో కొన్ని లొసుగులు ఉన్నప్పుడు దానిని ఎత్తి చూపించి, సలహాలు ఇచ్చి, సహాయం చేసి, దానిని సరైన రీతిలో ఆ కార్యక్రమాన్ని ప్రజలకు అందించే బాధ్యత ప్రతిపక్షానిదే. ఇంతకు ముందు ఇందిరా క్రాంతి పథం మహిళ శ్రీమతి అంగూరి లక్ష్మీ శివ కుమారి గారు మాట్లాడారు, చాలా సంతోషం. నిజంగా ఆ పథకం పట్ల ఈ రాష్ట్ర ప్రభుత్వానికి ఉన్న చిత్తశుద్ధి, సాధికారికతకు ఈ మహిళ మాట్లాడడం వలన చాలా ఆనందం కలిగింది. 2004లో ఈ ప్రభుత్వం వచ్చిన దగ్గర నుంచీ కూడా కొన్ని వేల కోట్ల రూపాయలు పావలా వడ్డీ క్రింద మహిళలకు ఇవ్వడం జరిగింది. పావలా వడ్డీ ఇవ్వడమే కాక, వారు మండల కేంద్రానికి వెడితే అక్కడ, ఎక్కడ కూర్చోవాలో తెలియక, చెట్ల క్రిందో, లేక పార్కుల్లోనో సభలు, సమావేశాలు జరుపుకునేవారు. కానీ, సుమారు రూ.25 లక్షల రూపాయలతో వారికి ఒక సుందరమైన భవనాన్ని కూడా ఈ రోజున మంజూరు చేయడం జరిగింది. దానినే ఇందిరా స్త్రీ శక్తి భవనం అనే పేరును మన ముఖ్యమంత్రి శ్రీ ఎన్. కిరణ్ కుమార్ రెడ్డి గారు పెట్టడం కూడా జరిగింది. ఇటువంటి సమయంలో పావలా వడ్డీ ఎక్కడా

ఇవ్వలేదు, అసలు మేము దానిని చూడలేదనే మాటలు ఎంత వరకు సాధ్యం అధ్యక్షా. ఈ రోజు మనం అబద్ధాలు మాట్లాడినా, ప్రజలు దీనిని గమనిస్తూనే ఉంటారు. వారు గమనించి తగిన సమయంలో ఏ విధంగా బుద్ధి చెప్పాలో అలా బుద్ధి చెబుతారు. ఆ విధంగా పావలా వడ్డీతో ఈ రోజు కిరణ్ కుమార్ రెడ్డి గారి నాయకత్వంలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం గతంలో ఉన్న దాదాపు వెయ్యి కోట్ల రూపాయల బకాయిలను కూడా విడుదల చేయడం జరిగింది. ఈ రోజు వేల కోట్ల రూపాయలనే కాదు, ఇందిరా క్రాంతి పథం ద్వారా అనేక మంది మహిళలకు ఉపాధి కల్పించింది. ఇది యావత్ భారత దేశంలో ఎక్కడా లేదు, కేవలం మన ఆంధ్రప్రదేశ్‌లోనే అని మనవి చేస్తున్నాను. అదేవిధంగా ఉపాధి హామీ పథకాన్ని శ్రీమతి సోనియా గాంధీ గారి నాయకత్వంలో ప్రధాని మన్మోహన్ సింగ్ గారి నాయకత్వంలో పార్లమెంట్‌లో ఆమోదించిన తరువాత భారత దేశంలోనే మొట్టమొదటి సారిగా ఆంధ్రప్రదేశ్‌లోని అనంతపురం జిల్లాలోని, నార్పుల మండలంలో, బండ్లపల్లి గ్రామంలో ఈ కార్యక్రమాన్ని ప్రారంభించడం జరిగింది. అప్పుడు నేను అనంతపురం జిల్లాపరిషత్ ఛైర్మన్‌గా ఉన్నాను. మా సమక్షంలోనే భారత దేశంలోనే మొట్టమొదటి సారిగా ఉపాధి హామీ పథకం యాక్షన్ ప్లాన్‌ను అప్రూవల్ చేసిన ఘనత నాకు కూడా దక్కుతుంది. సుమారు రూ.405 కోట్లతో అనంతపురం జిల్లాకు ఈ ఉపాధి హామీ పథకం యాక్షన్ ప్లాన్‌ను అప్రూవల్ చేశాము. అటువంటి పథకం వచ్చిన తరువాత ఆ సమయంలో సుమారుగా రూ. 18,000 కోట్ల రూపాయలు ఖర్చు చేయడం జరిగింది. ఆ పథకాన్ని బాగా పారదర్శకంగా చేయడం జరిగింది. కానీ ఈ రోజున ఉపాధి హామీ పథకం అవినీతిమయమనీ, కాంగ్రెస్ కార్యకర్తల భోజనమని అంటున్నారు. ఈ పథకం నూటికి నూరు శాతం ఖచ్చితంగా జరుగుతున్నదని చెబుతున్నాను. దీనిలో ఐదు శాతమో, మూడు శాతమో లోపాలు ఉండవచ్చు. దానిని సరిదిద్దడానికి మీరు తగిన సలహాలు, సూచనలు ఇవ్వండి. నేను ఛాలెంజ్‌గా చెప్పేదేమంటే, మహాత్మా గాంధీ నేషనల్ రూరల్ ఎంప్లాయ్‌మెంట్ గ్యారంటీ స్కీం బ్రహ్మాండంగా జరుగుతోంది, వారు చేసినటువంటి కూలి వారి అకౌంట్‌లోనే పడుతోంది, ఇందులో ఏ మాత్రం లోటు లేదు.

***సా.5.20***

ఎవరైనా ఎక్కడైనా రాజకీయ దురుద్దేశ్యంతో ఎవరినీ విమర్శించే అవసరం లేదు. చట్టసభల్లో రాజకీయ దురుద్దేశ్యాలను ఆపాదించకూడదు. 90% గ్రామీణ ఉపాధి హామీ పథకం బ్రహ్మాండంగా జరుగుతుంది. ఆ ఘనత కాంగ్రెసు ప్రభుత్వంలో ఉన్న శ్రీ కిరణ్ కుమార్ రెడ్డిగారికే దక్కుతుంది. గవర్నమెంటు ఉద్యోగాలను పెద్ద ఎత్తున ఫిలప్ చేయడం జరుగుతుంది. ఒకలక్షా ముప్ఫై వేల మందికి ప్రభుత్వ ఉద్యోగాలు ఇచ్చే కార్యక్రమంలో భాగంగా విఆర్ఓ, విఆర్ఏల పరీక్షలు నిర్వహించడం జరిగింది. వి.ఆర్.ఓ, వి.ఆర్.ఏల పోస్టులు ఖాళీగా ఉన్నా కూడా గత 60 సంవత్సరాల చరిత్రలో ఎవరూ కూడా భర్తీ చేసిన పాపాన పోలేదు. ఆ భర్తీ చేసే కార్యక్రమంలో భాగంగానే ఈ రోజు కిరణ్ కుమార్ రెడ్డి గారు రాజీవ్ యువ కిరణాలనే పథకాన్ని తీసుకురావడం జరిగింది.

అదేవిధంగా ఎస్.సి, ఎస్.టిలకు సంబంధించిన ఇందిర జల ప్రభ కార్యక్రమం. ఒక ప్రక్కన జలయజ్ఞం చేపడుతూ, ఆనకట్టలు కడుతుంటే మరొక ప్రక్క వెంటనే ఎస్.సి. ఎస్.టిలకు సాగునీటి సదుపాయం కల్పించే విధంగా 10 లక్షల ఎకరాలకు సాగునీరు అందించే ఉద్దేశ్యంతో ఇందిరా జల ప్రభ కార్యక్రమం తీసుకువచ్చి , బోర్లు వేసి, మోటర్లు, డ్రిప్‌లు ఉచితంగా ఇచ్చి, 10 లక్షల ఎకరాలకు సాగునీరు ఇచ్చే కార్యక్రమాన్ని రెండు సంవత్సరాల కాలంలో పూర్తి చేయడం జరుగుతుంది.

విద్యకు సంబంధించి అందులో ఉన్న లొసుగుల గురించి, అమలవుతున్న కార్యక్రమాల గురించి, భవిష్యత్తులో చేయవలసిన పనుల గురించి మేధావులందరూ చాలా బాగా మాట్లాడారు. ఒక బలహీన వర్గాల అభ్యర్థిగా నేను ఒకటే చెపుతున్నాను. గత 60 సంవత్సరాల చరిత్రలో ఎప్పుడూ కూడా ఇన్ని హాస్టళ్ళను ప్రారంభించలేదు. దాదాపు 600 బాలుర, బాలికల హాస్టళ్ళు ఐదు, ఆరు సంవత్సరాలలోనే ఏర్పాటు చేయడం జరిగింది. దాదాపు 400, 500 మంది ఎస్.సి, బి.సి విద్యార్థులు ఒకే కాంప్లెక్స్ లో ఉండి ఒక ఆహ్లాదకరమైన వాతావరణంలో మంచి విద్యను అందించే ఉద్దేశ్యంతో ఇంటిగ్రేటెడ్ హాస్టల్స్ కాన్సెప్ట్‌ను కూడా ఈ రాష్ట్రంలో ప్ర ప్రథమంగా కాంగ్రెసు ప్రభుత్వం తీసుకోవడం జరిగింది.

అలాగే అనంతపురం జిల్లా, పేరు లోనే ఉంది అధ్యక్షా, అనంత మైన పేదరికము కలిగింది అనంతపూర్ అని. కేవలం రెండు, మూడు సంవత్సరాలు మాత్రమే పంట వుంటుంది. అనంతపురం జిల్లాలో వేరుశెనగ ప్రధానమైన పంట. 20 లక్షల ఎకరాలలో వేరుశెనగ పంటని వేస్తారు. కేవలం రెండు, మూడు సంవత్సరాలే వేసే పంటలో, వర్షాలు బాగా వస్తే చీడ పీడ పడుతుంది, వర్షాలు పడకపోతే వేసిన విత్తనాలే పీకడానికి రాదు. అది మా యొక్క దురదృష్టం. మొన్ననే ఇండియన్ కౌన్సిల్ ఆఫ్ అగ్రికల్చర్ రీసెర్చ్ నుండి దాదాపు18,20 మంది శాస్త్రవేత్తలతో ఒక కమిటీ అనంతపురం జిల్లాకు వచ్చింది. అనంతపురం జిల్లా పరిస్థితిని ఏ విధంగా చక్క దిద్ద వచ్చు, వర్షం పడితే చీడ పీడ వస్తుంది, వర్షం పడక పోతే పంటలు ఎండి పోతాయి, హార్వెస్టింగ్ రాదు. ఈ సమస్యలకు సంబంధించి తొందరలోనే కమిటీ ఒక రిపోర్టును గవర్నమెంటుకు సబ్‌మిట్ చేస్తుంది. శాస్త్రవేత్తలు ఇచ్చే రిపోర్టులలో ఏమి సలహాలు ఇస్తారో, అవి ఆమోదించాలని, అనంతపురం జిల్లా రైతులను ఆదుకోవడానికి ఒక ప్రత్యేక మైన ప్యాకేజీలను ఏర్పాటు చేయాలని ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

చివరగా అన్ని పక్షాల సభ్యులకు నా మనవి ఏమిటంటే ఇది చట్ట సభ, పెద్దల సభ. ఎగువ సభ గౌరవాన్ని గత ఐదు సంవత్సరాలుగా ఏ విధంగా కాపాడుకుంటూ వచ్చారో, భవిష్యత్తులో కూడా అదే విధంగా కాపాడుకుంటూ పోవడానికి మనందరం కూడా సభ సజావుగా సాగే విధంగా చేయాలని మీ

అందరికీ చేతులెత్తి జోడిస్తూ గవర్నరు ప్రసంగానికి నాయొక్క మద్దతును తెలియచేస్తూ సెలవు తీసుకుంటున్నాను.

MR. DEPUTY CHAIRMAN: Now, the House is adjourned to meet again on Monday at 10.00 a.m.

(Then the House adjourned at 5.25 p.m. to meet again on Monday, the 27th February, 2012).